


ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



గుంటూరు

శనివారం 5 ఆగస్టు 2017 | 20 | ★★★★★★★



గుట్టుగా.. గుట్కా

- వ్యాపారుల బహిరంగ దందా
- జిల్లా వ్యాప్తంగా జోరుగా విక్రయాలు
- రెట్టింపు ధరలకు బ్లాక్‌లో అమ్మకాలు
- రూ.కోట్లు కురిపిస్తున్న గుట్కాల వ్యాపారం
- వ్యాపారులపై తూతూమంత్రంగా దాడులు

పట్టణం పల్లె అన్న తేడా లేకుండా ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే గుట్కా, పాన్‌మసాల విక్రయం జోరుగా సాగుతోంది. పలు గుట్కా, పొగాకు ఉత్పత్తులపై నిషేధం ఉన్నప్పటికీ... ఆ ఆజ్ఞలు ఎక్కడా అమలుకావడంలేదు. పోలీసుల అడపాదడపా దాడులు చేస్తున్నా, కఠినంగా చర్యలు తీసుకోకపోవడంతో యథేచ్ఛగా విక్రయాలు జరుగుతున్నాయి. నిషేధిత గుట్కాలకు విపరీతంగా డిమాండ్ ఉండటంతో రూ.లక్షల్లో పెట్టుబడులు పెడితే కోట్లలో రాబడి వస్తుంది. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి భారీ స్థాయిలో గుట్కాలు దిగుమతి చేసుకుని జిల్లావ్యాప్తంగా సరఫరా చేసే వ్యాపారులు అధికమయ్యారు. అదే స్థాయిలో అధికారులకు మామూళ్లు వెళ్తుండటంతో ఈ వ్యాపారం ఎటువంటి అడ్డంకి లేకుండా సాగుతోంది.

10,11



7

మనసు దోచే మైస్

- అమరావతికి ప్రత్యేక ఆకర్షణ
- వెంకటపాలెం వద్ద 42 ఎకరాల్లో, రూ.1220 కోట్లతో నిర్మాణం
- సువిశాల సమావేశ మందిరాలు, బిజినెస్ సెంటర్, ఫుడ్‌కోర్టులు, స్టార్ హోటళ్లు

వేట మొదలు

- ఆయేషా మీరా హత్య కేసు పునర్విచారణకు ప్రభుత్వం నిర్ణయం
- పర్యవేక్షకుడిగా విజయవాడ సీపీ గౌతమ్ సవాంగ్
- ఇప్పటికైనా అసలు దోషులను పట్టుకోవాలంటున్న తల్లితండ్రులు

8



ఆయేషా మీరా



20

అందుబాటులోకి డిజిటల్ విద్య

- మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు
- ఎన్ఆర్ఐ సహకారంతో డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ప్రారంభం



శ్రావణం.. శుభప్రదం

శ్రావణ శుక్రవారం సందర్భంగా గుంటూరు అరండల్‌పేట అష్టలక్ష్మీ దేవాలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

రైతులకు 75శాతం సబ్సిడీపై విత్తనాలు

సుమలత, ఏపీ సీడ్స్ జిల్లా మేనేజర్



ఆఫీసర్స్ వాయిస్

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో పత్తి బదులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునే రైతులకు 75 శాతం సబ్సిడీపై విత్తనాలు పంపిణీ చేస్తున్నాం. మినుము పియు - 31 అనే రకం కిలో రూ.97, పెసర ఎల్‌జిజి - 460 అనే రకం కందులు ఎల్‌జి - 41, అనే రకం విత్తనాలు 75 శాతం సబ్సిడీపై రైతులకు ఇస్తున్నాం. వరి బిపిటి - 5204 అనేరకం కిలో రూ.34, ఎన్‌ఎల్‌ఆర్-145 అనే రకంకిలో రూ.32, ఎల్‌ఎల్‌ఆర్ - 34449 అనే రకం కిలో రూ.33, ఎంటియు - 1061 రకం కిలో రూ.32 చొప్పున పంపిణీ చేస్తున్నాం. వరి విత్తనాలకు కిలో రూ.5 సబ్సిడీగా ప్రభుత్వం నిర్ణయించింది. వీటితో పాటు మినుము ఐపిఎం-2014, టిబిజి - 104 అనే రకాలు కొత్తగా మార్కెట్‌లోకి వచ్చాయి. ఈ రకాలకు 33.33 శాతం సబ్సిడీగా ఇస్తున్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే సబ్సిడీ విత్తనాలు కావాల్సిన రైతులు మండల వ్యవసాయ శాఖ అధికారులు, ఎంపీఈవోలు, ఏఈవోలకు పట్టాదారు పాస్ పుస్తకాలు, బ్యాంక్ ఖాతా పాస్ పుస్తకాల నకలు కాపీలను అందజేసి పర్మిట్లు పొందాలి. పర్మిట్లు తీసుకున్న రైతులు మండల కేంద్రం, అందుబాటులో ఉన్న ఏపీ సీడ్స్ పంపిణీ కేంద్రంలో చూపించి విత్తనాలు తీసుకోవాలి. జిల్లాలో సబ్సిడీ విత్తనాలు కావాల్సిన రైతులు 0863- 2233505, 98499 08746కు ఫోన్ చేసి తెలుసుకోవాలి.

కొత్త కొలువులు..!

● జీఎస్టీతో కామర్స్ విద్యకు పెరుగుతున్న ఆదరణ
● సబ్జెక్ట్ నిపుణులకు తక్షణం ఉద్యోగాలు

చిలకలూరిపేట అర్బన్ : జిల్లాలో వాణిజ్య పన్నుల శాఖ పరిధిలో 25వేల మంది వరకూ డీలర్లు, ఇతర వ్యాపారులు నమోదై ఉన్నారు. వాస్తవానికి వీరంతా వ్యాట్ నిమిత్తం నమోదయ్యారు. రూ.20లక్షలు దాటి వార్షిక టర్నోవర్ ఉన్న వ్యాపారులు జీఎస్టీ పరిధిలోకి వస్తారు. కొన్నింటికి పన్ను నుంచి మినహాయించిన నేపథ్యంలో ఈ సంఖ్య తగ్గే అవకాశం ఉంది. వీరితోపాటు చిన్న, పెద్ద కంపెనీలు ఉన్నాయి. ఇవన్నీ తమ వ్యాపార లావాదేవీలను డిజిటలీకరణ చేయించుకోవాల్సి ఉంది. దీనిలో పన్ను చెల్లింపుదారుల ట్రేడర్లు దీనికి సంబంధించిన సమాచారాన్ని భద్రపరచడం, అవసరమైనప్పుడు సమర్పించడం వంటివి చేయాల్సి ఉంది. గతంలో వచ్చిన వ్యాట్ పన్ను విధానానికి భిన్నంగా జీఎస్టీలో పూర్తిగా సాఫ్ట్‌వేర్ అనుసంధానం, నెట్ వర్కింగ్ వ్యవస్థతో కూడిన సాంకేతికతతో పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఈ పరిస్థితుల్లో కంప్యూటర్ సంబంధిత అంశాల నిపుణులకు, వాణిజ్య నిర్వహణ విభాగం, అకౌంటింగ్, ఫైనాన్స్ నైపుణ్యాలు ఉన్న యువతకు కొత్త ఉద్యోగవకాశాలు అందనున్నాయి. మారుతున్న కాలనుగుణంగా ప్రజావసరాలు, అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానం వల్ల నిరుద్యోగ యువత ప్రతి సాంకేతిక అంశంపై అవగాహన పెంచుకోవాల్సి ఉంది. సాధారణ బీకాం, కంప్యూటర్ కోర్సులో చేరిన విద్యార్థులు విద్యాసంవత్సరం తొలి నుంచి జీఎస్టీ విషయాలను, తాజా మార్పులపై అవగాహన పెంపొందించుకుంటే సంబంధిత ఉద్యోగాల్లో చేరే అవకాశాన్ని సులభంగా అందిపుచ్చుకోవచ్చు. దీంతో పాటు సర్వీస్ ట్యాక్స్, ఎక్సైజ్ ట్యాక్స్‌లపై నైపుణ్యాలను అందించే కాస్ట్ అకౌంటెన్సీ విభాగానికి కూడా అవకాశాలున్నాయి.



బీకాం చదువుతున్న విద్యార్థులు

స్టార్టప్ కంపెనీల్లో..

కొత్తగా వచ్చిన జీఎస్టీ వల్ల వ్యాపార లావాదేవీల్లో సులభంగా గణించి వాటికి పన్ను నిర్ధరించేలా ఖాతాలు, ఫైనాన్స్‌లకు సంబంధించిన సాఫ్ట్‌వేర్ ప్రో గ్రాంలను ఎప్పటికప్పుడు వృద్ధిచేసుకోవాల్సిన అవశ్యకత ఉంది. కొత్త సాఫ్ట్‌వేర్‌లను తయారు చేయాల్సిన ఉంటుంది. కేంద్ర నైపుణ్యాభివృద్ధి విభాగం వివరాల ప్రకారం జీఎస్టీ రాకతో ఏడాది కాలంలోనే సుమారు ఐదు లక్షల మంది వరకు వాణిజ్య విభాగంలో కంప్యూటర్ నిర్వాహకుల అవసరం ఉంటుంది.

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలో...

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పరిధిలోని జిల్లాలో 113 డిగ్రీ కళాశాలలో సుమారు 9వేల మంది విద్యార్థుల వరకు బీకాం కోర్సు అభ్యసిస్తున్నారు. వీరితోపాటు కామర్స్ పీజీ, మేనేజ్‌మెంట్ కోర్సులలో ఫైనాన్స్ విభాగం విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది బీకాంలో జీఎస్టీకు సంబంధించిన సిలబస్‌ను ప్రవేశపెట్టారు. దీంతో కామర్స్ కోర్సులకు డిమాండ్ పెరిగింది. కాగా విశ్వవిద్యాలయం పరిధిలో ఈ కోర్సును ఆన్ లైన్ విధానంలో కూడా అందుబాటులోకి తెచ్చారు. మొత్తం ఐదు భాగాలుగా ఈ కోర్సును విభజించారు. 120 గంటల నిడివి ఉన్న పాఠాలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు రూ.1,000 చెల్లించి ఇంటి నుంచే కోర్సును పూర్తి చేసే అవకాశం ఉంది. ఐదు విభాగాలు పూర్తి చేసిన వారికి ఆన్‌లైన్‌లోనే పరీక్ష నిర్వహించి, కోర్సు పూర్తయ్యాక సర్టిఫికేట్ ఇస్తారు.

పేద వాడి నుంచి ఉన్నతమైన వారి వరకు నిత్యం వినియోగించే వివిధ రకాల వస్తువుల వ్యాపార విక్రయాలపై దేశవ్యాప్తంగా ఒకే పన్ను విధానంతో కేంద్ర ప్రభుత్వం జీఎస్‌టీ(వస్తు సేవల పన్ను)చట్టాన్ని తీసుకొచ్చింది. ఇది పూర్తిగా సాంకేతికతతో అనుసంధానమైన పన్ను వ్యవస్థ. ఈ విధానంలో వ్యాపారాలు నిర్వహిస్తున్న ప్రతి చిన్న పరిశ్రమ, సంస్థలలో జీఎస్టీపై సాంకేతిక అవగాహన ఉన్న వాణిజ్య నిర్వహణ నిపుణులు అవసరం. అందుకు కామర్స్‌లో డిగ్రీ, పీజీ పట్టభద్రులకు మరింత ప్రాధాన్యం పెరగనుంది. ఈ విధానంపై పట్టు సాధించే వారికి మంచి కొలువులు దక్కనున్నాయి.

● ఉపాధికి భరోసా..



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీతో రూ.20 లక్షల టర్నోవర్ దాటిన వ్యాపార సంస్థల్లో లావాదేవీలను నమోదు చేసి డిజిటలీకరణ చేయాల్సి ఉంది. దీనికనుగుణంగా కామర్స్ తెలిసిన వారి అవసరం ఏర్పడుతుంది. దీంతో మాకు మంచి ఉపాధి అవకాశాలు కలుగుతాయని భరోసా ఉంది. ఈ ఏడాది బీకాం కోర్సులో జీఎస్టీ సిలబస్‌ను ప్రవేశపెట్టారు.

- షేక్ హసీనా, బీకాం విద్యార్థి

మంచి అవకాశం..



బీకాం చదువుతున్నా. జీఎస్టీ వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పలువురు నిపుణులు చెబుతున్నారు. కామర్స్‌తో పాటు జీఎస్టీపై మంచి పట్టు సాధించేందుకు అధ్యాపకుల సలహాలు తీసుకుంటున్నాం. దీనికి తోడు కంప్యూటర్ కోర్సులలోను శిక్షణ పొందుతున్నా. భవిష్యత్తులో మంచి అవకాశాలు పొందుతామనే ధీమా ఉంది.

- డి.గోపి, బీకాం విద్యార్థి

సద్వినియోగం చేసుకోవాలి..



ప్రస్తుతం జీఎస్టీ నేపథ్యంలో పెద్ద దుకాణాలకు విధిగా అకౌంటెంట్‌ను నియమించుకోవాలి. చిన్న దుకాణాలైతే కొంత మంది కలిసి ఒకరిని నియమించుకోవాల్సి ఉంటుంది. దీంతో వాణిజ్య శాస్త్రం చదివిన విద్యార్థులకు మంచి భవిష్యత్తు కలుగుతుంది. ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరగనున్నాయి.


- కేజీవీ చలం, కామర్స్ అధ్యాపకుడు



దుర్గగుడిలో ఆర్జిత సేవలు

- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 - 9గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 6- 6.30 గంటల మధ్య పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపం లోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 16 నుంచి సెప్టెంబర్ 21వరకు ఖాళీలు ఉన్నాయి.

ఆర్జిత సేవలు : ఆర్జిత సేవలు : కల్యాణం, ఊంజల్ సేవ, వసంతోత్సవం, ఆర్జిత బ్రహ్మోత్సవం,సహస్ర దీపాలంకరణ, విశేషపూజ సేవలకు సంబంధించి అక్టోబరు 4వ తేదీకి శనివారం జారీ చేస్తారు.

కాటేజీలు: సెప్టెంబర్ 8 నుంచి డిసెంబర్ 1 వరకు ఖాళీలు ఉన్నాయి. రూ.300ల ప్రత్యేక దర్శకం టిక్కెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టిక్కెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టిక్కెట్ల కోసం వెళ్లే భక్తులు తమ ఆధార్ కార్డును, టిక్కెట్లు ఎవరికి తీసుకుంటున్నారో వారి ఆధార్ కార్డులను తీసుకు వెళ్లాలి. సేవా టిక్కెట్లు 60 రోజుల ముందుగా, ప్రత్యేక దర్శనం టిక్కెట్లు, కాటేజీలు 120 రోజుల ముందు జారీ చేస్తారు.

ఈదర్శన్ కౌంటర్‌లు పనిచేయు వేళలు : సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు, తిరిగి సాయంత్రం 3 గంటల నుంచి 6 గంటల వరకు, ఆదివారం సాయంత్రం 7 గంటల వరకు కేంద్రం పనిచేస్తుంది. ప్రతి మంగళవారం శెలవు

- చిలకలూరిపేట టౌన్

మినీ లోకం



కాల్ మీ డాడ్ అండ్ మామ్.. డోంట్ యూజ్ టెలుగు.

అప్రమత్తతే శ్రీరామరక్ష

రహదారి భద్రతపై జిల్లావ్యాప్తంగా పోలీసుల అవగాహన ప్రదర్శనలు

గుంటూరు: జిల్లా వ్యాప్తంగా రోడ్లు రక్తసిక్తం అయ్యాయి. ప్రమాద దృశ్యాలు చూపరుల హృదయాలను ద్రవింపచేశాయి. వేగంగా వెళ్ళకుంటే పోయేదేమో... అనవసరంగా ప్రాణాలు కోల్పోయారు... జాగ్రత్తగా నడిపినట్లయితే బాగుండేది... ప్రాణాలు దక్కేవి... అంటూ ప్రతి ఒక్కరు తమలో తాము ఒక్క క్షణం ఆలోచించేలా చేశాయి. అయితే ఆయా దృశ్యాలు నిజమైన ప్రమాదాలు కావనీ, అవగాహన కోసం పోలీసులు చేపట్టిన కార్యక్రమమనీ తెలుసుకుని ఊపిరి పీల్చుకున్నారు.

నిజంగా ప్రమాదం జరిగి ఆ విధంగా మృత్యువాత పడిన వారిని చూసి ప్రజలు చలించిపోతుంటారు. ప్రమాదాలపై ప్రజల్లో అవగాహన కల్పించి మేలుకొల్పాలని రూరల్ ఎస్పీ సీహెచ్ వెంకట అప్పలనాయుడు భావించారు. అందుకు అనుగుణంగా జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ముఖ్యంగా హైవే సమీప స్టేషన్లు, పట్టణ ప్రాంతాలతో పాటు రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలైన పిడుగురాళ్ల, తెనాలి రూరల్, ఫిరంగిపురం, నకరికల్లు, వినుకొండ, చిలకలూరిపేట రూరల్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాదాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగంగా చిన్న చిన్న తప్పిదాలు, నిబంధనల అతిక్రమణ వల్ల ఎంతటి ఘోరాలు జరుగుతాయో కళ్ళకు కట్టేలా రోడ్డు ప్రమాద దృశ్యాలను ప్రదర్శించారు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జంట ప్రమాదం కారణంగా మృత్యువాత పడడం, ఘటనా స్థలంలో రక్తం ధారలు కట్టడం, ఎటువంటి దారుణ స్థితిలో వారు ప్రాణాలు కోల్పోయారో తెలియజేసేలా ఈ ప్రదర్శన (డెమో)లు సాగాయి. వీటిని చూసిన వారు నిజంగా ప్రమాదం జరిగి ప్రాణాలు కోల్పోయారేమోనని ఒక్క క్షణం ఆందోళనకు గురయ్యారు. దీంతో స్థానిక సీఐలు, ఎస్ఐలు దారిన వెళ్లే వారిని పిలిపించి రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, హెల్మెట్ ధరించకపోవడం, వాహనాలు నడుపుతూ సెల్‌ఫోన్‌లో మాట్లాడడం, నిబంధనలు పాటించకపోవడం, మితిమీరిన వేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడంవంటి కారణాలతో నిత్యం ఎందరో రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని వారికి వివరించారు. ఈ దుస్థితి మనకొద్దంటూ ప్లకార్డుల ప్రదర్శనతో అవగాహన కల్పించారు.

పలు చర్యలు...

గత నెలలో రెండు వారాల పాటు జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహనాలు నడిపే మైనర్లు, విద్యార్థుల్లో అవగాహన కల్పించడం, పట్టుపడిన చోటకే తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇవ్వవడం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. ఆ తరువాత ప్రజారోగ్యాన్ని హరించే నిషేధిత గుట్కాలపై దాడులు చేయించారు. ఆ తరువాత రహదారి భద్రతలో భాగంగా ముందుగా పోలీసులు హెల్మెట్ ధరించాలంటూ ఆదేశించి ఆ ప్రకారం ప్రతి పోలీస్ హెల్మెట్ కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నారు. వీధిబాలలు, అనాథలను సంరక్షించే కార్యక్రమాన్ని చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 69 మంది చిన్నారులను సంరక్షించారు. అందులో పలువురిని తల్లిదండ్రులకు అప్పగించగా, అనాథలను బాలుర సంరక్షణ అధికారులకు అప్పగించారు. తాజాగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కోసం ప్రజలను ఆలోచింప చేసేలా కార్యక్రమాలు చేపట్టారు.






పోలీసు కార్యాలయంలో డెమోను తిలకిస్తున్న రూరల్ ఎస్పీ అప్పలనాయుడు. రోడ్డు ప్రమాదాలపై నిర్వహించిన ప్రదర్శనలు. యువతీ యువకులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు. క్షేమంగా వెళ్ళండంటూ ప్లకార్డుల ప్రదర్శన

కుటుంబ కలహాలతో మహిళ ఆత్మహత్య

మంగళగిరి రూరల్: మండలంలోని ఆత్మకూరు గ్రామానికి చెందిన ఓ మహిళ కుటుంబ కలహాల నేపథ్యంలో బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. మంగళగిరి రూరల్ ఎస్సై కె. వాసు తెలిపిన వివరాల ప్రకారం... కె వెంకటేశ్వరమ్మ (35), వరప్రసాద్ దంపతులకు ఇద్దరు కుమారులు. కుటుంబ కలహాల నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి వెంకటేశ్వరమ్మ ఇంటి ఆవరణలోని బావిలో దూకింది. కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతుకుతుండగా బావిలో శవమై కనిపించింది. సమాచారం అందుకున్న రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని మహిళ ఆత్మహత్య



నరసరావుపేట లీగల్: మండలంలోని కోటప్పకొండ సబ్ స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని మహిళ శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడింది. పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్టు గుర్తించారు. సంఘటనా స్థలానికి రూరల్ ఎస్ఐ ఏవీ బ్రహ్మం, సిబ్బంది వచ్చి వివరాలు సేకరించారు. సమీప గ్రామాల ప్రజలను పిలిచి మహిళను గుర్తు పట్టడానికి ప్రయత్నించారు. కానీ ఎలాంటి సమాచారం తెలియలేదు. మూడు పురుగు మందుల డబ్బాలు తీసుకువచ్చి రెండింటిని తాగింది. మూడవది మృత దేహం పక్కనే పడి ఉంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృత దేహాన్ని గుర్తించిన వారు రూరల్ పోలీసులను సంప్రదించాలని ఎస్ఐ తెలిపారు. కోటప్పకొండ పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. పుణ్యక్షేత్రం కావడంతో కొత్త వారు వస్తున్నారని, ఎవరెవరు వస్తున్నారో తెలియటం లేదని వారంటున్నారు. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సీసీ కెమెరాలు ఉంటే కొంత ప్రయోజనకరంగా ఉంటుందని ప్రజలు తెలిపారు.

సాంకేతిక లోపంతో నిలిచిన శబరీ ఎక్స్‌ప్రెస్

పిడుగురాళ్లరూరల్: సికింద్రాబాద్ నుంచి తివేంద్రం వెళ్తున్న శబరీ ఎక్స్‌ప్రెస్ శుక్రవారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇంజన్లో సాంకేతిక లోపంతో మండలంలోని తుమ్మలచెరువులో నిలిచిపోయింది. సుమారు గంటసేపు నిలిచిపోవటంతో ప్రయాణికులు ఇబ్బంది పడ్డారు. అనంతరం వేరే ఇంజన్‌ను తీసుకువచ్చి దాని సహాయంతో రైలును పంపించారు.

కృష్ణానదిలో స్నానానికి దిగి యువకుడి మృతి, మరొకరి గల్లంతు

అచ్చంపేట: మండలంలోని కస్తల వద్ద కృష్ణా నదిలో మునిగి ఒక యువకుడు మృతిచెందగా, మరొకరు గల్లంతయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అచ్చంపేట మండలంలోని కొండూరు పంచాయతీ పరిధిలో గల నిండుజర్ల గ్రామానికి చెందిన దాదాపు 15 మంది ఇసుక పనుల కోసం నిత్యం వస్తున్నారు. ఇసుక పని చేసే క్రేన్ శుక్రవారం మరమ్మతులకు గురైంది. దీంతో ఖాళీ సమయం దొరకడంతో నిండుజర్లకు చెందిన పేరిపోగు చిన్నకాశయ్య (20), తోట ఏసురత్నం, దొండపాటి అజయ్, వరగాని రాజు అనే యువకులు స్నానం చేసేందుకు కృష్ణానదిలో దిగారు.

నదిలో నీళ్ళను దాటుకుంటూ కొంతదూరం వెళ్ళి స్నానంచేసి తిరిగి వచ్చే క్రమంలో అజయ్, రాజు నది పాయలు దాటారు. కాశయ్య, ఏసురత్నం పొరబాటున నీళ్ళు వేగంగా వెళ్ళే వైపు ఒకరివెంట ఒకరు వెళ్ళి ప్రవాహ వేగానికి నదిలో మునిగిపోయారు. సమీపంలోని గజ ఈతగాళ్ళు స్థానికుల సహాయంతో పడవల ద్వారా గాలించా చిన్న కాశయ్య మృతదేహాన్ని వెలికితీశారు. కోట యేసురత్నం గల్లంతయ్యాడు. అతడి కోసం సత్తెనపల్లి సీఐ కోటేశ్వరరావు, కస్తల సర్పంచ్ యంపరాల మధుసూదనరావు ఆధ్వర్యంలో గాలింపు చర్యలు చేపట్టారు.




పేరిపోగు చిన్న కాశయ్య మృతదేహం. యేసురత్నం ఆచూకీకోసం గాలిస్తున్న గజ ఈతగాళ్లు

పలువురు నాయకులు సందర్శన

కృష్ణానదిలో ప్రమాదవశాత్తు యువకులు మునిగిపోయిన సంఘటన తెలుసుకున్న క్రోసూరు మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ నందిగం ఆశీర్వాదం, క్రోసూరు జడ్పీటీసీ చిలుకా విక్టోరియా పెదబాబు, తదితరులు సంఘటనా స్థలాన్ని సందర్శించి సహాయక చర్యలలో పాల్గొన్నారు.

కొల్లిపరలో పట్టపగలే చోరీ

నల్లపూసల గొలుసు, నెక్లెస్, 2 ఉంగరాలు ఎత్తుకుపోయిన దొంగలు

కొల్లిపర: మండల కేంద్రం కొల్లిపర శ్రీజనార్దనస్వామి ఆలయం సమీపంలో పట్టపగలే ఒక ఇంట్లో దొంగతనం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.... కొల్లిపర గ్రామానికి చెందిన షేక్ అదాంబీ కుటుంబ సభ్యులు శుక్రవారం మధ్యాహ్నం చర్చికి వెళ్ళారు. ఇదే అదునుగా బావించిన గుర్తు తెలియని వ్యక్తులు అదాంబి ఇంటిలోని నల్లపూసల గొలుసు, రెండు ఉంగరాలు, రెండు బుట్టలు, ఒక నెక్లెస్, రూ. 5 వేల నగదును అపహరించారు. ఈ విషయాన్ని గమనించిన అదాంబీ వెంటనే స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. సీఐ చినమల్లయ్య, ఎస్ఐ అనిల్‌కుమార్‌రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

కందిలో విత్తనోత్పత్తిపై రైతులకు శిక్షణ

పట్లవీడు (వెల్దుర్తి): కందిపైరులో విత్తనోత్పత్తిపై శుక్రవారం మండలంలోని పట్లవీడులో రైతులకు శిక్షణ నిర్వహించారు. ముఖ్య అతిథిగా బాపట్ల రైతు శిక్షణా కేంద్రం ఏడీఏ శివకుమారి మాట్లాడుతూ రైతులకు 50 శాతం సబ్సిడీపై ఫౌండేషన్ విత్తనాలు అందిస్తున్నట్లు తెలిపారు. ట్రైకోడర్మవిరిడి జీవ శిలీంధ్ర నాశిని కేజీకి 4 గ్రాముల చొప్పున కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో లక్ష్మారెడ్డి, సర్పంచ్ కోనుగంటి శ్రీనివాసరెడ్డి,ఎంపీఈవో మస్తాన్‌వలి, పోట్లూరి రామారావు, గోరంట్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసాధికార సర్వే ద్వారా లబ్ధిదారుల గుర్తింపు: హౌసింగ్ డీఈ రవి కుమార్

రెంటచింతల: 2016లో నిర్వహించిన ప్రజాసాధికార సర్వే ప్రాతిపదికగా గృహ నిర్మాణ లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని డీఈ ఏ రవికుమార్ తెలిపారు. శుక్రవారం మండలంలోని మంచికల్లు గ్రామంలో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈ రవికుమార్ మాట్లాడుతూ సాధికార సర్వేలో పొందుపరిచిన వివరాల ఆధారంగా గృహాలు కేటాయిస్తామన్నారు. ఒకసారి గృహాన్ని పొంది, పక్కా ఇళ్లు నిర్మించుకున్న వారి పేర్లను జాబితా నుంచి తొలగించడం జరుగుతుందన్నారు. ఏఈ హనుమంతరావు మాట్లాడుతూ మండలానికి 220 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయన్నారు.

చంద్రబాబును విమర్శించే స్థాయి జగన్‌కు లేదు

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చలమారెడ్డి

మాచర్ల: ముఖ్యమంత్రి చంద్రబాబును విమర్శించే స్థాయి వైసీపీ అధినేత జగన్‌కు లేదని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చలమారెడ్డి అన్నారు. నంధ్యాలలో గురువారం జరిగిన బహిరంగ సభలో చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం పట్టణంలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చలమారెడ్డి మాట్లాడుతూ ఫ్యాక్షన్ రాజకీయాలకు మారుపేరైన జగన్ అదే ధోరణిలో మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ఎన్ని కుయుక్తులు పన్నినా ఉప ఎన్నిక గెలుపు తమదేనని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, నేరేటి వీరాస్వామి యాదవ్, వేముల దుర్గ, అబ్దుల్ జలీల్, సుభాని, సానికొమ్ము పుల్లారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సాంబిరెడ్డి, గట్ల కోటిరెడ్డి, జక్కా నరసింహారావు, కేతవరపు నాగేశ్వరరావు, షేక్ మోసిన్, కంభంపాటి అనిల్‌కుమార్, షేక్ మోదీషా, కొమెర అనంత రాములు, మస్తాన్‌వలి, వేణు, దుర్భాకుల ప్రసాద్, మున్నా నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.


జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నేతలు

జగన్ వ్యాఖ్యలు అనాగరికం: అబ్బిరెడ్డి

రెంటచింతల: ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్‌మోహన్‌రెడ్డి చేసిన విమర్శలు అనాగరికంగా ఉన్నాయని టీడీపీ మండల అధ్యక్షుడు చపారపు అబ్బిరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ బాధ్యత గల ప్రతిపక్ష నేతగా వ్యవహరించడం లేదన్నారు. రాజకీయాల్లో మొరటు భాషకు తావులేదన్నారు. నంధ్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ భారీ మెజార్టీతో గెలిచి తీరుతుందన్నారు. ఈ సమావేశంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు గొంటు సుమంత్ రెడ్డి, పీహెచ్‌సీ చైర్మన్ బోడపాటి రామకృష్ణ, టౌన్ అధ్యక్షుడు గాదే ఫాతిమామర్రెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షుడు బాలకృష్ణ, మాజీ ఎంపీపీ శౌంరిరెడ్డి నర్సిరెడ్డి, వడితే తులశ్యానాయక్, మార్కెట్ యార్డు డైరక్టర్ మున్నా ప్రభురాజు, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి ఎనిగండ్ల శ్రీనివాసరావు, సత్రశాల ట్రస్ట్‌బోర్డు ఉపాధ్యక్షుడు నీలం మల్లయ్య, బెల్లంకొండ శ్రీనివాసరావు, బాలగాని రామారావు తదితరులున్నారు.

అభద్రత భావంతో దిగజారుడు వ్యాఖ్యలు

వెల్దుర్తి: అభద్రతా భావంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని టీడీపీ మండల నేతలు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. గురువారం నంధ్యాలలో జరిగిన బహిరంగ సభలో జగన్ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతున్న చంద్రబాబు 2019 ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి అవుతారని ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రకటన విడుదల చేసిన వారిలో టీడీపీ మండల అధ్యక్షుడు కుర్రి శివారెడ్డి, దిర్శినాల శ్రీనివాసరెడ్డి, వీ వెంకటరెడ్డి, పులుసు శివారెడ్డి ఉన్నారు.

దొంగతనం కేసులన్నింటినీ ఛేదించాం: సీఐ సత్యకైలాస్‌నాథ్

మాచర్ల: దొంగతనం కేసులన్నింటినీ ఛేదించామని సీఐ సత్యకైలాస్‌నాథ్ స్పష్టం చేశారు. పట్టణంలో జరుగుతున్న దొంగతనాలపై "దొంగ దొంగ" శీర్షికన ఆంధ్రజ్యోతిలో శుక్రవారం వచ్చిన కథనంపై ఆయన స్పందించారు. ఒక ఎస్ఐ, ఐదుగురు పీసీలతో ప్రత్యేక టీం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పాత నేరస్తులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చే ప్రక్రియ చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ యేడాది ప్రారంభం నుంచి ఇప్పటికి 13 కేసులు నమోదవగా, 12 కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి సొమ్మును కూడా బాధితులకు ఇవ్వడం జరిగిందన్నారు. రింగు రోడ్డు సెంటర్లో లారీని దొంగిలించుకుపోయిన కేసును కూడా ఛేదించినట్లు వివరించారు. దొంగతనాల్లో ఎక్కువ ఆర్థికనష్టం వాటిల్లలేదని బాధితులు ఫిర్యాదు ఇవ్వకపోవడాన్ని సీఐ తప్పుపట్టారు.


సీఐ సత్యకైలాస్‌నాథ్

కంటి ఆసుపత్రికి ఎన్ఆర్ఐ రూ. 6 లక్షలు విరాళం

మాచర్లటౌన్: పట్టణంలోని డాక్టర్ పీఎస్సార్ ఆంజనేయులు మీనాక్షి కంటి ఆసుపత్రి అభివృద్ధికి ఎన్ఆర్ఐ డాక్టర్ గాడిపర్తి అచ్చయ్య గురువారం ఆసుపత్రి చైర్మన్ చిరుమామిళ్ల కృష్ణయ్యకు రూ. 6 లక్షల ఆర్థికసాయాన్ని అందించారు. ఈ సాయాన్ని హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో గల తన నివాసంలో ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి డైరెక్టర్లు చెరుకూరి నరసింహారావు, కర్నాటి వాసు, వేముల వెంకటేశ్వర్లు, డాక్టర్ అచ్చయ్య స్నేహితులు చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, బెల్లంకొండ బంగారయ్య తదితరులు పాల్గొన్నారు.


కృష్ణయ్యకు ఆర్థికసాయం చెక్కును అందజేస్తున్న డాక్టర్ అచ్చయ్య

1432 మందికి వ్యాక్సిన్: డాక్టర్ సతీష్

రెంటచింతల: మండలంలోని వివిధ పాఠశాలల 1432 మంది చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ అందించినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సతీష్ తెలిపారు. 9 నెలలు నుంచి 15 సంవత్సరాల లోపు వారందరికి వ్యాక్సిన్ వేయించాలన్నారు. వ్యాక్సిన్ వేయించుకునే ముందు ఏదో ఒకటి తిని రావాలని సూచించారు. ఇప్పటి వరకు 5166 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. శుక్రవారం ఆల్‌ఫోర్స్, బాలవికాస్(జూనియర్), వివేకా, లిటిల్ ఏంజల్స్, గిరిజన గురుకులం, ఎల్ఎల్ఆర్ స్కూల్, ఎంపీయూపీ రైలుపేట, ఉర్దూ, ఆర్‌సిఎం ఎలిమెంటరీ స్కూళ్లకు చెందిన విద్యార్థులకు వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్లు కందిమళ్ల నాగారాజు, మాధవి, విజయమ్మ, మార్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీవో.279ను రద్దు చేయాలి

మాచర్ల రూరల్: జీవో.279ను రద్దు చేయాలని కోరుతూ మున్సిపల్ కాంట్రాక్ట్ కార్మికులు శుక్రవారం కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జీలు నోటికి కట్టుకొని నిరసనకు దిగారు. ఈ జీవో వల్ల హక్కులు కోల్పోయే ప్రమాదముందని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసన తెలిపిన వారిలో వేముల వెంకట్రావు, సీతయ్య, బషీరు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి యరమల రామచంద్రారెడ్డి

మాచర్లటౌన్: అర్హులైన పేదలకు రాజకీయాలకు అతీతంగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ యరమల రామచంద్రారెడ్డి శుక్రవారం మున్సిపల్ కమిషనర్ గిరికుమార్‌ను కోరారు. అలాగే కొమ్మాళ్ల కాలువలో పూడికతీత పనులు చేపట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నకేశవ, జివి సత్యనారాయణ, పైసాసాహెబ్, దాసరి గురవయ్య, కొమ్ము కోటేశ్వరరావు, బీర్నీడి ఆదాం, టివి లక్ష్మయ్య, నాగరాజు, క్రాంతికిరణ్, నరేష్, రాజేశ్వరరావు, చింతపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

షేక్ బడేజానికి పీపుల్స్ ఛాయిస్ అవార్డు

గురజాల: 123 స్వచ్ఛ పాలిటిక్స్ సంస్థ నిర్వాహకుడు షేక్ బడేజాని పీపుల్స్ ఛాయిస్ అవార్డుకు ఎన్నికయ్యారు. సంస్థ ద్వారా ప్రజల్లో సామాజిక చైతన్యం కలిగిస్తూ రాజకీయాల్లో మార్పు కోసం నిస్వార్థంగా చేస్తున్న కృషికి ఈ అవార్డు వరించినట్లు జర్నలిస్ట్ మేగజైన్ చీఫ్ ఎడిటర్ వీవీఆర్ కృష్ణంరాజు తెలిపినట్లు బడేజానీ శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలోని ఐలాపురం హోటల్‌లో శాసనసభ డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధ ప్రసాద్ ఈ అవార్డును అందజేస్తారని అన్నారు.

యువకుడి ఆత్మహత్యాయత్నం

రెంటచింతల: ఓ యువకుడు బావిలోకి దూకి శుక్రవారం ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. ఎస్‌ఐ వై కోటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. రెంటచింతల దళితవాడకు చెందిన యర్రసాని యేసోబు హత్యకేసుకు సంబంధించి ఇటీవల బెయిల్‌పై విడుదల అయ్యాడు. దీనికి సంబంధించి మనస్థాపంతో ఉన్న యేసోబు బావిలోకి దూకాడు. స్థానికులు అతడిని రక్షించారు. ఆత్మహత్య నేరం కాబట్టి 309 సెక్షన్ కింద యేసోబుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

శుభాలనొసగే వరలక్ష్మీ వ్రతం



శ్రీచౌడేశ్వరీ ఆలయంలో వరలక్ష్మీ వ్రతంలో మహిళలు

రెంటచింతల: శ్రావణ మాసంలో మహిళలకు అత్యంత ప్రీతిపాత్రమైన వరలక్ష్మీ వ్రతం శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గృహాల్లో పసుపు తోరణాలు, మంగళ గౌరీ వ్రతాలు, నోములు నిర్వహించారు. శ్రావణమాసం నేనే అన్నట్లు లక్ష్మీ శోభ అడుగడుగునా కొట్టొచ్చినట్లు కనిపించింది. పౌర్ణమికు ముందు వచ్చే రెండో శుక్రవారం ఆచరించడం ఆనవాయితీ. మహిళలు పుత్రపౌత్రాభివృద్ధించ, సౌభాగ్యం దేహిమేరమే అనే శ్లోకాన్ని పఠించి చేతులకు కంకణాలు కట్టుకున్నారు. తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని చౌడేశ్వరీ ఆలయం, జంక్షన్‌లోని వివిధ ఆలయాలు, బాల వికాస్ స్కూల్ సమీపంలోని చౌడేశ్వరీ ఆలయం, వాసవి కన్యకా పరమేశ్వరీ ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు చేశారు.

దుర్గాదేవికి గాజులతో అలంకరణ

దుర్గి: దుర్గాదేవి ఆలయంలో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారిని గాజులతో అలంకరించారు. ఈ సందర్భంగా శ్రీచక్ర కుంకుమార్చన, లలితా సహస్రనామం, వరలక్ష్మి వ్రతం వంటి పూజాధికాలు జరిపారు. ఆలయ ప్రధాన అర్చకుడు దార్ల వీరభద్రస్వామి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు కపలవాయి సూర్యనారాయణ, నరేంద్ర, పగడాల గోపాల్ పర్యవేక్షించారు.

తండ్రికి బాలుడి అప్పగింత

మాచర్ల రూరల్: ఇంటి నుంచి పారిపోయి వచ్చిన బాలుడిని మాచర్ల పోలీసులు తండ్రికి అప్పగించారు. ప్రకాశం జిల్లా యర్రగొండపాలేనికి చెందిన కే సాగర్(8) ఇంటి నుంచి పారిపోయి లారీలో మాచర్లకు చేరుకున్నాడు. గురువారం రాత్రి ఆర్టీసీ బస్టాండ్‌లో నిద్రిస్తుండగా పోలీసులు సాగర్‌ను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి తల్లిదండ్రుల వివరాలు సేకరించారు. అనంతరం తండ్రి గురవయ్యకు ఫోన్ చేసి శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో బాలుడిని అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐలు నారాయణ, లక్ష్మయ్య, ఏఎస్‌ఐ రంగారావు, హెడ్‌కానిస్టేబుల్ ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

జగన్ వ్యాఖ్యలపై నిరసన వెల్లువ

ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా తప్పులేదంటూ వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలను టీడీపీ ఎమ్మెల్యేలు, నాయకులు తీవ్రంగా ఖండించారు. జగన్ వ్యాఖ్యలు అతడి నేర మనస్తత్వానికి నిదర్శనమని పలువురు పేర్కొన్నారు.

దోపిడీ దొంగలకు కేరాఫ్ వైసీపీ: ఎమ్మెల్యే జీవీ



వినుకొండ: దోపిడీ దొంగలకు కేరాఫ్ అడ్రస్ వైసీపీ అని గుంటూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ జగన్ పార్టీలో ఉన్న నాయకులందరూ కరుడు కట్టిన నేరస్థులేనన్నారు. సాక్షాత్తూ ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చిచంపాలంటూ వ్యాఖ్యలు చేయడం అతడి అహంకారానికి నిదర్శనం అన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న చంద్రబాబు నాయుడుని ఉద్దేశించి ఆర్థిక నేరగాడైన జగన్ ఇష్టానుసారంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు.

ప్రతిపక్ష నాయకుడు కాదు... ప్రతినాయకుడు



ఆంధ్రజ్యోతి, గుంటూరు: అధికారంలో ఉంటే దోచుకోవడం, ప్రతిపక్షంలో ఉంటే బెదిరించడమే ప్రతిపక్షనేత జగన్ నైజమని పొన్నూరు శాసన సభ్యుడు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మాట్లాడుతూ జగన్ ప్రతిపక్ష నాయకుడు కాదనీ, ప్రతినాయకుడనీ నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రిని అసభ్య పదజాలంతో దూషించడం అతని నేర ప్రవృత్తికి చిహ్నామన్నారు. జగన్‌ను చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని, జగన్‌కు నంద్యాల ఓటర్లు వైసీపీకి తగిన బుద్ధి చెబుతారని ఎమ్మెల్యే నరేంద్ర హెచ్చరించారు.

13 కేసులలో నిందితుడు జగన్‌కు ఏ శిక్ష విధించాలి



క్రోసూరు: ముఖ్యమంత్రి చంద్రబాబుపై అవాకులు, చవాకులు పేలడంతో పాటు నడిరోడ్డుపై కాల్చి చంపాలని వ్యాఖ్యానించటం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఫ్యాక్షన్ మనస్తత్వానికి నిదర్శనమని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం పెరికపాడులో ఆయన కార్యకర్తలతో మాట్లాడారు. 13 కేసుల్లో ఏ-1 నిందితుడైన జగన్‌కు ఏ శిక్ష విధించాలని ఎమ్మెల్యే ప్రశ్నించారు.

ఎన్నికల కమిషన్ కేసు నమోదు చేయాలి



రేపల్లె: రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలూ కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలను ఎన్నికల కమిషన్ సుమోటోగా తీసుకొని కేసు నమోదుచేసి అరెస్టు చేయాలని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ డిమాండు చేశారు. జగన్ అధికారంలోకి వస్తే సామాన్య ప్రజలు బతికే పరిస్థితి ఉండదని, రాష్ట్రాన్ని రావణకాష్ఠంగా మారుస్తాడని అన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అడుగడుగునా అడ్డుపడుతూ అభివృద్ధికి నిరోధకుడుగా తయారయ్యాడని సత్యప్రసాద్ దుయ్యబట్టారు.

జగన్‌పై రాజద్రోహం కేసు పెట్టాలి



బాపట్ల: ముఖ్యమంత్రిని కాల్చి చంపమన్న ప్రతిపక్ష నాయకుడు జగన్‌పై రాజద్రోహం కేసు పెట్టాలని ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తండ్రివయస్సు ఉన్న సీఎం చంద్రబాబుపై అప్రజాస్వామ్య వ్యాఖ్యలు చేయటం గర్హనీయమన్నారు. జగన్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. సభ్యసమాజంలో కొనసాగే అర్హత జగన్‌కు లేదని మండిపడ్డారు. ఉన్మాదిగా మారిపోయి మాట్లాడుతున్న జగన్‌ను పిచ్చి ఆసుపత్రికి తరలించాలన్నారు. నంద్యాల ఓటర్లు జగన్‌కు బుద్ధిచెప్పడం ఖాయమని చెప్పారు.

జగన్ చర్యలను క్రైస్తవ సమాజం హర్షించదు



ఆంధ్రజ్యోతి, గుంటూరు: క్రైస్తవాన్ని అచరిస్తున్నాని చెబుతూ జగన్‌మోహనరెడ్డి వివాస్పద వ్యాఖ్యలు చేయటం ఎంతవరకు సమంజసమని నామినేటెడ్ ఎమ్మెల్యే ఫిలిప్ సి. త్రోచర్ ప్రశ్నించారు. శుక్రవారం ఆయన గుంటూరులో మాట్లాడుతూ ఒక చెంప మిద కొడితే మరో చెంప చూపమని బైబిల్ ప్రబోధిస్తుందని చెప్పారు. జగన్ బైబిల్‌కు విరుద్ధంగా కాల్చండి, చంపండి అని పిలుపునివ్వడాన్ని క్రైస్తవులు క్షమించరన్నారు.

4 బాల్య వివాహాలు ఆగాయి

అడ్డుకున్న మహిళా ప్రతినిధులు, అధికారులు ● వధూవరుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్



వధూవరుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న మహిళా నేతలు, అధికారులు

మేడికొండూరు: మండలంలోని పేరేచర్ల గ్రామం బుడగ జంగాల కాలనీలో శుక్రవారం జరపతలపెట్టిన బాల్య వివాహాలను మహిళా ప్రతినిధులు, అధికారుల ఏకమై అడ్డుకున్నారు. దీంతో నాలుగు జంటల వివాహం నిలిచిపోయింది. వధూ వరుల ఆధార్ కార్డులు పరిశీలించిన అధికారులు వారంతా మైనర్లేనని తేల్చడంతో వారి వివాహాలను తాత్కాలికంగా వాయిదా వేసి సరైన వయస్సు వచ్చిన తరువాతే వివాహం చేయాలని వధూవరుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అప్పటి వరకు కోలాహలంగా కనిపించిన ఆ కాలనీ ఒక్కసారిగా వెలవెల బోయింది.

వివిధ ప్రాంతాలకు వలస వెళుతూ చిరు వ్యాపారాలు, సోది చెప్పుకుంటూ జీవనం సాగించే బేడ బుడగ జంగాలు పేరేచర్ల ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్నారు. వారి ఆచారం ప్రకారం నాలుగు జంటలకు శుక్రవారం వివాహాలు చేసేందుకు ఏర్పాట్లు చేశారు. విషయం తెలుసుకున్న జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళ కార్యదర్శి వేగుంట రాణి, కార్య నిర్వాహక కార్యదర్శి ఉదయలక్ష్మి, తెలుగునాడు అంగన్‌వాడీ ట్రేడ్ యూనియన్ కన్వీనర్ కొల్లి లక్ష్మి నరసమ్మ గురువారం సాయంత్రం నుంచి కాలనీ ప్రాంతంలో పర్యటించారు. వివాహాలు అపేందుకు మహిళా ప్రతినిధులు కాలనీకి వచ్చారని తెలుసుకున్న వధూవరులు బంధువులు ఇక్కడ వివాహాలు ఏమీ జరగడం లేదని చెప్పారు. ఎన్ని ప్రశ్నలు వేసినా వివాహాలకు సంబంధించిన సమాచారం చెప్పేందుకు ససేమిరా అనడంతో వారు తిరిగి వెళ్లిపోయారు. మహిళా ప్రతినిధులు తిరిగి రారని బావించిన కాలనీ వాసులు శుక్రవారం వివాహల ఏర్పాట్లు పూర్తి చేసి సాయంత్రం మూడు గంటల సమయంలో వివాహం చేసేందుకు సిద్దమయ్యారు. వీరి ప్రయత్నాన్ని తెలుసుకున్న మహిళా ప్రతినిధులు వివాహాలు జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని అడ్డుకున్నారు. అనంతరం ఐసీడీఎస్ అధికారులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న నల్లపాడు సీడీపీవో మేరి భారతి, ఏసీడీపీవో ఎం. గౌర శంకరి, సూపర్‌వైజర్ పద్మావతి... వధూవరుల వయస్సును పరిశీలించి వారంతా మైనర్లేనని నిర్ధారించారు. వివాహాలు నిలిపివేయాలనీ, లేదంటే పోలీసులకు పిర్యాదు చేస్తామని హెచ్చరించడంతో నిలిపి వేశారు. చిన్న వయస్సులో పెళ్లి చేయడం వల్ల జరిగే దుష్ఫలితాల గురించి వధూవరుల తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. తాము పెళ్లిళ్ల జరపబోమని, యుక్త వయస్సు వచ్చిన తరువాతనే వివాహం చేస్తామని తల్లిదండ్రులు అంగీకరించారు. వారి వద్ద నుంచి లిఖిత పూర్వక ఒప్పంద పత్రాన్ని తీసుకున్నారు.

భారాన్ని భరించలేకే పెళ్లిళ్లు

సంచార జీవితం గడిపే తామంతా ఉదయాన్నే నిద్ర లేచిన దగ్గర నుంచి రాత్రి వరకు ఇళ్లు వదలి వెళుతుంటామని, ఈడు వచ్చిన ఆడ పిల్లలను ఇంటి వద్ద ఉంచి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని తల్లిదండ్రులు చెబుతున్నారు. అటువంటి భారం నుంచి బయట పడేందుకు చిన్న వయస్సులోనే ఆడ పిల్లలకు పెళ్లిళ్లు చేయాల్సి వస్తున్నదని అంటున్నారు. 13 ఏళ్లు దాటిన ఆడ పిల్లలను ఎవరైనా ముట్టుకుంటే తమ కట్టుబాటు ప్రకారం అతడికే ఇచ్చి వివాహం జరిపించాల్సి ఉంటుందని చెప్పారు.

బాల్య వివాహం దురాచారం

పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలతో సంబంధం లేకుండా చిన్న వయస్సులో పెళ్లి చేయడం దురాచారమేనని జిల్లా తెలుగుదేశం పార్టీ మహిళ కార్యదర్శి వేగుంట రాణి చెప్పారు. బాల్య వివాహాలు అడ్డుకున్న ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముక్కు పచ్చలారని చిన్నారులకు పెళ్లి చేయడం ఆందోళన కలిగించే అంశమని అన్నారు. బాల్య వివాహాల జరిగితే చిన్న వయస్సులోనే గర్భం దాల్చడం వల్ల అనారోగ్యంతో జీవించాల్సి ఉంటుందని అన్నారు.

వీవీఐటీ అధ్యాపకుడికి పీహెచ్‌డీ

పెదకాకాని: వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (వీవీఐటీ)లో సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పని చేస్తున్న కొలగంటి పవన్‌కుమార్‌కు డాక్టరేట్ లభించిందని కళాశాల ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ తెలిపారు. ఆయన పరిశోధన పత్రం 'కాంప్లికేషన్స్ ఆన్ ఎక్వైరింగ్ కమ్యూనికేషన్ స్కిల్స్ - ఎ కేస్ స్టడీ'కు ఈ డాక్టరేట్ లభించింది. కోనేరు లక్ష్మయ్య విశ్వవిద్యాలయం ఈ డాక్టరేట్ ప్రదానం చేసింది. కేఎల్ యూనివర్సిటీకి చెందిన డాక్టర్ జి మోహనాచార్యులు పీహెచ్‌డీకి గైడ్‌గా వ్యవహించారు. డాక్టరేట్ సాధించిన కొలగంటి పవన్‌కుమార్‌ను ఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్, ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జునరెడ్డి, ఎస్ అండ్ హెచ్‌వో విభాగాధిపతి డాక్టర్ వి రఘురాం అభినందించారు.



ప్రొఫెసర్ కొలగంటిని అభినందిస్తున్న ఛైర్మన్ విద్యాసాగర్

భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య



పావని మృతదేహం

రేపల్లె: వివాహేతర సంబంధం ఉందంటూ వేధించడంతో మనస్తాపానికి గురై వివాహిత ఆత్మహత్య చేసుకొన్న సంఘటన గుడ్డికాయలంకలో జరిగిందని ఎస్పై రవీంద్రారెడ్డి శుక్రవారం తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం... రేపల్లె మండలం గుడ్డికాయలంక గ్రామానికి చెందిన బొర్రా పావని(23)కి కృష్ణాజిల్లా చల్లపల్లికి ఆరేపల్లి రామకృష్ణతో గత మే నెల 7న వివాహం జరిగింది. పావని అత్తగారింటి వద్ద 16 రోజులు కాపురం చేసింది. తర్వాత ఆమెకు వివాహేతర సంబంధం ఉందని భర్త వేధింపులకు గురిచేయడంతో తట్టుకోలేక పుట్టింటికి తిరిగి వచ్చింది. రామకృష్ణ హైదరాబాద్‌లో కారు డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు.

గురువారం రాత్రి రామకృష్ణ, పావని వాళ్ల తల్లిదండ్రులతో పెద్దల సమక్షంలో చర్చలు జరిగాయి. పావనిని హైదరాబాద్‌లో కాపురానికి తీసుకెళతామని భర్త ఒప్పందాన్ని కుదుర్చుకున్నాడు. చల్లపల్లిలో ఉండగానే ఎన్నో బాధలు పెట్టాడని, హైదరాబాద్ తీసుకెళ్లి ఎన్ని బాధలు పెడతాడోనని భయపడిన ఆమె శుక్రవారం ఉదయం 9 గంటల సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, త్వరలో నిందితుడ్ని అరెస్టు చేస్తామని పోలీసులు తెలిపారు. పావని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

430 బస్తాల...

రేషన్ బియ్యం పట్టివేత

దాచేపల్లి: రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్న లారీని, ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. దాచేపల్లి ఎస్‌హెచ్ఓ కట్టా ఆనంద్ శుక్రవారం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి: గ్రామంలోని ముత్యాలంపాడు రోడ్డులో పాల కేంద్రం సమీపంలో రాత్రి ఎనిమిదిన్నర గంటల సమయంలో 430 టిక్కీల రేషన్ బియ్యం తరలిస్తున్నట్లు పోలీసులకు సమాచారమందుకున్నారు. దీంతో పోలీసులు బందోబస్తుతో హఠాత్తుగా దాడి చేశారు. లారీ వద్ద నుంచున్న లారీ డ్రైవర్‌తోపాటు మరో నలుగురు వ్యక్తులు బియ్యాన్ని లారీలోకి లోడు చేస్తున్నారు. వారిని అదుపులోకి తీసుకున్నారు. లారీని స్టేషన్‌కు తరలించారు. దాచేపల్లి నుంచి తెలంగాణలోని హాలియా, మిర్యాలగూడెం వంటి ప్రాంతాలకు రేషన్ బియ్యం తరలించడం ఈ ప్రాంతం వ్యాపారులకు ఆనవాయితీగా ఉంది. ఇటీవల కాలంలో పోలీసులు కట్టుదిట్టంగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట పడుతోంది. కార్యక్రమంలో దాచేపల్లి ఎస్ఐ శివయ్య, ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

మనసు దోచే 'మైస్'


హైదరాబాద్ హైటెక్స్

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

- వెంకటపాలెం వద్ద 42 ఎకరాల్లో, రూ.1220 కోట్లతో నిర్మాణం
- 6,000- 10,000 సీటింగ్‌తో భారీ కన్వెన్షన్ సెంటర్, మల్టీప్లెక్స్, దుకాణాలు
- ఏసీ ఎగ్జిబిషన్ హాల్స్, వీఐపీ, వీవీఐపీ లాంజ్‌లు, కమర్షియల్ ప్లేసెస్
- కల్చరల్ ఎరీనా, 24-7 హైస్ట్రీట్, జెట్టీలతో రివర్‌ఫ్రంట్ డెవలప్‌మెంట్
- స్మార్ట్‌గా, కాలుష్యరహితంగా నిర్మాణానికి ఏపీసీఆర్డీయే చర్యలు

ఆర్థిక, సాంస్కృతిక, వాణిజ్యరంగాల త్రివేణిసంగమంగా రాజధానిని మార్చి, ప్రపంచంలోని అత్యుత్తమ నగరాల్లో దానిని ఒకటిగా తీర్చిదిద్దే లక్ష్యంతో అమరావతిలో ప్రతిపాదించిన 'మైస్ హబ్' పలు ప్రత్యేకతల సమాహారంగా రూపుదిద్దుకోనుంది. మరొక మాటలో చెప్పాలంటే.. దేశ, విదేశాలకు చెందిన వారిని సూదంటురాయిలా ఆకర్షించే ప్రముఖ సందర్శనీయస్థలంగా, నిరంతరం జీవచైతన్యంతో తొణికిసలాడే ప్రదేశంగా వెలుగొందనుంది. తద్వారా అటు అమరావతిని నిజమైన 'ప్రజా రాజధాని నగరం'గా చేస్తూనే ఇటు దాని అభివృద్ధికి ఎంతో అవసరమైన ఆర్థిక కార్యకలాపాలు పెద్దఎత్తున సాగేందుకు తోడ్పడి, భారీ ఆదాయవనరుగా నిలవబోతోంది.

న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్, గుజరాత్‌లోని మహాత్మా మందిర్, హైదరాబాద్‌లోని హైటెక్స్ వంటి ఇలాంటి నిర్మాణాలు పెక్కింటిని పరిశీలించిన అనంతరం ఏపీసీఆర్డీయే అమరావతికి ఉన్న ప్రత్యేకతలను జతకలిపి, మన 'మైస్'ను మరింత ఆకర్షణీయంగా మలిచేందుకు చర్యలు తీసుకుంటోంది.

రాజధాని ప్రాంతంలోని వెంకటపాలెం వద్ద కృష్ణానది కరకట్టకు, సీడ్‌యాక్సెస్ రోడ్డుకు మధ్యన 42 ఎకరాల్లో ఈ 'మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్ అనే ఆంగ్లపదాల్లోని తొలి అక్షరాల కూడిక)' ఏర్పాటు కానుంది. దీని నిర్మాణానికి రూ.1220 కోట్లు అవసరమని ఏపీసీఆర్డీయే అంచనా వేసింది. 2 దశలుగా రూపొందనున్న మైస్‌లో ముందుగా ఫేజ్-1 (రూ.535 కోట్లు), అది పూర్తయిన తర్వాత ఫేజ్-2 (రూ.685 కోట్లు)కు సంబంధించిన పనులను పీపీపీ (పబ్లిక్, ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్) విధానంలో చేపట్టనున్నారు.

కొన్ని నెలల్లోనే ఫేజ్-1 పనులను ప్రారంభించాలనుకుంటున్న సీఆర్డీయే ఈ రంగంలో అనుభవం, నైపుణ్యమున్న ప్రఖ్యాత సంస్థలను గుర్తించేందుకు ఇప్పటికే 'ఆర్.ఎఫ్.క్యు. (రిక్వెస్ట్ ఫర్ క్వాలిఫికేషన్)'లను కూడా ఆహ్వానించింది. డిజైన్ రూపకల్పన, నిధుల సమీకరణ, నిర్మాణం, నిర్వహణ, అనంతరం బదిలీ (డి.ఎఫ్.బి.ఒ.టి.) ప్రాతిపదికన ఆ రంగంలో పేరొందిన సంస్థలు లేదా కన్సార్షియానికి అప్పగించేందుకు ప్రి- క్వాలిఫికేషన్ బిడ్లను పిలిచింది.


న్యూఢిల్లీలోని ప్రగతి మైదాన్

ఐకానిక్ డిజైన్లు.. అన్నింటా స్మార్ట్..!

మైస్‌లో భాగంగా రూపొందబోయే కన్వెన్షన్ సెంటర్, ఎగ్జిబిషన్ హాల్ భవనాల డిజైన్లు అత్యంత ఆకర్షణీయంగా ఉండాలని సీఆర్డీయే భావిస్తోంది. పైగా ఈ ప్రాంగణం మొత్తాన్ని పూర్తిగా 'స్మార్ట్'గా (పూర్తిగా వ్యర్థరహితం, స్మార్ట్ భవనాలు, విద్యుత్తుకాంతులు తదితర) రూపొందించడం ద్వారా దీనిని ప్రపంచంలోనే అతి మేలైన స్మార్ట్ ప్రదేశంగా తీర్చిదిద్దాలనుకుంటోంది. 'నో ట్రాఫిక్ జోన్'గా ఉండబోయే ఇందులో మోటారు వాహనాలను అనుమతించకుండా బ్యాటరీ కార్లను వినియోగిస్తారు.

'మైస్'లో ఏమేం ఉంటాయంటే..

మెగా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (ఎన్.ఐ.సి.సి.).. ఎగ్జిబిషన్ హాల్స్..

- భారీ సమావేశాలు, సమ్మేళనాలు, ఇతర కార్యక్రమాలను జరుపుకునేందుకు వీలుగా ఇందులో 6,000 సీటింగ్ సామర్థ్యంతో ఒక ప్రధాన ప్లీనరీ కన్వెన్షన్ హాలును నిర్మిస్తారు. అవసరమైతే దీనిని చిన్న చిన్న హాళ్లుగా విడగొట్టుకునే వీలు కల్పిస్తారు. ఈ హాలును పక్కనే రాబోయే ఏసీ ఎగ్జిబిషన్ హాల్స్‌కు అనుసంధానించడం ద్వారా ఒకే చోట 10,000 మంది ఆసీనులయ్యేలా చూస్తారు.
- కళలు, వ్యాపారాలకు సంబంధించిన ప్రదర్శనలకు నెలవుగా ఉండే ఎగ్జిబిషన్ హాల్స్ (2) తొలిదశలో ఒక్కొక్కటి 4,500 చదరపు మీటర్లలో వస్తాయి. అవసరమైతే మరో 4,500 చ.మీ.ల చొప్పున వీటిని విస్తరించుకునే వీలుంటుంది. తాత్కాలిక, ఓపెన్ ఎయిర్ ఎగ్జిబిషన్లు నిర్వహించుకునేందుకు వీలుగా వీటికి చేరువలోనే అదనపు స్థలాలనూ కేటాయిస్తారు.
- అత్యాధునిక సౌకర్యాలతో మీటింగ్ హాల్స్ ఉంటాయి. కావాలనుకుంటే వాటిని విడగొట్టుకుని, చిన్నపాటి సమావేశగదులుగా మార్చుకునే వీలు కల్పిస్తారు. వీటికి అనుసంధానించి బిజినెస్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తారు.
- సువిశాల వీఐపీ, వీవీఐపీ లాంజ్‌లను నిర్మిస్తారు. వీవీఐపీలకు ప్రత్యేక ప్రవేశమార్గాలను కల్పిస్తారు.
- సుమారు 5,000 చ.అ.లలో భారీ ఫుడ్ కోర్టును ఏర్పాటు చేస్తారు.

5 లక్షల చదరపుటడుగుల్లో వినోదకేంద్రం..

మనోల్లాసానికి ఉద్దేశించిన మల్టీ ఎంటర్‌టైన్‌మెంట్ కాంప్లెక్స్‌ను 5 లక్షల చదరపుటడుగుల్లో నిర్మిస్తారు. ఇందులో మల్టీప్లెక్స్, వివిధ వాణిజ్య దుకాణాలు, ఫుడ్ కోర్టులు ఉంటాయి. అంటే ఇక్కడికి వచ్చిన వారు ఒకే ప్రాంగణంలో అటు వినోదాన్ని, ఇటు చవులూరించే పలు ప్రదేశాల ఆహారాన్ని పొందుతారన్న మాట.

పర్యాటకాభివృద్ధికి నదీతీర ఆకర్షణలు..

అమరావతికి అభిముఖంగా ఉన్న కృష్ణానదీ తీరాన్ని ప్రఖ్యాత రివర్‌ఫ్రంట్ టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి పరచడంలోనూ ఈ మైస్ కీలక పాత్ర పోషించనుంది. ఇందులో భాగంగా దీనిలో కళా, సాంస్కృతికరంగాలకు అద్దం పట్టే కల్చరల్ ఎరీనాను నిర్మించి, ఎక్కడెక్కడి కళాభిమానులనూ ఆకర్షిస్తారు. రేయింబవళ్లూ కళకళలాడే 'హై- స్ట్రీట్'ను, నదీవిహారానికి, సాహస జలక్రీడలకు అవకాశం కల్పించే జెట్టీని నిర్మిస్తారు.

- ఇతర ప్రాంతాల నుంచి వచ్చి, అమరావతిలో కొన్ని రోజులు ఉండాలనుకునే సందర్శకుల కోసం స్టార్ హోటళ్లను నిర్మిస్తారు. 250 గదుల 5 స్టార్, 300 గదులతో 3 స్టార్ హోటళ్లను నిర్మించాలని భావిస్తున్నారు.
- ఇవి కాకుండా.. నేత్రపర్వం గొలిపే జలవనరులు, పచ్చదనం అడుగడుగునా సాక్షాత్కరించేలా చూడడం ద్వారా అమరావతిని నిర్మించనున్న 'బ్లూ- గ్రీన్ కాన్సెప్ట్'నకు ఇందులో పెద్దపీట వేస్తారు.
- ప్రతి భవనానికి అనుబంధంగా మల్టీలెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్‌లను నిర్మించి, పార్కింగ్ ఇక్కట్లకు ఏమాత్రం ఆస్కారం లేకుండా చూడనున్నారు.

దుర్గమ్మకు వస్త్ర ప్రసాద సమర్పణ

ఆరు రకాల చీరలను ఎంపిక చేసిన దేవస్థానం

ఆంధ్రజ్యోతి, విజయవాడ: దుర్గమ్మకు ప్రతినిత్యం వేకువ జామున వస్త్రప్రసాద సమర్పణ కార్యక్రమం చేపట్టారు. అమ్మవారికి విశేష అలంకారంలో భాగంగా విశేషమైన కంచి పట్టుచీరలనే సమర్పించాలి. అమ్మవారి ఇష్టానుసారంగానే భక్తులు సమర్పించేందుకు దేవస్థానం ఆరురకాల కంచి పట్టుచీరలను ఎంపిక చేసి తన వైబ్‌సైట్‌లో పేర్కొంది. ఆరు రకాలుకు కోడ్ నెంబర్లు కూడా ఇచ్చారు. వెబ్‌సైట్ ద్వారా కూడా వీటిని బుక్ చేసుకోవచ్చు. 0209 కోడ్ గల చీర ధర రూ.17,260, 0203 కోడ్ చీర ధర రూ.15,710, 0205 కోడ్ చీర ధర రూ.15,260, 0199 కోడ్ చీర ధర రూ.9970, 0207 కోడ్ చీర ధర రూ.8930, 0200 కోడ్ చీర ధర రూ.8790గా పేర్కొన్నారు.

16న ఏపీ పోలీసు హెడ్‌క్వార్టర్స్ ప్రారంభం

- అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మాణం
- డీజీపీ సాంబశివరావు వెల్లడి
- నిర్మాణ పనుల పరిశీలన


పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను పరిశీలిస్తున్న డీజీపీ సాంబశివరావు

మంగళగిరి టౌన్: మంగళగిరి ఏపీఎస్పీ ఆరవ పటాలం ఆవరణలో నూతనంగా నిర్మితమైన ఆంధ్రప్రదేశ్ పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను ఈ నెల 16వ తేదీన ప్రారంభించనున్నట్టు డీజీపీ నండూరి సాంబశివరావు ప్రకటించారు. హెడ్‌క్వార్టర్స్ నిర్మాణ పనులు ఇప్పటికే పూర్తయ్యాయి. డీజీపీ సాంబశివరావు శుక్రవారం సాయంకాలం రాష్ట్ర పోలీసు కార్యాలయాన్ని సందర్శించి భవన నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 16న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పోలీసు హెడ్‌క్వార్టర్స్ భవనాలను ప్రారంభిస్తారని చెప్పారు. అతి తక్కువ కాలంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి మంగళగిరిలో డీజీపీ కార్యాలయం, పోలీసు హెడ్‌క్వార్టర్స్‌ను నిర్మించడం జరిగిందన్నారు. రాష్ట్ర విభజన తరువాత ఏపీకి రావలసిన 2,700 మంది పోలీసు సిబ్బంది ఏపీకి తరలివచ్చేందుకు సిద్ధంగా వున్నారని చెప్పారు. కొత్తగా రాష్ట్రానికి తరలివస్తున్న పోలీసు సిబ్బందికి వసతి సౌకర్యాలు కల్పించేందుకు మంగళగిరి, పరిసర ప్రాంతాల్లోని ప్రైవేటు అపార్టుమెంట్లలో ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో జాతీయ రహదారి వెంట మద్యం షాపులను తొలగించడం సత్ఫలితాలను ఇస్తోందన్నారు. ఈ చర్యలతో రోడ్డు ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గిందని డీజీపీ సాంబశివరావు తెలిపారు.

రాజధాని నిర్మాణానికి వ్యతిరేకం కాదు

- నదీ పరివాహక ప్రాంతం దెబ్బ తినకుండా నిర్మించాలి
- జల వనరులను సంరక్షించాలి
- 'వాటర్ మ్యాన్' డాక్టర్ రాజేంద్రసింగ్
- కమిటీ పర్యటనను అడ్డుకున్న రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు

తాడేపల్లి/మంగళగిరి రూరల్/తుళ్లూరు: తాము రాజధాని నిర్మాణానికి వ్యతిరేకం కాదని రామన్ మెగసెసె అవార్డు గ్రహీత, కృష్ణానది పరిశీలన పరిరక్షణ, యాత్ర కమిటీ సభ్యుడు డాక్టర్ రాజేంద్రసింగ్ అన్నారు. నదీ పరివాహక ప్రాంతం దెబ్బ తినకుండా ఎలా నిర్మించాలలో తెలిపేలా ఓ పుస్తకాన్ని కూడా ముద్రించి అందించామని, అయితే తాము ఈ పుస్తకం ప్రభుత్వానికి ఇచ్చేసరికే రాజధాని నిర్మాణ మ్యాప్ సిద్ధమైందని అధికారులు చెప్పారన్నారు. శుక్రవారం కమిటీ సభ్యులతో కలిసి కొండవీటివాగు పరిశీలనకు వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడారు. ఫ్లడ్ బ్యాంకుల వద్ద నిర్మాణాలు చేపట్టరాదన్నారు. రాజధాని రైతు, రైతు కూలీల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యుడు అనుమోలు గాంధీ మాట్లాడుతూ సీఆర్‌డీఏ క్యాపిటల్ రీజియన్ డిస్ట్రిక్ట్ అథారిటీగా మారిందన్నారు. ఈ సందర్భంగా నిర్వాసితులు డాక్టర్ కన్నారావు నాయుడు, నిర్మలత, వీరాస్వామి, బోసురెడ్డి బాలాజీరెడ్డి, సంజీవరెడ్డి తదితరులు కమిటీకు రాజధాని వల్ల రైతులు ఇబ్బందులను వివరించారు. మూడు పంటలు పండే భూములు ప్రభుత్వానికి ఇవ్వమని చెప్పారు.




కమిటీ ప్రతినిధులతో మాట్లాడుతున్న రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు. రైతు పరిరక్షణ సమితి, ఉండవల్లి స్థానికుల తోపులాట

తీవ్ర వాగ్వాదం

కొండవీటివాగు ప్రాంతానికి వచ్చి స్థానికులతో మాట్లాడుతున్న సమయంలో రాజధాని రైతు పరిరక్షణ సమితి నేతలు బెల్లంకొండ నరసింహారావు, పద్మలత, కళ్లం పానకాలరెడ్డి, దామినేని శ్రీనివాస్, రామారావు తదితరులు అక్కడకు వచ్చి రాజధాని వల్ల రైతులకు మేలే నని, కొండవీటివాగు ముంపు నివారణకు ప్రభుత్వం లిఫ్ట్ పనులు చేపడుతుందని రైతులు వేలాది భూములు కూడా ఇచ్చారని చెప్పారు. ఈ సమయంలో భూములివ్వని స్థానికులు, భూములిచ్చిన రైతుల మధ్య తీవ్ర వాగ్వాదం జరగడంతో పోలీసులు కలుగజేసుకుని ఇరు వర్గాలను పంపించి వేశారు. నీరుకొండలో కమిటీ సభ్యులతో రాజధాని రైతు పరిరక్షణ సమితి ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించారు. మాట్లాడకుండా కమిటీ సభ్యులు వెళ్లిపోతుండగా రైతులు అడ్డుకున్నారు. భూములిచ్చిన రైతుల వివరణ కూడా వినాలంటూ పట్టుబట్టారు. తుళ్లూరులో మాట్లాడదామని కమిటీ ప్రతినిధులు వెళ్లిపోయారు. తుళ్లూరులో రాజేంద్రసింగ్ బృందాన్ని రైతులు అడ్డుకున్నారు. ఒక సమయంలో సహనం కోల్పోయిన రైతులు దాడికి దిగబోయారు. వాహనాలకు తగిలించిన ఫ్లెక్సీలను చించేశారు. పోలీసులు కలుగజేసుకొని రైతులను శాంతిపజేయటంతో పరిస్థితి సద్దుమణిగింది. అనంతరం తుళ్లూరు సాయిబాబా కల్యాణ మండలంలో చర్చాగోష్ఠి నిర్వహించారు. రాజధానికి స్వచ్ఛందంగా 98 శాతం మంది రైతులు భూములు ఇచ్చినట్టు కొందరు రైతులు వివరించారు. మిగిలిన 2 శాతం మంది భూములు ఇవ్వకపోగా గ్రీన్ ట్రిబ్యునల్, కోర్టులలో కేసులు వేసి రాజధానిని అడ్డుకునే యత్నాలు చేస్తున్నారని తెలిపారు. అటువంటి వారి తరపున మీరు రావటం ఆగ్రహం కలిగించిందని చెప్పారు. చర్చా గోష్ఠిలో రాజేంద్రసింగ్ మాట్లాడుతూ నీటి సంరక్షణ, నదుల పరిరక్షణ కోసం జాతీయస్థాయిలో 101 యాత్రలు చేశామని వివరించారు. రాజధాని రైతులు అపార్థం చేసుకోవద్దని విన్నవించారు. నది లోపల నిర్మాణాలు చేయరాదని చెపుతున్నామన్నారు. విక్రమ్‌సోనీ మాట్లాడుతూ ఢిల్లీ నగరాన్ని యమున ఒడ్డున నిర్మించటంతో ప్రజలు నీటిని కలుషితం చేశారన్నారు. భూగర్భ నీటి నిల్వలకు ఇసుక కారణం కనుక దానిని తొలగించటం మంచిది కాదన్నారు. రాజధాని అమరావతికి ఎటువంటి వరద ముప్పు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు సీఆర్‌డీఏ అధికారి ప్రసాద్ బాబు రాజేంద్రసింగ్, విక్రం సోనీలకు వివరించారు. అనంతరం రాజేంద్రసింగ్, విక్రం సోనీకి రైతులు శాలువా కప్పి సన్మానించారు.

భవిష్యత్‌లో లక్షల మందికి ఉపాధి అవకాశాలు

స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

నరసరావుపేట టౌన్ : రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు వస్తున్నాయి... క్షేత్రస్థాయిలో పనిచేసే వారు లక్షల మంది కావాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శుక్రవారం కోటప్పకొండ టీటీడీసీలో నెహ్రూ యువ కేంద్ర నేషనల్ యూత్ వాలంటీర్ ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కోడెల మాట్లాడుతూ మూడు సంవత్సరాలు వయస్సు వున్న కొత్త రాష్ట్రం అభివృద్ధి, సమస్యలు, సంక్షేమం, సమస్యలతో అడుగులు వేస్తుందన్నారు. అన్నింటినీ తట్టుకొని అనేక సంక్షేమ పథకాలు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో వాటి గురించి చెప్పటానికి శిక్షణ పొందిన వాలంటీర్లు సమాధానం కావాలన్నారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు. వర్షపు నీటిని



వాలంటీర్లకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు

వడిసి పట్టాలని సూచించారు. అనంతరం శిక్షణ పొందిన గుంటూరు, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల వాలంటీర్లకు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో నెహ్రూ యువ కేంద్ర సూపరింటెండెంట్ సీతారామ్, కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, డీఆర్‌డీఏ ట్రైనర్లు ఎస్ శ్రీనివాస్, పద్మ, వంశీ, కే క్రాంతి, జేడీఎం జీ నాగ మల్లేశ్వరి, సంజీవిని ప్రకృతి చికిత్సాలయంకు చెందిన డాక్టర్ రాకేష్, డీఆర్‌డీఏ పీడీ హబీబ్ బాషా, వివిధ జిల్లాల శిక్షణ పొందిన వాలంటీర్లు పాల్గొన్నారు.

క్లస్టర్ల ద్వారా చేనేత సంక్షేమం

- చేనేత జౌళిశాఖ ఎండీ బాషా



ఆంధ్రజ్యోతి, గుంటూరు: రాష్ట్రంలో క్లస్టర్ల ద్వారా చేనేత కార్మికులకు వివిధ రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆ శాఖ ఎండీ జవహర్ బాషా తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని ఐదు జిల్లాల్లో 34 క్లస్టర్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఈ క్లస్టర్ల ద్వారా వివిధ రకాల కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 7న విజయవాడలో జాతీయస్థాయిలో చేనేత దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రూ.70 కోట్లతో క్లస్టర్లుగా ఏర్పాటు చేసి చేనేత కార్మికుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుతున్నట్లు చెప్పారు. వీవింగ్, డైయింగ్, డిజైనింగ్‌లో శిక్షణ ఇచ్చామన్నారు. ప్రకాశం జిల్లాలో 16, గుంటూరులో 15, శ్రీకాకుళం, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ఒక్కో క్లస్టర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ క్లస్టర్లలో శిక్షణ పొందిన చేనేత కార్మికులకు 90 శాతం సబ్సిడీపై ఆధునిక పరికరాలు ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 7,360 మందికి వీటిని పంపిణీ చేస్తామన్నారు. ఒక్కొక్క పరికరం రూ.3,250గా నిర్ణయించారు. దీనిలో లబ్ధిదారులు రూ.325 చెల్లించాలి. ప్రభుత్వం రూ.2,925 సబ్సిడీ ఇస్తుందన్నారు. క్లస్టర్లలో సొంత భవనాలు నిర్మించుకోవడానికి రూ.50 లక్షలు మంజూరు చేశామన్నారు. 3వేల చదరపు గజాల స్థలాన్ని ఉచితంగా ఇస్తే వెంటనే భవనాన్ని నిర్మిస్తామన్నారు. కార్మికులకు వృత్తి నైపుణ్యాన్ని పెంచడానికి క్లస్టర్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్, డిజైనర్, మార్కెటింగ్‌లకు 45 మంది ఉద్యోగులను నియమించామని తెలిపారు.

వేట మొదలు..!

- ఆయేషా మీరా హత్య కేసు పునర్విచారణకు ప్రభుత్వం నిర్ణయం
- పర్యవేక్షకుడిగా విజయవాడ సీపీ గౌతమ్ సవాంగ్
- అసలు దోషులను పట్టుకోవాలి: తల్లిదండ్రులు

తెనాలి : అనేక అనుమానాలు ఊహించని ఎన్నో మలుపులు తిరుగుతూ వచ్చిన.. అతి కిరాతకంగా హత్యకు గురైన తెనాలి విద్యార్థిని ఆయేషామీరా హత్య కేసు వెనక అసలు నిందితుల కోసం మళ్లీ వేట మొదలైంది. పదేళ్ల సుదీర్ఘ విచారణ తర్వాత పోలీసులకు మాయని మచ్చని మిగిల్చిన కేసు మిష్టరీ ఇప్పుడు వాళ్లకే సవాలుగా నిలిచింది. ప్రత్యేక దర్యాప్తు బృందంతో ఈ కేసును తిరిగి విచారణ జరిపించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సర్వత్రా హర్షం వ్యక్తమౌతోంది. తెనాలికి చెందిన షంషాద్‌బేగం, సయ్యద్ ఇక్బాల్ బాషా దంపతుల కుమార్తె ఆయేషా మీరా విజయవాడ దగ్గర లోని ఇబ్రహీంపట్నంలో బీ ఫార్మసీ చదువుతూ తాను ఉంటున్న దుర్గా ఉమెన్ హాస్టల్‌లో 2007 డిసెంబర్ 27న హత్యకు గురైంది. ఈ హత్య కేసు దేశవ్యాప్తంగా అప్పట్లో సంచలనం రేకెత్తించింది. ఈ హత్య వెనుక రాజకీయ హస్తం ఉందన్న ఆరోపణలతో మరింత ప్రాముఖ్యత సంతరించుకుంది. కేసుకు సంబంధించి ఆమె తల్లితండ్రుల ఆరోపణలు ఒక విధంగా ఉంటే పోలీసుల విచారణ మాత్రం వీటికి పూర్తి విరుద్ధంగా సాగిపోయింది. ఈ కేసుకు సంబంధించి మొదట లడ్డూ అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు ఆ తర్వాత జగ్గయ్యపేట మండలం అనాసాగరానికి చెందిన సత్యంబాబును అసలు దోషి అంటూ తేల్చారు. ఈ



ఆయేషా మీరా తల్లిదండ్రులు

మధ్యలోనే ఆయేషా బంధువుల్లో మరికొందరిని అదుపులోకి తీసుకోవడం విచారణ పేరుతో బెదిరించి పంపారంటూ ఆయేషా తల్లితండ్రులు ఆరోపించారు. వీరి వాదనలు ఏ మాత్రం పరిగణలోకి తీసుకోని పోలీసులు తమ పద్ధతిలోనే విచారించి సత్యంబాబును ఎనిమిదేళ్లపాటు కటకటాల వెనక ఉంచారు. అప్పటినుంచి జరుగుతున్న విచారణ తుది తీర్పు తాజాగా వెలువడటం, ఈ కేసులో పోలీసుల విచారణను సర్వోన్నత న్యాయస్థానం తప్పుపట్టడం వారిపై శాఖాపరమైన చర్యలకు సిఫార్సు చేయడంతో ఆయేషా హత్య కేసు విచారణ మళ్లీ మొదటికి వచ్చింది. అప్పట్లో పోలీసు ఉన్నతాధికారులు ఈ కేసుపై సుప్రీంకోర్టుకు వెళతామని చెప్పినా ప్రభుత్వం మాత్రం నిశితంగా పరిశీలించి ఎట్టకేలకు ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేపట్టాలన్న నిర్ణయాన్ని వెలువరించింది. ఈ బృందానికి విజయవాడ నగర పోలీసు కమిషనర్ గౌతమ్ సవాంగ్‌ను పర్యవేక్షకుడిగా నియమిస్తున్నట్టు ప్రకటించింది.

అసలు నిందితులు ఎవరు..?

ఆయేషా హత్య కేసులో అసలు నేరస్తులు ఎవరనే ప్రశ్న మరో సారి తెరపైకి వచ్చింది. ఈ హత్య జరిగినప్పటి నుంచి ఆయేషా తల్లితండ్రులు మాత్రం ప్రముఖ రాజకీయవేత్త కోనేరు రంగారావు బంధువుల హస్తం ఉందని ఆరోపిస్తూ వచ్చారు. ఇటీవల హైకోర్టు తీర్పు తర్వాత కూడా వార్డెన్ కోనేరు పద్మ, అయినంపూడి శివరామకృష్ణ, కోనేరు సతీష్, అబ్బూరి గణేష్, చింతా పవన్‌కుమార్, హాస్టల్ విద్యార్థినులు కవిత, సౌమ్య, మరికొందరి పాత్ర ఉందంటూ బహిరంగంగానే పేర్లు వెల్లడించారు. నిందితుల ఆచూకీ దొరకకుండా ఉండేందుకు అక్కడ ఆధారాలను మాయంచేశారని వారు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఈ కేసు విచారణ చేపడుతున్న సిట్ అసలు నేరస్తులను పట్టుకునేందుకు విచారణ ఏ దిశగా కొనసాగిస్తారనే అంశాలపై ఆసక్తి నెలకొంది. పోలీసు పాత్రపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ప్రస్తుత బృందానికి విచారణ కత్తిమీద సామే..!


ఓపెన్ ఫోరంలో 19 దరఖాస్తులకు అనుమతి

ఆంధ్రజ్యోతి, అమరావతి: విజయవాడలోని సీఆర్డీయే ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరంలో నిబంధనలకు అనుగుణంగా ఉన్న 19 దరఖాస్తులను అధికారులు అప్పటికప్పుడే ఆమోదించి, ప్రాథమిక అనుమతి పత్రాలను అందజేశారు. మొత్తం 23 దరఖాస్తులు అందాయి. మిగిలిన వాటిల్లో 3 అప్లికేషన్లకు సంబంధించి అదనపు సమాచారం కోరిన అధికారులు మరొకదానిని తిరస్కరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్డీయే డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం జాయింట్ డైరెక్టర్లు కె.నాగసుందరి, కె.ధనుంజయరెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆరు చేనేత సొసైటీల్లో తెలుగుదేశం విజయం

- ఒక సొసైటీ స్వతంత్ర ఖాతాలో..
- మరో రెండు సొసైటీల్లో ఎన్నికలు రద్దు
- నెల రోజుల్లో వాటికి మళ్లీ ఎన్నికలు

మంగళగిరి: మంగళగిరి ప్రాంతంలోని తొమ్మిది చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించగా... మెజారిటీ సొసైటీలను తెలుగుదేశం కైవసం చేసుకుంది. ఆరు సొసైటీల్లో టీడీపీ విజయం సాధించింది. మరో సొసైటీ స్వతంత్ర ఖాతాలో గెలుపొందింది. మిగిలిన రెండు సొసైటీలకు సంబంధించి ఎన్నికలను రద్దుచేసినట్టు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన చేనేత,జౌళిశాఖ అభివృద్ధి అధికారి సాయిప్రసాద్ శుక్రవారం ప్రకటించారు. లక్ష్మీనరసింహ, చైతన్యలక్ష్మి, మంగళగిరి ప్రాజెక్టు, రాజీవ్, జై హనుమాన్, శరవణ సొసైటీల్లో టీడీపీ విజయం సాధించగా, గణేష్ చేనేత సహకార సంఘం స్వతంత్రుల ఖాతాలోకి వెళ్లింది. లక్ష్మీనరసింహ చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా బండారు మస్తాన్‌రావు, చైతన్య లక్ష్మి చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా ఆప్కో డైరెక్టర్ మురుగుడు హనుమంతరావు తిరిగి ఎన్నికయ్యారు. మంగళగిరి ప్రాజెక్టు వీవర్స్ సొసైటీ అధ్యక్షుడిగా పొట్లాబత్తుని శివశంకరరావు, రాజీవ్ సొసైటీ అధ్యక్షుడిగా దీపాల జానకీరామ్, జై హనుమాన్ సొసైటీ అధ్యక్షుడిగా పున్నా శంకరరావు, శరవణ సొసైటీ అధ్యక్షురాలిగా ఉడతా ధనలక్ష్మి విజయం సాధించినట్టు ఎన్నికల అధికారి సాయిప్రసాద్ తెలిపారు. గణేష్ చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా కాటాబత్తుల కృష్ణారావు ఎన్నికయ్యారు. లక్ష్మి చేనేత సహకార సంఘం, విజయలక్ష్మి చేనేత సహకార సంఘాలకు సంబంధించి ఎన్నికలను రద్దు చేసినట్టు చెప్పారు. లక్ష్మి చేనేత సహకార సంఘానికి సంబంధించి రికార్డుల్లో అనేక అవకతవకలు వుండడంతో పాటు ఆ సంఘానికి సంబంధించిన తొమ్మిది నామినేషన్లలో ఏడింటిని వివిధ కారణాల నేపథ్యంలో పరిశీలనలో తిరస్కరించినట్టు తెలిపారు. మరో ఇద్దరు నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. విజయ లక్ష్మి చేనేత సహకార సంఘానికి సంబంధించి కూడా పలు నామినేషన్లను తిరస్కరించామన్నారు. దీంతో నిబంధనల మేరకు ఆ రెండు సొసైటీల ఎన్నికలను రద్దు చేశామని, మరో నెల రోజుల్లో తిరిగి వాటికి ఎన్నికలు నిర్వహిస్తామని సాయిప్రసాద్ తెలిపారు. వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు చిల్లపల్లి మోహనరావు లక్ష్మి చేనేత సహకార సంఘం అధ్యక్షునిగా ఎన్నికయ్యే నిమిత్తం అందులో సభ్యుడిగా చేరి ఎన్నికల బరిలో దిగారు. అయితే ఆ సొసైటీ ఎన్నికను రద్దు చేయాల్సివచ్చింది.



ఉద్యోగావకాశాలు

- **రేపల్లె & చీరాలలోని** ప్రముఖ సినిమా థియేటర్‌లో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్సు, House Keeper(s), Operator(s), Box Office నందు చేయుటకు అనుభవం ఉన్న స్త్రీ, పురుషులు కావలెను. ఆసక్తి గలవారు సంప్రః 9966124545 AJG-387962
- **రాజధాని బిజినెస్** ఇన్ఫర్‌మేషన్ నందు 10th, Inter, Degree, PG and B.Tech అర్హత కలవారికి Jobs చూపించబడును. RBI మాసపత్రికకు కమీషన్ బేసిస్ మీద field Staff కావలెను. అర్హత : 10th and above. సంప్రః 8885150999, 8639753929 AJG-400305
- **గుంటూరు అరండల్‌పేట** 13/2లో నూతనంగా ప్రారంభించిన మా వెల్‌నెస్ సొల్యూషన్స్ నందు P/T, F/T కలవు. కొత్తవారికి ప్రాధాన్యత. Q: ఏదైనా డిగ్రీ, ఫోన్ : 9618681833, 9492939816 MA-1114
- **ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో** పనిచేయుటకు కంప్యూటర్ ఆపరేటర్, లిక్కర్ బాయ్స్, హెల్పర్స్, సప్లయిర్స్ కావలెను. భోజనం + వసతి సదుపాయం కలదు. సంప్రః 70327 84260 AJG-400260
- **సువర్ణకుటీర్ డెవలపర్స్** ప్రైఃలిః నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మేనేజర్స్ లేడీస్ / జంట్స్, జీః 7,000/- to 25,000/-. 9/3 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్: 9000316688, 9000307788 AJG-400458
- **గుంటూరులోని ప్రముఖ** బ్యూటీ స్పా నందు పని చేయుటకు అనుభవం కలిగిన మసాజ్ ట్రైనర్స్ మరియు మార్కెటింగ్ కంపెనీకి మార్కెట్ రిలేటెడ్, House wifes & retired employees కు అవకాశం కలదు. ఫోన్ : 8019584171 AJG-387952
- **గుంటూరులోని మా ఆఫీసు నందు** పనిచేయుటకు P/T, F/T, అవకాశాలు కలవు. గృహిణులకు, రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు అనువైనది. నెలకు 15000 నుంచి 30,000 + Incentives ఆసక్తి గలవారు సంప్రః 8500237970, 9581916169. AJG-387956
- **Required** Marketing executives for Startup software Company - వెబ్‌సైట్ డిజైనింగ్, డిజిటల్ మార్కెటింగ్, మొబైల్ యాప్ డెవలప్‌మెంట్, Cont : Sriranga Sarada Sadom Apartments, 2/3 Brodipet, Guntur. Ph : 7989565851, 0863-2232277. www.appgeek.in, అతి త్వరలో మీ ముందుకు "www.xploor.in" (ఫ్రీ బిజినెస్ లిస్టింగ్) AJG-387797
- **ప్రముఖ కాల్ సెంటర్‌లో పనిచేయుటకు** స్త్రీ / పు 90 మంది కావలెను. అర్హత : 10th - PG. జీతం: 9000/- (P.M.) సంప్ర. Dial Institutions. సెల్ : 94947 86411 AJB-0007
- **SP Sunrise (R)** కంపెనీ ఆఫీసులో తెనాలి, పిడుగురాళ్ల, వినుగొండ, సత్తెనపల్లి, మాచర్ల మండలాల్లో పర్మినెంట్ జాబ్ చేయటకు 9th- ఇంటర్, ITI, 17-24 సంఃలోపు యువకులు కావలెను నోఫీజు, రూం ఫ్రీ. సంప్ర: 9177109449 AJW-5932
- **US-IT Recruiters** & Positions Senior + fresher, Genuine hands on US - IT recruting Bench sales excellent ENG Speaking skills 6PM-3PM, Night shift location, Guntur (AP). Mail : hr@tekcommands.in AJG-387202

WANTED

- **అన్నపూర్ణ మ్యారేజెస్** గుంటూరు హెడ్ ఆఫీస్ నందు టీమ్ లీడర్‌గా మరియు PRO గా వర్క్ చేయుటకు స్త్రీ అభ్యర్థులు కావలెను. Q: డిగ్రీ/B.Tech/PG. సంప్రః 9640633359 RK-930
- **ప్రముఖ తేజ కమ్యూనికేషన్** ఐడియా ఆఫీస్ నందు వర్క్ చేయుటకు లేడీ టెలికాలర్స్ 20 & Sales Executives 10 కావలెను. జీతం : 8000-10,000/-. ఫోన్ : 9603302888, 7288968309 RK-938

రియల్ ఎస్టేట్

- **CRDA పరిధిలో** గుంటూరు జిల్లాలో సీడ్ క్యాపిటల్‌కు అతి చేరువలో L.P.No తో మీ పెట్టుబడి త్వరగా రెట్టింపు అయ్యే ఇళ్ళ స్థలాలు కొరకు సంప్రః 9848110359, 9160604648 AJG-400460

బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్

- **ఇల్లు, గోడౌన్స్,** ప్రహరిగోడలు, ఐరన్ షెడ్స్ మెటీరియల్ (లేదా) వర్కర్సు కాంట్రాక్ట్ పద్ధతిలో కట్టించబడును. మాకినేని ప్రాజెక్ట్, సెల్ : 9963335577 RK-933

PLOT FOR SALE

- **గుంటూరు-చిలకలూరిపేట,** కాటూరి మెడికల్ కాలేజీ ఎదురు, గుంటూరు ఇంజనీరింగ్ కాలేజి దగ్గర 2009లో పంచాయితీ అప్రూవల్ పొందిన 133చఃగః ప్లాట్లు 2 లక్షలకే & 200చఃగః ప్లాట్లు 3 లక్షలకే. సంప్రః 9492553405 NAM-285
- **డ్యూప్లెక్స్ విల్లాస్** & ఓపెన్ ప్లాట్స్ CRDA గేటెడ్ కమ్యూనిటీలో, SRM, VIT యూనివర్సిటీలకు అతి చేరువలో, సీడ్ ఏక్సెస్ రోడ్‌ని అనుకొని, 70% బ్యాంక్ లోన్ సౌకర్యం. సంప్ర : 77949 91455 AJB-1713

ఓంకారేశ్వర్ హౌసింగ్

- **ఓంకారేశ్వర్ హౌసింగ్** రాజధాని అమరావతి గుంటూరు సమీపంలో గృహ నిర్మాణానికి అనువుగా అందరికి అందుబాటు ధరల్లో ఫ్లాట్లు అమ్మకానికి కలవు. సంప్రః 8367033399 RK-929

FLAT FOR SALE

- **శ్రావణమాస మహా ఆఫర్** భారి డిస్కౌంట్ : New 2BHK, 3BHK, 4BHK Duplex Flats గేటెడ్ కమ్యూనిటీ సుగుణ రియల్‌ఎస్టేట్, సంప్రః 9490594855 AJG-387021
- **గుంటూరు JKC** రోడ్డులో RTO ఆఫీసుకు దగ్గర, 2BHK (913sft) & 3BHK (1350sft) Flats Ready to Occupy అమ్మకానికి కలవు. సంప్రః 9440052033, 9248046075 AJG-387918
- **గుంటూరు, JKC** రోడ్డులో RTO ఆఫీసుకి దగ్గర, శిల్పారామం ఎదురుగా 1370sft, 3BHK, Full finished Flats అమ్మకానికి కలవు. సంప్రః 8790474748, 8309844809 AJG-387919
- **రూ.17 లక్షలకే,** రాజధాని పరిధి, గుంటూరుకు దగ్గరలో (యనమదల) డబుల్ బెడ్‌రూమ్, సెమీ ఫినిష్డ్ అపార్ట్‌మెంట్స్, 12 నెలల సులభ వాయిదా పద్ధతిలో కలవు. సంప్రః 9110371855 AJG-387376

అమ్మకము

- **ఓంకార్ ఆటో ఫైనాన్స్,** ఆటోనగర్, కలేబాయ్ హోటల్ ప్రక్కన 2వ క్రాస్ మంగళగిరి, గుంటూరు. అప్పి పాసింజర్ ఆటోలు 2010, 2011, 2012, 2013, 2014, 2015, 2016 మోడల్స్ గల ఆటోలు అమ్మకం. 99495 58181, 93999 65213 AJB-392231

బాయ్స్ హాస్టల్ అమ్మకం

- **గుంటూరు, బృందావన్‌గార్డెన్స్,** 4వ లైను, మెయిన్‌రోడ్ అన్ని వసతులతో కూడిన బాయ్స్ హాస్టల్ అమ్మకానికి కలదు. ఫోన్ : 8125533534, 9948235663 AJG-387953

వెహికల్ ఫర్ సేల్

- **కార్లు అమ్మదలచిన/** కొనదలచిన వారు సంప్రః శ్రీ కనకదుర్గా కార్ బజార్, VSR కాలేజి ప్రక్కన, తెనాలి. టాటా సఫారీ VX 2008, GX 2009, టాటా ఇండిగో 2012 LX ECS, 2010 CS, 2009 CS LX, 2008 CL LX, ఇండికా 2005, 2008 DLS, 2009 DLS, 2011 LS CR4, వర్ణ 2007 SX, 2006, Alto 800 2013, 2009 Alto LXI 2011 షిఫ్ట్ డిజైర్, 2009 షిఫ్ట్ LDI, 2002 Zendi Fourd ఫియాస్టా, SX 2007, 2006, Acent హోండాయ్ 2006 DLS, 2002 Zen Petrol VXI, Hondai Elantra 2005, మారుతి 800 2007 A/c, ఇన్నోవా 2009 G4, ఫైనాన్స్ సౌకర్యం కలదు. సెల్ : 8919340904, 7989020400 AJG-387496

అద్దెకు

- **తెనాలి ఐతానగర్ NSS** కళ్యాణ మండపం దగ్గరలో ఇండివిడ్యువల్ హౌస్ 1st ఫ్లోర్, 2nd ఫ్లోర్ లో 2BHK ఫ్లాట్లు అద్దెకు కలవు. 9291902240. AJG-400401
- **గుంటూరు సిటి** నందు విద్యానగర్ 3/10 M.G. Value Home 3Bed Room No. 401 Flat అద్దెకు ఇవ్వబడును. సంప్రః 8897952113, 9490724063 AJG-387018

కమర్షియల్

- **గుంటూరు, అమరావతిరోడ్డు,** మెయిన్‌రోడ్ I.D. హాస్పటల్ ఎదురు, గ్రౌండ్ ఫ్లోర్ 3000sft హోటల్స్, రెస్టారెంట్స్‌కు అనుకూలమైన బిల్డింగ్ అద్దెకు కలదు. సంప్రః 9866684838, 8099355549 AJG-387940
- **గుంటూరు అమరావతిరోడ్డు** భారత్‌పేట 1వ లైను మానసక్లీనిక్ ప్రక్క బిల్డింగ్ నందు 1వ ఫ్లోర్ మరియు 2వ ఫ్లోర్ (each 1000sft) కమర్షియల్ పర్పస్‌లకు అద్దెకు ఇవ్వబడును. సంప్రః 8790247403, 9701220603 AJG-387949
- **2 BHK House** For Rent 1650 Sq.ft. Venkata Ramana Colony, NGO Colony Road, GUNTUR. Cell : 82478 53833 AJO-395173

లీజుకు

- **ప్రకాశంజిల్లా గిద్దలూరులో** నంద్యాల-ఒంగోలు హైవే ఆర్.టి.సి. బస్టాండ్ ప్రక్కన న్యూ ప్రవీణ్ హోటల్ కలదు. ఇందులో 10 డబుల్ రూములు, 11 సింగిల్ రూములు, 4 ఎసి రూములు, 2 ఎసి సూట్ రూములు, కాన్ఫిడెన్స్ హాల్, డైనింగ్ హాలు, వంటరూము, పూర్తి వంట సామాగ్రి కలవు. ప్రతి రూముకు ఎసి, టివి, బెడ్స్, ఫర్నిచర్స్, ఫ్యాన్లు, అటాచ్డ్ బాత్‌రూమ్స్ సదుపాయం కలదు. నీటి బోరు, 30 కార్లు పెట్టుకొనే పార్కింగ్, 2 షాపులు వసతులు గల హోటల్ 2సంః లీజుకు ఇవ్వబడును. సెల్ : 94400 65345, 98489 82188 AJO-372442

బిజినెస్ ఆఫర్

- **BKMN Aqua Group** కు వ్యవసాయం, రొయ్యల చెరువుల ఉత్పత్తులు అమ్మకాలు చేయుటకు కమీషన్ ఏజెంటులుగా పని చేయుటకు చురుకైన యువతీ యువకులు కావలెను. సంప్రదించండి. 90105 88555 AJB-375881

లోన్స్

- **DHILLON HERE PURCHASE** PVT. LTD. నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ (R.O.C. & RBI అప్రూవ్డ్) ద్వారా అన్ని రకముల లోన్స్ తక్కువ వడ్డీతో పొందగలరు.బ్యాంక్ రిజక్ట్ చేసిన / సివిల్ ప్రాబ్లమ్స్ వారికి కూడా లోన్స్ ఇవ్వబడును. Ph: 8054189600 AJH-278

గోల్డ్ ఫైనాన్స్

- **బంగారం బ్యాంకులలో,** ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 81421 30517 AJB-385927
- **బంగారం బ్యాంకులలో** ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి మార్కెట్ ధర ప్రకారం కొనబడును స్పాట్ క్యాష్. సెల్ : 93999 82777 AJB-392166

సర్వీసెస్

- **రొయ్యలు,చేపలు ఆరోగ్యవంతమైన** పెరుగుదలకు కావలసిన అన్ని పోషక విలువలు కలిగిన "మల్లిఖార్జున గ్రోత్ ప్రమోటర్" కొరకు సంప్ర : డి.పాపారావు సెల్ : 94419 54675 ఇది 33 సం. కృషి ఫలితం. AJB-392453

పోయినవి

- **షేక్ సుభాని (లేటు)** S/o మహ్మద్ అనీఫ్, డి.నెం.10-57-4, అమరావతి ఫ్లాట్స్, చెంచుపేట, తెనాలి అనువారికి చెందిన లింకు డాక్యుమెంట్సు నెంబరు 4567/2003 మరియు 3420/1995 లింక్ డాక్యుమెంట్స్ ఇంటి నుండి జిరాక్స్ తీయుటకు బయటకు వెళ్ళే దారిలో పోయినవి. దొరికినచో ఈ నెంబరుకు తెలుపగలరు. షేక్ రసూల్, సెల్ : 9581860455 AJG-400403

మ్యారేజ్ సర్వీసెస్

- **రాధాకృష్ణ మ్యారేజ్ లైన్స్,** 22 సంః అనుభవం వున్న సంస్థ కమ్మవారికి మాత్రమే. రిజిస్ట్రేషన్ ఫీజు లేదు. తెనాలి. నాగళ్ళ రాధాకృష్ణ చౌదరి, సెల్ :9347635086. nagallarkm@gmail.com AJG-387500
- **కళ్యాణ వైభోగమే.. అమరావతి** మ్యారేజి బ్యూరో అనుభవజ్ఞులచే నడుపబడుచున్నది. కమ్మ, కాపు, రెడ్డి కులములకు దేశ, విదేశీ సంబంధములు కలవు. గుజ్జనగుండ్ల సెంటర్, గుంటూరు. సంప్రః 8185999190 AJG-387805

ఎడ్యుకేషన్

- **ప్లేస్కూల్ :** గ్లోబల్ ప్లేస్కూల్ I-V; బేబికేర్; ప్లేగ్రూప్; నర్సరీ; ట్యూషన్స్ I-X ; అడ్మిషన్లకు - ముత్యాలరెడ్డినగర్ 6వ లైను, గుంటూరు. ఫోన్ : 7095880229, 8712100333 AJG-387818
- **Inter / Degree** One Sitting, Direct 10th., B.E., B.Tech., MCA., M.B.A., B.Ed., M.Ed B.A.,Bcom., Diplom&P.G. Cont: 8184804474, 9573886603 AJN-75

స్పోకెన్ ఇంగ్లీష్

- **ఛాలెంజ్ !** ఇంగ్లీషు 50 గఁటలతో సులభంగా మాట్లాడండి. రేపటి నుండి 5 రోజులు ఫ్రీ క్లాసులకు హాజరుకండి. 50 Boxes of Spoken English 5/1 అరండల్‌పేట, గుంటూరు. ఫోన్ : 9440539029 RK-932

జ్యోతిష్యం

- **ఆగస్తియ నాడీ** జ్యోతిష్యాలయం తమిళనాడు, వైదీశ్వరం, కొయి బ్రాంచి, మీ చేతి బ్రొటనవేలు ద్వారా మీ జీవిత చరిత్రను తాళ్ళపత్ర గంధ్రాల ద్వారా చెప్పబడును. గుంటూరు. ఫోన్ : 8978215913 AJG-387795
- **ఓం శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం,** జ్యోతిష్యరత్నం పండిట్ శ్రీ దుర్గా ప్రసాద్ శాస్త్రి గారు హస్తరేఖ ప్రావిణ్యులు దుర్గాదేవి ఉపాసకులు భక్తుల కోరిక పైన గుంటూరు నగరంలో వచ్చి ఉన్నారు. మీ జాతకం కుండలి హస్తరేఖలు జన్మ పత్రిక మీ ఫోటో చూసి మీ జీవిత భవిష్యత్ శాస్వతంగా తెలుపగలరు. విద్య, పరీక్ష, ఉద్యోగం, ప్రమోషన్, ట్రాన్స్‌ఫర్, వ్యాపారంలో లాభనష్టాలు, కుటుంబ, ఆరోగ్య సమస్యలు ముఖ్యంగా స్త్రీ పురుషుల ప్రేమ వివాహం, మానసిక అశాంతి, ఆర్థిక ఇబ్బంది, భార్యభర్తల గొడవలు, లగ్నం సంతానం లేని వారికి, గృహ వాస్తు, శత్రుబాధలు మొః ఎటువంటి సమస్యలకైన దుర్గాదేవి పూజలు చేసి పరిష్కారం చూపబడును. సంప్రః ఉ.9.00 నుండి సా.7.00OPM వరకు శివా అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.7, బ్యాంక్ ఆఫ్ బరోడా వెనుక లైను, లక్ష్మీపురం, గుంటూరు. ఫోన్ : 9010376163 AJG-387798

ఆంధ్రజ్యోతి

గుట్టుగా.. గుట్కా



గుంటూరులో గుట్కాల బస్తాలు స్వాధీనం చేసుకున్న కొత్తపేట సీఐ శ్రీకాంత్‌బాబు (పాతచిత్రం)

సొమ్ములే.. సొమ్ములు

డిమాండ్ ఎక్కువగా ఉండడంతో బడ్డీ బంకుల నిర్వాహకులు ఎమ్మార్పీకు మించి రూ.5 నుంచి రూ.10 దాకా వసూలు చేస్తున్నారు. దాదాపు ప్రతి దుకాణంలో వీటిని విక్రయిస్తున్నారు. హోల్ సేల్ 20 ప్యాకెట్ల జోడాబుల్ ఖైనీ రూ.70 కొనుగోలు చేసి రూ.350కి రిటైల్‌గా విక్రయిస్తున్నారు. అలాగే 80 ప్యాకెట్ల ఎంసీ దండను రూ.200లకు కొనుగోలు చేసి వినియోగదారులకు రూ.700లకు విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఆర్ఎండీ మిక్సింగ్ గుట్కా వంద ప్యాకెట్లు రూ.1000లకు కొనుగోలు చేసి రూ.2 వేల వరకు విక్రయాలు చేస్తున్నారు.



ఇటీవల తెనాలి ఇస్లాంపేటలో దాడులు నిర్వహించి స్వాధీనం చేసుకున్న గుట్కా బస్తాలు

ఆంధ్రజ్యోతి - న్యూస్‌నెట్‌వర్క్ : ప్రభుత్వం ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పాన్‌పరాగ్, గుట్కాలను విక్రయించినప్పటికి గుట్కా విక్రయాల వ్యాపారం మూడు పువ్వులు, ఆరుకాయలుగా కొనసాగుతుంది. ఇటీవల ఎస్పీ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన దాడుల రోజు తప్పితే తర్వాత రోజునుంచి యథావిధిగా అన్ని మండలాల్లో గుట్కా విక్రయాలు జరుగుతున్నాయి. నరసరావుపేట, చిలకలూరిపేట, గుంటూరు హోల్ సేల్ వ్యాపారులు తెలంగాణాను కేంద్రంగా చేసుకుని ఖైనీలు, గుట్కాలను కొనుగోలు చేసి జిల్లావ్యాప్తంగా సరఫరా చేస్తున్నారు. గుట్కా, ఖైనీల అమ్మకాలపై ప్రభుత్వం నిషేధించింది. అయితే గుక్కా, ఖైనీల వ్యాపారులకు కాసుల వర్షం కురిపిస్తోంది. వీటి అమ్మకాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. దుకాణాలు, కిళ్లీ బంకుల్లో గుట్టుగా గుట్కా అమ్మకాలు గుట్టుగా కొనసాగుతూనే ఉన్నాయి. ఇటీవల గుట్కాలకు డిమాండ్ పెరగడంతో వ్యాపారులు కుమ్మక్కై కృత్రిమ కొరత సృష్టించి ప్రజల బలహీనతను సొమ్ము చేసుకుంటున్నారు. ఇటీవల ఓ గుట్కా సంస్థ ఉత్పత్తిని నిలుపుదల చేయడంతో అదే కంపెనీ పేరిట నాలుగైదు రకాల గుట్కాలు మార్కెట్‌లో హల్‌చల్ చేస్తున్నాయి. ఈ వ్యాపారంతో అక్రమార్జనలో రాటు తేలి పోతున్నారు. మార్కెట్‌లో విచ్చలవిడిగా దొరిగే పలు రకాల గుట్కా పేకట్ల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. హోల్ సేల్ వ్యాపారి వద్ద నుంచి పాన్ షాపుకు సరుకును ఎక్కువ ధరకు సరఫరా చేస్తున్నారు. పాన్ షాపులో ప్యాకెట్‌కు మూడు, నాలుగు రూపాయలు లాభం చూసుకుని అమ్మకాలు చేస్తున్నాడు. మూడు నెలల కాలంలో వీటి ధరలు ఆమాంతం ఆకాశానికి ఎగబాకాయి.

చిరువ్యాపారులపైనే పోలీసుల దృష్టి

పల్లె, పట్టణం అన్న తేడా లేకుండా పలు బంకుల్లో పగలైనా, రాత్రయినా బహిరంగంగానే గుట్కా ప్యాకెట్లను వేలాడదీసి మరీ అమ్మకాలు సాగిస్తున్నారు. ఈ అక్రమ వ్యాపారంపై సంబంధిత అధికారులు కూడా చూచీచూడనట్టు వ్యవహరిస్తున్నారు. అప్పుడప్పుడు మొక్కుబడిగా దాడులు నిర్వహించి మ.మ అనిపిస్తున్నారు. పోలీసులు జరుపుతున్న దాడుల్లో చిరువ్యాపారులు మాత్రమే పట్టుబడుతున్నారు. బడా వ్యాపారులు చిక్కడంలేదని ఆరోపణలున్నాయి. ప్రస్తుతం జనరల్ స్టోర్స్, పలువురు హోల్‌సేల్ వ్యాపారుల వద్ద గుట్కా ఉత్పత్తులు భారీగా నిల్వ ఉన్నట్టు సమాచారం. ఆటోలు, ద్విచక్రవాహనాల ద్వారా పెద్ద గోతాలలో గుట్కాలను ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారు. పోలీసులు పట్టుకొని కేసులు నమోదు చేస్తున్నప్పటికి గుట్కా వ్యాపారులు తమ పద్ధతులను మార్చుకోవటంలేదు. పోలీసులు పట్టుకొని వదిలేసిన అనంతరం గుట్కా ప్యాకెట్‌పై అదనంగా రూపాయి వసూలు చేస్తున్నారు. స్థానిక పోలీసులు మాత్రం జిల్లా ఉన్నతాధికారుల నుంచి తాఖీదులు, హుకుం జారీ చేస్తే నామ్‌కే వాస్తేగా షాపుల్లో తనిఖీలు నిర్వహించి గుట్కాలు, ఖైనీలు స్వాధీనం చేసుకుని వ్యాపారులను వదిలేస్తున్నారని ఆరోపణలున్నాయి. కొంతమంది గుట్కాలకు బానిసలుగా మారడమే వ్యాపారులకు కాసులు కురిపిస్తుంది. ఇప్పటికైనా పోలీసులు స్పందించి అక్రమ వ్యాపారం చేసే అడ్డదారిలో దర్జాగా వ్యాపారం చేసే హోల్ సేల్ డీలర్లపై వారిని సరఫరా చేస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవలసిన అవసరం వుంది.



చిలకలూరిపేటలో పోలీసులు దాడి చేసి స్వాధీనం చేసుకున్న గుట్కా ప్యాకెట్లు(ఫైల్ ఫొటో)

విపరీతంగా పెరిగిన ధరలు

హోల్ సేల్ వ్యాపారులు రేటును విపరీతంగా పెంచేసి వ్యాపారం చేస్తున్నారు. గతంలో ఎంసీ దిండు(80 ప్యాకెట్లు) 400 రూపాయలు ఉండేది. కాని ఇప్పుడు అది రూ.800లకు చేరింది. దిండు రెండు వందలు ఉండే కలేజా రూ.600లకు చేరింది. రూ.100 ఉండే జోడాబుల్ రూ.250లకు చేరింది. ఈ విధంగా అన్ని రకాల గుట్కాల ధరలు విపరీతంగా పెరిగాయి. ఒక్క మానిక్ చంద్ ప్యాకెట్ మార్కెట్‌లో రూ.20 అమ్ముతునారు. ఈ రకంగా రోజుకు జిల్లాలో లక్షల్లో వ్యాపారం ఈ ప్రాంతంలో జరుగుతుంది. అయితే ఈ వ్యాపారం మొత్తం హోల్ సేల్ వ్యాపారుల వద్ద నుంచి జరుగుతుంది. దుకాణాలకు సరఫరా చేసే వ్యాపారులు వీటిని పెద్ద ఎత్తున నిల్వ ఉంచి గుట్టుగా ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు.

ప్రత్యామ్నాయంగా మావ

గుట్కాలపై పోలీసుల దాడులు జరుగుతుండటంతో కొంతమంది బంకుల యజమానులు పాత పద్దతులకు తెర తీశారు. కొన్ని దశాబ్దాల నుంచి కిళ్లీ బంకుల్లో జరదా వంటి వాటిని కలిపి తయారు చేసి ఇచ్చేవారు. అనంతరం గుట్కా రంగ ప్రవేశం చేయడంతో వీటికి ఆదరణ తగ్గి కిళ్లీ కట్టే వ్యవస్థను తీసేశారు. అయితే గుట్కాలు రేట్లు పెరగడం కొంత మంది కొనుగోలు లేకపోవడంతో పచ్చివక్క, సున్నం, రత్న, పచ్చిపొగాకు పొడి వంటి వాటిని కలిపి ప్లాస్టిక్ కవర్‌లో వేసి పొడిలాగా తయారు చేసి ఇస్తారు. దీనికి పది రూపాయలు తీసుకుంటున్నారు. గుట్కాలు అందుబాటులో లేకపోవడంతో గుట్కా బానిసలు దీనినే తీసుకుంటున్నారు.



మంగళగిరిలో ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్న గుట్కాప్యాకెట్లు

కృత్రిమ కొరత కారణంగా నిన్నమొన్నటి వరకు రూపాయి అమ్మిన గుట్కా ప్యాకెట్ రూ.5, రూ.5 అమ్మిన ప్యాకెట్ రూ.10, రూ.10 అమ్మిన ప్యాకెట్ రూ.25 వరకు ధర పలుకుతుంది. రాత్రి 10:30 దాటితే ఈ ధరలకు అదనంగా మరో రూ.5 వసూలు చేస్తున్నారు.

పోలీసుల దాడులకు ముందు రూ.10 వరకు అమ్మిన ప్యాకెట్ ప్రస్తుతం రూ.15 నుంచి రూ.20 వరకు అమ్ముతున్నారు. అది కూడా దుకాణదారుడిని బతిమలాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిషేధం అమలు జరుగుతుండటంతో మార్కెట్‌లోకి నకిలీ ఉత్పత్తులు ఎక్కువగా వస్తున్నాయి.



వినుకొండలో ఇటీవల పోలీసులు స్వాధీనం చేసుకున్న గుట్కా బస్తాలు

- సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు, ముప్పాళ్ళ మండలాల్లో గుట్కా విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. సత్తెనపల్లికి గుంటూరు, నరసరావుపేట ప్రాంతాల నుంచి గుట్కాలు సరఫరా అవుతున్నాయి. సత్తెనపల్లి నుంచి గుట్కాలు క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు, మేడికొండూరు మండలాలకు సరఫరా అవుతున్నాయి.
- మాచర్ల పరిధిలో గుట్కా వ్యాపారం గుట్టుగా సాగుతోంది. ఇటీవల ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక పోలీసులు దాడులు చేసి గుట్కాలను స్వాధీనం చేసుకోవడంతోపాటు విక్రేతలకు కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం యధావిధిగా వ్యాపారం జోరుగా సాగుతోంది. వ్యాపారులు హైదరాబాద్, మహారాష్ట్ర, కలకత్తా ప్రాంతాల నుంచి గుట్కాలను దిగుమతి చేసుకుంటున్నారు. నియోజకవర్గ పరిధిలో ఈ వ్యాపారానికి మాచర్ల పట్టణం ప్రధాన కేంద్రమైంది.
- పొన్నూరు పరిసర గ్రామాల్లో గుట్కా, ఖైనీలు విచ్చలవిడిగా హోల్‌సేల్, రిటైల్ వ్యాపారాలు జోరుగా సాగుతున్నాయి. పొన్నూరు పరిసర ప్రాంతాలకు రాత్రి సమయాల్లో డొంక మార్గాల్లో ట్రక్ ఆటోలలో చిలకలూరిపేట, నరసరావుపేట, గుంటూరు నుంచి సరఫరా అవుతుంది. బ్రాహ్మణబజారు, ఇంటికంపాడు రోడ్డులలో ముగ్గురు వ్యాపారులు హోల్‌సేల్ వ్యాపారం చేస్తున్నా పోలీసులు మాత్రం మామూళ్ళ మత్తులో జోగుతూ చర్యలు తీసుకోవడంలేదనే ఆరోపణలున్నాయి. పొన్నూరు పట్టణంలోని వందకు పైగా బడ్డీ కొట్లు నుంచి పాన్‌షాపు వరకు రిటైల్‌గా, యథేచ్ఛగా విక్రయాలు చేస్తున్నారు.
- చిలకలూరిపేట నియోజకవర్గంలో పోలీసుల కళ్లుగప్పి నిషేధిత గుట్కాల అమ్మకాలు జరుగుతున్నాయి. ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు గుట్కా విక్రయ దుకాణాలు, గోదాములపై ఇటీవల దాడులు నిర్వహిస్తుండటంతో బహిరంగ విక్రయాలు తగ్గుముఖం పట్టాయి. అయితే కొన్ని దుకాణాలలో గుట్టు చప్పుడు కాకుండా గతం కంటే రెట్టింపు ధరలకు వీటిని అమ్ముతున్నారు. కొంత మంది దుకాణదారులు తమ వద్దకు నిరంతరం వచ్చే కస్టమర్లు, తెలిసిన వ్యక్తులకు మాత్రమే అమ్మకం చేస్తూ జాగ్రత్త పడుతున్నారు.
- గత వారం పిడుగురాళ్ల పట్టణంలో రెండు గోడౌన్‌లలో పోలీసులు తనిఖీ చేసి సుమారు రూ.6 లక్షలకుపైగా విలువైన పాన్‌పరాక్, గుట్కాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దాడులతో ఒకటి రెండు రోజులు గుట్టుగా ఉన్న వ్యాపారులు మళ్లీ వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. పిడుగురాళ్లలో మాచర్ల బస్టాండ్, పిల్లుట్ల రోడ్డు, జానపాడు రోడ్డు, ఏడుకొట్ల సెంటర్‌లలో ఉన్న బడ్డీ కొట్లలో పాన్‌పరాక్, గుట్కా విక్రయాలు కొనసాగుతూనే ఉన్నాయి. బయట ప్రాంతాల నుంచి పార్సిల్ కార్యాలయాల ద్వారా, రాత్రిళ్లు హైదరాబాద్ నుంచి వచ్చే బస్సుల ద్వారా గుట్కాలను పిడుగురాళ్లకు చేర్చుతున్నట్లు సమాచారం.
- బాపట్ల నియోజకవర్గంలోని మండలాల్లో గుట్కాలను రహస్యంగా విక్రయిస్తున్నారు. గుట్కాలపై నిషేధం ఉన్నప్పటికీ, పోలీసులు దాడి చేస్తున్నప్పటికి విక్రయాలు మాత్రం కొనసాగుతూనే ఉన్నాయి. బాపట్లలోని చీలురోడ్డుసెంటర్, రైలుపేట, జీబీసీ రోడ్డులో పలు చోట్ల విక్రయాలు జరుగుతున్నాయి. పోలీసులకు తెలిసి కూడా పట్టించుకోవటంలేదనే విమర్శలు ఉన్నాయి. కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాలలో బడ్డికొట్లలో గుట్కా, కైనీ ఫాకెట్లను యథేచ్ఛగా విక్రయిస్తున్నారు.
- నరసరావుపేటలోని వివిధ ప్రాంతాలలో నిషేధిత గుట్కాల విక్రయం జోరుగా సాగుతున్నది. ఏ వీధులో చూసినా కిళ్ళీ షాపులు, బడ్డీ బంకుల్లో గుట్కా ప్యాకెట్ల విక్రయాలు జరుగుతున్నాయి. పట్టణానికి వ్యాపారులు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున గుట్కా ప్యాకెట్లను దిగుమతి చేసుకుంటున్నారు. అరండల్‌పేట, రామిరెడ్డిపేట, మెయిన్‌రోడ్డు, ప్రకాష్ నగర్ తదితర ప్రధాన రహదారుల్లోని చిరు వ్యాపారుల వద్ద గుట్కా ప్యాకెట్లు యథేచ్ఛగా లభిస్తున్నాయి. మామూళ్ళు దండుకుని అక్రమార్కులకు సహకరిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.
- రేపల్లె పట్టణంలో వివిధ చిల్లర దుకాణాల్లో గుట్కా ప్యాకెట్లు అధిక రేట్లకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మానిక్‌చంద్, ఆర్ఎండీ, జోడాబైనీ ఖైనీ తదితర గుట్కా ప్యాకెట్లను యథేచ్ఛగా విక్రయిస్తున్నారు. రూ.5 ప్యాకెట్‌కు రూ.15 నుంచి రూ.20 వరకు వసూలు చేస్తున్నారు వినియోగదారులు గుట్కా ప్యాకెట్ ఇంత రేటు ఏమిటని ప్రశ్నించగా, పై నుంచే 50 ఉన్న గుట్కా ప్యాకెట్లు రూ.500లకు కొనుగోలు చేయాల్సి వస్తోందని, అవసరమైతే తీసుకోండి, లేకపోతే పోండంటూ సమాధానం ఇస్తున్నారు. పోలీసులు నామమాత్రంగా దాడులు చేస్తుండటంతో వ్యాపారం జోరుగా జరుగుతోంది.
- తెనాలి పట్టణంలోకి నిషేధిత గుట్కాలు సరఫరా అవుతున్నాయి. ఉనికి కనిపెట్టలేని విధంగా వివిధ రూపాల్లో రవాణా జరుగుతుంది. పట్టణంలోని ప్రతి బడ్డీ కొట్టులో వీటి అమ్మకాలు జరుగుతున్నాయి. తెనాలి పట్టణానికి ప్రమాదకర గుట్కాలను మద్రాసు ప్రాంతం నుండి హోల్‌సేల్‌గా తీసుకు వస్తున్నట్లు సమాచారం. ఇద్దరు, ముగ్గురు హోల్‌సేల్‌గా వ్యవహరిస్తూ ఇబ్బడిముబ్బడిగా రిటైలర్లకు సరుకు విక్రయిస్తున్నారు. హోల్‌సేల్ వ్యాపారికి రూ.3కి చేరితే రిటైలర్లు రూ.5-15లకు అమ్ముకుంటున్నారు. ఇక బహిరంగ మార్కెట్‌లో వీటి ధర రూ.8-15కుపై మాటే.
- వినుకొండ కేంద్రంగా ప్రతిరోజూ లక్షల్లో వ్యాపారం జరుపుతూ వ్యాపారులు అక్రమార్జన చేస్తున్నారు. గుట్కాలను వివిధ రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకొని వినుకొండ నుంచే గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో కొన్ని ప్రాంతాలకు గుట్కాను సరఫరా చేస్తున్నారు. వినుకొండ పట్టణంలో ఏ బడ్డీ కొట్టు చూసినా, ఏ టీస్టాల్ చూసినా బహిరంగంగానే గుట్కాలు దర్శనమిస్తున్నాయి. నెల నెలా వచ్చే మామూళ్లకు, ప్రలోభాలకు లొంగి అధికారులు చూసీచూడకుండా వదిలేస్తున్నారు. ఇటీవల ఓ ఇంట్లో రూ.5 లక్షల విలువ చేసే గుట్కాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారంటే ఇక్కడ ఏ స్థాయిలో వ్యాపారం జరుగుతుందో తెలుసుకోవచ్చు.
- ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అన్ని మండలాలలో గుట్కాల వ్యాపారం జోరుగా సాగుతుంది. గుంటూరు నుంచి ఆయా మండలాలలో ఉండే హోల్ సేల్ డీలర్లకు పదిహేను రోజులకోసారి సరుకు సరఫరా అవుతుంది. ఇంత జరుగుతున్నా పోలీసులు మాత్రం వీరిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. హోల్ సేల్ వ్యాపారుల వద్ద నుండి పోలీసులకు నెల నెల మాముళ్ల అందుతున్నాయనే ఆరోపణలున్నాయి.
- క్విక్ రియాక్షన్ టీమ్ దాడుల కారణంగా గుంటూరులో కొంతవరకు గుట్కాల వ్యాపారం తగ్గింది. గతంలో గుట్కాల హోల్‌సేల్ వ్యాపారులపై దాడులు చేసి కేసులు నమోదు చేసేవారు. దానికి భిన్నంగా ఇప్పుడు వారితో పాటు ప్రతిస్టేషన్ పరిధిలోని పది కిళ్లీ బంకులకు తగ్గకుండా దాడులు చేసి కేసులు నమోదు చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో కిళ్లీ బంకుల యజమానులుఅమ్మకాలను నిలిపివేశారు. నిబంధనల ప్రకారం దాడులు చేసిన క్యూఆర్‌టి సిబ్బంది దాడుల అనంతరం ఆయా స్టేషన్ల పరిధిలో సరుకును, బంకుల యజమానులకు అప్పగించి కేసులు నమోదు చేయించారు. దీంతో ప్రతి స్టేషన్‌లోనూ బేరసారాల ప్రక్రియ జరుగుతుందని సిబ్బందే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రతి స్టేషన్‌లోనూ నిరంతరంగా నిఘా ఉంచి కిళ్లీ బంకులపై దాడులు చేస్తే ఫలితాలు ఇస్తాయని పలువురు సిబ్బందే అభిప్రాయపడ్డారు.



ప్రాపర్టీ షోలో ఏర్పాటు చేసిన స్టాళ్లు

నవ్యాంధ్రలో

నిర్మాణ రంగమే కీలకం

- మంత్రి ప్రత్తిపాటి
- క్రెడాయ్ ప్రాపర్టీ షో ప్రారంభోత్సవం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: నవ్యాంధ్ర నిర్మాణంలో భవన నిర్మాణ రంగానిదే కీలకపాత్ర అని పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. గుంటూరులోని సిద్దార్థ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన 2017 క్రెడాయ్ (కాన్ఫడరేషన్ ఆఫ్ రియల్ ఎస్టేట్ డెవలపర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) ప్రాపర్టీ షో, బిల్డ్ టెక్ ప్రదర్శనను శుక్రవారం మంత్రి ప్రత్తిపాటి గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే మోదుగుల వేణుగోపాలరెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్తిపాటి మాట్లాడుతూ సామాన్యుల నుంచి ఉన్నతస్థాయి వర్గాల సొంతింటి కలను సాకారం చేసేందుకు ఇటువంటి ప్రాపర్టీ షోలు ప్రయోజనకరంగా ఉంటాయన్నారు. ఎమ్మెల్యే మోదుగుల మాట్లాడుతూ అపార్టుమెంట్, విల్లాలు కొనుగోలు చేయాలనుకునేవారు అన్నిచోట్ల తిరగకుండా తమకు కావలసిన అన్ని సౌకర్యాలు ఒకేచోట ఏర్పాటుచేయటం ఎంతో ఉపయోగకరమన్నారు. హైదరాబాద్ లాంటి నగరంగా గుంటూరు అభివృద్ధి చెందాలంటే ఇటువంటి ప్రాపర్టీ షోలు ఏర్పాటుచేసి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ ప్రాపర్టీ షోలో 70 స్టాళ్లు ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రాపర్టీ షో ఈ నెల 6వ తేదీ వరకు ఉంటుందన్నారు. వివిధ రకాల బిల్డింగ్ మెటీరియల్స్, గృహ నిర్మాణం మొదటిదశ నుంచి గృహప్రవేశం వరకు, లే అవుట్ అప్రూవల్ అన్ని దశలలో అధునాతన టెక్నాలజీతో నిర్మాణం తదితర అంశాల్లో సులువైన మార్గాలను వివరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర పాలకసంస్థ కమిషనర్ సీహెచ్ అనురాధ, అడ్వయిజరీ కమిటీ చైర్మన్ ఆళ్ల శివారెడ్డి, క్రెడాయ్ గుంటూరు చాప్టర్ అధ్యక్షుడు మద్ది నాగప్రసాద్, కార్యదర్శి ముద్దం శ్రీనివాసరెడ్డి, గౌరవ అధ్యక్షుడు బీవీ సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు పూర్ణ చంద్రరావు, సతీష్ రెడ్డి, కోశాధికారి ఏడుకొండలు తదితరలు పాల్గొన్నారు.




ప్రాపర్టీ షోను ప్రారంభిస్తున్న మంత్రి పుల్లారావు, ఎమ్మెల్యే మోదుగుల





ప్రాపర్టీ షోలో ఏర్పాటు చేసిన స్టాళ్లు

దారి కనుక్కోండి



సూక్తి

కోపం తెచ్చుకునే హక్కు ఎవరికైనా ఉండొచ్చు..
కానీ ఆ కోపంలో క్రూరంగా ప్రవర్తించే హక్కు మాత్రం ఎవరికీ లేదు.

టంగ్ ట్విస్టర్స్



1. If you're keen on stunning kites and cunning stunts,buy a cunning stunning stunt kite.
2. Sounding by sound is a sound method of sounding sounds.
3. Real rock wall, real rock wall, real rock wall



'పోలార్ పార్క్'లోకి అడుగుపెట్టగానే.. ముఖ్య అతిథిపై పూల వర్షం కురిపించినట్లు...వెన్నెల్లాంటి మంచు జల్లులా కురుస్తుంది. చాలా రోజుల తర్వాత కలిసినా ఆత్మీయుల్లా క్రూర మృగాలు ఆలింగనం చేసుకుంటాయి. ఎంతో ప్రేమతో ముద్దిస్తాయి. స్నేహితుల్లా కలిసిపోతాయి. వాటిని వదిలిపోతుంటే. దీనంగా చూస్తుంటాయి.. ఈ పార్కుకు మీకు వెళ్లాలనుందా? అయితే చలో నార్వే!



ప్రేమతో ముద్దిచ్చే తోడేళ్లు

పోలార్ పార్కు దీన్నే 'పోలార్ జూ'గా కూడా పిలుస్తారు. ఇది 'ట్రోమ్స్' అనే చిన్న దేశంలో ఉంది. నార్వేలోని ప్రసిద్ధ పార్కుగా పేరు పొందింది. ఈ పార్కును 1994, జూన్ 18న ప్రారంభించారు. ఎలుగు బంట్లు, నక్కలు, తోడేళ్లు, పెద్ద అడవి పిల్లి(శివంగి), ధ్రువపు జింకలు, మూస్(లేడి వంటి జంతువు), ఎరుపు జింక, బ్రౌన్ ఎలుగుబంటి జంతువులు ఈ పార్కులో స్వేచ్ఛగా తిరుగాడుతుంటాయి. 112 ఎకరాల్లో ఉన్న ఈ పార్కుల్లో 'తోడేళ్ల క్యాంప్' ప్రత్యేక ఆకర్షణ. ఈ పార్కుకు 12 కిలోమీటర్ల దూరంలోనే 'రోహ్‌కున్ బొర్రి నేషనల్ పార్కు' ఉంది.

సెల్ఫీలకు పోజులు!

ఇక్కడి పార్కులోని తోడేళ్లు మనుషుల్ని చూసి భయపడవు. మనుషుల సమక్షంలో అవి ఆనందంగా గడుపుతాయి. సందర్శకులు తోడేళ్లతో ఎంచక్కా ఆడుకోవచ్చు. మనుషులతో అవి ఇట్టే కలిసిపోతాయి. ప్రేమతో ముద్దులు కూడా ఇస్తాయి. చుట్టూ చేరి తెగ సందడి చేస్తాయి. సెల్ఫీ తీస్తుంటే.. అందమైన పోజులిస్తాయి. అమ్మ ఒడిలో పడుకున్నట్లు.. వాటిపై హాయిగా పడుకున్నా అవి ఏమనవు. మిగతా జంతువులు కూడా సందర్శకులను ఏమీ చేయవు. సందర్శకులు వీటిని మచ్చిక చేసుకోవడానికి తోడేళ్ల ఎన్‌క్లోజర్‌లో గంటపాటు గడపవచ్చు. ఒక రోజు మొత్తం కూడా వాటిలో ఉండొచ్చు. మీతో పాటు తోడేళ్ల శిక్షకులు కూడా ఉంటారు. వాటితో ఎలా మెలగాలో, ఎలా మచ్చిక చేసుకోవాలో వారు సూచిస్తారు. అత్యుత్సాహంతో వాటిని బెదరకొట్టకూడదు. అవి దగ్గరికి వచ్చినప్పుడు నిండైన ఆత్మవిశ్వాసంతో ఉండాలి. ఎందుకంటే అవి భయాన్ని పసిగడతాయి. ఒక్కసారి మచ్చిక అయితే పెంపుడు జంతువుల్లా ఉంటాయి.



మొబైల్ రైడ్..

ప్రకృతి ప్రేమికులకు ఈ పార్కు వీనుల విందే. పార్కులో ఎటూ చూసినా అందాలే. మంచు దుప్పటి కప్పుకున్న పర్వతాలను,రకరకాల జంతువులను చూస్తూ... ఎరుపెక్కిన సూరీడు అందాల మాటున స్నో మొబైల్ వ్యానులో షికారు భలేగా ఉంటుంది.

ఎన్నో అరుదైన జంతువుల మధ్యలో హాయిగా గడపడం..ఓ అనిర్వచనీయమైన అనుభూతి. ఈ పార్కుకు వెళ్లాలంటే ఒకే ఒక్క కండీషన్. అదేంటంటే 15 సంవత్సరాల వయసు దాటిన వారినే ఇందులోకి అనుమతిస్తారు.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్



తండ్రి : ఏరా! ఎన్నిసార్లు ఫోన్ మోగుతున్నా ఎత్తడం లేదు ఎందుకని?
బన్ను : నాన్నా! నన్ను డాక్టర్ బరువులు ఎత్తొద్దని చెప్పారు. అందుకనే!
తండ్రి : !!!!!!!!

=======

టీచర్ : టీవీ వల్ల హింసలు పెరుగుతున్నాయిట నిజమేనా?
చిన్ను : అవును టీచర్ నిజమే! నేను ఎప్పుడు టీవీ ఆన్ చేసినా మా నాన్న నన్ను కొట్టినంత పని చేస్తున్నారు.

చెప్పగలరా?

కూడులో ఉన్నా కానీ గూడులో లేను
తుదిలో ఉన్నా కానీ ఆదిలో లేను
రుచిలో ఉన్నా కానీ శుచిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి


1. హాఆరం ▸ ....
2. ధుమరం ▸ ....
3. చాతిమం ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. DSIE ▸ ....
2. FODO ▸ ....
3. RPEO ▸ ....

బొమ్మ గీయండి



మీకు తెలుసా?



సిగరెట్ లైటర్‌ని అగ్గిపుల్ల కంటే ముందే కనిపెట్టారు.

ఔనా!

స్టార్ ఫిష్‌కు మెదడు ఉండదు.

జవాబులు

చెప్పగలరా : కూతురు

జంతర్‌మంతర్ :
1. ఆహారం
2. మధురం
3. చామంతి

జంబ్లింగ్ వర్డ్స్ :
1. SIDE
2. FOOD
3. ROPE

చుక్కలు కలపండి



గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?

జంతు రాజ్యం, మొక్కలు - ఆర్థిక ప్రయోజనాలు



ఆర్. సురేష్
సీనియర్ ఫ్యాకల్టీ

1. క్రికెట్ బ్యాట్ తయారీలో ఉపయోగించే చెట్టు?
ఎ) విల్లో బి) హాల్లీ సి) హాక్‌బెర్రి డి) వెదురు
2. కింది ఏ రంగులను పత్రాల నుంచి సేకరిస్తారు?
ఎ) ఇండిగో బి) హెన్నా సి) క్లోరోఫిల్ డి) పైవన్నీ
3. ఆహారపదార్థాల్లో రంగుగా ఉపయోగించే అన్నెట్టోను ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) వేరు బి) కాండం సి) విత్తనం డి) పత్రం
4. ఏ చెట్టు నుంచి రబ్బరు తయారు చేస్తారు?
ఎ) ఫైకస్ ఎలాస్టికా బి) కాస్టిల్లా ఎలాస్టికా
సి) హివియా బ్రెసిలెన్సిస్ డి) పైవన్నీ
5. కింది ఏ చెట్టు నుంచి గమ్(జిగురు)ను సేకరిస్తారు?
ఎ) ఫైకస్ బి) అకేసియా సి) పైనస్ డి) పైవన్నీ
6. టర్పెంటైన్‌ను కింది ఏ చెట్టు నుంచి సేకరిస్తారు?
ఎ) విల్లో బి) పైనస్ సి) అకేసియ డి) హివియా
7. 'లవంగం' మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) వేరు
బి) ఫలం
డి) పుష్ప విన్యాసం



8. మిరియాలు మొక్కలోని ఏ భాగం?
ఎ) మొగ్గ బి) ఫలం సి) వేరు డి) కాండం
9. చాక్లెట్ల తయారీలో ఉపయోగించే కోకోవాను మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) ఫలం బి) మొగ్గ సి) విత్తనాలు డి) కాండం
10. కింది ఏ సుగంధ ద్రవ్యాన్ని విత్తనాల నుంచి సేకరిస్తారు?
ఎ) యాలకులు బి) లవంగం
సి) దాల్చిన చెక్క డి) పైవన్నీ
11. గుండె జబ్బు చికిత్సలో ఉపయోగించే ఔషధ మొక్క?
ఎ) యూకలిప్టస్ బి) డిజిలాలిస్
సి) బెల్లడోనా డి) క్వినైన్
12. సింకోనా అనే ఔషధ మొక్కలోని ఏ భాగం నుంచి మలేరియా చికిత్సలో ఉపయోగించే క్వినైన్ అనే ఔషధాన్ని సేకరిస్తారు?
ఎ) వేరు బి) బెరడు సి) పత్రం డి) విత్తనాలు
13. 'ముల్లంగి' మొక్కలోని ఏ భాగం?
ఎ) దుంప కాండం బి) నిల్వ చేసే వేరు
సి) ఫలం డి) పుష్ప విన్యాసం
14. కింది వాటిలో ఏక దళ బీజ మొక్క?
ఎ) చిక్కుడు బి) గోధుమ సి) బఠాని డి) ఏదీకాదు
15. అల్లం : భూగర్భ కాండం :: బీట్‌రూట్ : ....
ఎ) వేరు బి) ఫలం సి) లశునం డి) కొమ్ము
16. కింది వాటిలో చిరుధాన్యం?
ఎ) వరి బి) గోధుమ సి) రాగి డి) పైవన్నీ
17. విత్తన సుప్తావస్థను కలుగజేసే ఫైటోహార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) సైటోకైనిన్
సి) జిబ్బరెల్లిన్ డి) అబ్‌సైసికామ్లం
18. కింది వాటిలో సంయుక్త ఫలం ఏది?
ఎ) పైనాపిల్ బి) సీతాఫలం
సి) కొబ్బరి డి) మామిడి
19. గోల్డెన్ రైస్ అనేది ఒక ....
ఎ) కీటక నిరోధకత కలిగిన మొక్క
బి) నీటి ఎద్దడిని తట్టుకోగలిగే మొక్క
సి) బీటా కెరోటిన్‌ను కలిగిన జన్యుపరివర్తన మొక్క
డి) పైవన్నీ

జనరల్ స్టడీస్ - బయాలజీ

20. ఊడ వేర్లను కలిగి ఉన్న చెట్టు?
ఎ) మొక్కజొన్న బి) చెరకు సి) మర్రి డి) పైవన్నీ
21. ఆడమ్స్ ఫిగ్, ఆపిల్ ఆఫ్ పారడైజ్ అనే ప్రతినామాలు కలిగిన ఫలం?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) సీతాఫలం
22. బంగినపల్లి, సువర్ణరేఖ అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) మామిడి బి) అరటి సి) జామ డి) పైనాపిల్
23. చక్కెరకేళి, అమృతపాణి అనేవి ఏ ఫలంలోని రకాలు?
ఎ) సీతాఫలం బి) జామ సి) మామిడి డి) అరటి
24. స్వర్ణ, మొతి అనేవి ఏ ధాన్యంలోని రకాలు?
ఎ) వరి బి) గోధుమ సి) జొన్న డి) సజ్జ
25. మర్రి చెట్టు జీవితకాలం?
ఎ) 50 సంవత్సరాలు బి) 80 సంవత్సరాలు
సి) 200 - 300 సంవత్సరాలు
డి) 100 - 150 సంవత్సరాలు
26. ఏనుగు సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 35.9°C
బి) 25°C
సి) 42.9°C డి) 51°C



27. కుక్క సాధారణ శరీర ఉష్ణోగ్రత?
ఎ) 125°F బి) 84 - 92°F
సి) 100 - 102.5°F డి) 110 - 114°F
28. గుర్రం సాధారణ శరీర ఉష్ణోగ్రత ఎంత?
ఎ) 99.5° - 101,5°F బి) 82° - 85°F
సి) 74.3° - 76.5°F డి) 105° - 107°F
29. నీలి తిమింగలం గుండె బరువు?
ఎ) 50 కి.గ్రా. బి) 150 కి.గ్రా.
సి) 750 కి.గ్రా. డి) 78 కి.గ్రా.
30. ఏనుగు గుండె సుమారుగా ఎన్ని కిలో గ్రాముల బరువు ఉంటుంది?
ఎ) 12 - 21 కి.గ్రా. బి) 5 - 6 కి.గ్రా.
సి) 35 - 39 కి.గ్రా. డి) 50 - 56 కి.గ్రా.
31. ఏనుగు గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 26 డి) 06
32. నీలి తిమింగలం గుండె నిమిషానికి ఎన్ని సార్లు కొట్టుకొంటుంది?
ఎ) 76 బి) 46 సి) 16 డి) 07
33. జంతువుల్లో ఎత్తయినది ఏది?
ఎ) ఏనుగు బి) జిరాఫీ సి) గుర్రం డి) గేదె
34. జలగ ఏ వర్గానికి చెందిన జీవి?
ఎ) మొలస్కా బి) నిడేరియ సి) అనెలిడా డి) కార్డేటా
35. 'గుడ్లగూబ' ఒక ....
ఎ) పక్షి
బి) క్షీరదం
సి) సరీసృపం
డి) అకశేరుకం



36. కింది వాటిలో స్వీయ మలభక్షక జంతువు?
ఎ) పంది బి) కుక్క సి) కుందేలు డి) ఏదీకాదు
37. సీతాకోకచిలుక జంతురాజ్యంలోని ఏ వర్గానికి చెందుతుంది?
ఎ) ఆర్థ్రోపొడా బి) మొలస్కా సి) అనెలిడా డి) కార్డేటా
38. ఏ జంతువు కంటిలో టపేటమ్ లుసిడమ్ ఉంటుంది?
ఎ) పిల్లి బి) కుక్క సి) గుర్రం డి) పైవన్నీ
39. ఊసరవెల్లి ఏ తరగతికి చెందిన జంతువు?
ఎ) క్షీరదం బి) సరీసృపం
సి) ఉభయచరం డి) అకశేరుకం
40. కింది ఏ జంతువు కళ్లు పరస్పరం స్వతంత్రంగా (రెండోదానితో సంబంధం లేకుండా) పనిచేస్తాయి?
ఎ) ఊసరవెల్లి బి) కుందేలు సి) గుడ్లగూబ డి) పిల్లి
41. కింది ఏ జంతువులో మూడు కనురెప్పలు ఉంటాయి?
ఎ) ఏనుగు బి) ఒంటె సి) గుర్రం డి) జిరాఫీ
42. పిల్లికి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 230 - 250 బి) 310 - 330
సి) 196 - 205 డి) 260 - 270
43. కుక్కకి సుమారు ఎన్ని ఎముకలు ఉంటాయి?
ఎ) 220 - 225 బి) 290 - 296
సి) 319 - 321 డి) 200 - 206
44. ఎక్కువ జీవిత కాలాన్ని కలిగి ఉన్న జంతువు?
ఎ) టర్టిల్ బి) ఏనుగు సి) తిమింగలం డి) పులి
45. పులి జీవితకాలం ఎన్ని సంవత్సరాలు?
ఎ) 30 బి) 10 సి) 45 డి) 12
46. కింది ఏ జంతువు జీవితకాలంలో దంతాలు ఒకసారి మాత్రమే ఏర్పడతాయి?
ఎ) కుక్క బి) మానవుడు సి) ఎలుక డి) పైవన్నీ
47. కింది ఏ జంతువులో రధనికలు, అగ్ర చర్వణకాలు ఉండవు?
ఎ) కుందేలు బి) గేదె సి) ఎలుక డి) పైవన్నీ
48. ఒకే రకమైన దంతాలను కలిగి ఉన్న జంతువు?
ఎ) కుక్క బి) కుందేలు సి) మానవుడు డి) డాల్ఫిన్
49. దంతాలు లేని సరీసృపం?
ఎ) తాబేలు బి) బల్లి సి) టర్టిల్ డి) తాబేలు, టర్టిల్
50. కింది వాటిలో కీటకం?
ఎ) సిల్వర్ ఫిష్ బి) డాగ్ ఫిష్
సి) డేవిల్ ఫిష్ డి) ఏదీకాదు
51. కింది వాటిలో క్షీరదం?
ఎ) గబ్బిలం బి) డాల్ఫిన్ సి) డుడాంగ్ డి) పైవన్నీ
52. జతపరచండి.

1. ఉల్లి	ఎ. కొమ్ము
2. బంగాళదుంప	బి. లశునం
3. అల్లం	సి. దుంపకాండం
	డి. కందం

ఎ) 1-ఎ, 2-బి, 3-డి బి) 1-బి, 2-సి, 3-ఎ
సి) 1-బి, 2-సి, 3-డి డి) 1-ఎ, 2-సి, 3-డి
53. కింది వాటిలో సరైన జత కానిది?

మొక్క	- క్రోమోజోముల సంఖ్య
1. ఉల్లి	- 16
2. వరి	- 24
3. యాపిల్	- 34

ఎ) 1, 3 బి) 2, 3 సి) 3 డి) ఏదీకాదు
54. కుంకుమ పువ్వును మొక్కలోని ఏ భాగం నుంచి సేకరిస్తారు?
ఎ) పుష్పం బి) వేరు సి) బెరడు డి) ఫలం
55. కింది ఏ జంతువు నీరు తాగకుండా ఎక్కువ రోజులు ఉంటుంది?
ఎ) గుర్రం బి) ఏనుగు సి) ఒంటె డి) గేదె

సమాధానాలు

		17) డి	27) సి	37) ఎ	47) సి
1) ఎ	9) సి	18) ఎ	28) ఎ	38) డి	48) డి
2) డి	10) ఎ	19) సి	29) సి	39) బి	49) డి
3) సి	11) బి	20) సి	30) ఎ	40) ఎ	50) ఎ
4) డి	12) బి	21) బి	31) బి	41) బి	51) డి
5) బి	13) బి	22) ఎ	32) డి	42) ఎ	52) బి
6) బి	14) బి	23) డి	33) బి	43) సి	53) డి
7) ఎ	15) ఎ	24) సి	34) సి	44) ఎ	54) ఎ
8) బి	16) సి	25) సి	35) ఎ	45) ఎ	55) సి
		26) ఎ	36) సి	46) సి	

అడ్మిషన్స్

ఉస్మానియా యూనివర్సిటీ

ఉస్మానియా యూనివర్సిటీ వర్కింగ్ ఎగ్జిక్యూటివ్స్ కోసం నిర్వహించే ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి ప్రకటనను విడుదల చేసింది.
ఆఫర్ చేస్తున్న కోర్సులు: ఎంబిఏ (టెక్నాలజీ మేనేజ్‌మెంట్- ఈవెనింగ్ సెషన్)
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
ఎంబిఏ (ఈవెనింగ్-పార్ట్‌టైమ్)
ప్రవేశం: టిఎస్ఐసెట్-2017 ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 11, 2017
రాత పరీక్ష తేదీ: ఆగస్టు 13, 2017
వెబ్‌సైట్: http://www.ouadmissions.com/

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల

సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్, డిప్లొమా ఇన్ ఆప్టోమెట్రీ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
అర్హత: ఇంటర్మీడియెట్ (బయాలజీ/మేథ్స్, ఫిజికల్ సైన్స్)
వయసు: 17-25 సంవత్సరాలు
దరఖాస్తు: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్ పేరిట రూ.100 డిడిని తీసి నిర్దేశిత చిరునామాకు పంపి దరఖాస్తును పొందొచ్చు. కవర్ మీద అభ్యర్థి వివరాలు రాయాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 16, 2017
చిరునామా: సూపరింటెండెంట్, సరోజినీ దేవి నేత్ర వైద్యశాల-హైదరాబాద్,
పిన్: 500028.

బార్క్‌లో డిప్లొమా

బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ (బార్క్) డిప్లొమా ఇన్ రేడియోలాజికల్ ఫిజిక్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
సీట్ల సంఖ్య: 30
అర్హత: 60 శాతం మార్కులతో మాస్టర్ డిగ్రీ (ఫిజిక్స్)
వయసు: 26 సంవత్సరాలు
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 21, 2017
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 3, 2017
వెబ్‌సైట్: http://www.barc.gov.in/

జెఎన్‌టియు

జవహర్‌లాల్ నెహ్రూ టెక్నాలజికల్ యూనివర్సిటీ (జెఎన్‌టియు)-హైదరాబాద్, ఎంబిఏ కోర్సులో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.
సీట్ల సంఖ్య: 20
అర్హత: 55 శాతం మార్కులతో ఏదైనా నాలుగేళ్ల డిగ్రీ
దరఖాస్తు: ఆఫ్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.1,000
ప్రవేశం: రాత పరీక్ష ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 10, 2017
వెబ్‌సైట్: http://jntuh.ac.in/admissions
చిరునామా: డైరెక్టరేట్ ఆఫ్ ఎగ్జామినేషన్, జెఎన్‌టియూ, కూకట్‌పల్లి, హైదరాబాద్-85.

స్కాలర్‌షిప్

రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్

న్యూఢిల్లీలోని రాష్ట్రీయ శాన్‌స్క్రిట్ సంస్థాన్ - సంస్కృత విద్యాభివృద్ధిలో భాగంగా ఉద్దేశించిన **'మెరిట్ స్కాలర్‌షిప్స్'**నకు ప్రకటన విడుల చేసింది. ఇందుకు ఎంహెచ్ఆర్‌డి సహకారాన్ని అందిస్తోంది.
శాన్‌స్క్రిట్/ పాళి/ ప్రాకృత్‌లను మెయిన్/ ఆప్షనల్ సబ్జె క్టులుగా శాన్‌స్క్రిట్ పాఠశాల/ శాన్‌స్క్రిట్ మహా విద్యా లయ/ శాన్‌స్క్రిట్ విశ్వవిద్యాలయాల్లో చదువుతు న్నవారు అర్హులు. పూర్వ మాధ్యమ(ప్రథమ సంవత్సరం)/ తొమ్మిదో తరగతి పూర్వ మాధ్యమ (రెండో సంవత్సరం)/ పదోతరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(మొదటి సంవ త్సరం), పదకొండో తరగతి ఉత్తర మాధ్యమ, ప్రక్షస్త్రీ(రెండో సంవత్సరం), పన్నెండో తరగతి శస్త్రీ, బిఏ/ ఆచార్య ఎమ్మే/ విద్యావారధి/ పిహెచ్‌డి చదువుతున్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
విద్యా సంస్థల ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 30
అభ్యర్థుల స్కాలర్‌షిప్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 10
వెబ్‌సైట్: www.sanskrit.nic.in, www.scholarship.rsks.in

కోడ్ భాషలో TROUBLEను ఎలా రాస్తారు?

మెంటల్ ఎబిలిటి

1. ఒక కోడ్ భాషలో LAWYER ను ZHWNEC గా రాశారు. అదే కోడ్‌లో WONDER ను ఎలా రాస్తారు?
ఎ) EHWYST బి) WEYHTS
సి) TUSEWJ డి) ఏదీకాదు
2. ఒక కోడ్ భాషలో NUMBER ను ELXMHU గా రాశారు. అదే కోడ్ భాషలో UNINOR ను ఎలా రాస్తారు?
ఎ) LHLEQK బి) LQLKHE
సి) LELQHK డి) ఏదీకాదు
3. ఒక కోడ్‌లో MASTERను IVGHZNగా రాశారు. అదే కోడ్‌లో TALENTను ఎలా రాస్తారు?
ఎ) GZOGMV బి) GMVOZG
సి) GVOZMG డి) ఏదీకాదు
4. ఒక కోడ్‌లో EXCELను GBIMVగా రాశారు. అదే కోడ్‌లో SMILEను ఎలా రాస్తారు?
ఎ) IPPQT బి) IPTQP
సి) UQOTO డి) ఏదీకాదు
5. ఒక కోడ్‌లో STARను 170 గా రాశారు. అదే కోడ్‌లో UNITను ఎలా రాస్తారు?
ఎ) 92 బి) 108 సి) 126 డి) ఏదీకాదు
6. ఒక కోడ్ భాషలో PRIVATE ను BVHVOPF గా రాశారు. అదే కోడ్ భాషలో TROUBLE ను ఎలా రాస్తారు?
ఎ) CHUSPNL బి) HNCPLHU
సి) CNHUSPL డి) ఏదీకాదు

7 - 10
ఒక కోడ్ ప్రకారం HANDSOME ను 89431052 గాను, NICE ను 4672 గాను రాశారు. పై కోడ్ ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి

7. NOSE కు సరైన కోడ్?
ఎ) 4012 బి) 2041 సి) 1024 డి) ఏదీకాదు
8. AIM కు సరైన కోడ్?
ఎ) 569 బి) 695 సి) 965 డి) ఏదీకాదు
9. MIND కు సరైన కోడ్?
ఎ) 5643 బి) 3456 సి) 5436 డి) ఏదీకాదు
10. HOME కు సరైన కోడ్?
ఎ) 8520 బి) 8052 సి) 5082 డి) ఏదీకాదు


11. 6, 7, 16, 51, ---------
ఎ) 208 బి) 504 సి) 416 డి) ఏదీకాదు
12. 8, 4.5, 5.5, 12.5, 52, ----------
ఎ) 416.5 బి) 418.5 సి) 420.5 డి) ఏదీకాదు
13. 8, 3, 2, 3, 10, --------
ఎ) 49 బి) 64 సి) 86 డి) ఏదీకాదు
14. 5, 4, 6, 15, 56, -------
ఎ) 285 బి) 275 సి) 280 డి) ఏదీకాదు
15. 9, 15, 43, 83, 247, -----------
ఎ) 192 బి) 921 సి) 291 డి) ఏదీకాదు
16. a - bc - ab - cdabc - da - cd - ----
ఎ) abbcdd బి) adbcbd
సి) abcdbd డి) ఏదీకాదు
17. ab - b - cacc - b - a - cb
ఎ) cbaab బి) aabbc
సి) adcab డి) ఏదీకాదు
18. d - dba - a - db - - a - ac
ఎ) bcdbcc బి) bbcccd
సి) bccdbc డి) ఏదీకాదు
19. **ప్రకటనలు:** అన్ని జిల్లాలు రాష్ట్రాలు
అన్ని రాష్ట్రాలు దేశాలు
సారాంశాలు: 1. కొన్ని దేశాలు జిల్లాలు
2. ఏ జిల్లా రాష్ట్రం కాదు
3. కొన్ని దేశాలు రాష్ట్రాలు కాదు
4. కొన్ని రాష్ట్రాలు జిల్లాలు
ఎ) 1, 4 సరైనవి బి) 1, 2, 4 సరైనవి
సి) 1, 3 సరైనవి డి) ఏవీ సరైనవి కావు
20. **ప్రకటనలు:** ఏ సెకను నిమిషం కాదు
కొన్ని నిమిషాలు గంటలు
సారాంశాలు: 1. కొన్ని గంటలు సెకన్లు కాదు
2. కొన్ని సెకన్లు నిమిషాలు కాదు
3. కొన్ని గంటలు నిమిషాలు
4. అన్ని సెకన్లు గంటలు
ఎ) 1, 3, 4 సరైనవి బి) 2, 4 సరైనవి
సి) 1, 2, 3 సరైనవి డి) ఏదీకాదు




Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

21. కింది రేఖాచిత్రంలో ఎన్ని త్రిభుజాలు ఉన్నాయి?



ఎ) 20 బి) 22 సి) 18 డి) 14
22. కింది రేఖాచిత్రంలో ఎన్ని దీర్ఘచతురస్రాలు ఉన్నాయి?



ఎ) 8 బి) 9 సి) 10 డి) 11


23 - 25
భిన్నమైనదాన్ని తెలపండి
23. ఎ) షిల్లాంగ్ బి) ఇంఫాల్ సి) అగర్తల డి) భోపాల్
24. ఎ) 4541 బి) 3973 సి) 8167 డి) 6345
25. ఎ) RN బి)SJ సి) FV డి) PH

26 - 30
A + B అంటే A కుమారుడు B
A ÷ B అంటే A భార్య B
A - B అంటే A కుమార్తె B
A X B అంటే A భర్త B
A @ B అంటే A తల్లి B
A $B అంటే A సోదరుడు B
పై సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు తెలపండి


26. A@B$C÷D సమీకరణం ప్రకారం కిందివానిలో ఏది సత్యం?
ఎ) A మేనమామ C బి) C మేనల్లుడు A
సి) D మేనకోడలు A డి) ఏదీకాదు
27. A÷B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A మామగారు C బి) D భర్త C
సి)D కుమార్తె B డి) A తండ్రి D
28. A+÷C$D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) A కోడలు C బి) C భార్య B
సి) B భర్త C డి) C మామగారుA
29. A$B@CXD సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కుమారుడు A బి) D కుమార్తె B
సి) A తండ్రి D డి) D భర్త C
30. A-BXC@D సమీకరణం ప్రకారం కింది వానిలో ఏది సత్యం?
ఎ) D కోడలు B బి) C అత్తగారు A
సి) C తండ్రి D డి) D తండ్రి C

31. SKOHRILC పదంలోని అక్షరాల స్థానాలను మారిస్తే ఒక పానీయం పేరు వస్తుంది. ఆ పేరులోని మొదటి, చివరి అక్షరాలను సమాధానంగా తెలపండి
ఎ) R, I బి) H, S సి) C, R డి) ఏదీకాదు
32. కింది పదాలను నిఘంటువు ప్రకారం రాసిన తరవాత నాలుగో స్థానంలో వచ్చే పదాన్ని తెలపండి?
1. Honey 2. Heart 3. Home
4. Health 5. Help
ఎ) Help బి) Home
సి) Heart డి) Honey
33. ENVIRONMENT పదంలో వర్ణమాల ప్రకారం ఎన్ని జతలు ఉన్నాయి?
ఎ) నాలుగు బి) మూడు సి) ఆరు డి) ఐదు
34. వర్ణమాలలోని బేసి సంఖ్య అక్షరాలను చిన్న అక్షరాలుగాను, సరి సంఖ్య అక్షరాలను పెద్ద అక్షరాలుగాను రాస్తే జనవరి నెల అక్షరాలు ఎలా ఉంటాయి?
ఎ) JaNuaRy బి)JANuary
సి) JAnuARy డి) ఏదీకాదు
35. వర్ణమాలలోని మొదటి సగం అక్షరాలను అపసవ్యదిశలో రాసి రెండో సగం అక్షరాలను సవ్యదిశలో రాశారు. దీని ప్రకారం కుడి నుంచి పదో అక్షరానికి గల అయిదో ఎడమ అక్షరాన్ని తెలపండి?
ఎ)A బి) B సి) O డి) N
36. అచ్చులు తొలగించిన వర్ణమాల ప్రకారం కచ్చితంగా మధ్యలో గల అక్షరం?
ఎ) L బి) M సి) N డి) P

(37-40)



పై డయాగ్రమ్‌లకు కింది పదాల ప్రకారం సరైన దానిని సూచించండి
37. పురుషులు, తండ్రులు, ఉపాధ్యాయులు
38. వైద్యులు, మహిళలు, ఇంజనీర్లు
39. మానవుడు, న్యాయవాది, కుర్చీ
40. గంట, నిమిషం, సెకను
41. కింది డయాగ్రమ్‌ల ఆధారంగా 2 అంకె గల ముఖానికి ఎదురుగా ఉండే ముఖంలోని అంకె?



ఎ) 5 బి) 6 సి) 3 డి) 1
42. సెప్టెంబరు నెలలో ఏ తేదీకి ఏ వారం వస్తుందో అదే తేదీకి అదేవారం వచ్చే తదుపరి నెల?
ఎ) నవంబరు బి) అక్టోబరు
సి) జనవరి డి) డిసెంబరు

సమాధానాలు

1) ఎ	7) ఎ	13) ఎ
2) సి	8) సి	14) బి
3) బి	9) ఎ	15) సి
4) సి	10) బి	16) బి
5) ఎ	11) ఎ	17) ఎ
6) సి	12) బి	18) సి

19) ఎ	27) సి	35) బి
20) సి	28) ఎ	36) సి
21) బి	29) సి	37) బి
22) బి	30) ఎ	38) డి
23) డి	31) బి	39) సి
24) సి	32) బి	40) ఎ
25) బి	33) సి	41) బి
26) ఎ	34) ఎ	42) డి

ఉద్యోగాలు

ఐజిఐఎంఎస్

పట్నాలోని ఇందిరాగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఐజిఐఎంఎస్)- **సీనియర్ రెసిడెంట్/ ట్యూటర్** పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు : 57
విభాగాలవారీ ఖాళీలు: అనెస్థీషియా 2, చెస్ట్ & టిబి 1, డెంటిస్ట్రీ 2, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, జనరల్ మెడిసిన్ - ఎమర్జెన్సీ 5, జనరల్ సర్జరీ 1, జనరల్ సర్జరీ - ఎమర్జెన్సీ 1, మైక్రో బయాలజీ 1, ఆప్తల్మాలజీ 1, ఆర్థోపెడిక్స్ 1, ఫార్మకాలజీ 1, పీడియాట్రిక్స్ 3, ఫిజికల్ మెడిసిన్ 1, సైకియాట్రీ 1, రేడియాలజీ 6, కార్డియాలజీ 8, కార్డియో థొరాసిస్ వాస్క్యులర్ సర్జరీ 2, నెఫ్రాలజీ 11, న్యూరో మెడిసిన్ 1, న్యూరో సర్జరీ 3, మెడికల్ అంకాలజీ 1, పీడియాట్రిక్ సర్జరీ 2, యూరాలజీ 1
వయసు: ఆగస్టు 31 నాటికి 35 ఏళ్లు మించరాదు
అర్హత: ఎంసిఐ గుర్తింపు పొందిన సంస్థ నుంచి సంబంధిత విభాగంలో ఎండి/ ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి. సెంట్రల్/ స్టేట్ మెడికల్ కౌన్సెల్ గుర్తింపు పొంది ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.500
ఇంటర్వ్యూ: ఆగస్టు 21 నుంచి 24 వరకు
వేదిక: Office Chamber of the Director, IGIMS, Patna - 14
వెబ్‌సైట్: www.igims.org

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ముంబైలోని షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా- **'గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన జిఎంఇ కోర్స్‌కు దరఖాస్తులు కోరుతోంది. ఇందులో భాగంగా ఎనిమిది నెలల జిఎంఇ షోర్ ట్రైనింగ్, పది నెలల షిప్ బోర్డ్ ట్రైనింగ్ ఉంటుంది. కోర్సు పూర్తిచేసుకొన్న అభ్యర్థులకు **'ఎంఇఒ క్లాస్ 4 పార్ట్ బి'** సర్టిఫికెట్ ప్రదానం చేస్తారు.
సీట్లు: 40(జనరల్ వర్గానికి 20, ఒబిసిలకు 11, ఎస్సీలకు 6, ఎస్టీలకు 3 సీట్లు కేటాయించారు)
క్యాంపస్: SCI' Maritime Training Institute, Powai, Mumbai
కోర్సు ఫీజు: రూ.4,50,000
స్టయిపెండ్: నెలకు రూ.15,000 ఇస్తారు
అర్హత: 50 శాతం మార్కులతో బిఇ/ బిటెక్ (మెకానికల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులు/ ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఆగస్టు 31 నాటికి ఫలితాలు వెలవడే అవకాశం ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పదోతరగతి & పన్నెండో తరగతి లెవెల్ ఇంగ్లీషు సబ్జెక్టుల్లో 50 శాతం మార్కులు వచ్చి ఉండాలి.
వయసు: అక్టోబరు 1 నాటికి 28 ఏళ్లు మించరాదు
ఎంపిక: ఆల్ ఇండియా ఆన్‌లైన్ టెస్ట్, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
ఆన్‌లైన్ టెస్ట్: సెప్టెంబరు 9న
ఆన్‌లైన్ టెస్ట్ వివరాలు: పరీక్ష సమయం రెండు గంటలు. క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ప్రొఫెషనల్ నాలెడ్జ్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, రీజనింగ్ ఎబిలిటీకి సంబంధించిన మల్టిపుల్ చాయిస్ క్వశ్చన్స్ అడుగుతారు. అభ్యర్థులు ప్రతి విభాగంలో అర్హత సాధించాలి. అర్హులైనవారిని ఇంటర్వ్యూకి షార్ట్‌లిస్ట్ చేస్తారు.
పరీక్ష కేంద్రాలు: ముంబై, న్యూఢిల్లీ, కోల్‌కతా, చెన్నై
దరఖాస్తు ఫీజు: రూ.1000
అభ్యర్థులు ఆన్‌లైన్‌లో పూర్తిచేసిన దరఖాస్తు ఫారాన్ని ఆర్డినరీ పోస్ట్/ కొరియర్/ స్పీడ్ పోస్ట్/ రిజిస్టర్డ్ పోస్ట్ / బై హ్యాండ్ ద్వారా కింది చిరునామాకు పంపాలి.
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 23
దరఖాస్తు హార్డ్ కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 25
చిరునామా: Vice President I/C, Flee Personnel Dept, Third Floor, The shipping Corporation of India, Shipping House 245, Madame Cama Road, Nariman Point, Mumbai- 400021
వెబ్‌సైట్: www.shipindia.com/careers

మరుగుదొడ్ల బిల్లుల బకాయిలపై స్పీకర్ ఆగ్రహం

● ఎంపీడీవో రాజేష్‌పై మండిపడిన కోడెల ● విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశం

రాజుపాలెం: సత్తెనపల్లి నియోజకవర్గంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న ప్రతి ఒక్కరికీ రూ.15 వేలు ఇచ్చామని, ఒక్క రాజుపాలెం మండలంలో ఎందుకివ్వలేదని ఎంపీడీవో రాజేష్‌పై స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండలంలోని ఇనిమెట్లలో శుక్రవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు మహిళలు మరుగుదొడ్డి నిర్మించుకొని నెలలు గడుస్తున్నా ఇంతవరకు డబ్బులు ఇవ్వలేదని, ఉపాధి కూలీ సైతం చెల్లించలేదని స్పీకర్ కోడెలకు ఫిర్యాదు చేశారు. తక్షణమే స్పందించిన స్పీకర్ కోడెల ఎంపీడీవో రాజేష్‌ను పిలిచి మరుగుదొడ్లు నిర్మించుకున్న వారికి డబ్బులు ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. అందరికీ డబ్బులిచ్చామని ఎంపీడీవో రాజేష్ సమాధానం చెప్పడంతో అక్కడే ఉన్న మహిళలు ఇప్పటి వరకు డబ్బులివ్వలేదని స్పీకర్ కోడెలకు స్పష్టం చేశారు. దీంతో ఆగ్రహానికి గురైన స్పీకర్ కోడెల మరుగుదొడ్లు నిర్మించుకున్నవారికి డబ్బులివ్వకపోతే ఎలా అని ఎంపీడీవోపై మండిపడ్డారు. ఇలా చేస్తే కార్యక్రమమే విఫలమవుతుందని అసహనం వ్యక్తం చేశారు. ఇదే సమయంలో మరుగుదొడ్లు నిర్మించిన వెంకట్రావు కలుగజేసుకొని ఇంకా 25 మందికి డబ్బులు ఇవ్వవలసి ఉందని, ఇచ్చిన వారికి కూడా రూ.12 వేలు చొప్పునే ఇచ్చారని వెల్లడించారు. దీంతో డాక్టర్ కోడెల ఎంపీడీవోపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. నియోజకవర్గంలో మరుగుదొడ్లు నిర్మించుకున్న వారందరికీ రూ.15 వేల చొప్పున అందజేస్తే ఈ ఒక్క మండలంలోనే రూ.12 వేల చొప్పున ఎందుకిచ్చారని ప్రశ్నించారు. దీంతో ఎంపీడీవో రాజేష్ మౌనం వహించటంతో అక్కడే ఉన్న డ్వామా పీడీ శ్రీనివాసులును ప్రశ్నించారు. పీడీ శ్రీనివాసులు వెంటనే ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈకి ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. డాక్టర్ కోడెల ఫోన్లో ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈతో మాట్లాడుతూ ఈ మండలంలో రూ.12 వేల చొప్పునే లబ్ధిదారులకు నగదు ఇచ్చారని, అసలేం జరిగిందో విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డాక్టర్ కోడెల ఆదేశించారు. వారం, పది రోజుల్లో ఉపాధి కూటీ డబ్బులు అందజేస్తామని పీడీ శ్రీనివాసులు చెప్పటంతో మహిళలు అక్కడి నుంచి వెళ్లిపోయారు.


ఇనిమెట్లలో పీడీ శ్రీనివాస్, ఎంపీడీవో రాజేష్‌తో మాట్లాడుతున్న స్పీకర్ కోడెల

అత్యున్నత ప్రమాణాలతో విద్యనందించాలి

సత్తెనపల్లి: విద్యాపరంగా వెనుకబడిన సత్తెనపల్లిని అభివృద్ధిబాటలో నడిపించేందుకు అధ్యాపకులు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు సూచించారు. పట్టణంలోని పాత జూనియర్ కళాశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రీయ విద్యాలయలో శుక్రవారం తరగతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా స్పీకర్ తరగతులను పరిశీలించారు. అనంతరం స్పీకర్ డాక్టర్ కోడెల మాట్లాడుతూ విద్యార్థులను ఉన్నత శిఖరాలకు చేర్చేందుకు బోధకులు కృషి చేయాలన్నారు. పాఠశాల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై అధ్యాపకులను ఆరాతీశారు. విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులతో స్పీకర్, ఎన్‌ఆర్ఐ కోమటి జయరాం, టీడీపీ నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడెల శివరాంలు మాట్లాడారు. అన్ని తరగతులను వారు స్వయంగా పరిశీలించారు. అనంతరం కేంద్రీయ విద్యాలయ సిబ్బంది తరగతుల ప్రారంభ సమయాలు, విద్యార్థుల ప్రవర్తన, తరగతుల నిర్వహణ, తల్లిదండ్రుల బాధ్యతలపై అవగాహన కల్పించారు.


తరగతులను పరిశీలిస్తున్న స్పీకర్, ఎన్‌ఆర్ఐ జయరాం

అన్న అమృత హస్తానికి ఆదరణ కరవు

● దూరాభారంతో అనాసక్తి.. తగ్గుతున్న హాజరు శాతం..
● లావు బియ్యంతో కడుపునొప్పి వస్తోందని లబ్ధిదారుల ఆవేదన
● కూర్చుని తినడం ఇబ్బందిగా ఉందంటున్న గర్భిణులు

ఫిరంగిపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అన్న అమృతం పథకానికి ఆదరణ కరువవుతోంది. పేద గర్భిణులు, బాలింతలు పౌష్టికాహార లోపంతో రక్తహీనతకు గురికాకుండా, శిశువులు బరువు తక్కువగా జన్మించడం వంటి లోపాలను నివారించడమే లక్ష్యంగా జూలై 1 నుంచి ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ పథకం కింద అందిస్తున్న పౌష్టికాహారంలో దొడ్డు బియ్యం వాడుతుండడంతో కడుపు నొప్పి వస్తోందని బాలింతలు, గర్భిణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేంద్రాలలో నేల మీద కూర్చుని భోజనం చేయడం కూడా ఇబ్బందిగా ఉంటోందని పలువురు గర్భిణులు పేర్కొంటున్నారు. సన్నబియ్యంకు బదులు చౌక బియ్యం వాడటంతో అంగన్ వాడీలకు వచ్చే గర్భిణులు, బాలింతల సంఖ్య గణనీయంగా తగ్గిందని ఐసీడీఎస్ సిబ్బంది పేర్కొంటుండడం గమనార్హం.

ఇంటి పనులు, పిల్లలను ఇళ్లలో వదిలి అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లి భోజనం చేసేందుకు ఎక్కువ మంది అన్న అమృత హస్తం పథకంపై నిరాసక్తత చూపుతున్నారు. దీనికి తోడు తీవ్రమైన ఎండ ధాటికి దూరంగా ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు రాలేకపోతున్నామని గర్భిణులు, బాలింతలు ముకకంఠంతో చెబుతున్నారు. దీంతో అన్న అమృత హస్తం పథకం ఆచరణలో నీరుగారుతోంది. పేదలు ఉండే ప్రాంతాలలోనే హాజరు శాతం అంతంతమాత్రంగానే ఉంది. ఓసీ ప్రాంతాలలో అంగన్‌వాడీలు వెలవెలబోతున్నాయని అంగన్‌వాడీ సిబ్బంది ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అయితే సన్నబియ్యంతో అన్నం పెడితే అంగన్‌వాడీ కేంద్రాలకు వెళ్లేందుకు సిద్ధమని పలువురు చెప్పడం విశేషం. పాత పద్ధతిలోనే ఇంటికే సరుకులు ఇచ్చే విధంగా చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.


అంగన్ వాడీ కేంద్రంలో భోజనం చేస్తున్న గర్భిణులు, బాలింతలు

చురుగ్గా పెదరెడ్డిపాలెం-చల్లగుండ్ల రహదారి విస్తరణ పనులు

● 3.75 మీటర్ల నుంచి 7 మీటర్ల వెడల్పు ● అద్దంకి-నార్కెట్‌పల్లి, కర్నూలు-గుంటూరు రహదారులకు అనుసంధానం

నకరికల్లు: మారుమూల ప్రాంతాలను ప్రధాన రహదారులకు అనుసంధానం చేసేందుకు రహదారులు, భవనాల శాఖ మార్గం సుగమం చేస్తోంది. నరసరావుపేట రూరల్ మండలం పెదరెడ్డిపాలెం నుంచి నకరికల్లు మండలం చల్లగుండ్ల వరకు 3.75 మీటర్లుగా ఉన్న రహదారిని 7 మీటర్ల రహదారిగా వెడల్పు చేస్తున్నారు. రూ.22 కోట్ల వ్యయంతో 20 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించనున్నారు. ఈ రహదారి అద్దంకి-నార్కెట్‌పల్లి ప్రధాన రహదారి, గుంటూరు-కర్నూలు రహదారులకు లింకు రోడ్డుగా ఉపయోగపడనుంది. 4/6 కిలోమీటరు వద్ద ప్రారంభమై 25వ కిలోమీటరు వరకు పనులు జరగనున్నాయి.నరసరావుపేట రూరల్ పరిధిలో 8 కిలోమీటర్లు, నకరికల్లు మండలంలో 12 కిలోమీటర్లు రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఇప్పటికే 15/2వ మైలు రాయి వరకు పనులు పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్ట్ మొత్తంలో 50 వరకు పైప్‌లైన్ కల్వర్టులు, స్లాబ్ కల్వర్టులు నిర్మిస్తున్నారు. సుమారు 50 శాతం వరకు పనులు పూర్తయ్యాయి. నరసరావుపేట ఆర్‌అండ్‌బీ ఈఈ జేవీ కోటేశ్వరరావు పనులను పర్యవేక్షిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణంతో ఈ ప్రాంత ప్రజలు సాతులూరు మీదుగా గుంటూరు చేరుకునే వెసులుబాటు కలగనుంది. దూరం తగ్గడమే కాకుండా ప్రధాన రహదారులను కలుపుతూ ప్రధాన పట్టణాలతో మారుమూల పల్లెటూళ్లను ఈ మార్గం అనుసంధానం చేయనుంది. సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు కృషితో రోడ్డు విస్తరణ పనులకు మోక్షం కలిగింది.



శరవేగంగా జరుగుతున్న పెదరెడ్డిపాలెం-చల్లగుండ్ల రహదారి విస్తరణ పనులు

అవినీతి ఆరోపణలు హాస్యాస్పదం

● నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి


మాట్లాడుతున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట : తనపై అవినీతి ఆరోపణలు చేస్తూ టీడీపీ నేతలు కలెక్టర్‌కు లేఖ ఇవ్వటం హాస్యాస్పదంగా ఉందని శాసన సభ్యుడు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. తన కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ శాసన సభాపతి డాక్టర్ కోడెల కుటుంబ సభ్యుల అవినీతి ఎక్కడ బయటపడుతుందోనన్న భయంతో తనపై ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. సభాపతి డాక్టర్ కోడెల కొడుకు, కూతురు దందాలు చేస్తుంటే, ఆయన కళ్లు మూసుకొని తనపై ఆరోపణలు చేయటం తగదన్నారు. తాను ఏ అధికారినీ పిలిచి మాట్లాడిన సందర్భాల్లేవని పేర్కొన్నారు. సత్తెనపల్లిలో గెలిచి నరసరావుపేటలో ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా కోడెల పెత్తనం చేస్తున్నారని ఆరోపించారు. నరసరావుపేటలో గెలవలేక నాడు సత్తెనపల్లి పారిపోయారని ఎద్దేవా చేశారు. వచ్చే ఎన్నికల్లో సత్తెనపల్లి, నరసరావుపేటల్లో ఎక్కడ పోటీ చేసినా ఆయనను ప్రజలు ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని గోపిరెడ్డి జోస్యం చెప్పారు. తప్పు చేసి ఉంటే కేసులు పెట్టి చర్యలు తీసుకోవచ్చన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి కోడెల కుటుంబం చేస్తున్న అవినీతి, దందాలపై బహిరంగ లేఖ రాసిన నేపథ్యంలోనే తనపై ఆరోపణలు చేస్తూ కలెక్టర్‌కు లేఖ ఇచ్చారని, వాస్తవాలు ప్రజలకు తెలుసని గోపిరెడ్డి పేర్కొన్నారు.

సాగుదారులకే భూములివ్వాలి

● భూ నిర్వాసితుల పోరాట సంఘీభావ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వెంకటేశ్వరరావు


మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

గుండ్లపల్లి (నకరికల్లు): దేవాదాయ భూములను సాగు చేసుకుంటున్న దళితులు, ముస్లింలకే ఆ భూములను కేటాయించాలని భూనిర్వాసితుల పోరాట సంఘీభావ కమిటీ రాష్ట్ర కన్వీనర్ వై.వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని గుండ్లపల్లిలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుండ్లపల్లిలోని మల్లేశ్వరస్వామి, వీరభద్రస్వామి దేవాలయాల భూములను సాగు చేసుకుంటున్న దళితులకు, ముస్లింలకు కేటాయించాలన్నారు. గ్రామానికి చెందిన కొందరు దేవాదాయ శాఖాధికారులతో కుమ్మక్కై సాగుకు అడ్డంకులు సృష్టిస్తున్నారని ఆరోపించారు. పేద ప్రజలు సాగు చేసుకునే భూములు పేదలకే దక్కాలని సమావేశంలో తీర్మానించారు. ఈ నెల 14న కలెక్టరేట్ వద్ద ధర్నా చేయాలని సమావేశంలో నిర్ణయించారు. దేవాలయ భూముల కౌలు హక్కుల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీకి కన్వీనర్‌ను మరో 8 మంది సభ్యులను ఎన్నుకున్నారు. రాష్ట్ర కో కన్వీనర్ బి.కొండారెడ్డి, జిల్లా కన్వీనర్ షేక్ మస్తాన్‌వలి, కేఎన్‌పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.కృష్ణ, పీడీఎం జిల్లా కమిటీ నల్లపాటి రామారావు, ఎస్.నరసింహారావు పాల్గొన్నారు.

బీసీలు చూస్తూ ఊరుకోరు : కేసన

రేపల్లె : కాపులు బీసీలు కాదని 1968 నుంచి 2014 వరకు కమిషన్ నిర్ణయాలు, న్యాయస్థానాల తీర్పులు స్పష్టం చేసినా కొత్తగా మంజునాథ కమిషన్ సాధించేది ఏముందని, ఒకవేళ కమిషన్ మసిబూసి మారేడు కాయ చేసేందుకు యత్నించినా బీసీలు చూస్తూ ఊరుకోరని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు స్పష్టం చేశారు. మండలంలోని మైనేనివారిపాలెంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు న్యాయం చేస్తామని ప్రకటిస్తోందని, 50 శాతం సీలింగ్ పరిమితిని అధిగమించి కాపులను అదనపు కోటా ఎలా కేటాయిస్తారనేది ప్రశ్నగా మిగిలిపోయిందని ఆయన అన్నారు. కాపు నాయకులు సైతం తమకు బీసీ హోదా కావాలనే నినాదం మాని ఆర్థిక ప్యాకేజీ పెంపొందించుకోవాలని కోరుకోవడం మంచిదని హితవు పలికారు. బీసీ కమిషన్ ద్వారా తక్షణమే బీసీ జనగణన చేయించాలని శంకరరావు డిమాండ్ చేశారు. సమావేశంలో ఉయ్యూరు తిరుపతిరావు, బాపేశ్వరరావు, నాగభూషణం, వెంకటశివరాంబాబు, వెనిగళ్ల సుబ్బారావు, ఆలూరి సుబ్బారావు, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ అయిన ముత్యాలంపాడు పాఠశాల

దాచేపల్లి: మండలంలోని ముత్యాలంపాడు ప్రాథమికోన్నత పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సత్తెనపల్లి డిప్యూటీ డీఈవో రామకృష్ణ ఆ పాఠశాలను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. ఈ ఏడాది నుంచి పాఠశాలలో ఎనిమిది, తొమ్మిది తరగతులు నిర్వహించుకోవచ్చునని తెలిపారు. ఆయనతోపాటు జడ్పీటీసీ ప్రకాష్‌రెడ్డి, వేల్పుల సైదారెడ్డి, సర్పంచ్ జ్ఞానేష్, ఎంఈవో గోపాలరావు, ఉపాధ్యాయులు ఉన్నారు. మండలంలో ఇప్పటివరకు ఆరు ఉన్నత పాఠశాలలు ఉండగా, ముత్యాలంపాడు పాఠశాలతో ఆ సంఖ్య ఏడుకు పెరిగింది.


పాడిగేదెను లబ్ధిదారుడికి అందజేస్తున్న స్పీకర్ కోడెల, జయరాం, తదితరులు

'పాడిపరిశ్రమతో ఆర్థికాభివృద్ధి'

రాజుపాలెం: పాడిపరిశ్రమతో కుటుంబ ఆర్థికాభివృద్ధి మెరుగుపడుతుందని సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. శుక్రవారం మండలంలోని రెడ్డిగూడెంలో 12 మంది లబ్ధిదారులకు ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన పాడిగేదెలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పొలంతోపాటు పాడి ఉంటే ఆ కుటుంబానికి ఏ చింతా ఉండదన్నారు. గతంలో ఇంటికొక పాడిగేదె ఉండేదని, నేడు ఆ పరిస్థితులు కనిపించడం లేదన్నారు. తొలుత గణపవరంలో రామలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఇనిమెట్లలో సుమారు రూ.35లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కోడెల శివరాం, డీఆర్‌డీఏ పీడీ హబీబ్ బాషా, డ్వాక్రా, పొదుపు సంఘాల రాష్ట్ర అధ్యక్షురాలు వందనాదేవి, వెటర్నరీ ఏడీ యోగానందప్రసాద్, వైద్యాధికారులు విజయశ్రీ, శ్రీలక్ష్మి, ఏరియా కోఆర్డినేటర్ అమూల్యకుమార్, ఏపీఎం శివకుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు నలమోతుల శ్రీనివాసరావు, షేక్ పెంట్‌బుడే తదితరులు న్నారు.

'వ్యవసాయానికి ప్రత్యామ్నాయం పశుపెంపకం'

మాచవరం : రైతులు వ్యవసాయంతో పాటు పశుపెంపకాన్ని కూడా చేపడితే మంచి ఫలితాలు సాధించుకోవచ్చని జిల్లా పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ సూచించారు. శుక్రవారం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు పశుసంపదను పెంపొందించుకొని వారి కుటుంబాలను అభివృద్ధిలోకి తెచ్చుకోవాల్సిన అవ సరం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశువుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టాయన్నారు. వాటి గురించి రైతులు తెలుసుకొని, సద్వినియోగ పరుచుకోవాలన్నారు. వైద్యశిబిరంలో 50పశుకులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. దూడలకు నట్టల నివారణ మందు తాగించారు. కార్యక్రమంలో దాచేపల్లి ఏడీ నరసింహులు, మాచవరం, వేమవరం వైద్యాధికారులు, కె. శ్రీనివాసరెడ్డి, ఎం.అనిత, రైతులు పాల్గొన్నారు.

మున్సిపల్ మేనేజర్‌గా కిషోర్‌బాబు



పిడుగురాళ్లటౌన్: పురపాలక సంఘ మేనేజర్‌గా కిషోర్‌బాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన నెల్లూరు జిల్లా గూడూరు నుంచి బదిలీపై పిడుగురాళ్లకు వచ్చారు. చైర్‌పర్సన్ భవనాశి హైమావతిని, కమిషనర్ శివరామిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

వాన కురిపెంచు వరుణదేవ : వానలు కురవాలయ్యా.. వరుణదేవ అంటూ పిడుగురాళ్లలో శుక్రవారం మహాలక్ష్మి చెట్టువద్ద నున్న బొడ్రాయికి నీళ్లు పోసి, పూజలు చేశారు. జూలై నుంచి వర్షాలు లేకపోవడంతో సాగుచేసిన పంటల పరిస్థితి ప్రశ్నార్థకంగా మారడంతో పలువురు రైతులు బొడ్రాయికి నీళ్లు పోశారు.

గుత్తికొండలో గ్రామసభ

పిడుగురాళ్లటౌన్: చుక్కలభూమి పరిష్కారానికి 5వ తేదీలోగా గ్రామసభల్లో రైతులు దరఖాస్తుచేసుకోవాలని తహసీల్దారు ఫణీంద్రబాబు తెలిపారు. శుక్రవారం గుత్తికొండలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని చుక్కల భూమిగల రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డీటీ కేశవనారాయణ, ఆర్ఐ శర్మ, సర్వేయర్ మాబు సుభాని, రైతులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా దాసు బాధ్యతల స్వీకారం


తహసీల్దార్‌కు జాయినింగ్ రిపోర్ట్‌ను అందజేస్తున్న డీటీ దాసు

దాచేపల్లి: తహసీల్దార్ కార్యాలయంలో డీటీగా కె.దాసు, మండల సహాయ గణాంకాధికారిగా షేక్ హస్సాన్ కమల్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. తహసీల్దార్ కూచినపూడి నెహ్రూబాబుకు జాయినింగ్ రిపోర్టుల అందజేశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రజాసాధికారిత పర్మినెంట్ సెంటర్ నారాయణపురంలోని రెవెన్యూ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

పిడుగురాళ్ల రూరల్, మాచవరం: పిడుగురాళ్ల అంబేద్కర్ సెంటర్, మాచవరం తహసీల్దారు కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. ఈ సంధ్భంగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు వర్ల అగస్టీన్‌మాదిగ మాట్లాడుతూ, 2014 ఎన్నికలకు ముందు సీఎం చంద్రబాబు ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి, నెరవేర్చకపోగా, ఉద్యమాన్ని అణచివేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా అఖిల పక్షాన్ని ఢిల్లీకి పంపి పార్లమెంట్‌లో ఎస్సీవర్గీకరణ చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. పిడుగురాళ్ల దీక్షలో మండలాధ్యక్షుడు అబ్రహాం, మీసాల బాబు, యేసుదానం, చిన్న, రామా ఇస్రాయిల్, కె.జాన్, కనకయ్య, ఐ.అంజి, ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు. అనంతరం వారికి 15వ వార్డు కౌన్సిలర్ డానియేల్, ఎమ్మార్పీఎస్ పట్టణాధ్యక్షుడు కె.జార్జి, పి.వెంకటే శ్వర్లు దీక్షలో ఉన్నవారికి నిమ్మరసం ఇచ్చి విరమింపజేశారు. మాచవరం దీక్షల్లో సీనియర్ నాయకులు సాంబయ్య, పోలే జాన్‌సైమన్, పిల్లుట్ల గ్రామ నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు పేదలకు అందేలా చూడాలి

యార్డు మాజీ చైర్మన్ వేముల వినోద్‌రెడ్డి


రామాపురంలో గ్రామ సభలో పాల్గొన్న యార్డు మాజీ చైర్మన్ వేముల వినోద్‌రెడ్డి, పులిపొంగు చిట్టి

దాచేపల్లి: తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదలకు అందేలా చర్యలు తీసుకోవాలని మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ వేముల వినోద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామాపురం పంచాయతీ కార్యాలయంలో ఇన్‌చార్జి సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన పి.చిట్టిని ఆయన అభినందించారు. సభకు పరిమి సైదులు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన వినోద్‌రెడ్డి మాట్లాడుతూ, పేదలకు ఎన్టీఆర్ గృహాలు, పింఛన్లు, చంద్రన్న బీమా వరమన్నారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు పర్యవేక్షణలో గ్రామ రహదారులన్నీ సిమెంట్ రోడ్లుగా మారాయని వివరించారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పాపమ్మ, యాకోబు, వెంకటేశ్వర్లు, వి. వెంకటరెడ్డి, ఆశం రామిరెడ్డి, ఎ.వీరశేఖరరెడ్డి, ఎన్.నాగేశ్వరరావు, వి.రామయ్య, జి.నరసింహారావు తదితరులు ఉన్నారు.

వంటగ్యాస్, కిరోసిన్‌పై సబ్సిడీ ఇవ్వాలి



వంటగ్యాస్, కిరోసిన్‌లపై సబ్సిడీ ఎత్తివేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీపీఎం పల్నాడు ఏరియా కార్యదర్శి ఏపూరి గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట ధర్నా చేసి, తహసీల్దారు ఫణీంద్రబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి టి.శ్రీనివాసరావు, ఎన్.గాలయ్య, బత్తుల వెంకటేశ్వర్లు, విజయసారథి, అప్పారావు, రంగనాయకులు, భూలక్ష్మి, కొండమ్మ తదితరులు పాల్గొన్నారు. **(పిడుగురాళ్ల రూరల్)**

మైనార్టీల సంక్షేమమే టీడీపీ లక్ష్యం

సెల్ జిల్లా అధ్యక్షుడు అమీర్‌అలి


సమావేశంలో మాట్లాడుతున్న అమీర్ అలీ

పిడుగురాళ్లటౌన్: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని ఆ పార్టీ నాయకులు భవనాశి యల్లారావు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీలు తెలిపారు. శుక్రవారం షాదీఖానాలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గురజాల నియోజకవర్గంలో పలు గ్రామాల్లో మసీదుల నిర్మాణానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నిధులు మంజూరుచేయించారని, అదే విధంగా పట్టణంలో షాదీఖానా, వందర్ సాల ఏర్పాటులోనూ ఆయన ముందున్నారన్నారు. మైనార్టీ నాయకులు షేక్ బాబావలి, సెంట్రల్ బ్యాంకు డైరెక్టర్ వడ్డవల్లి సర్వేశ్వరరావు మాట్లాడుతూ, ఆదివారం పిడుగురాళ్ల మార్కెట్ యార్డులో హజ్‌యాత్రకు వెళ్లేవారికి నగదు, హిమామ్ మౌజర్లకు వేతనం, దుల్హన్ పథకం కింద చెక్కుల పంపిణీ చేస్తారని తెలిపారు. సమావేశంలో ఫరీద్‌మేస్త్రీ, ఖాదర్‌వలి, షేక్ గుల్జార్, కొలిశెట్టి సుబ్బారావు, అంబటి హనుమంతురావు, వడ్డవల్లి సాంబశివరావు, వేముల సాంబయ్య, డాక్టర్ వలి, భాషా, షేక్ ఖాశీం, కోయా శ్యాము, ఫణితి రవి, వాయిరి వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

శిల్పా చక్రపాణిరెడ్డి వ్యాఖ్యలపై మైనార్టీ నేతల ఆగ్రహం


సమావేశంలో పాల్గొన్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మస్తాన్ షరీఫ్, తదితరులు

బెల్లంకొండ: రాష్ట్రంలోఉన్న ముస్లింలను సాయిబులు అని శిల్పా చక్రపాణిరెడ్డి వక్రీకరించడం పద్ధతికాదని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్ షరీఫ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో సమావేశాన్ని ఏర్పాటు చేసి, మాట్లాడుతూ వైసీపీలో చేరిన చక్రపాణిరెడ్డి సాయిబులందరూ ఆ పార్టీవైపే మొగ్గుచూపుతున్నారని చెప్పడం విడ్డూరమన్నారు. టీడీపీ లోనే ముస్లింలకు గౌరవముందని, వారి కోసం ముఖ్యమంత్రి అనేక పథకాలను పెట్టారని వివరించారు. శిల్పా చక్రపాణిరెడ్డి పార్టీ మారినంత మాత్రాన ముస్లిలందరూ వైసీపీలో చేరతారని అనుకోవడం హాస్యాస్పదమన్నారు. ఇకపై అలాంటి వ్యాఖ్యలుచేస్తే ముస్లింలు తగిన బుద్ధి చెప్తారని ఆయన హెచ్చరించారు. సమావేశంలో తెలుగుయువత మండల అధ్యక్షుడు సయ్యద్ జబ్బార్, బెల్లంకొండ వైస్ సర్పంచ్ సయ్యద్‌జాని, తాగునీటి సంఘం చైర్మన్ ముస్తఫా, గ్రామ పార్టీ అధ్యక్షుడు రజాక్, మైనార్టీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడు సయ్యద్ హసాన్, సుభాని, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9908622915

ఆలయాల్లో శ్రావణమాస పూజలు

దాచేపల్లి: శ్రావణ మాసం రెండో శుక్రవారం మహిళలు వరలక్ష్మీ వ్రతం వైభవంగా జరుపుకున్నారు. వీర్ల అంకమ్మ ఆలయంలో అమ్మవారు గజలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చింది. వాసవి కన్యాక పరమేశ్వరి ఆలయంలో అమ్మవారి శ్రీచక్రానికి కుంకుమార్చన చేశారు. మాదినపాడు లక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో అమ్మవారిని వివిధ రకాల పండ్లు, కాయలతో అలంకరించారు. శివాలయంలో పార్వతీదేవికి శ్రీచక్రార్చన పూజలు జరిపారు. లలితా పారాయణం, ఖడ్గమాల స్తోత్రం, శ్రీసూక్తం, పురుషసూక్తం, మణ్యసూక్తం పఠనం చేశారు. చండీ హోమం జరిపారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యుల పర్యవేక్షణలో కుంకుమ, పసుపు, గంధం, ఇతర పూజా సామగ్రి ఉచితంగా భక్తులకు పంపిణీచేశారు.



దాచేపల్లి వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రతంలో పాల్గొన్న మహిళలు

పిడుగురాళ్లటౌన్: పట్టణంలోని వేంకటేశ్వరస్వామి, కన్యకాపరమేశ్వరి, కనకదుర్గ ఆలయాల్లో శుక్రవారం శ్రావణమాస పూజలు నిర్వహించారు. వేంకటేశ్వరస్వామి దేవాలయంలో జరిగిన పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కన్యాకపరమేశ్వరి ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కట్టమూరి శంకరరావు ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు. చైర్‌పర్సన్ భవనాశి హైమావతి దంపతులు, కమిషనర్ శివరామిరెడ్డి దంపతులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమాల్లో దేవస్థాన అధ్యక్షుడు రామాంజనేయులు, ఎ. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.



పిడుగురాళ్లలో పూజలు చేయిస్తున్న కమిషనర్ శివరామిరెడ్డి దంపతులు





అంకాళమ్మ మూలవిరాట్, బోనాలతో ఆలయం వద్దకు తరలివస్తున్న మహిళలు

అంకాళమ్మకి బోనాల సమర్పణ

కారంపూడి: మహిషాసురమర్ధిని స్వరూపమైన వీర్ల అంకాళమ్మకి శ్రావణ శుక్రవారాల్లో బోనాలు సమర్పించడం ఆనవాయితీ. మహిళలు పొంగళ్లు పెట్టి, మేళతాళాలతో ఊరేగింపుగా ఆలయానికి వచ్చి, ప్రదక్షిణలు చేశారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. మరికొంతమంది కుంకుమ బండ్లు కట్టి, అమ్మకు మొక్కుబడులు తీర్చుకున్నారు. తొలుత గ్రామ పెదకాపు బొమ్మిన కొండలరావు, బొమ్మిన శ్రీనివాసరావు, వర్గీయులు, తదుపరి వివిధ సామాజిక వర్గాల మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించారు.



కుంకుమబండి ఊరేగింపు

మండలంలోని బ్రహ్మనాయుడుకాలనీలో ఉన్న శ్రీలక్ష్మీ తిరుపతమని శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా గ్రామస్థులు లక్ష గాజులతో అలంకరించారు. ఆలయ ప్రాంగణంలో కుంకుమపూజలు చేశారు. జడ్పీటీసీ వలపా బాలస్వామి దంపతులు తొలుత అమ్మవారిని దర్శించుకున్నారు.



లక్ష్మీతిరుపతమ్మకి లక్ష గాజులతో అలంకారం

టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా షేక్ గుల్జార్

పిడుగురాళ్ల రూరల్: పట్టణానికి చెందిన మైనార్టీ నాయకుడు షేక్ గుల్జాన్ టీడీపీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు ఆదేశాలమేరకు గుల్జార్ నియామకం జరిగినట్టు తెలిపారు. మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ అమీర్ అలీ శుక్రవారం నియమాపక పత్రం అందజేసి, మైనార్టీల అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని కోరారు. అనంతరం షేక్ గుల్జార్ మాట్లాడుతూ తన నియామకానికి కారుకులైన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మైనార్టీల అభివృద్ధికి కృషిచేస్తాననానరు.



చంద్రబాబును విమర్శించే అర్హత జగన్‌కు లేదు

- టీడీపీ మండల అధ్యక్షుడు వర్ల, నాయకులు
- మాచవరం, బెల్లంకొండలో దిష్టిబొమ్మల దహనం

బెల్లంకొండ: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని నడిరోడ్డుపై కాల్చిచంపినా తప్పులేదని అనే అర్హత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి లేదని టీడీపీ మండల అధ్యక్షుడు వర్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు పీఎస్‌కె మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మను ఊరేగించి, బెల్లంకొండ మెయిన్ సెంటర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా మస్తాన్‌షరీఫ్ మాట్లాడుతూ, మరోసారి ముఖ్యమంత్రిపై ఇటువంటి వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో క్రోసూరు మార్కెట్ యార్డు డైరెక్టర్లు శ్రీనివాసరావు, హుస్సేన్, సత్యనారాయణ, జిల్లా నాయకులు అక్కల వెంకట్రామిరెడ్డి, వెన్నా వెంకటరెడ్డి, ఎన్ పిచ్చయ్య, చిట్యాల సర్పంచ్ నూన్‌సావత్ బుజ్జి కుమారిబాయి, హనుమంతరావు నాయక్, అర్థాల గోపయ్య, తెలుగుయువత మండల అధ్యక్షుడు సయ్యద్ జబ్బార్, గుడిశ కొండయ్య, రజాక్, ముస్తఫా, హుస్సేన్, వెన్నా సీతారామిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాచవరం: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం మాచవరం బస్టాండ్ సెంటర్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అంతకుముందు బస్టాండ్ సెంటర్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి, నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి బాబు రాజకీయ అనుభవం అంత వయసు లేని జగన్‌మోహన్‌రెడ్డి ఆయనను విమర్శించడం అర్థరహితమన్నారు. ఇప్పటికైనా మాట్లాడే విధానం తెలుసుకోవాలని వారు సూచించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు, అధికార ప్రతినిధి జె.వెంకటేశ్వర్లు, ఎం.మల్లయ్య, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కృష్ణమూర్తి, మాజీ వైస్ చైర్మన్ వెంకట్రావు, ఎంపీటీసీ నరసింహారావు, నెల్లూరి నరసింహారావు, బి.సత్యనారాయణ, జె.సైదయ్య, మాజీ సర్పంచ్ హనుమంతరావు, యార్డు డైరెక్టర్ ఆనందరావు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.



మాచవరం బస్టాండ్‌సెంటర్‌లో జగన్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు.

దొంగ అరెస్టు

రాజుపాలెం: కెమెరా దొంగను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. మండలంలోని గణపవరానికి చెందిన ఓ ఫొటో స్టూడియోలో రూ.50వేలు ఖరీదు కలిగిన కెమెరాను ఇనిమెట్ల గ్రామానికి చెందిన మందా శ్యామ్‌బాబు దొంగిలించాడు. ఎస్ఐ రమేష్ అడిని అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచారు.

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్



స్థానిక గిరిజన బాలికల గురుకులంలో పీహెచ్‌సీ వైద్యాధికారి ఆంజనేయులు నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. అదేవిధంగా కస్తూర్బా పాఠశాలల్లోని 198మందికి, వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వేశారు. ఈ కార్యక్రమంలో గాదెవారిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి ప్రియాంక, హెల్త్ సూపర్‌వైజర్లు పట్టాభి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. **(కారంపూడి)**

ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

మాచవరం: ఆకురాజుపల్లి శివారు ఆంజనేయస్వామి దేవాలయానికి వెళ్లే రహదారిలో సుమారు 30అడుగుల ఆంజనేయస్వామి విగ్రహ ఏర్పాటుకు శుక్రవారం భూమిపూజ చేశారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మాచవరం గ్రామ ఆర్యవైశ్యనాయకులు, కొత్తపాలెం గ్రామస్తులు ఈవిగ్రహ నిర్మాణానికి పూనుకున్నట్లు వారు తెలిపారు. విగ్రహ నిర్మాణం త్వరలోపూర్తిచేసి ప్రారంభోత్సవ కార్యక్రమం కూడా చేపట్టటం జరుగుతుందని కమిటీ వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వచ్చిన భక్తులకు ప్రసాదాలు పంపిణీచేశారు.



విద్యార్థులకు వైద్యపరీక్షలు



ఊరి చివర ఉన్న ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో ఆయుర్వేద వైద్యుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వందమంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులపట్ల అవగాహన కల్పించారు. ఈ శిబిరంలో వసతిగృహ వార్డెన్ కోటేశ్వరరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. **(బెల్లంకొండ)**

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): చిన్నారుల విషయాలపై దృష్టి సారిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పిల్లల విజయం ఆనందం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కుటుంబ సభ్యులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. చర్చలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. విద్యార్థులకు శుభప్రదం. ఇంట్లో ఆహ్లాదకర వాతావరణం నెలకొంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

మిథున రాశి:(మే21-జూన్21): పూర్వ మిత్రులను కలుసుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. మ్యూచువల్ ఫండ్స్, బీమా వ్యవహారాలు ఒక కొలిక్కి వస్తాయి. ఆర్థిక విషయాల్లో సోదరీ, సోదరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ఆర్థిక విషయాల్లో భాగస్వామి సహకారం అందుకుంటారు. జన సంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

సింహ రాశి:(జూలై24-ఆగస్ట్23): వ్యవసాయ, పరిశ్రమల రంగాల వారు కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. కొత్త పనుల ప్రారంభానికి అనుకూలం. కొత్తగా ఆలోచించి వృత్తి, వ్యాపారాల్లో వికాసం సాధిస్తారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దూరంలోఉన్న ప్రియతముల నుంచి సంతోషకరమైన సమాచారం అందుకుంటారు. ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూరుతాయి. రాజకీయ, సినీ రంగాల వారికి కొత్త ఆలోచనలు స్ఫురిస్తాయి.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఇంట్లో సందడి వాతావరణం నెలకొంటుంది. ప్రియతముల ప్రవర్తనలో మార్పు గమనిస్తారు. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. విద్యార్థులకు లక్ష్య సాధనలో పెద్దల సహకారం లభిస్తుంది. స్టేషనరీ, ఏజెన్సీ, రవాణా రంగాల వారికి శుభప్రదం. సోదరీ, సోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఆదాయం పెంపొందించుకునేందుకు కొత్త వ్యూహాలు ఆలోచిస్తారు. సంకల్పం నెరవేరుతుంది. పెట్టుబడులు, పొదుపు పథకాల గురించి సమాచారం సేకరిస్తారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం.

మకరరాశి: (డిసెంబర్22-జనవరి21): పెట్టుబడుల గురించి ఆరా తీస్తారు. బీమా, పించన్, మ్యూచ్యువల్ ఫండ్స్ వ్యవహారాలకు అనుకూలం. సంస్మరణల్లో పాల్గొంటారు. ఇన్‌స్టాల్ మెంట్స్‌పై వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలకు అనుకూలం. బంధుమిత్రులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. జన సంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి అంతరంగం తెలుసుకుని మసలుకుంటారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం అందుకుంటారు. బంధుమిత్రులతో విందు, వినోదాల్లో పాల్గొంటారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, సహకార సంఘాల వారు లక్ష్యాలు సాధిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

గన్నవరం విమాన సమాచారం

ఎయిర్ పోర్టు ఫోన్ నెంబర్ : 0866- 2846729

- **హైదరాబాద్** : ఉదయం 9:35, సాయంత్రం 5:20, 5:35, రాత్రి 9:55 (ప్రతి రోజు), మధ్యాహ్నం 1:20 (బుధవారం మినహా)
- **విశాఖపట్నం** : ఉదయం 10:55 (బుధవారం మినహా), మధ్యాహ్నం 3:35 (బుధవారం మాత్రమే)
- **బెంగళూరు** : ఉదయం 7:45, రాత్రి 8:00 (ప్రతిరోజు), మధ్యాహ్నం 2:00 (మంగళవారం మినహా)
- **ఢిల్లీ** : ఉదయం 9:05, సాయంత్రం 5:20 (హైదరాబాద్ మీదుగా), రాత్రి 8:40 (ప్రతిరోజు)
- **చెన్నై** : ఉదయం 7:55, సాయంత్రం 5:20 (ప్రతిరోజు)
- **తిరుపతి** : ఉదయం 7:55 (బుధవారం మినహా)

నేడు కానిస్టేబుల్ అభ్యర్థులు హాజరుకావాలి

- **అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు**

గుంటూరు: ఇటీవల ఎంపికైన కానిస్టేబుల్ అభ్యర్థులకు శిక్షణ తేదీని ఖరారుచేశారు. ఆయా అభ్యర్థులు శనివారం ఉదయం 9 గంటలకు గుంటూరులోని అర్బన్ పోలీసు కార్యాలయానికి హాజరుకావాలని అర్బన్ జిల్లా ఎస్పీ విజయరావు సూచించారు. ఎంపికైన స్త్రీ, పురుష అభ్యర్థులకు శిక్షణ నియామక ఉత్తర్వులు, గుర్తింపు కార్డులు, కిట్ ఆర్టికల్స్ అందజేస్తామన్నారు. కుటుంబ సభ్యులను పోలీసు బస్సుల్లో అంగీకరించబోమన్నారు. ఇతర జిల్లాల్లో పరీక్ష రాసి గుంటూరు రూరల్ జిల్లాకు ఎంపికైన అభ్యర్థులు కూడా అదే రోజు హాజరుకావాలని సూచించారు. హాజరయ్యే అభ్యర్థులు 20 కిలోల బరువు పట్టే ఖాళీ బ్యాగ్, బ్రౌన్ పీటీ బూట్లు, గ్లాసు, స్టీల్ ప్లేటు, వాటర్ మగ్గు, బక్కెట్టు, రన్నింగ్ నోట్ బుక్స్, పెన్, పెన్సిల్స్, కిట్ బ్యాగ్, స్వెటర్, దిండు, డర్రి, బ్లాంకెట్, ఆధార్‌కార్డుతో పాటు 8 పాస్‌పోర్టు సైజు ఫొటోలు, నాలుగు స్టాంప్ సైజు ఫొటోలు, మెస్ అడ్వాన్స్ నిమిత్తం రూ.4 వేలు తెచ్చుకోవాలని ఎస్పీ సూచించారు.

నేడు ఇన్‌చార్జి మంత్రి అయ్యన్నపాత్రుడు రాక

సత్తెనపల్లి: జిల్లా ఇన్‌చార్జి మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, శాసన సభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఈ నెల 5వ తేదీ ఉదయం సత్తెనపల్లి పట్టణంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆ మేరకు స్పీకర్ కార్యాలయ వర్గాలు శుక్రవారం తెలిపాయి.

చిలకలూరిపేటలో స్వల్ప వర్షపాతం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: జిల్లాలో శుక్రవారం ఉదయం 8గంటల వరకు చిలకలూరిపేట మండలంలో 4.2 మిల్లీమీటర్ల స్వల్ప వర్షపాతం నమోదైంది. నెలాఖరు వరకు 152 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాలి. ఈ నెల 4వ తేదీ ఉదయం 8గంటల వరకు 15.1 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా 8.5 మిల్లీమీటర్లు కురిసి 44శాతం తక్కువగా ఉంది. జిల్లాలో 17 మండలాల్లో వర్షపాతం తక్కువగా ఉన్నట్లు అధికారులు చెప్పారు.

10న విద్యాసంస్థల బంద్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

- **విద్యార్థి సంఘాల నాయకుల వెల్లడి**

గుంటూరు(విద్య): విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా ఈనెల 10న ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌వో, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయా సంఘాల నాయకులు వెల్లడించారు. ఈ మేరకు శుక్రవారం యూటీఎఫ్ కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భగవాన్‌దాస్ మాట్లాడుతూ సెల్ఫ్ ఫైనాన్స్‌డ్ ఇండిపెండెంట్ యాక్ట్‌ను రద్ద చేయాలని, మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమానికి సమాతరంగా తెలుగు మాధ్యమం కూడా ఉండాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలపై ఉన్న ప్రేమ ప్రభుత్వ విద్యాసంస్థలపై సర్కారు చూపడం లేదన్నారు. ప్రైవేటు వర్సిటీలకు భూములు కేటాయిస్తున్నారని, రాజధాని ప్రాంతంలో ప్రభుత్వ వర్సిటీలను ప్రారంభించాలని పీడీఎస్‌యూ రాష్ట ప్రధాన కార్యదర్శి యు.గనిరాజు, పీడీఎస్‌వో జిల్లా అధ్యక్షుడు నాగబసవయ్య,రమణ, ఏఐఎస్ఎఫ్ నాయకుడు లాలయ్య పేర్కొన్నారు. ప్రభుత్వ అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా బంద్ చేపడుతున్నట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి


బ్రాయిలర్ బర్డ్	77.00,84.00,94.00
చికెన్ విత్ స్కిన్	150.00
చికెన్ స్కిన్‌లెస్	160.00

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్

రైతు ధర	74.00
రిటైల్ లైవ్	88.00
విత్‌స్కిన్	123.00
స్కిన్‌లెస్	145.00

జిల్లాలో నేటి వాతావరణం



గుంటూరు : జిల్లాలో శనివారం ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉండవచ్చు. గుంటూరులో పగలు అత్యధికంగా 35 డిగ్రీల సెల్సియస్, రాత్రి అత్యల్పంగా 27 డిగ్రీల సెల్సియస్. జిల్లాలో కొన్ని ముఖ్య ప్రాంతాల్లో గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతలు. జంగమహేశ్వరపురం 36-28, తెనాలి 35-27, మాచర్ల 32-26, బాపట్ల 35-28, నరసరావుపేట 35-28 డిగ్రీల సెల్సియస్ ఉండవచ్చు.

ఆర్టీసీ సమాచారం

గుంటూరు : ఎన్‌టీఆర్ బస్టాండ్ నుంచి శనివారం రాత్రి బయలుదేరే దూరప్రాంత సర్వీసుల్లో సీట్ల ఖాళీల వివరాలను ఆర్ఎం శ్రీహరి తెలిపారు. రిజర్వేషన్ కోసం 99590 61597లో సంప్రదించాలని కోరారు. రాత్రి 11.00 - గుంటూరు - కేపీహెచ్‌బీ- గరుడ(ఏసీ) 33, 10.50- గుంటూరు - కేపీహెచ్‌బీ-అమరావతి (ఏసీ)- 34, 10.15- గుంటూరు-కేపీహెచ్‌బీ- ఇంద్ర (ఏసీ)- 34, 9.45 - గుంటూరు- కేపీహెచ్‌బీ - ఇంద్ర (ఏసీ)- 30, 8.30 - గుంటూరు-చెన్నై - సూపర్ లగ్జరీ - 29 ఖాళీలు ఉన్నాయి.

సాగర్‌లో 500.60 అడుగుల నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ నీటిమట్టం శుక్రవారం నాటికి 500.60 అడుగులు ఉంది. ఇది 116.25 టీఎంసీలకు సమానం. ఎస్ఎల్‌బీసీ ద్వారా 400 క్యూసెక్కులు, మొత్తం ఔట్ ఫ్లో వాటర్‌గా 709 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు ఇన్‌ఫ్లో వాటర్‌గా 709 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నీటిమట్టం 778.00 అడుగులు ఉంది. ఇది 19.62 టీఎంసీలకు సమానం.

సత్రశాల టెయిల్ పాండ్ సమాచారం

రెంటచింతల: సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టులో 4.76 టీఎంసీల నీరు నిల్వ వున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ శేషారెడ్డి తెలిపారు. దిగువకు నీటి విడుదలను నిలిపివేశామన్నారు.

పులిచింతలలో 2.85 టీఎంసీలు..

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టులో శుక్రవారం 2.85 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు డీఈఈ రఘునాథ్ తెలిపారు. స్లూయిజ్‌ల ద్వారా 4,918 క్యూసెక్కుల నీటిని దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నామన్నారు.

35,648 టిక్కీల మిర్చి విక్రయం

ఆంధ్రజ్యోతి, గుంటూరు: గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీకి శుక్రవారం 33,986 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకొచ్చినట్లు యార్డు ఉన్నతశ్రేణి కార్యదర్శి ఎం. దివాకర్ తెలిపారు. యార్డులో నిల్వవున్న వాటితో కలుపుకొని 35,648 టిక్కీలు విక్రయం జరగగా, ఇంకా 26,504 టిక్కీలు నిల్వ ఉన్నట్లు వెల్లడించారు. యార్డులో శుక్రవారం నాన్ ఏసీ కామన్ వెరైటీ రకం క్వింటాల్ ధర కనిష్టంగా రూ. 1,200, గరిష్టంగా రూ. 7,500, నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ రకం రూ. 1,500, రూ. 10,800, తెల్లకాయలు రూ. 600, రూ. 5,600, ఏసీ కామన్ వెరైటీ రూ. 2,500, రూ. 8,100, ఏసీ స్పెషల్ వెరైటీ రూ. 3,000, రూ. 9,000, ఏసీ తెల్లకాయలు రూ. 2,500, రూ. 4,300 ధర లభించినట్లు తెలిపారు.

పశ్చిమ డెల్టాకు 3007 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల: కృష్ణా పశ్చిమ డెల్టాకు విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి 3007 క్యూసెక్కులనీరు శుక్రవారం విడుదల చేసినట్లు నీటిపారుదలశాఖ అధికారులు తెలిపారు. బ్యారేజి వద్ద ప్రస్తుతం 9.1 అడుగుల నీటిమట్టం ఉంది. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి హైలెవెల్ చానల్‌కు 120 క్యూసెక్కుల నీరు, తూర్పు కాల్వకు 368 క్యూసెక్కుల నీరు, పశ్చిమ కాల్వకు 213 క్యూసెక్కుల నీరు, నిజాంపట్నం కాల్వకు 273 క్యూసెక్కుల నీరు, రేపల్లెకాల్వకు 916 క్యూసెక్కుల నీరు, కొమ్మమూరు కాల్వకు 680 క్యూసెక్కుల నీరు విడుదల చేశారు.

పసుపు విక్రయాలు నిల్

దుగ్గిరాల: స్థానిక పసుపు మార్కెట్ యార్డుకు శుక్రవారం రైతులెవ్వరూ రాకపోవడంతో ఈ-నామ్ ద్వారా పసుపు విక్రయాలు జరుగలేదు.

రాయపూడి మార్కెట్‌లో నిమ్మ ధరలు

తుళ్ళూరు: రాయపూడి నిమ్మకాయల మార్కెట్‌లో శుక్రవారం జరిగిన లావాదేవీలు ఈ విధంగా ఉన్నాయి. పచ్చికాయ లావు రకం టిక్కీ రూ. 500 నుంచి రూ.550, పండు కాయ, సన్న రకం రూ. 300 నుంచి రూ. 400 ధరలు పలికాయి.

రాతి కట్టడాల్లో మేటి

● నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ చీఫ్ ఇంజనీర్ వీర్రాజు ● ఘనంగా స్వర్ణోత్సవం

విజయపురిసౌత్: ప్రపంచ రాతి కట్టడాల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పేర్గాంచిందని ప్రాజెక్ట్ సీఈ వీర్రాజు అన్నారు. శుక్రవారం నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ కుడి,ఎడమ కాలువల ద్వారా నీటిని విడుదలచేసి జాతికి అంకితమిచ్చి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, ఇంజనీర్లతో సమావేశమై మాట్లాడారు. విజయపురిసౌత్‌లోని కుడికాలువ వద్ద తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వీర్రాజు మాట్లాడుతూ నాటి మహానుభావుల ముందుచూపుతోనే తెలంగాణ ప్రాంతంలోని నల్లగొండ జిల్లా, ఆంధ్ర ప్రాంతంలోని గుంటూరు జిల్లా సరిహద్దు ప్రాంతంలోని కృష్ణా జలాశయంలోని నందికొండ వద్ద ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేసినట్లు చెప్పారు. మానవుని జీవనాధారమైన పంచభూతాల్లో నీటికి ఎంతో ప్రాధాన్యం ఉందన్నారు. నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణ సమయంలో అసువులు బాసిన ప్రతి శ్రమజీవిని స్మరించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ ప్రాజెక్ట్‌ను బహుళార్థసాధక ప్రాజెక్ట్‌గా కొనియాడుతున్నారని అన్నారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా లక్షలాది మంది ప్రజల తాగునీరు, లక్షలాది ఎకరాలకు సాగునీరు, పరిశ్రమలకు నీటివసతి, హైడ్రో ఎలక్ట్రికల్ పవర్ అందుతుందన్నారు.

ఈ ప్రాజెక్ట్ నిర్మాణ అంచనా రూ. 91.12కోట్లతో ప్రారంభమై రూ. 163.50కోట్లతో పూర్తయినట్లు ఎస్ఈ వీర్రాజు తెలిపారు. ప్రాజెక్ట్ ఆధునికీకరణ పనులకు ప్రపంచ బ్యాంకు ద్వారా రూ. 4444 కోట్లు రాగా దీనిలో రూ. 2830 కోట్ల వ్యయాన్ని ప్రాజెక్ట్‌తోపాటు కుడికాలువ ఆధునికీకరణ పనులకు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. ఈ ఆధునీకరణ పనులు వచ్చే ఏడాది జూలై వరకు కొనసాగుతాయన్నారు. ప్రపంచబ్యాంక్ నుంచి ఇంకా నిధులు రావాల్సి ఉందని, కాలువలో లైనింగ్ పనులు పూర్తిచేసి చిట్టచివరి ఆయకట్టుకు నీరు అందించేందుకు సమష్టిగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. నాగార్జునసాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్‌లకు ఎగువన ఉన్న ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్ట్‌లు ఇప్పటికే దాదాపుగా నిండాయన్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 312 టీఎంసీలు కాగా, శ్రీశైలం ప్రాజెక్ట్ 215 టీఎంసీలుగా ఉందన్నారు. త్వరలోనే ఈ రెండు ప్రాజెక్ట్‌లకు పూర్తిస్థాయిలో నీరు చేరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

అనంతరం ప్రాజెక్ట్ అభివృద్ధి కమిటి చైర్మన్ వీరభుజంగరాయలు, వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావులు చిట్టచివరి భూముల రైతుల బాధలను అధికారులకు వివరించారు. చివరి భూములకు నీరందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎస్ఈలు, ఈఈలు, డీ ఈలు, నీటి సంఘం య జమానులు నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ ప్రాముఖ్యతను వివరించారు. తొలుత స్థానిక రైట్ కెనాల్ వద్ద నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఒంగోలు, లింగంగుట్ల ఎస్ఈలు వెంకటరమణ, వెంకటరమణారావులతోపాటు ఈఈ జబ్బార్, డీఈ నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జేఈలు కేశవరావు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, సుబ్బయ్య, బాబుమియా, వివిధ జిల్లాల ఇంజనీర్లు పాల్గొన్నారు.



నెహ్రూ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సీఈ వీర్రాజు తదితరులు

సెన్సార్ బోర్డు సభ్యుడిగా పొత్తూరి రంగారావు

గుంటూరు (సాంస్కృతికం): కళాసంస్థ కళాదర్బార్ అమరావతి అధ్యక్షుడు పొత్తూరి రంగారావు మరోసారి కేంద్ర సెన్సార్‌బోర్డు సభ్యుడిగా నియమితులయ్యారు. గతంలో మూడు పర్యాయాలు సెన్సార్ బోర్డు సభ్యుడిగా ఆయన బాధ్యతలు నిర్వర్తించారు. తనకు మరోసారి సెన్సార్‌బోర్డు సభ్యుడి పదవి రావడానికి కృషిచేసిన నరసరావుపేట ఎంపీ రాయపాటి సాంబశివరావు, కేంద్ర మాజీ మంత్రి వెంకయ్య నాయుడులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రంగారావు నియామకాన్ని హర్షిస్తూ కళాదర్బార్ సంస్థ సభ్యులు బిజినేపల్లి మోహనరావు, మురళి, చంద్రబాబు, ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, కళాసంస్థలు, స్నేహితులు, జిల్లా సినీ ఎగ్జిబిటర్స్ శుభాకాంక్షలు తెలిపారు.



రంగారావును అభినందిస్తున్న ఎంపీ రాయపాటి

క్రికెట్ విజేత విజయనగరం జట్టు

నరసరావుపేట టౌన్ : స్థానిక ఆంధ్రా పబ్లిక్ స్కూల్ ఆవరణలో ఏసీఏ ఎస్‌కేఆర్‌బీఆర్ క్రికెట్ మైదానంలో జరుగుతున్న అండర్-16 అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలో విజయనగరం జట్టు శుక్రవారం విజేతగా నిలిచింది. విజయనగరం, కర్నూ లు జట్ల మధ్య జరుగుతున్న మూడు రోజుల క్రికెట్ మ్యాచ్‌లో రెండో రోజు కర్నూలు జట్టుపై విజ యనగరం జట్టు పది వికెట్ల తేడాతో విజయం సాధించింది. మూడు వికెట్లు నష్టానికి 96 పరుగులు చేసి రెండో రోజు ఆట కొనసాగించిన విజయనగరం జట్టు 246 పరుగులకు ఆల్ అవుట్ అయింది. విజయనగరం జట్టులో ఎస్ హరీష్ 126 పరుగులు సాధించాడు. కర్నూలు జట్టులోని కే సునీల్ శంకర్ 23 ఓవర్లలో 101 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లు సాధించాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన కర్నూలు జట్టు 130 పరుగులకు ఆల్ అవుట్ అయింది. విజయనగరం జట్టులోని దీపు భార్గవ హ్యాట్రిక్ సాధించాడు. అనంతరం విజయనగరం జట్టు రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్ట పోకుండా విజయానికి కావాల్సిన 31 పరుగులు సాధించింది. పోటీని ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ కోచ్ వీ కృష్ణారావు, అండర్- 16 రాష్ట్ర సెలెక్టర్ కృష్ణ మోహన్, టీ అమరనాథ్, కో-ఆర్డినేటర్ కేవీ పురు షోత్తమరావు పర్యవేక్షించారు.




పోటీలో తలపడుతున్న విజయనగరం, కర్నూలు జట్లు

డీసీసీ అధ్యక్షుడు మక్కెనకు పితృవియోగం

వినుకొండ: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు తండ్రి మక్కెన చినరామయ్య(88) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. శుక్రవారం వినుకొండలోని స్వగృహంలో ఆయన మృతి చెందారు. సర్పంచ్ స్థాయి నుంచి ఎమ్మెల్యేగా మక్కెన మల్లికార్జునరావు ఎదుగుదలలో ఆయన పాత్ర ప్రముఖమైంది. ఈ సందర్భంగా పలువురు చినరామయ్య మృతికి సంతాపం తెలిపారు.

చినరామయ్య (ఫైల్ ఫొటో) ►



అందుబాటులోకి డిజిటల్ విద్య

●మంత్రి ప్రత్తిపాటి ●ఎన్‌ఆర్‌ఐ సహకారంతో డిజిటల్ క్లాస్‌రూంల ప్రారంభం



ఎన్‌ఆర్‌ఐ శ్రీరామ్‌ను సన్మానిస్తున్న మంత్రి ప్రత్తిపాటి

యడ్లపాడు : రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులందరికీ డిజిటల్ విద్యను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శుక్రవారం యడ్లపాడు మండలం లింగారావుపాలెంలో గ్రామానికి చెందిన ఎన్‌ఆర్‌ఐ ఆలోకం శ్రీరామ్ సహకారంతో జడ్పీ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు డిజిటల్ క్లాస్‌రూంలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఐల సహకారంతో రాష్ట్రంలోని 5 లక్షల మంది విద్యార్థులకు అధునాతన విద్యనందించేందుకు కృషి చేస్తుందన్నారు. విద్య కోసం రూ. 21 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు.

5 వేల పాఠశాలల్లో డిజిటల్ క్లాస్‌రూమ్‌లు

రాష్ట్రప్రభుత్వ ఎన్‌ఆర్‌ఐ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు స్ఫూర్తితో రాష్ట్రంలోని 5వేల పాఠశాలల్లో ఎన్‌ఆర్‌ఐల సహకారంతో డిజిటల్ క్లాస్‌రూమ్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఇప్పటివరకు 2 వేల పాఠశాలల్లో ఏర్పాటు చేశామని, ఈ ఏడాది చివరినాటికి మిగిలిన 3 వేల పాఠశాలల్లోనూ ఏర్పాటు చేస్తామన్నారు. ఎమ్మెల్సీలు కరణం బలరాం, డాక్టర్ ఏఎస్ రామకృష్ణ, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ షేక్ జానీమూన్, పంచాయతీ రాజ్ శాఖ కమిషనర్ రామాంజనేయులు తదితరులు ప్రసంగించారు. డిజిటల్ క్లాస్‌రూమ్‌ల ఏర్పాటుకు సహకరించిన ఎన్‌ఆర్‌ఐ ఆలోకం శ్రీరామ్‌ను మంత్రి ప్రత్తిపాటి, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలోకం సత్యన్నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ కరుణాకర్, డీసీసీబీ డైరెక్టర్లు కుర్రా రత్తయ్య, వరప్రసాదరావు, సర్పంచ్ ఆలోకం మల్లేశ్వరి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సమష్టి కృషి : కోడెల

● ఎన్‌ఆర్‌ఐ బృందంతో కలిసి గ్రామాల్లో పర్యటన ● ఇనిమెట్లలో డిజిటల్ క్లాస్‌రూం ప్రారంభం



సభలో మాట్లాడుతున్న సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు

రాజుపాలెం: గ్రామాభివద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేయాలని శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు తెలిపారు. ముఠాలు, వర్గాలను పక్కన పెట్టాలని, ఎక్కడైనా తగాదాలు, గొడవలు జరిగితే ఉపేక్షించవద్దని పోలీసు శాఖను ఆదేశించినట్లు ఆయన చెప్పారు. శుక్రవారం రాజుపాలెం మండలంలోని రెడ్డిగూడెం, గణపవరం, ఇనిమెట్ల గ్రామాల్లో డాక్టర్ కోడెల ఎన్‌ఆర్‌ఐ బృందంతో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇనిమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో డిజిటల్ క్లాస్ రూమ్‌ను ప్రారంభించారు. అనంతరం సభలో స్పీకర్ కోడెల మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ఏ ప్రైవేటు పాఠశాలకు కూడా తీసిపోవన్నారు. ఇనిమెట్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీషు మీడియం బోధించాలని చెప్తున్న వారందరూ తమ పిల్లలను ఇక్కడ చేర్పిస్తే 300 మంది పైగా విద్యార్థులు ఉంటారని అప్పుడు మాత్రమే ఇంగ్లీషు మీడియం బోధన జరుగుతుందని చెప్పారు. గ్రామస్థుల కోర్కె మేరకు ఆర్టీసీ బస్సులు నడిపేలా చర్యలు తీసుకుంటానని, వాటిలోనే ప్రయాణం చేయాలని సూచించారు. గ్రామాల అభివృద్ధికి ఒక్క ప్రభుత్వ నిధులే సరిపోవని, దాతల సహకారం కూడా ఉండాలన్నారు. ఇనిమెట్ల గ్రామవాసి, తానా బోర్డు చైర్మన్ చలపతిరావు గ్రామంలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటుకు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా సత్తెనపల్లి, నరసరావుపేట నియోజకవర్గాల్లో 400 శ్మశానాలను అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ఇనిమెట్లలో ఈ ఒక్క రోజే రూ.35 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసినట్లు చెప్పారు.

రాష్ట్రప్రభుత్వ ఎన్‌ఆర్‌ఐ ప్రత్యేక ప్రతినిధి కొమటి జయరామ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, స్పీకర్ కోడెల శివప్రసాదరావు ముందుచూపు వల్లే తాము రాష్ట్రాభివృద్ధికి తోడ్పడాలనే సంకల్పంతో ఉన్నామన్నారు. రాష్ట్రంలో 5వేల పాఠశాలల్లో డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేసేందుకు తమ వంతు సహాయసహకారాలు అందజేస్తున్నామన్నారు. తానా బోర్డు చైర్మన్ కొండ్రకుంట చలపతిరావు మాట్లాడుతూ రానున్న రెండు సంవత్సరాల్లో ఇనిమెట్ల అభివృద్ధికి కృషిచేస్తామన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు కోడెల శివరాం, పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ రామాం జనేయులు, ఎంపీపీ నర్రా సంధ్యారాణి, జ డ్పీటీసీ మర్రి వెంకట్రామిరెడ్డి, ఆర్జేడీ కేవీ శ్రీనివాసులరెడ్డి, సర్పంచ్ బాజి, తానా పత్రిక సంపాదకులు కేసీ చేకూరి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నర్రా బాబూరావు, మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ పూజల చినవెంకటకోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల.. పందెం వేయాల!

● రంగంలోకి పందెంరాయుళ్లు
● క్లబ్బుల్లో కాయ్‌రాజా...కాయ్
● అభిమానంతో కొందరు ..ఆశతో మరికొందరు
● ఇప్పటికే కోట్లలో పందాలు
● అందరి చూపు అటు వైపే!



ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఎన్నికలంటే పందెంరాయుళ్లకు మహాసరదా.. కొద్ది రోజులపాటు పేకాట, క్రికెట్ బెట్టింగులను పక్కన పెట్టి దృష్టిని ఇటువైపు సారిస్తారు. ముఖ్యంగా ఉపఎన్నికలంటే వారికిక పట్టపగ్గాలు ఉండవు. సాధారణ ఎన్నికలంటే ఎక్కువ నియోజకవర్గాలు ఉండి రాజకీయ విశ్లేషణకు ఎక్కువ సమయం పడుతుంది. పందెంరాయుళ్ళు అంతా ఇప్పుడు తమ దృష్టినంతా కర్నూలు జిల్లాలోని నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గంపై సారించారు. అభ్యర్థులను ప్రకటించిననాటి నుంచే పందేల జోరు ప్రారంభమైంది. ప్రధాన పోటీ టీడీపీ, వైసీపీల మధ్య కావటం, బరిలో నిలిచిన అభ్యర్థులు ఇద్దరూ ఒకే సామాజికవర్గానికి చెందినవారు అవటంతో ప్రభుత్వ అనుకూల, అననుకూల ఓట్లే వీరి గెలుపును నిర్దేశిస్తాయని పందెంరాయుళ్లు భావి స్తున్నారు. అయితే తెలుగుదేశం అభ్యర్థి తరపున పందెంకాస్తున్న వారు మాత్రం భూమా కుటుంబీకులకు సానుభూతి ఓట్లు కూడా కలసివస్తాయనే ధీమాలో ఉన్నారు. జిల్లా కేంద్రంలోని క్లబ్‌ల వేదికగా బెట్టింగురాయుళ్లు రంగంలోకి దిగారు. నంద్యాలలో గెలుపు టిడీపీదా? వైసీపీదా? అని పందేలు కాసుకునేందుకు బరిలోకి దిగుతున్నవారిలో రెండు ప్రధాన సామాజికవర్గాలవారే ఉండటం గమనార్హం! వీరు ఆయా పార్టీలపై తమకున్న అభిమానంతోనే పందాలు వేసుకుంటున్నారు ఇక జూదంగా భావిస్తూ కొందరు రంగంలోకి దిగారు. ప్రధాన అభ్యర్థుల్లో విజ యావకాశాలు ఎక్కువగా ఎవరికి ఉంటాయో అని ఒక అంచనా వేసుకుని మరీ గెలుపు గుర్రంపై పందెం వేస్తున్నారు. వీరికి పందెం గెలిచి డబ్బు గడించాలనేదే ప్రధానలక్ష్యం. రూ. 5నుంచి 10 లక్షల వరకు అనేక పందాలు జరిగాయి. అయితే ఏక మొత్తంగా ఇప్పటివరకు రూ.20 లక్షల పందెం ఇద్దరి మధ్య జరిగినట్లు తెలుస్తోంది. ఈ పందెం రెండు ప్రధాన సామాజిక వర్గాలకు చెందిన వ్యక్తులు ఆయా పార్టీల పట్ల ఉన్న అభిమానంతో వేసుకున్నారు. ఎన్నికల తేదీ దగ్గరపడే కొద్దీ పందేల జోరు మరింత ఊపందుకుంటోంది.

పందేల ఖిల్లా గుంటూరు నగరం

ఒకరకంగా చెప్పాలంటే ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపుపై రాష్ట్రంలో ఎక్కడా లేని రీతిలో గుంటూరులో పందేలు జరుగుతాయి. వైఎస్ జగన్ పార్టీ ఆవిర్భావం నుంచే ఈ పందేల జోరు ఎక్కువైంది. గత ఎన్నికల్లో వైసీపీ విజయం కాయమని భావించిన గుంటూరు నగరానికి చెందిన ఒక యువ నాయకుడు పందెం బరిలోకి దిగి వీరవిహారం చేశారు. ఇంచుమించు రూ.10 కోట్ల వరకు పోగొట్టుకున్నట్లు చెబుతుంటారు. ఆ ఎన్నికల్లో వైసీపీ గెలుపుపైనే కాకుండా కొంతమంది అభ్యర్థుల విజయంపైనా, అంతే కాదు ఎన్ని స్థానాలు వస్తాయనే వాటిపై కూడా పందేలు వేసి చేతులు కాల్చుకున్నారు. అదే యువనేత కడప లోక్‌సభ స్థానానికి ఆ తరువాత 18 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉపఎన్నికల్లో వైసీపీ తరపున భారీ ఎత్తున పందేలు కాసి అప్పట్లో కోట్లు గడించారు. అప్పుడు సంపాదించుకున్న వాటి కంటే రెట్టింపు డబ్బు 2014 ఎన్నికల్లో పోగొట్టుకున్నారు. ఇంకో విషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒకరి తరపున కూడా ఓ వీరాభిమాని 2014 ఎన్నికల్లో పందెం వేసి రూ. 30లక్షలు పోగొ ట్టుకు న్నారు. వ్యక్తిగతంగా బలమైన అభ్యర్థే అయి నప్పటకీ కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు విప రీతంగా వీయడంతో మూడోస్థానంలో సరిపె ట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఆ అభ్యర్థి గెలుపు కాయమని రూ. 10 లక్షలు, కనీసం రెం డో స్థానమైనా దక్కుతుందని ఆ వీరా భిమాని పందెం వేసి డబ్బులు పోగొట్టుకున్నారు.

గరగపర్రు ఘటనపై వాస్తవాలు గ్రహించాలి

● టీడీపీతోనే దళితుల అభ్యున్నతి ● జూపూడి ప్రభాకర్



సమావేశంలో మాట్లాడుతున్న జూపూడి ప్రభాకర్, గరగపర్రు ఉద్యమ నాయకులు

గుంటూరు: గరగపర్రు ఘటనలోని వాస్తవాలను ప్రతిపక్షాలు గ్రహించాలని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ జూపుడి ప్రభాకర్ పేర్కొన్నారు. గుంటూరులో శుక్రవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అనుకోని విధంగా ఓ చిన్న సంఘటన జరిగితే కొందరు కావాలనే దాన్ని రాజకీయం చేసి తద్వారా లబ్ధి పొందాలని చూశారని, వారంతా వాస్తవాలు తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. గరగపర్రులో డాక్టర్ అంబేద్కర్ విగ్రహం పెట్టేందుకు ఏర్పాట్లు చేస్తుండగా కొన్ని సామాజిక వర్గాలు దాన్ని వ్యతిరేకించాయన్నారు. ఈ ఘటనపై ఉద్యమం నిర్వహించిన వారితో మాట్లాడి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని జూపూడి తెలిపారు. సమస్యపై వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి ఘటనకు కారుకులైన వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. ఈ ఉద్యమంలో ప్రధానంగా పనిచేసిన వెంకటరత్నం, ప్రసాద్, ముసలయ్య, బాబి, రాజు ఏసు తదితరులు ముఖ్యమంత్రిని కలిసి తమ సమస్యలు తెలిపారని, వారి సూచనలపై ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి హామీలు నెరవేరుస్తామని చెప్పారని జూపూడి పేర్కొన్నారు.

రేపు విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు

గుంటూరు(విద్య): జన విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల స్థాయి విద్యార్థినీ విద్యార్థులకు 6వ తేదీ ఆదివారం చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. డ్రాయింగ్ పోటీలు 6,7 తరుగతులు (జూనియర్స్), 8, 9, 10 (సీనియర్స్) తరగతుల వారికి, వ్యాసరచన, క్విజ్, బృందగానం పోటీలు 8, 9, 10 తరగుల వారికి నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం జన విజ్ఞాన వేదిక, ఎస్ఎఫ్ఐ నాయకులు బి ప్రసాద్, మణికుమార్ (9948015701, 9866275411)లను సంప్రదించాలని పేర్కొన్నారు.

ట్రాఫిక్ చక్రబంధంలో పట్టణం

- పట్టణ ప్రధాన కూడళ్లలో పోలీసు లేకుంటే సరే సరి
- కనుమరుగవుతున్న ట్రాఫిక్ ఎడ్వయిజరీ కమిటీ


పట్టణంలోని పలు ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్

తెనాలి క్రైం : పెరిగిన వాహనాల రద్దీ, ఆధునిక వాహన వేగం, త్వరగా వెళ్లాలనే వాహన చోదకుల అత్రుత వెరసి త్రిశంకు స్వర్గంలో తెనాలి ట్రాఫిక్ తయారయ్యింది. పట్టణంలో ప్రతి నిత్యం ప్రధాన రహదారులు ట్రాఫిక్ మయంగా మారుతున్నాయి. ఇందుకు ప్రధాన కారణాలు పెరిగిన వాహనాల రద్దీగా చెప్పవచ్చు. ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ పోలీస్ ఉంటేనే అంతంత మాత్రంగా ప్రయాణం సుగమంగా నడుస్తుంది. ఏదైనా ముఖ్య కార్యక్రమాలకు ఈ పోలీసులు బందోబస్తుకు వెళితే ఆనాడు పట్టణ ట్రాఫిక్ చుక్కలు చూసినట్టే అనిపిస్తుంది. పాత కాలం నాటి రోడ్లను ఇప్పుడిప్పుడే అక్రమణలను తొలగించి వెడల్పు చేస్తున్నారు. మీతిమిరిన వేగాన్ని నియంత్రించడానికి పోలీసు శాఖ తనిఖీలు చేపట్టడం కొంత వాహన వేగానికి కళ్లెం వేస్తుంది. పట్టణ ట్రాఫిక్ కంట్రోల్‌లోకి తెచ్చేందుకు పోలీసు ఉన్నతాధికారులు ట్రాఫిక్ విభాగాన్ని ఏర్పాటు చేసిన మార్కెట్ కాంప్లెక్స్ పరిధిలో కార్యాలయం సమకూర్చారు. ఎన్ని చేసినా ప్రజల్లో పెరిగిన వాహన వినియోగం, అతి వేగం, ట్రాఫిక్ సమస్యకు ప్రధాన అవరోధంగా కనిపిస్తుంది. దీనిని అధిగమించాలంటే ప్రజల్లో మార్పు రావాలి. అతి వేగాన్ని నియంత్రించాలి, క్రమ పద్దతిలో వాహన వినియోగం చేయాలి. ఇష్టారాజ్యంగా రోడ్ల వెంట నిలిపే వాహనాలకు అడ్డుకట్ట వేయాలి. వీటన్నింటిపై సంబంధిత ట్రాఫిక్ నియంత్రణ అధికారులు ప్రయాణికులకు అవగాహన కల్పించాలి. ఇవేమీ పట్టణంలో జరగడం లేదనే విమర్శలు లేకపోలేదు. ట్రాఫిక్ సమస్య పరిష్కార దిశగా అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు గతంలోనే జరిగింది. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు దీనిలో సభ్యులుగా కొనసాగుతున్నారు. సమావేశాలు ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణపై ప్రజలకు అవగాహన కల్పించిన దాఖలాలు ఈమధ్య కాలంలో పట్టణంలో ఎక్కడా కనిపించలేదు. ప్రస్తుతం కమిటీ కొనసాగుతుందా లేదా అని ప్రశ్నార్ధకంగా మారింది. ప్రజా ప్రయోజనాలు పరమావధిగా భావించే అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యపై దృష్టి సారించకపోవడం కడు శోచనీయం. పట్టణ ప్రధాన మార్గాల్లో రోడ్ల వెంట అక్రమణలు కోకోల్లలు అధికార నేతల కనుసన్నల్లో వీటిని అదుపు చేయడం కష్టతరమని సంబంధిత శాఖల సిబ్బంది బాహాటంగా ఆవేదన వెళ్ళగక్కుతున్నారు. సదస్సులు, అవగాహన సమావేశాల ద్వారా ట్రాఫిక్ నియంత్రణ సుగమం చేయాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.


అస్తవ్యస్థంగా వెళుతున్న వాహనాలు


గంగానమ్మపేట మార్వాడి గుడి వీధిలో నడకదారికి నరకయాతనగా మారిన రోడ్డు

జగన్ వ్యాఖ్యలకు నిరసనగా టీడీపీ శ్రేణుల ర్యాలీ

తెనాలి రూరల్ : చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చి చంపినా పాపం లేదంటూ జగన్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా శుక్రవారం టీడీపీ శ్రేణులు నల్లరిబ్బన్లు ధరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయానికి చేరుకుని కార్యకర్తలు, నాయకులు, కౌన్సిలర్లు జగన్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. జగన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి నిరసన వ్యక్తం చేస్తూ జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పార్టీ కార్యాలయం నుంచి నినాదాలు చేస్తూ వన్ టౌన్ పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని డీఎస్పీ జీవీ రమణమూర్తికి మెమోరాండం సమర్పించారు. జగన్‌పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ అన్నాబత్తుని జయలక్ష్మి మాట్లాడుతూ, ఒక ముఖ్యమంత్రినే ఈ విధంగా బెదిరిస్తుంటే ఒక వేళ ఆయన అధికారంలోకి వస్తే ప్రజల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. బెదిరింపు ధోరణి జగన్‌కు తాత, తండ్రుల నుండే ఉందని ఆరోపించారు. మున్సిపల్ ఛైర్మన్ పెండేల వెంకట్రావు మాట్లాడుతూ, జగన్ రాజకీయ నాయకుడిలా మాట్లాడటం లేదని, రౌడీ నాయకుడిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. జిల్లా టీడీపీ కార్య నిర్వాహక కార్యదర్శి వీరవల్లి మురళి మాట్లాడుతూ, రాష్ట్రానికి దశ, దిశ నిర్ధేశించే ముఖ్యమంత్రిపై జగన్ ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం అతని అహంకారానికి నిదర్శనమన్నారు. నోరు అదుపులో పెట్టుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. టీడీపీ పట్టణ అధ్యక్షులు మహ్మద్ ఖుద్దూస్ మాట్లాడుతూ, జగన్ అసలు ప్రతిపక్ష నాయకుడా లేక రౌడీలకు నాయకుడా అర్ధం కావడం లేదని, ముఖ్యమంత్రి కావాలనే తపనలో పిచ్చి వ్యాఖ్యలు చేస్తే ఊరుకోబోమని, ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎంపీపీ సూర్యదేవర వెంకట్రావు, దుగ్గిరాల మార్కెట్ యార్డు ఛైర్మన్ వంగా సాంబిరెడ్డి, జిల్లా కాపు నాడు మహిళా అధ్యక్షురాలు కమ్మెల రజనీకుమారి, సూపర్‌బజార్ ఛైర్మన్ ఈదర శ్రీనివాసరావు, కౌన్సిలర్లు గాయత్రి, దమయంతి, ఆశీర్వాదం, రవీంద్ర, సాంబశివరావు, మల్లేశ్వరి, టీడీపీ నాయకులు దేవినేని రమాదేవి, డాక్టర్ అబ్బయ్య, వసంతం అశోకవర్ధన, తాడిబోయిన హరిప్రసాద్, కాళిదాసు సత్యం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


జగన్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతున్న టీడీపీ కార్యకర్తలు


డీఎస్పీకి వినతి పత్రం సమర్పిస్తున్న టీడీపీ నాయకులు

రోడ్డు భద్రతపై విద్యార్థులు అప్రమత్తతతో మెలగాలి : ఆర్డీవో

తెనాలి క్రైం : రోడ్డు భద్రతపై విద్యార్థులు అప్రమత్తతతో మెలగాలని ఆర్డీవో నరసింహులు సూచించారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రకాశం రోడ్డులోని ఎవిఎస్ఎన్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిధులుగా ఆర్డీవో జి.నరసింహులు, డీఎస్పీ జీవీ రమణమూర్తి పాల్గొని అవగాహన కల్పించారు. వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించాలని, విధిగా లైసెన్స్ తీసుకోవాలని, సక్రమ రికార్డులు కలిగి ఉండాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనం నడుపరాదన్నారు. మీతిమిరిన వేగంతో వాహనం నడిపి ప్రమాదాల బారిన పడవద్దని చెప్పారు. ట్రిపుల్ రైడింగ్ వలన వాహనాల బ్యాలెన్స్ తప్పి అనేక అనర్ధాలు చోటు చేసుకుంటున్నాయని వివరించారు. అజాగ్రత్తగా వాహనం నడిపి మరొకరి ప్రాణాలు తీసే హక్కు మనకు లేదన్నారు. అప్రమత్తంగా మెలిగి గమ్యానికి చేరుకోవాలని చెప్పారు. ఏదేని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన ప్రాథమిక చర్యలను విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో త్రీ టౌన్ సీఐ అశోక్‌కుమార్, టు టౌన్ ఎస్ఐ జె.క్రాంతికిరణ్, కళాశాల ప్రిన్సిపల్ కొలసాని రాంచంద్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.


సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీవో నరసింహులు

12న కళాకారుడు సూర్యప్రకాశరావు సంస్మరణ సభ

తెనాలి కల్చరల్ : ప్రముఖ కళాకారుడు, సంగీత దర్శకుడు వడ్లమూడి సూర్యప్రకాశరావు సంస్మరణ సభ స్థానిక టీబీ రోడ్డులోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రమ్, ఎన్టీఆర్ కళావేదికపై ఈ నెల 12 సాయంత్రం 6 గంటలకు జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రజ్వలిత సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మున్సిపల్ ఛైర్మన్ పెండేల వెంకట్రావు, కమిషనర్ కె.శకుంతల తదితరులు పాల్గొంటారని ప్రజ్వలిత అధ్యక్షుడు నాగళ్ల వెంకటదుర్గాప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన సంగీత దర్శకులు, హార్మోనిస్టులు బొల్లిముంత కృష్ణ, సిహెచ్ నాంచారయ్య, ఎ.రాముడు, ఎం.సైదారావు, దీపాల సుబ్రహ్మణ్యం, టి.సాంబశివరావు, ఎ.యోహాను, పి.బాలకోటేశ్వరరావు, ఆర్ అండ్ బీ రాజు, బి.వెంకట్రావు, చిలకా ప్రసాద్, సిహెచ్.శ్రీనివాసరావు, కె.దాసు, బి.చిరంజీవి, సిహెచ్ చంద్రశేఖర్, రమేష్‌లకు సూర్యప్రకాశరావు స్మారక కళా పురస్కారాలను ప్రధానం చేస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో భాగంగా తెనాలి మహానందీశ్వర నాట్యమండలి కళాకారులు భక్త చింతామణి పూర్తి నాటకం ప్రదర్శిస్తారన్నారు. సుబ్బిశెట్టిగా పందింటి సుబ్బారావు తొలిసారిగా నటిస్తున్నట్లు తెలిపారు. వీరితో పాటు ఎం.రామలింగేశ్వరరావు, ఉప్పాల రాజేశ్వరరావు, భానుమతి, శివకుమారి, ఝాన్సీ తదితరులు నటిస్తున్నట్లు తెలిపారు. తెనాలి, పరిసర ప్రాంత కళాకారులు పాల్గొనాలని కోరారు.

తెనాలి — రైతు బజారులో కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమాటా-38, వంకాయ-23, బెండ-12, మిర్చి- 28, కాకర-10, బీర-8, క్యాబేజి- 18, క్యారెట్-54, దొండ-12, బంగాళదుంప-15, ఉల్లిపాయలు-25, గోరుచిక్కుడు-24, దోస-12, సొర-08, పొట్ల-6, అరటి(1)-5, చామ-22, పెద్దచిక్కుడు-30, ములక్కాయ-7, ఆకుకూర-కట్ట-3, బీట్ రూట్- 32, కీర-30, బీన్స్-60, క్యాప్సికం-50, నిమ్మకాయలు (డజను)-12



వైకుంఠపురంలో నేటి కార్యక్రమాలు

తెనాలి: వైకుంఠపురంలోని శ్రీ లక్ష్మీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో శనివారం ఉదయం 4.30 గంటలకు స్వామి వారికి బిందె తీర్థం, 5.30 గంటలకు బాల భోగం, నివేదన, అనంతరం సర్వ దర్శనం, విశేష పూజలు చేస్తారు. ఉదయం 10 గంటలకు శాంతి కల్యాణం నిర్వహిస్తారు. 11.30 గంటలకు 250 మందికి అన్నదానం, మధ్యాహ్నం 1.30 గంటలకు మహా నివేదన, 2 గంటలకు ఆలయ తీర్మానం చేస్తారు. తిరిగి 3.30 గంటలకు సర్వ దర్శనం, విశేష పూజలు ప్రారంభం, సాయంత్రం 6.00 గంటలకు ఊంజల్ సేవ, రాత్రి 8.30 గంటలకు అవసర నివేదన నిర్వహించి 9 గంటలకు ఆలయ తీర్మానం చేస్తారు.

తెనాలి సినిమా గైడ్

పెమ్మసాని- గౌతమ్‌నంద, **స్వరాజ్-** నక్షత్రం , **వీనస్-** నక్షత్రం, **గెయిటీ** - రభస, **ప్రియ-** ఫిదా, **శ్రీప్రియ** - దువ్వాడ జగన్నాథం, **అలంకార్** - సింహాద్రి, **లక్ష్మి-** దర్శకుడు, **శ్రీలక్ష్మి** - వైశాఖం, **సంగమేశ్వర-** గౌతమ్ నంద, **మినీ సంగమేశ్వర-** వాసుకి

హలో... ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్‌చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతి రోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 08644-225900

జగన్ వ్యాఖ్యలకు టీడీపీ నేతల ఖండన

కొల్లిపర : ఒక బాధ్యత గల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును పట్టుకుని నడిరోడ్డు పై కాల్చినా పర్వాలేదని పిస్తోందని వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి అనటం దురదృష్టక రమని దుగ్గిరాల మార్కెట్ యార్డు చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న చంద్రబాబుపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి స్థాయినేతపై ఇలాంటి వ్యాఖ్యలు చేసిన జగన్‌పై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చినకోటిరెడ్డి, టీడీపీ నాయకులు ఆరిమండ రాధాకృష్ణారెడ్డి, బొమ్ము వెంకట్రామిరెడ్డి, జొన్నల శివారెడ్డి, ఆరిమండ మల్లికార్జునరెడ్డి, కంచర్ల అమృత రాజు, ఆరే శేఖర్, బడుగుడేవిడ్ ఈశ్వర్‌లాల్, షేక్ రఫీ, పాముల విజయకుమార్, ఎన్ఆర్ఐ వెంకటేశ్వరరావు, అద్దంకి శ్రీను, జొన్నల బసివిరెడ్డి, నక్కా సంసోన్, కట్టా వెంకటేశ్వరరావు, కోమటి శ్రీను పాల్గొన్నారు.

అమృతలూరులో...

అమృతలూరు : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై నంద్యాల బహిరంగ సభలో జగన్ చేసిన అనుచిత వ్యాఖ్యలపై టీడీపీ నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. శుక్రవారం అమృతలూరు ఎస్ఐ శ్రీనివాస్‌కు తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు యలవర్తి బ్రహ్మనందం, ఎంపీపీ బొంతా నాగమల్లేశ్వరిలు లిఖిత పూర్వక ఫిర్యాదు అందజేశారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి రవీంద్రబాబు గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై వీధి రౌడీలా జగన్ వ్యాఖ్యలు చేయడం గర్హనీయం అన్నారు. పలు కేసుల్లో ఏ 1 ముద్దాయిగా ఉన్న జగన్‌కు చంద్రబాబును విమర్శించే అర్హత ఏ విధంగా లేదన్నారు. కార్యక్రమంలో రైల్వే జోనల్ కమిటీ సభ్యుడు శరణుగిరి, అచ్చన వెంకటేశ్వరరావు, నార్ల శ్రీనివాసరావు, అమర్తలూరి బాబురావు, కిరణ్, రవి పాల్గొన్నారు.

దుగ్గిరాలలో...

దుగ్గిరాల: వైఎస్ జగన్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్య వ్యవస్థకే తీరనిమచ్చని టీడీపీ మండల అధ్యక్షుడు గూడూరు వెంకట్రావు తీవ్రంగా దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ వ్యాఖ్యలను టీడీపీ మండల నేతలు శుక్రవారం ఖండించారు. వెంకట్రావు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమం మరిచి బాధ్యతారాహిత్యంగా పదవీ వ్యామోహంతో సంస్కారం మరిచి మాట్లాడుతున్న వైఎస్ జగన్ ప్రతిపక్ష నాయకుడిగా ఉండటం దురదృష్టమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీపీఎల్ సుజాత, యేమినేని కోటేశ్వరరావు, మన్నవ అశోక్, నెమలికంటి దాసు, అంచే రవిచంద్, వి. శివకుమార్ ఉన్నారు.

వీరవల్లి మురళి ఖండన

గుంటూరు :ప్రతిపక్షనేత జగన్ కంటే సైకో లక్షణాలు కలిగిన వ్యక్తి వంద రెట్లు నయం అని టీడీపీ జిల్లా కార్యదర్శి వీరవల్లి మురళి అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ ఉన్మాదిలా మారి సీఎం చంద్రబాబుపై చట్ట ఉల్లంఘన వ్యాఖ్యలు చేయడం దుర్మార్గం అన్నారు. ప్రతిపక్ష నేతగా ప్రజల తరుపున, ప్రజాసమస్యలపై పోరాడి వారిలో మంచి స్థానం సంపాదించాలని కోరుకోవాలే కానీ అందుకు భిన్నంగా రాష్ట్రంలో రక్తపాతం జరిపైనా అధికారంలోకి రావాలని జగన్ చూస్తున్నాడన్నారు. సీఎంపై చేసిన వ్యాఖ్యలకు జగన్ రాష్ట్ర ప్రజలకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న దుగ్గిరాల మార్కెట్‌యార్డు చైర్మన్ వంగా సాంబిరెడ్డి



జగన్‌పై అమృతలూరులో ఫిర్యాదు చేస్తున్న టీడీపీ మండలాధ్యక్షుడు, బ్రహ్మనందం, ఎంపీపీ

ప్రపంచస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులుండాలనేది సీఎం యోచన



రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న చైర్మన్ వంగా సాంబిరెడ్డి

దుగ్గిరాల: రాష్ట్రంలో రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచ స్థాయిలో ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోచనని దుగ్గిరాల యార్డు చైర్మన్ వంగా సాంబిరెడ్డి అన్నారు. స్థానిక పసుపు మార్కెట్ యార్డులో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో చైర్మన్ పాల్గొన్నారు. ఏవో సయ్యద్ అక్తర్‌హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎక్కువ మంది రైతులను భాగస్వాములను చేసి అవసరమైన సూచనలుచేస్తూ, రైతులతో చర్చ ద్వారా మంచి నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు సమష్టి కృషి జరపాలన్నారు. ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ, ఉత్పత్తి, ఉత్పాదక పెంచేందుకు రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. మండలంలో 9,500 హెక్కార్ల విస్తీర్ణంలో 8,500 హెక్టార్లలో వరి వెద పద్ధతిలో సాగు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ముందుచూపుతో జులైలోనే పశ్చిమ డెల్టాకు పట్టిసీమ ద్వారా నీరందించారని, నవంబరు నెలాఖరులోగా మొక్కజొన్న, మినుము వేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఏవో అక్తర్ హుస్సేన్ ఎలుకల నివారణకు చర్యల గురించి రైతులకు వివరించారు. ఏఈవో బి.సౌజన్య, రమేష్, ఎంపీఈవోలు, రైతులు, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మూడో పంటగా పెసర సాగు రైతులకు లాభదాయకం : ఏడీఏ



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీఏ కృష్ణదేవరాయలు, వ్యవసాయ శాస్త్రవేత్త వెంకట్రావు

తెనాలి రూరల్ : మూడో పంటగా పెసర, మినుము వంటివి సాగు చేయడం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభించడంతో పాటు భూమి సారవంతంగా తయారవుతుందని ఏడీఏ బి.కృష్ణదేవరాయలు తెలిపారు. స్థానిక ఐతానగర్ శివారు పొలాల్లో ఎన్నారై అగ్రిటెక్ వారు ఏర్పాటు చేసిన పెసర పంట క్షేత్ర ప్రదర్శనలో ఆయన పాల్గొన్నారు. రైతులతో కలిసి పెసర పంటను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు కృష్ణదేవరాయలు మాట్లాడుతూ, ఈ ఏడాది మూడో పంటగా మినుము, పెసర సాగుకు వాతావరణం అనుకూలించింది ని, ఎకరాకు ఆరు క్వింటాళ్ల వరకు దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయ శాస్త్రవేత్త ఎం.వెంకట్రావు మాట్లాడుతూ, మూడో పంటగా పెసర వేయడం వలన భూమిలో నత్రజని శాతం పెరిగి, చౌడు పోతుందని అని అన్నారు. ఎన్నారై అగ్రిటెక్ ఉపాధ్యక్షుడు కె.సాంబశివరావు మాట్లాడుతూ, గత ఏడాది నాట్స్, ఎన్నారై అగ్రిటెక్ సంయుక్త సారథ్యంలో 270 ఎకరాలలో మూడో పంటగా పెసర సాగు చేసి విజయం సాధించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పి.వెంకటనరసయ్య, ప్రేమ్‌సాగర్, విజయబాబు, నేలపాడు, పీఏసీఎస్ అధ్యక్షులు కన్నెగంటి వెంకట్రావు, రైతు సంఘ నాయకులు ఈదర పూర్ణచంద్, ఈదర అంకినీడు, చిన్నం రాజారావు, ఏఈవో, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

వెంకయ్య నాయుడును కలిసిన గణేష్ యూత్ సభ్యులు



వెంకయ్య నాయుడును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న గణేష్ యూత్ సభ్యులు

తెనాలి రూరల్ : బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి, ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎం.వెంకయ్యనాయుడును అంగలకుదురు గణేష్ యూత్ సభ్యులు గురువారం ఢిల్లీలో ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక రాజకీయ, ఇతర అంశాలపై చర్చించినట్లు వారు తెలిపారు. బొద్దులూరు వేణు, గొల్లపూడి సాయిగిరి, బాబి, సూర్యదేవర బోసు, గొల్లపూడి బాబురావు వెంకయ్య నాయుడును కలిసిన వారిలో ఉన్నారు.

పట్టణంలో పందుల పట్టివేత

తెనాలి రూరల్ : పట్టణంలో ఆరుబయట విచ్చలవిడిగా సంచరిస్తూ పారిశుధ్య నిర్వహణ, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న పందులను నివారించేందుకు పురపాలక సంఘం శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా కడప నుంచి ప్రత్యేక బృందాన్ని పిలిపించి శుక్రవారం పలు చోట్ల పందులను పట్టించారు. కాగా పందులను పట్టే వారికి పందుల యజమానులు అడుగడుగునా వెంబడించి పందులను తరిమే ప్రయత్నం చేశారు.

నేడు మెప్మా బజారు ప్రారంభం

తెనాలి రూరల్ : స్థానిక పురపాలక సంఘ కార్యాలయం ముందు నూతనంగా ఏర్పాటు చేసిన మెప్మా బజారును శనివారం ప్రారంభించనున్నట్లు మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ వి.విజయసారథి తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెంకట్రావు, కమిషనర్ శకుంతల తదితరులు పాల్గొంటారని తెలిపారు.

వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాననటం హర్షణీయం

తెనాలి రూరల్ : వైసీపీ అధికారంలోకి వస్తే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి పేద వైశ్యులకు అండగా నిలుస్తామని ప్రకటించడం హర్షణీయమని జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సాధుప్రతాప్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు దేసు శ్రీనివాసరావు అన్నారు. స్థానిక బోసురోడ్డులోని కన్యకా పరమేశ్వరీ దేవస్థాన ప్రాంగణంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా పేద వైశ్యులకు విద్య, వైద్య, ఉపాధి అవకాశాలతో పాటు బ్యాంకుల ద్వారా రుణాలు వంటి ఆర్థిక వెసులుబాటు కలుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉప్పల వరదరాజులు, ఎన్.బ్రహ్మం, సాయి, సాంబశివరావు, మధు, సుగ్గల మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

11న కబడ్డీ, వ్యాసరచన పోటీలు

కొల్లూరు : కబడ్డీ, వ్యాసరచన పోటీలు ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు గణేష్ మిత్ర మండలి వ్యవస్థాపకుడు దావులూరి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొనదలచుకుంటే 9వ తేదీన పేర్లు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందించాలన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

దుగ్గిరాల: పెదపాలెం గ్రామానికి చెందిన ఎన్.కెజియా శుక్రవారం రాత్రి విష గుళికలు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. 108 అంబులెన్స్‌లో సిబ్బంది ఆమెకు ప్రథమ చికిత్స చేసి తెనాలి ప్రైవేటు వైద్యశాలకు తర లించారు. కుటుంబంలో గొడవ కారణంగా ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలుస్తోంది.

తల్లి పాలు అమృతంతో సమానం : సీడీపీవో



తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహిస్తున్న సీడీపీవో అనూరాధ తదితరులు

అమృతలూరు : తల్లి పాలు అమృతంతో సమానం అని సీడీపీవో ఏ.అనూరాధ అన్నారు. శుక్రవారం అమృతలూరు ప్రాజెక్టు పరిధిలోని కొల్లూరు, వేమూరు, అమృతలూరు మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలతో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అమృతలూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ తల్లి పాలు వెల కట్టలేనివి అన్నారు. కల్తీ లేనివి తల్లిపాలు మాత్రమే అన్నారు. తల్లిపాలు బిడ్డ మంచి ఆరోగ్యంగా ఉండేలా చూస్తాయన్నారు. అనంతరం ప్రాజెక్టు పరిధిలో అంగన్‌వాడీలతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సుచిత్ర, హిమబిందు, దానమ్మ, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వ పట్టాలు

చుండూరు :ప్రభుత్వ పురంబాక స్థలాలలో నివాసాలు ఏర్పాటు చేసుకున్న నిరుపేద కుటుంబాలకు పట్టాలు ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్ ఎడ్వర్డ్ తెలిపారు. 2014 ముందు నుంచి ప్రభుత్వ అభ్యంతరం లేని భూముల్లో నివాసముంటున్న కుటుంబాల వారు ఆన్‌లైన్ ద్వారా దీని కోసం దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. శుక్రవారం మోదుకూరు, తొట్టెంపూడిలో జరిగిన గ్రామ సభలలో గృహ నిర్మాణ ఆమోద పత్రాలు అందించారు. మోదుకూరులో 44, తొట్టెంపూడిలో 32 గృహాలకు ఆమోద పత్రాలు అందించారు. గతంలో ప్రజాసాధికార సర్వేలో పేర్లు నమోదు చేయించుకుని గ్రామస్తుల కోసం తహసీల్దార్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని వెంటనే ఇక్కడ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. మోదుకూరు సర్పంచ్ కొల్లి శ్రీనివాసరెడ్డి, రెవెన్యూ సిబ్బందిసభలలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై పోలీసుల ప్రదర్శన

దుగ్గిరాల: ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం సాయంత్రం నిర్వహించారు. ఎస్ఐ మురళి తమ సిబ్బందితో తెనాలి-విజయవాడ మెయిన్‌రోడ్‌లో ద్విచక్రవాహనం రోడ్డుపై పడిఉండటం, గాయపడిన నమూనా భార్యభర్తలు తదితర ఉపకరణాలతో జరిపిన ప్రదర్శన వాహనదారులను ఆలోచింపచేసేలా ఉంది. మితిమీరిన వేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా జరిగే ప్రమాదాల గురించి కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శన నిర్వహించారు.

6న దళిత మృతవీరుల సంస్మరణ సభ

చుండూరు : దళిత మృతవీరుల సంస్మరణ సభ ఈ నెల ఆరున జరుగుతుందని దళిత బాధితుల పోరాట కమిటీ అధ్యక్షుడు జాలాది మోజెస్ తెలిపారు. 1991లో జరిగిన సంఘటనలో ఎనిమిది మంది హత్యకు గురి కాగా, ఒక వ్యక్తి గుండె పగిలి మృతి చెందగా, ఉద్యమ కాల్పులలో మరో వ్యక్తి పోలీసు కాల్పులకు బలయ్యాడు. చుండూరులో ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటు చేసి విచారణ జరిపి దోషులకు శిక్షణ వేయగా, హైకోర్టు డివిజన్ బెంచ్ ఈ కేసును 2014 ఏప్రిల్‌లో కొట్టి వేసింది. దళితులకు సుప్రీంకోర్టులో న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని సంస్మరణ సభను జయప్రదం చేయాలని కోరారు.

భక్తి శ్రద్ధలతో శ్రావణ శుక్రవారం

తెనాలి కల్చరల్ : శ్రావణ మాసం శుక్ల పక్షం పౌర్ణమికి ముందు వచ్చిన శుక్రవారం మహిళలు వరలక్ష్మి వ్రతం ఆచరించారు. పవిత్ర దినంగా భావించి వరలక్ష్మీదేవిని కొలిచారు. వ్రతం ఆచరిస్తే అష్టలక్ష్మిల పూజలకు సమానం అని కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేశారు. అష్ట ఐశ్వర్యాలు, సిరి సంపదలు, కీర్తి, శాంతి, సంతోషాలు కలగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి ముత్తైదువులకు పూర్ణాలు, గారెలను, పసుపు, కుంకుమ, వస్త్రాలు, వాయినాలు ఇచ్చారు. తాంబూలాలను పేరంటాళ్లకు పంపిణీ చేశారు. పట్టణంలోని ఆలయాల్లో విశేష అర్చనలు జరిగాయి. స్థానిక కొత్తపేటలోని శ్రీఅష్టలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక అలంకరణలు ఉన్న అమ్మవారిని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. భక్తుల రద్దీతో ఆలయ ప్రాంగణం కోలాహలంగా మారింది. బోసురోడ్డులోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో 101 మంది మహిళలు సామూహిక అర్చనలు, వ్రతాలను ఆచరించారు. మారీసుపేటలోని శివాలయం, గంగానమ్మపేటలోని పాత శివాలయం, శివాజీ చౌక్ సెంటర్‌లోని కాళీమాత ఆలయం, బస్టాండ్ సెంటర్‌లోని కనకదుర్గ అమ్మవారి దేవస్థానం, వైకుంఠపురం శ్రీలక్ష్మి పద్మావతీ సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంతో పాటు తెనాలి పరిసర ప్రాంత గ్రామాల్లోని ఆలయాల్లో వరలక్ష్మి వ్రత పూజలను ఘనంగా నిర్వహించారు. పూజా సామగ్రి, పూలు, పండ్లు అమ్మకాలు జోరుగా సాగాయి. గాంధీ చౌక్, మార్కెట్ సెంటర్, బోసురోడ్డు తదితర ప్రధాన కూడళ్లలో సందడి వాతావరణం నెలకొంది.




మారీసుపేట శివాలయంలో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు బోసురోడ్డులోని కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో సామూహిక వ్రతాల్లో పాల్గొన్న మహిళలు

వేమూరులో...

వేమూరు : పవిత్ర శ్రావణ మాస రెండో శుక్రవారం వరలక్ష్మి వ్రత పర్వ దినాన్ని పురస్కరించుకుని మహిళలు భక్తి ప్రపత్తులతో వరలక్ష్మి వ్రతాలు జరుపుకున్నారు. ఇళ్లను మామిడి తోరణాలతో అలంకరించి విశేష లక్ష్మీ పూజలు జరుపుకున్నారు. ముత్తైదువులతో సాంప్రదాయ బద్ధంగా పేరంటం నిర్వహించుకున్నారు. ఆలయాలలో పండుగ శోభ సంతరించుకుంది. కుచ్చెళ్లపాడు, చావలి, పెరవలి శివాలయాల్లో, వేమూరు గీతా మందిరం, సాయి మందిరం, పెరవలి దత్తసాయి ఆలయం, కేశవమాధవ ఆలయాల్లో సామూహిక వరలక్ష్మి వ్రత పూజలు జరిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. భజన సంఘాల వారు స్తోత్ర పాఠాలు చేసి భజన కీర్తనలు ఆలపించారు. అర్చకులు, భక్తుల గోత్ర నామాలతో మూల విరాట్‌లకు పూజలు చేసి ప్రసాద వినియోగం జరిపారు.

కొల్లిపరలో...

కొల్లిపర : శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలోని వల్లభాపురం, మున్నంగి, పిడపర్తిపాలెం, తూములూరు, హనుమాన్‌పాలెం, దావులూరు, చివలూరు, అత్తోట, అన్నవరం దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు మహిళల చేత సామూహికంగా వ్రతాన్ని చేయించారు. మండల కేంద్రం కొల్లిపర శ్రీ గంగా పార్వతీ సమేత ముక్తేశ్వరస్వామి, శ్రీ జనార్దనస్వామి ఆలయాల్లో, శ్రీ షిర్డీసాయిబాబా మందిరంలో పండితులు అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి కుంకుమ పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలు తమ ఇళ్లల్లో ఏర్పాటు చేసిన లక్ష్మీదేవి అమ్మవారి ప్రతిమలకు విశేష అలంకరణతో పాటు పూజలు చేశారు.



కొత్తపేటలోని అష్టలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద బారులు తీరిన భక్తులు




చావలి శివాలయంలో వరలక్ష్మి వ్రత పూజల్లో పాల్గొన్న భక్తులు, కొల్లిపర శివాలయంలో పూజలు నిర్వహిస్తున్న పండితులు

మంచినీటి కనెక్షన్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలి : ఎస్ఈ

తెనాలి రూరల్ : పట్టణంలో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించాలన్న లక్ష్యాన్ని వేగవంతం చేయాలని ప్రజారోగ్య శాఖ ఎస్ఈ సి.శ్రీనివాసులు సూచించారు. మంచినీటి సరఫరా తీరును పరిశీలించేందుకు శుక్రవారం తెనాలి విచ్చేశారు. పట్టణంలోని వీఎస్ఆర్ అండ్ ఎన్‌వీఆర్ కళాశాల వద్ద రక్షిత మంచినీటి సరఫరా ట్యాంకర్‌ను, నీటి శుద్ధి ప్లాంటును ఆయన పరిశీలించారు. మంచినీటిని శుద్ధి చేసే విషయంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని అధికారులకు సూచించారు. పట్టణంలో ఇప్పటి వరకు ఎన్ని మంచినీటి కనెక్షన్లు ఇచ్చినది ఇంకా ఇవ్వాల్సి ఉన్నది ఎంఈ సత్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. ఎస్ఈ శ్రీనివాసులు మాట్లాడుతూ, అమృత్ పథకంలో భాగంగా ఏడాదికి 23 కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందని, ఇప్పటి వరకు కేవలం వందల సంఖ్యలోనే ఇవ్వడం జరిగిందని, త్వరలో ప్రతి ఇంటికి మంచినీటి కుళాయి ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈఈ కె.రామకృష్ణ, డీఈ మన్నె నరసింహారావు, ఏసయ్య, ఏఈ శ్రీనివాసరావు, అలీఖాన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

కారుచౌకగా ఇసుక అందేలా చర్యలు : తహసీల్దార్

కొల్లూరు : కారుచౌకగా ప్రజలకు ఇసుక అందేలా చర్యలు చేపట్టినట్లు తహసీల్దార్ ఎ.శేషగిరిరావు అన్నారు. శుక్రవారం మండల స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ సభ్యులు, ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, ఎస్ఐ అశోక్‌కుమార్‌లతో ఇసుక అక్రమ తవ్వకాలు, ధరల నియంత్రణపై చర్చించారు. మండలంలో జరిగే ఇసుక క్వారీలను కమిటీ సభ్యులు తనిఖీ చేయాలని సమావేశంలో నిర్ణయించారు. అంతే కాకుండా పొలాల్లో వేసిన ఇసుక మేటలు తొలగించుకోవడానికి రైతులు ముందుకు వస్తే వారికి తవ్వకాలకు సంబంధించిన అనుమతులకు సిఫారసు చేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం ఆదేశాల మేరకు ఉచిత ఇసుక క్వారీలను అతి త్వరలో తెరవబోతున్నట్లు తహసీల్దార్ తెలిపారు.

నాలుగు గ్రామాల్లో లబ్ధిదారులు ఎంపిక

ప్రధానమంత్రి ఆవాస్ యోజ న గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులను అధికారులు శుక్రవారం ఎంపిక చేశారు. మండల పరిధిలోని గాజుల్లంక, సుగ్గునలంక గ్రామాల్లో ఎంపీడీవో జీవీ సత్యనారాయణ, కిష్కిందపాలెం, తోకలవానిపాలెం గ్రామాల్లో తహసీల్దార్ ఎ.శేషగిరిరావు ఆయా పంచాయతీ కార్యాలయాల వద్ద సభలు నిర్వహించి స్మార్ట్ పల్స్ సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. గాజుల్లంకలో 180, తోకలవానిపాలెంలో 86, సుగ్గునలంకలో 58, కిష్కిందపాలెంలో 102 మందిని ఎంపిక చేసినట్లు అధికారులు తెలిపారు.

వరిలో కలుపు నివారణకు యాజమాన్య పద్ధతులు పాటించాలి

చుండూరు : వరిలో సరైన దిగుబడులు సాధించడానికి కలుపు నివారణకు సరైన యాజమాన్య పద్ధతులు పాటించాలని లాంఫాం వ్యవసాయ శాస్త్రవేత్త ఈ.వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం వేటపాలెంలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సమావేశం నిర్వహించారు. పొన్నూరు సహాయ వ్యవసాయ సంచాలకులు తిరుమలదేవి మాట్లాడుతూ, గట్ల మీద కలుపు, చిప్పర లాంటివి పెరగకుండా శుభ్రం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో ఆదిలక్ష్మి, సిబ్బంది శ్రీకాంత్, ఫారూక్, వాణి, చుండూరు, చేబ్రోలు, అమృతలూరు, పొన్నూరు ఎంపీఈవోలు, రైతులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

కొల్లూరు : పాల ఉత్పత్తిదారులకు పాల కేంద్రం అధ్యక్షుడు మంతా కోటేశ్వరరావు బోనస్ పంపిణీ చేశారు. శుక్రవారం సంఘంలోని ఉత్పత్తిదారులకు లీటరు రూ.3.50 చొప్పున రూ.9 లక్షల 7 వేల 972లను పంపిణీ చేశారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కొల్లూరు పాల కేంద్రం నుంచి 2,26,993 లీటర్ల పాలను సేకరించి సంగం డెయిరీకి సరఫరా చేసినట్లు అధ్యక్షుడు తెలిపారు. డెయిరీ నుంచి రూ.4 లక్షల 9 వేల 230 బోనస్ అందించగా కేంద్రం నుంచి మరో రూ.4 లక్షల 98 వేల 742 కలిపి ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో కృష్ణా పశ్చిమ డెల్టా ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ మైనేని మురళీకృష్ణ, సంగం డెయిరీ డైరెక్టర్ గుత్తికొండ లక్ష్మీజ్ఞానానందభగవాన్, మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

భవిష్యత్ కార్యాచరణపై షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగుల సమావేశం

వేమూరు : ఐదేళ్ల నాడు మూత పడిన జంపని షుగర్ ఫ్యాక్టరీ ఉద్యోగులు శుక్రవారం భవిష్యత్ కార్యాచరణపై సమావేశం ఏర్పాటు చేశారు. రాష్ట్ర షుగర్స్ ఉద్యోగుల ఫెడరేషన్ కన్వీనర్ బసిరెడ్డి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని మూతపడ్డ ఆరు ఫ్యాక్టరీల స్థాయిలో ఇటీవల సమావేశం ఏర్పాటు చేశామన్నారు. ఉద్యోగుల జీతభత్యాలకు ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడం వల్ల అసహనం వ్యక్తం చేశారు. ఫెడరేషన్ తీర్మానం ప్రకారం అంచల వారిగా అధికారులు, ప్రజాప్రతినిధులను కలుసుకోవాలని సూచించారు. అనంతరం ఆందోళన చర్యలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో పర్మినెంట్, సీజనల్ పర్మినెంట్ ఉద్యోగులు 75 మంది హాజరయ్యారు.

ఎన్టీఆర్ గృహ నిర్మాణాలకు శ్రీకారం

చుండూరు : మండలంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద పక్కా, ఇళ్ల నిర్మాణానికి శుక్రవారం హౌసింగ్ ఈఈ కె.బసవయ్య శ్రీకారం చుట్టారు. మండలంలో ఈ పథకం కింద నాలుగు వేల మందికి ఇళ్లు మంజూరు అయ్యాయని ఆయన చెప్పారు. చినపరిమిలో గృహ మేళాను ప్రారంభించారు. గ్రామంలో 19 మంది ఇళ్లు నిర్మించుకునేందుకు అవసరమైన పత్రాలను అందజేసి మార్కింగ్ ఇచ్చారు. డీఈ మురళీ, ఏఈ పాల్గొన్నారు.

గోవాడ (అమృతలూరు) : మండల పరిధిలోని గ్రామాల్లో 1004 గృహ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేసినట్లు గృహ నిర్మాణ సంస్థ ఈఈ కొల్లూరు బసవయ్య శుక్రవారం తెలిపారు. గోవాడ పంచాయతీ కార్యాలయంలో లబ్ధిదారులకు అనుమతుల పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంపీటీసీ కృష్ణకుమారి, ఉప సర్పంచ్ కొమ్మాలపాటి అజయ్, మండవ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

లారీని అడ్డుకున్న దాల్‌మిల్ కార్మికులు

తెనాలి అర్బన్ : పది రోజులుగా సమ్మె చేస్తున్న దాల్‌మిల్ కార్మికులు బుర్రిపాలెం రోడ్డులోని ఒక దాల్‌మిల్‌లో శుక్రవారం సరుకు పంపిస్తున్న లారీని అడ్డుకున్నారు. కూలీ రేట్లు పెంచాలని కోరుతూ కార్మికులు సమ్మె చేస్తున్నారు. కార్మిక శాఖ, దాల్‌మిల్ యజమానులు, సీఐటీయూ నాయకుల సమక్షంలో చర్చలు నిర్వహించినప్పటికీ ఫలితం కనపడలేదు. ఈ పరిస్థితుల్లో బయట కార్మికులతో దాల్‌మిల్‌లోని సరుకును లారీకి లోడు చేసి పంపుతుండగా కార్మికులు అడ్డుకున్నారు. దీంతో అక్కడ కొంత సేపు కార్మికులకు, యజమానికి మధ్య వాగ్వాదం జరిగింది. లారీని పోనిచ్చేది లేదంటూ గేటు ముందు బైఠాయించడంతో యజమానులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రూరల్ పోలీసులు యూనియన్ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కార్మికులంతా రూరల్ పోలీస్ స్టేషన్‌కు తరలిరావడంతో సరుకు లోడు చేసిన లారీని పంపకుండా ఆపేశామని శనివారం మరో సారి చర్చలు జరిపిన తర్వాత చర్యలు తీసుకుంటామని సీఐ చినమల్లయ్య హామీ ఇవ్వడంతో స్టేషన్‌కు తరలి వచ్చిన కార్మికులు ఆందోళన విరమించారు. సీఐటీయూ నాయకులు ములకా శివసాంబిరెడ్డి, షేక్ హుస్సేన్‌వలి, దాల్‌మిల్ కార్మిక నాయకులు పాల్గొన్నారు. కాగా దాల్‌మిల్ కార్మికుల సమ్మెకు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మద్దతు తెలిపింది. సమ్మె శిబిరాన్ని సందర్శించి ఒప్పందం ప్రకారం కూలీ రేట్లు పెంచాల్సిందేనని సంఘ నాయకులు మంగళగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

చావలిలో గృహ నిర్మాణ శాఖ గ్రామ సభ

వేమూరు : చావలిలో శుక్రవారం గృహనిర్మాణ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. తహసీల్దార్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల గృహ నిర్మాణ శాఖ పథకాలను వివరించారు. 2011 జనగణన ప్రకారంగా ఇంటి నిర్మాణాలకు 907 మంది లబ్ధిదారులను గుర్తించిందని, ప్రధాని యోజన గృహ పథకం ద్వారా 72 మందికి నిర్మాణాలకు ఆమోదం లభించిందన్నారు. లబ్ధిదారులకు అర్హత పత్రాలు అందించారు. సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ వెంకటేశ్వరరావు, సొసైటీ అధ్యక్షులు గాజుల కృష్ణమూర్తి, కార్యదర్శి మహ్మద్ గౌస్, వీఆర్వో సునీత, గోపాలం రాధాకృష్ణమూర్తి, పట్టెల శివరామకృష్ణ, కుంచె సాంబయ్య, అప్పారావు, పెద్దయ్య పాల్గొన్నారు.

నేడు దివ్యాంగులకు అవగాహన సదస్సు

కొల్లూరు : వృత్తి శిక్షణ కోర్సులకు సంబంధించి దివ్యాంగులకు అవగాహన సదస్సును శనివారం నిర్వహిస్తున్నట్లు దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షురాలు ఎం.లక్ష్మి శుక్రవారం పేర్కొన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో నిర్వహించే అవగాహన సదస్సులో మండలంలోని దివ్యాంగులు హాజరు కావాలని కోరారు. 18 నుంచి 40 సంవత్సరాల వయసు కలిగిన వారందరూ అర్హులేనని ఆసక్తి కలవారు కార్యక్రమంలో పాల్గొనాలని ఆమె కోరారు.

ఆరు గ్రామాల్లో మీ సేవా కేంద్రాలు

వేమూరు : మండలంలోని ఆరు గ్రామాల్లో మీ సేవా కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతించిందని, వాటికి ఈ నెల 31వ తేదీలోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ ఎ.కోటిరెడ్డి కోరారు. జంపని, బలిజేపల్లి, పోతుమర్రు, కుచ్చెళ్లపాడు, పెనుమర్రు, పెరవలి గ్రామాల్లో కేంద్రాలకు అనుమతించారన్నారు. 21 నుంచి 36 సంవత్సరాల మధ్య వయసు కలిగి 10వ తరగతి ఉత్తీర్ణులైన వారే అర్హులన్నారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు పంపాలన్నారు.

ప్రసవించిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు పట్టించాలి

యడ్లపాడు : ప్రసవించిన గంటలోపే బిడ్డకు తల్లిపాలు పట్టించాలని అంగన్‌వాడీ కార్యకర్త ఎస్ సరోజిని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక రమణయ్యపేటలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లలకు తల్లిపాలు అమృతంతో సమానమని, 6 నెలలు వచ్చేవరకు తల్లి పాలు ఇవ్వాలని దీని వల్ల పిల్లల్లో నిరోధకశక్తి పెరుగుతుందని, తల్లి, బిడ్డల మధ్య ఆప్యాయతలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సులోచన, అరుణ, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

పేదలకు ఆసరా..

ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం

ఒక్కో గృహానికి రూ.1.50 లక్షలు

మండలానికి 733 గృహాలు మంజూరు



పూర్తయిన ఎన్టీఆర్ గృహం

యడ్లపాడు : పేదవారి సొంతి ఇంటి కలకు ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం అండగా నిలుస్తోంది. గతంలో ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.70వేలు మాత్రమే అందించేది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇంటి నిర్మాణానికి అవుతున్న వ్యయాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ మొత్తాన్ని రూ.1.50 లక్షలకు పెంచింది. దీనితో ఇళ్ళు నిర్మించుకునేందుకు పేదలు అధిక సంఖ్యలో ముందుకు వస్తున్నారు. గత ఏడాది ప్రభుత్వం తక్కువ ఇళ్ళను మంజూరు చేయడంతో చాలామంది పేదలకు ఈ పథకం క్రింద లబ్దిని పొందలేకపోయారు. లబ్దిదారుల, నాయకుల అభ్యర్ధనల మేరకు రెండోవిడత అధిక మొత్తంలో గృహాలను మంజూరు చేసింది. 2017-18, 18-19 సంవత్సరాలకు సంబంధించి నియోజకవర్గానికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద 2200 గృహాలను ప్రభుత్వం మంజూరు చేసింది. వీటిలో యడ్లపాడు మండలానికి 733 మంజూరయ్యాయి. 2016-17 సంవత్సరంలో మండలానికి 417 గృహాలు మంజూరుకాగా 56 మినహా మిగిలినవి పూర్తికావచ్చాయి. ఇవిగాక ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద మరో 149 మంజూరయ్యాయి. ప్రభుత్వం గత ఏడాది నిర్వహించిన పల్స్ సర్వేలో మండలంలో 4301 కుటుంబాలకు గృహాలు లేనట్లుగా వెల్లడైంది. వీరిలో కొందరు గ్రామం విడిచి వెళ్లగా, మరికొందరు ఒకేవ్యక్తి కలిగి పెన్షన్ తీసుకుంటున్న కుటుంబాలుగా ఉన్నాయి.



నిర్మాణంలో ఉన్న ఎన్టీఆర్ గృహం

గ్రామాలవారీగా మంజూరు..

మండలంలో మొత్తం 18 గ్రామపంచాయతీలు ఉన్నాయి. పంచాయతీలో జనాభా ఆధారంగా ఆయా గ్రామాలకు గృహాలను కేటాయించారు. వీటిలో చంఘీజ్ ఖాన్‌పేట గ్రామానికి- 21, దింతెనపాడు- 41, యడ్లపాడు- 129, గుత్తావారిపాలెం- 7, జగ్గాపురం- 52, జాలాది-17, కారుచోల- 34, కొండవీడు- 52, కోట-14, కొత్తపాలెం- 27, లింగారావుపాలెం- 27, మైదవోలు- 26, సందెపూడి- 37, సొలస- 77, తిమ్మాపురం- 55, తుర్లపాడు- 23, ఉన్నవ- 38, వంకాయలపాడు గ్రామానికి- 56 గృహాలు మంజూరయ్యాయి.

నాలుగు విడతలుగా చెల్లింపులు..

ఇంటి నిర్మాణం ప్రారంబించినప్పటి నుంచి పూర్తి చేసేవరకు 4 విడతలుగా చెల్లింపులు జరపడం ద్వారా లబ్ధిదారులకు ఆర్థిక వెసులుబాటును కల్పిస్తున్నారు. బేస్‌మెంట్ పూర్తి చేయగానే రూ. 14,500, లింటెల్, రూఫ్‌లెవల్‌లో రూ. 21,850, శ్లాబువేయగానే రూ.38,800, ప్లాస్టరింగ్ పూర్తికాగానే రూ.12,500 చెల్లిస్తారు. ఇవిగాక తక్కువ ధర రూ.240లకు 30 సిమెంటు బస్తాలను, ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద ఇటుకలకు రూ.25 వేలు, మరుగుదొడ్డి నిర్మాణానికి రూ.15 వేలు, కూలి కింద రూ.18 వేలు చెల్లిస్తారు.

పథకానికి అర్హులు

ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లను నిర్మించుకోవాలనుకునే లబ్ధిదారులు తెల్ల రేషన్ కార్డు కలిగి ఇల్లు లేని వారై ఉండాలి. స్థానికంగా నివసిస్తూ ఉండడంతోపాటు కనీసం 100 గజాల ఖాళీ జాగా కలిగి ఉండాలి. అంతేగాకుండా ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది సభ్యులు కలిగిన కుటుంబమై ఉండాలి, అర్హతలు కలిగిన వారు స్థలం డాక్యుమెంట్ జిరాక్స్ కాపీతో పాటు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంకు అకౌంట్ నంబరుతో దరఖాస్తు చేసుకోవాలి.

గ్రామసభలు నిర్వహిస్తున్నాం



మండలంలోని 18 పంచాయతీల పరిధిలో గ్రామ సభలు నిర్వహించి పథకంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. లబ్ధిదారులను ఆయా గ్రామాల జన్మభూమి కమిటీ సభ్యుల ద్వారా పారదర్శకంగా ఎంపిక చేస్తున్నాం. 2017-18, 2018-19 ఆర్థిక సంవత్సరాలకు గాను రెండేళ్లకు వేర్వేరుగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. మంజూరయిన లబ్ధిదారుల్లో నిర్మాణాలు చేపట్టిన వారికి చెల్లింపులు జరుపుతాం.

- ఎన్ఎన్ఎం నాయుడు, హౌసింగ్ ఏఈ

విద్యార్థి దశలోనే సేవాగుణాన్ని అలవరచుకోవాలి

చిలకలూరిపేట : విద్యార్థి దశలోనే సేవాగుణాన్ని అలవరచుకోవాలని చిలకలూరిపేట రోటరీక్లబ్ అధ్యక్షుడు తోటకూర వెంకట నారాయణ అన్నారు. మండలంలోని పోతవరం కస్తూరిబాగాంధీ పాఠశాలలో శుక్రవారం ఇంటరాక్ట్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేశారు. అధ్యక్షురాలిగా బి.అనూష, కార్యదర్శిగా ఎం.త్రివేణి, కోశాధికారిగా ఆర్.హర్షితా బాయి, సభ్యులుగా సౌజన్య, అనూష, లక్ష్మి, జ్యోతి, నబీన, శిరీషను ఎంపిక చేశారు. కార్యక్రమంలో రోటరీక్లబ్ కార్యదర్శి జి.సాంబశివరావు, ఉపాధ్యాయురాలు పాల్గొన్నారు.

104 సమాచారం

చంద్రన్న సంచార వైద్యబృందం శనివారం ఉదయం యడ్లపాడు పీహెచ్‌సీ పరిధిలోని సొలస, సాయంత్రం కొత్త సొలస, గోపాలపురంలో వైద్యసేవలు అందిస్తుంది.

చిలకలూరిపేట కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా - రూ.46, వంకాయ - రూ.44, బెండకాయలు - రూ.28, పచ్చిమిర్చి - రూ.45, కాకరకాయలు - రూ.40, బీరకాయలు - రూ.22, దొండకాయలు - రూ.36, గోరుచిక్కుళ్లు - రూ.30, దోసకాయలు - రూ.20, పొట్లకాయ - 1రూ.25, సొరకాయ - 1రూ.10, మునగకాయ - 1రూ.5, అరటి - 1రూ.8, బంగాళదుంప - రూ.18, క్యారెట్ - రూ.60, క్యాబేజి - రూ.18, క్యాలీఫ్లవర్ - రూ.32, బీట్‌రూట్ - రూ.40, చేమదుంప - రూ.36, ఉల్లిపాయలు - రూ.15

వంటగ్యాస్ ప్రమాదాలపై అవగాహన



ఖాళీ ప్లాస్టిక్ బకెట్‌ను గ్యాస్ సిలిండర్‌పై బోర్లించి మంటలను ఆర్పడాన్ని చూపిస్తున్న సిబ్బంది

చిలకలూరిపేట టౌన్ : ఇటీవల కాలంలో పలు గృహాల్లో గ్యాస్ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే వంట గ్యాస్ ప్రమాదాల సమయంలో చాలామంది మహిళలు, ప్రజలకు అవగాహనలేకపోవడంతో ప్రమాదతీవ్రత పెరుగుతోందని అగ్నిమాపక అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రతి శుక్రవారం తమ పరిధిలోని ఏదో ఒక ప్రాంతంలో మహిళలకు గ్యాస్ ప్రమాదాల సమయంలో నష్టనివారణ చర్యలను వివరిస్తున్నారు. ఈ క్రమంలోనే పట్టణంలోని మారుతినగర్‌లో శుక్రవారం అగ్నిమాపక అధికారులు ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన ఆకట్టుకుంది. ప్రమాదాలు జరిగితే ఆందోళన చెందకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు. 99 శాతం వరకు గ్యాస్ సిలిండర్లు పేలేందుకు అవకాశం ఉండవని అధికారులు వివరిస్తున్నారు. ఒకవేళ ప్రమాదాలు జరిగితే భయాందోళన చెంది ఇంటి నుంచి బయటకు పరిగెత్తకుండా సిలిండర్ రెగ్యులేటర్ ఆపి బయటకు తీసుకురావాలని సూచిస్తునారు. ఆ తర్వాత గ్యాస్ రెగ్యులేటర్ వద్ద మంటలను తడిగుడ్డ చుట్టి, ఖాళీ బకెట్ బోర్లించి, పైపు వద్ద మంటలను తడి పట్టతో కొట్టి, తడి ఇసుక/మట్టి పోసి ఆర్పితే వెంటనే మంటలు ఆరిపోతాయి. వీటిని కళ్లకు కట్టినట్లుగా స్వయంగా మహిళలతో చేయిస్తున్నారు. ఇక సినిమాహాళ్లు, షాపింగ్‌మాల్స్, స్కూల్స్, పెట్రోలు బంకులు తదితర ప్రాంతాల్లో అగ్నిప్రమాదాల సమయంలో అందుబాటులో ఉన్న కార్బన్‌డైఆక్సైడ్ ఎక్సిటింగ్విషర్స్ వాడే విధానం కూడా తెలిపారు. ఆ సిలిండర్‌పై రాసిన సూచనలు పాటించి ఆపరేట్ చేసి మంటలను ఆర్పవచ్చునని వివరించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ఫైర్ ఆఫీసర్ టి శ్రీనివాసరెడ్డి, డ్రైవర్ ఆపరేటర్ బి నాగేశ్వరరావు, వసంతరావు, ఏ.వెంకటేశ్వర్లు, జి.చిన్నబ్బాయి, కెఎల్ఎన్ రాజు, కెఎస్ఆర్ కృష్ణా పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

చిలకలూరిపేట

మున్సిపల్ ఛైర్‌పర్సన్	9849907279
మున్సిపల్ కమిషనర్	9849907278
మున్సిపల్ డీఈ	9849906585
ప్రభుత్వ ఆసుపత్రి	08647-254433
మార్కెట్‌యార్డు ఛైర్మన్	9240412306
తహసీల్దార్	9849904025
అర్బన్ సీఐ	9440796227
రూరల్ సీఐ	9440796268

సినిమా గైడ్

కృష్ణమహల్	శమంతకమణి
విజయభాస్కర్	గౌతమ్‌నంద
కేఆర్ మినీ	వైశాఖం
భాస్కర్	నిన్నుకోరి
మంగాడీలక్స్	వైరస్
శ్రీనివాసా	ఘాజీ
విజయలక్ష్మి	రెడ్‌లైట్
విశ్వనాథ్	ఇదేం దెయ్యం
రామకృష్ణ	దువ్వాడజగన్నాథం
కళామందిర్	నక్షత్రం
వెంకటేశ్వర	దండుపాళ్యం-2
సిటి సెంటర్‌స్క్రీన్-1	ఫిదా
సిటి సెంటర్‌స్క్రీన్-2	దర్శకుడు
యడ్లపాడులో..	
జయలక్ష్మి మూవీల్యాండ్	గౌతమ్‌నంద

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

చిలకలూరిపేట అర్బన్ : మానవుని కోర్కెలన్ని అమ్మవారి అష్టాదశ రూపాల్లోనే ఉంటాయని, శ్రావణ మాసంలో పౌర్ణమికి ముందు వచ్చే రెండో శుక్రవారాన్ని శ్రీమహాలక్ష్మి ఏకరూపంలో వరలక్ష్మిగా విలసిల్లుతూ భక్తుల కోర్కెలు తీరుస్తుందని, అందుకే వరలక్ష్మీ వ్రతానికి ఈ మాసంలో అంత ప్రాధాన్యం ఉందని వేదపండితులు గబ్బిటి శ్రీనివాసమూర్తి పేర్కొన్నారు. స్థానిక దాసరి కాలనీలో వేంచేసియున్న కనకదుర్గమ్మ ఆలయంలో నన్నపనేని కల్యాణ మండపంలోని శృంగేరి శారదాంబ ఆలయంలోని అమ్మవారిని వరలక్ష్మీదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయాల వద్ద మహిళా భక్తులు సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. పట్టణంలోని ప్రధాన ఆలయాలన్ని తెల్లవారుజాము నుంచే భక్తులతో కిక్కిరిశాయి. బొందిలి పాలెంలోని పోలేరమ్మ ఆలయంలో, పెద్ద, చిన్న శివాలయాలలో ఉన్న రాజ రాజేశ్వరి, వాసవి అమ్మవార్లకు విశేష పూజలు, అభిషేకాలు జరిపారు. ముదిరాజ్ కల్యాణమండపం సమీపంలోని వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో రాత్రి 108 మంది మహిళాభక్తులు సామూహిక వరలక్ష్మివ్రతాన్ని నిర్వహించారు. అలాగే ఎన్టీఆర్ కాలనీలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పోలిరెడ్డిపాలెం వినాయకుని గుడి కమిటీ, జొన్నలగడ్డకు చెందిన భజన బృందం 24 గంటలపాటు హరి నామసప్తాహం జరిపారు. కాగా భక్తుల రద్దీకనుగుణంగా ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ప్రత్యేక అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారు

నాదెండ్ల మండలంలో..

మండలంలోని గ్రామాల్లోని పలు దేవాలయాల్లో భక్తిశ్రద్ధలతో అర్చనలు, అభిషేకాలు, కుంకుమపూజలు నిర్వహించారు. సాతులూరు, తూబాడు, గణపవరం, నాదెండ్ల, అమీన్ సాహెబ్‌పాలెం, చందవరం, సంకురాత్రిపాడు, గొరజవోలు, చిరుమామిళ్ల ఆలయాల్లో భక్తులు సామూహిక వ్రతాలు నిర్వహించారు.



నాదెండ్లలో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

రాష్ట్రాభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐల సహకారం



జానీమూన్‌తో కలసి డిజిటల్ క్లాస్‌రూంను ప్రారంభిస్తున్న మంత్రి పుల్లారావు

యడ్లపాడు : గ్రామంలోని ప్రజలు, ప్రజా ప్రతినిధులు పార్టీలకు అతీతంగా పరస్పరం సహకరించుకుంటేనే అభి వృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. యడ్లపాడు మండలం లింగారావుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ ఆర్ఐల సహకారంతో ఏర్పాటుచేసిన డిజిటల్ తరగతులను మంత్రి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగసభలో మంత్రి మాట్లాడుతూ గ్రామస్థాయిలో బాల, బాలికలను సాంకేతకతతో కూడిన విద్యను అందించడం ద్వారా వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దాలన్నదే ప్రభుత్వ ధ్యేయమన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఎన్‌ఆర్‌ఐల సహకారంతో జిటల్ క్లాస్‌రూంలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. టీడీపీ ప్రభుత్వం విద్యాభివృద్ధికి, గ్రామసీమ ల అభివృద్ధికి విశేషంగా కృషిచేస్తున్న విషయాన్ని అందరూ గమనించాలన్నారు. గ్రామానికి చెందిన ఎన్‌ఆర్ఐ ఆలోకం శ్రీరామ్ 12 పాఠశాలల్లో డిజటల్ తరగతుల ఏర్పాటుకు సహకరించడం ఎంతైనా అభినందనీయమన్నారు. కొండవీడుకోటను ప్రపంచ పర్యాటక కేంద్రంగా రూపొందించబోతున్నామని, రాష్ట్రంలోనే యడ్లపాడు మండలానికి ప్రత్యేక గుర్తింపు లభించనుందన్నారు. రాష్ట్రప్రభుత్వ ఎన్‌ఆర్ఐ ప్రతినిధి కోమటి జయరాం మాట్లాడుతూ విదేశాల్లో నివసిస్తున్న తెలుగువారందరితో ఓ సంఘాన్ని ఏర్పాటు చేసి, వారి సహకారంతో గ్రామాల అభివృద్ధికి పూనుకోవడం జరిగిందన్నారు. గ్రామాలలో డిజిటల్ తరగతులు ప్రారంభానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందని, అందుకు ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందన్నారు. రాష్ట్రాభివృద్దిలో ఎన్‌ఆర్‌ఐల సహకారం తప్పక ఉంటుందన్నారు. పంచాయతీరాజ్ కమీషనర్ బి.రామాంజనేయులు మాట్లాడుతూ జన్మభూమి, ఎన్‌ఆర్ఐ నినాదంతో గ్రామాల అభివృద్ధికి ఎన్‌ఆర్‌ఐలు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతమై ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించ రు. అనంతరం జిల్లాలోని పలు గ్రామాల్లో డిజిటల్ తరగతుల ఏర్పాటుకు సహకరించిన 13 మంది ఎన్‌ఆర్ఐ కుటుంబాల బంధువులను సత్కరించారు. కార్యక్రమంలో కరణం బలరాం, ఏఎస్ రామకృష్ణ, జడ్పీ ఛైర్మన్ జానీమూన్, ఎంపీపీ కరుణాకర్, ఆర్జేడీ శ్రీనివాసులరెడ్డి, ఆర్డీవో గంధం రవీందర్, టీడీపీ నాయకులు కందిమళ్ళ రఘురామారావు, నంబూరి కృష్ణారావు, వీరనారాయణ, శ్రీహరిరావు, సాంబశివరావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ముద్దన నాగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

రూ.50వేల విలువైన వంటసామగ్రి అందజేత

లింగారావుపాలెం(యడ్లపాడు) : మండలంలోని లింగారావుపాలెం అంగన్‌వాడీ కేంద్రాలకు రూ.50 విలువైన నిత్యావసరాలు, వంటసామగ్రిని గ్రామపంచాయితీ అందజేసింది. శుక్రవారం గ్రామంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో మంత్రి ప్రత్తిపాటి పల్లారావు చేతులమీదుగా ఆయా అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు అందజేశారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్ఐ ప్రత్యేక ప్రతినిధి కోమటి జయరామ్, ఎంఎల్‌సీ రామకృష్ణ, సర్పంచ్ ఆలోకం మల్లేశ్వరి, ఎంపీటీ నంబూరి రాజేశ్వరి, టీడీపీ మండల అధ్యక్షులు ముద్దన నాగేశ్వరరావు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు

పట్టణంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్, కౌన్సిలర్ల పర్యటన



పైపులైను లీకు మరమ్మతులను పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్

చిలకలూరిపేట టౌన్ : పట్టణంలో తాగునీటి సరఫరాలో ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ గంజి చెంచుకుమారి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఛైర్‌పర్సన్ శుక్రవారం కౌన్సిలర్‌లతో కలసి పట్టణంలో పర్యటించారు. మంచినీటి చెరువు రహదారిలో ప్రధాన తాగునీటి పైపులైనుకు ఏర్పడిన లీకు మరమ్మతుల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పైపులైన్ల లీకుల మరమ్మతులు చేసిన ప్రాంతంలోనే తిరిగి ఏర్పడుతున్నాయని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. లీకుల సమయంలో అధికారులు పర్యవేక్షణ చేసి పనులు నాణ్యత ప్రకారం జరిగేలా చూడాలన్నా రు. డయల్ యువర్ ఛైర్‌పర్సన్ కార్యక్రమంలో కుళాయిల నుంచి తాగునీరు కలుషితమై వస్తోందని, కొన్ని ప్రాంతాలలో నీరు సక్రమంగా సరఫరా జరగడం లేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి లోపాల్ని గుర్తించి వెంటనే పనులు చేపట్టాలని సూచించారు.

అధ్వానంగా పంప్‌హౌస్ ప్రాంగణం

పర్యటనలో భాగంగా పండరీపురంలోని పంప్‌హౌస్ ఆవరణలోని ఉన్న ఓవర్‌హెడ్ ట్యాంకుల ప్రాంగణాన్ని ఛైర్‌పర్సన్ పరిశీలించారు. అయితే ప్రాంగణంలో పరిసరాలు అధ్వానంగా ఉండటాన్ని గుర్తించారు. కమిషనర్ క్వార్టర్ వద్ద పైపులైను లీకు మరమ్మతుల కోసం తీసిన గుంతను అలానే వదిలివేయడంతో పురుగులు వస్తున్నాయని సమీప గృహాల ప్రజలు చెర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేశారు. దీనితో ఛైర్‌పర్సన్, కౌన్సిలర్‌లు ఈ విషయంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు మూడు రోజులలో ప్రత్యేక చర్యలు చేపట్టి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.

రాజీవ్ ఆదర్శ గృహకల్ప పనుల పరిశీలన

అనంతరం రూ.1.74 కోట్ల వ్యయంతో తుది దశకు వచ్చిన రాజీవ్ ఆదర్శగృహకల్ప పనులను ఛైర్‌పర్సన్, కౌన్సిలర్‌లు పరిశీలించారు. రూ.192 మంది లబ్ధిదారులకు కేటాయించిన గృహాలు గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయని ఛైర్‌పర్సన్ పేర్కొన్నారు. మంత్రి పుల్లారావు ప్రత్యేక చొరవ తీసుకొని రూ.1.74 కోట్ల నిధులను విడుదల చేయించారన్నారు. త్వరగా పనులు పూర్తి చేయించాలని గృహనిర్మాణశాఖ అధికారులను కోరారు. శ్రావణమాసంలోనే ఈ గృహాల ప్రారంభోత్సవాలు జరిగేలా చూడాలన్నారు. ఈ సందర్భంగా రాజీవ్ ఆదర్శగృహకల్ప లబ్ధిదారులసంఘం నాయకులు ఛైర్‌పర్సన్, కౌన్సిలర్‌లను సత్కరించారు. ఆయా కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ ఛైర్మన్, కౌన్సిలర్‌లు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఐక్యతతో మెరుగైన అభివృద్ధి

మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట : గ్రామాల్లోని ప్రజలు వర్గ బేధాలు లేకుండా ఐక్యంగా ఉంటే మెరుగైన అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. చిలకలూరిపేట మండలంలోని కావూరులో శ్రీశ్రీనివాస కల్యాణమండపం అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం పూర్తిచేసుకున్న కల్యాణ మండపాన్ని మంత్రి ప్రత్తిపాటి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాయం కోసం ఎదురుచూడకుండా గ్రామస్థులు అందించిన విరాళాలతో మండపాన్ని నిర్మించుకోవడం అభినందనీయమన్నారు. అందరూ కలసి కట్టుగా ఉంటే అభివృద్ధి సాధ్యమవుతుందనడానికి ఇదే నిదర్శనమన్నారు. పభుత్వపరంగా మండపం అభివృద్ధికి ఆర్థికసాయం అందించేందుకు కృషి చేస్తానన్నారు. అవసరమైతే సీఎంతో మాట్లాడి ప్రత్యేక నిధులు తెప్పిస్తానని హామీ ఇచ్చారు. కల్యాణమందిరసంఘం అధ్యక్ష కార్యదర్శులు యర్రమాసు శ్రీహరిరావు, నాగేశ్వరరావులు మాట్లాడుతూ 80 సెంట్ల విస్తీర్ణంలో నిర్మిసున్న కల్యాణ మండపానికి మొదటి ఫ్లోర్ పూర్తిచేసుకోవడం జరిగిందని ఇప్పటివరకు గ్రామస్థుల నుంచి రూ.80 లక్షల విరాళాలు సేకరించి ఖర్చు చేశామన్నారు. రెండో ఫ్లోర్ తదితర పనులకు మరో రూ.70లక్షల వరకు ఖర్చవుతుందన్నారు. ప్రభుత్వం నుంచి నిధులు అందించేందుకు కృషి చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ కరిముల్లా, మండల అధ్యక్షుడు జవ్వాజి మదన్, పట్టణ టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజేష్‌నాయుడు, తహసీల్దార్ పీసీహెచ్ వెంకయ్య, కోడె హనుమంతరావు, కల్యాణమండపం అభివృద్ధి సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

నేటి కార్యక్రమాలు..

చిలకలూరిపేట పట్టణంలోని సీఆర్ క్లబ్‌లో ప్రతినెలా జరుగుతున్న సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం రాత్రి 7:30 గంటలకు సీఆర్ క్లబ్ ఆవరణలోని ఓపెన్ ఆడిటోరియంలో భక్త చింతామణి ఉచిత నాటకం ప్రదర్శించబడుతుంది.

ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్ర పరిశీలన

నాదెండ్ల : మండలంలోని నాదెండ్ల గ్రామంలో పంచాయతీవారు నిర్వహిస్తున్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని ఐటీసీ అధికారులు శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమావేశమై కేంద్ర నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. వ్యర్థాలను వేరువేరుగా సేకరిస్తున్న విధానంపై పోగ్రామ్ అధికారి పురుషోత్తమ వారికి వివరించారు. ఈ బృందంలో ఐటీసీకి చెందిన డిఎంఎల్ జి.కృష్ణకుమార్, అశ్వద్థామ, పీఎం గౌరినాయుడు, బసవయ్య, నాగేశ్వరరావు, సాంబయ్య, వెంకటేశ్వర్లు, అంకమ్మరావు, కృష్ణ, చౌదరిలు పాల్గొన్నారు.

దాసరి సంక్షేమానికి ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలి

సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పారావు

చిలకలూరిపేట అర్బన్ : ప్రభుత్వం దాసరి సంక్షేమానికి ప్రత్యేక ఫెడరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు తుపాకుల అప్పారావు కోరారు. శుక్రవారం పట్టణంలోని దాసరి కాలనీలో ఏర్పాటు చేసిన దాసరి సంక్షేమ సంఘం సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రభుత్వం దాసరి కులానికి చెందినవార్లను జీవో నెంబర్ 17 ప్రకారం సంచారజాతులుగా గుర్తించి రుణాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. శనివారం విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహిస్తున్న దాసరి సంక్షేమ యువజనసంఘం సమావేశానికి నియోజకవర్గంలోని దాసరి వారందరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు బాలరాజు, తోట నాగరాజు, చెన్నూరి మధు, హరికృష్ణ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

రాయితీపై సూడి పశువులు



ఎండుగుంపాలెం(నాదెండ్ల) : మండలంలోని ఎండుగుపాలెంలో గల 20మంది లబ్ధిదారులకు సూడి పశువులను శుక్రవారం పంపిణీ చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ కింద మంజూరైన ఒక్కొక్క పశువు విలువ రూ.60 వేలు కాగా ప్రభుత్వం రూ.45 వేల రాయితీని అందించింది. పశువుల పంపిణీ కార్యక్రమంలో సంగం డెయిరీ డైరెక్టర్ కృష్ణారావు, ఎంపీటీసీ కుముద్వతి, గ్రామస్థులు పాల్గొన్నారు.

పసుమర్రులో గ్రామసభ



చిలకలూరిపేట : మండలంలోని పసుమర్రు పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం గ్రామసభ జరిగింది. ఎంపీపీ యలగాల సాంబయ్య పాల్గొని గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, గృహనిర్మాణ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ప్రజల నుంచి వచ్చిన సమస్యలను త్వరగా పరిష్కరించేలా చూడాలని అధికారులను కోరారు. కార్యక్రమంలో సర్పంచి కోట కిషోర్‌బాబు, పంచాయతీ కార్యదర్శి కె.శ్రీనివాసరెడ్డి, హౌసింగ్ డీఈ రామయ్య, ఉపాధిహామీ ఏపీవో విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలు



చిలకలూరిపేట అర్బన్ : పట్టణంలోని మద్దినగర్, రహమత్‌నగర్, విశ్వబ్రాహ్మణ కాలనీకి చెందిన అంగన్‌వాడీలు శుక్రవారం తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలుపుతూ ర్యాలీ నిర్వహించారు. చిన్నారులు ఫ్లకార్డులు ప్రదర్శిస్తూ కొనసాగిన ఈ ర్యాలీలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ విజయకుమారి ముర్రుపాలు వలన బిడ్డకు కలిగే ప్రయోజనాలను గర్భిణులకు, బాలింతలకు వివరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ షేక్ బాజిబేగం, అంగన్‌వాడీ టీచర్లు కోటేశ్వరమ్మ, హుస్సేన్‌బీ, బేగం, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
16
పెదకూరపాడు
గుంటూరు। శనివారం 5 ఆగస్టు 2017
పెదకూరపాడు । అచ్చంపేట। క్రోసూరు

పీఎంఏజే గృహాలకు 2 లక్షలు మంజూరు

పెదకూరపాడు : ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాలకు 2 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని గృహ నిర్మాణశాఖ ఏఈ ఇందూరి ఓబుల్‌రెడ్డి అన్నారు. మండలంలోని తమ్మవరం, కాశిపాడు, అబ్బరాజుపాలెంలో శుక్రవారం గృహ నిర్మాణశాఖ గ్రామసభను నిర్వహించారు. కార్యక్రమంలో తమ్మవరం సర్పంచి షేక్ ఫాతిమూన్‌బి, అబ్బరాజుపాలెం సర్పంచి కలపల రాము, కాశిపాడు సర్పంచి తాళ్ళూరి మరియదాసు, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గృహాలు లేనివారి వివరాలను గ్రామసభలో చదివి వినిపించారు. అర్హులైనవారు నిర్మాణ పనులను ప్రారంభించుకోవచ్చని తెలిపారు.

తెలుగుదేశం ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్



పెరికపాడులో సిమెంట్ రోడ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు : తెలుగుదేశం ప్రభుత్వంలోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని పెరికపాడు తండాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గడిచిన మూడేళ్లలో పెదకూరపాడు నియోజకవర్గంలో వందలకోట్ల రూపాయల అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించామన్నారు. పలు రోడ్ల నిర్మాణాలతో పాటు శ్మశాన వాటికల అభివృద్ధి, పక్కా గృహాల నిర్మాణం, పాఠశాల భవనాల నిర్మాణం, ఎత్తిపోతల పథకాల అభివృద్ధి, ప్రతి గ్రామంలోను అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా మార్చటం మొదలైన ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో 30 లక్షల రూపాయలతో నిర్మాణం కానున్న 4 సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. తండాలో నిర్మించనున్న పోలేరమ్మ అమ్మవారి దేవాలయ నిర్మాణానికి భూమిపూజ జరిపారు. గ్రామంలో పర్యటించి సమస్యల గురించి విచారించారు. రానున్న రెండేళ్లలో గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని అంతర్గత రహదారులను సిమెంట్ రోడ్లుగా నిర్మాణం చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఆయనతో పాటు మార్కెట్‌యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, క్రోసూరు ఎంపీపీ వల్లాల సుభాషిణి, జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు నలజాల సదాశివరావు, మండల తెలుగుదేశం అధ్యక్షుడు కూరపాటి సైదా, టీడీపీ నాయకులు బయ్యవరపు సుబ్బారావు, నలజాల కోటేశ్వరరావు, మన్నెం శ్రీనివాసరావు, తోకా వెంకటరావు పాల్గొన్నారు.

పేదల పాలిట వరం అన్న అమృతహస్తం

శాసనసభ్యుడు కొమ్మాలపాటి



పెరికపాడులో సీమంతం చేస్తున్న ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

క్రోసూరు : గర్భిణులు, బాలింతలు, చిన్నారుల సంక్షేమం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన అన్న అమృతహస్తం కార్యక్రమం వారి పాలిట వరమని ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. శుక్రవారం పెరికపాడులో అన్న అమృతహస్తం కార్యక్రమం కింద దొడ్లేరు సెక్టార్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలకు ఆయన వంటపాత్రలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీమంతం కార్యక్రమం నిర్వహించారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా 9 మంది గర్భిణులకు నూతన వస్త్రాలు, పసుపు కుంకుమలిచ్చి వారిని ఆశీర్వదించారు. ప్రతి గ్రామంలోను అంగన్‌వాడీ కేంద్రాల్లో వంటపాత్రలు పంపిణీ చేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ అధికారులు శ్రీవల్లి, శివపార్వతిలతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

అందుకూరులో వైద్యశిబిరం

క్రోసూరు : మండలంలోని అందుకూరులో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. కాటూరి వైద్య కళాశాల డాక్టర్లు శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాదిమంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అవసరమైన వారికి శస్త్రచికిత్సల కోసం సిఫారస్ చేశారు. అందుకూరు, బాలెమర్రు గ్రామాలకు చెందిన సుమారు 500 మందికి వైద్యశిబిరంలో పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సీతారాం, అవినాష్, బిందు భార్గవి, మౌనిక, ప్రవల్లిక, రేవతి, అభిలాష్‌లతో పాటు గ్రామసర్పంచి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షుడు దిగుమర్తి నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.



అందుకూరులో జరిగిన ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న డాక్టర్లు, గ్రామ పెద్దలు

భక్తిశ్రద్ధలతో శ్రావణ శుక్రవారం



శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని వేణుగోపాలస్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న మహిళలు, పక్కనే ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

పెదకూరపాడు : మండలంలోని పలు దేవాలయాల్లో శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని ప్రత్యేక పూజలను నిర్వహించా రు. శ్రావణమాసంలో వచ్చే రెండో శుక్రవారాన్ని వరలక్ష్మీ వ్రతంగా భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు.

క్రోసూరు : మండలంలో వరలక్ష్మీ వ్రతం పూజలు ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవస్థానంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి లలితా సహస్రనామాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక సేవా కార్యక్రమాలు జరిగాయి.



క్రోసూరులోని వాసవీ అమ్మవారు

నేడు గారపాడులో తల్లిపాల వారోత్సవాలు

పెదకూరపాడు : మండలంలోని గారపాడులో ఈ నెల 5వ తేదీ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు అంగన్‌వాడీ కార్యకర్త కుంభా నాగేంద్రం శుక్రవారం తెలిపారు.

6న మెగా వైద్యశిబిరం

సత్తెనపల్లి : లయన్స్‌క్లబ్ పట్టణశాఖ ఆధ్వర్యంలో, మానవతా ఫౌండేషన్ సహకారంతో ఈ నెల 6వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటలకు శాలివాహననగర్ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు మోదుగుల వెంకటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. డాక్టర్ కూనాటి విజయలక్ష్మీ, మున్సిపల్ చైర్మన్ యెల్లినేడి రామస్వామి ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

మాదిపాడులో వంటపాత్రల పంపిణీ

అచ్చంపేట : మండలంలోని మాదిపాడులో శుక్రవారం గ్రామ సర్పంచి పాతూరి రత్నం అంగన్‌వాడీ కేంద్రాల కార్యకర్తలకు వంట పాత్రలను పంపిణీ చేశా రు. ఈ పంచాయతీ పరిధిలో ఉన్న 5 అంగన్‌వాడీ కేంద్రాలకు వంట పాత్రలను అందజేశారు. పంపిణీ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎస్‌కె రంజాన్, పాతూరి మోహన్‌రావు, సీతారామయ్య, కొలగాని హనుమంతరావు, ఎస్‌కే జాన్‌సైదా, ఎస్‌కే అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.



మాదిపాడులో అంగన్‌వాడీ కార్యకర్తలకు వంట పాత్రలను పంపిణీ చేస్తున్న గ్రామసర్పంచి పాతూరి రత్నం

ముఖ్యమైన ఫోన్ నంబర్లు

పెదకూరపాడు మండలం	
తహసీల్దార్	9949098618
ఎస్ఐ	9440796269
ఎంపీడీవో	7032983509
ఎంఈవో	9110331798
వ్యవసాయాధికారి	8886614096
వైద్యాధికారి	8121943623
క్రోసూరు మండలం	
ఎంపీడీవో	7032983498
ఎంఈవో	9502423782
ఎస్ఐ	9440796235
ఏడీఏ	8886614114
ఏఈ (ఎలక్ట్రికల్)	9440812336
అచ్చంపేట మండలం	
తహసీల్దార్	9949098611
ఎస్ఐ	9440796234
ఎంపీడీవో	7032983482
ఎంఈవో	9949510703

చైతన్య, విద్యావిహార్ హైస్కూల్లో ఎంఆర్ వ్యాక్సిన్



విద్యావిహార్ హైస్కూలో విద్యార్థులకు వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

పెదకూరపాడు : ఎంఆర్ వ్యాక్సిన్‌తో తట్టు, రూబెల్లా వంటి ప్రాణాంతక వ్యాధుల నుంచి చిన్నారులను కాపాడుకోవచ్చని 75 తాళ్ళూరు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ మేడికొండ అంబేద్కర్ తెలిపారు. పెదకూరపాడులోని బీఆర్‌సీఆర్‌కే శ్రీచైతన్య హైస్కూల్, విజయ విద్యావిహార్ హైస్కూల్, సెయింటాన్స్ హైస్కూళ్లను శుక్రవారం ఆరోగ్య సిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేశారు. మూడు హైస్కూళ్లలో 1952 మందికి ఎంఆర్ వ్యాక్సిన్‌ను వేసినట్లు ఆరోగ్య సిబ్బంది తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్యకేంద్రం పర్యవేక్షకులు సారెకుక్క విజయకుమార్, సయ్యద్ బేగం, బేబిలత, హైస్కూల్ డైరెక్టర్ గుప్తా రాము, విజయ విద్యావిహార్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నోముల కోటేశ్వరరావు, ఆరోగ్య సిబ్బంది లూర్ధురాణి, కోటమ్మ, శివపార్వతి, రాణి, అన్నపూర్ణ, గ్రేసమ్మ, రమాదేవి, కళ్యాణి, సుజాత, కోటేశ్వరిలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

అమరావతి : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని 12 రోజులుగా ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పి ప్రసాద్ మాదిగ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే దీక్ష జరుగుతోంది. శుక్రవారం దీక్షలో పాల్గొన్న నియోజక వర్గ యువజన నాయకులు బంకా విజయ్ మాదిగ మాట్లాడుతూ అధికార పార్టీతో పాటు ప్రతిపక్ష నాయకుడు జగన్ కూడా ఎస్సీ వర్గీకరణపై ఎలాంటి ప్రకటన చేయకపోవడం దురదృష్టకర మన్నారు. కార్యక్రమంలో సంఘనాయకులు ఎడ్లూరి రవి, ఏ భాస్కర్, బి ఆదాం, బాబురావు,రమేష్, శ్రీనివాసరావు తది తరులు పాల్గొన్నారు.

సంపద సృష్టి కేంద్రాన్ని సందర్శించిన ఫీల్డ్ ఇన్‌స్ట్రక్టర్లు



అచ్చంపేట పంచాయతీ కార్యాలయంలో తూర్పుగోదావరి జిల్లా ఫీల్డ్ ఇన్‌స్ట్రక్టర్లతో అచ్చంపేట సర్పంచి సందెపోగు వెంకయ్య తదితరులు

అచ్చంపేట : మండల కేంద్రమైన అచ్చంపేటలోని సంపద సృష్టి కేంద్రాన్ని శుక్రవారం అనేకమంది ఫీల్డ్ ఇన్‌స్ట్రక్టర్లు, టెక్నికల్ సిబ్బంది, కోఆర్డినేటర్లు పరిశీలించారు. తూర్పుగోదావరి జిల్లా దామర్లకోట మండలం జీ మేడపాడు గ్రామానికి చెందిన ఫీల్డ్ ఇన్‌స్ట్రక్టర్లు ఏడుగురు, గుంటూరు జిల్లా చెరుకుపల్లి మండలం నుంచి ఎనిమిది మంది, ఈపుర్ బాపట్ల నుంచి ఏడుగురు, అచ్చంపేట నుంచి 8 మంది టీం సభ్యులందరూ సంపదసృష్టి కేంద్రాన్ని పరిశీలించారు. అనంత రం సమీక్ష నిర్వహించారు. కృష్ణా, తూర్పు గోదావరి, గుంటూరు జిల్లాల్లోని పలు కేంద్రాలను పరిశీలించిన టీం సభ్యులు అచ్చంపేటలోని సంపద సృష్టి కేంద్రం బాగుందన్నారు. షెడ్డు నిర్వహణ, వర్మీ కంపోస్టు సంతృప్తికరంగా ఉన్నాయని తెలిపారు. మరింత అభివృద్ధి చెందాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలను తూర్పు గోదావరి నుంచి వచ్చిన టీం సభ్యులు మిగిలిన టీం సభ్యులకు వివరించారు. అనంతరం అచ్చంపేట పంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో సర్పంచి సందెపోగు వెంకయ్య, ఈవో ఏవీ సుబ్బారావు, జిల్లా రిసోర్స్ పర్సన్ అమరేశ్వరరావు, విశ్వరూపాచారి, బ్రహ్మానందరెడ్డి, స్వీపర్లు, క్లీన్ అంబాసిడర్లు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్‌కి స్వర్ణోత్సవం

డీసీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు



నాగార్జునసాగర్ (పాతచిత్రం)



పెదకూరపాడు : నాగార్జునసాగర్ నిర్మించి 50 సంవత్సరాలు పూర్తిచేసుకొని స్వర్ణోత్సవంలోకి అడుగిడిందని డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆగస్టు 4వ తేదీ 1967లో నాటి ప్రధాని ఇందిరాగాంధీ నాగార్జునసాగర్‌ను ప్రారంభించారని ఆయన తెలిపారు. 16 బ్రాంచి కాల్వలతోటి అనేక మేజర్ కాల్వలతో 5,800 కిలోమీటర్ల పొడవైన పంపిణీ కాల్వలతో రెండు జిల్లాల్లో విస్తరించి 11 వేల లక్షల ఎకరాల ఆయకట్టు, రెండు జిల్లాలను సస్యశ్యామలం చేసిందన్నారు. ఆధునిక నాగరికతవైపు నడిపించిన నాగార్జునసాగర్ కుడికాల్వ వల్ల శుభాకాంక్షలు తెలిపారు.

గత సంవత్సరం వర్షాలు సరిగా లేకపోయినా ఉన్ననీటిని సక్రమంగా వినియోగించుకొని రైతులు పంటలు పండించుకుంటున్నారని ఆయన అన్నారు.

మతి భ్రమించి మాట్లాడుతున్న వైఎస్ జగన్

ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

పెదకూరపాడు : వైసీపీ నేత జగన్మోహన్ రెడ్డి మతి భ్రమించి పిచ్చిపట్టిన వ్యక్తిలా వ్యవహరిస్తున్నారని పెదకూరపాడు శాసనసభ్యుడు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. పెదకూరపాడులో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును నడిరోడ్డుపై కాల్చి చంపిన తప్పు లేదనటం, అతని దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. 40 సంవత్సరాల రాజకీయ నేతగా 7 సార్లు ఓటమి ఎరుగని శాసనసభ్యుడిగా, 10 సంవత్సరాల ప్రతిపక్ష నేతగా, ఎక్కువకాలం ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి చంద్రబాబు మాత్రమేనన్నారు. మీ మెప్పుకోసం పార్టీలోని నేతలు పిచ్చిమాటలు మాట్లాడుతున్నారని, ప్రజలే వారికి తగిన సమయంలో బుద్ధి చెప్తారని అన్నారు. ఫ్యాక్షనిస్టు కుటుంబం నుంచి వచ్చి తండ్రిని అడ్డుపెట్టుకొని అవినీతి పాలనలో లక్ష కోట్ల రూపాయలను కూడబెట్టిన విషయం ప్రజలకు తెలుసన్నారు. బీజేపీ అంటేనే ఒంటికాలుమీద లేచే జగన్ ఆ పార్టీ నేతల వద్దకు కాళ్ళ బేరానికి వెళ్లారన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు అర్తిమళ్ళ రమేష్, ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, మండల ప్రధాన కార్యదర్శి కూరపాటి వాసు, మండల నేతలు మంచాల రమేష్, షేక్ మిల్లట్రీ మౌలాలి, ఎంపిటిసి షేక్ ముంతాజ్, షేక్ దిలీప్, షేక్ రఫి, నవీన్, షేక్ పప్పు, షేక్ మస్తాన్‌షరీఫ్, షేక్ లాలూ, షేక్ మాబూ, పాటిబండ్ల శివయ్య, షేక్ ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

'వ్యవసాయానికి ప్రత్యామ్నాయం పశుపెంపకం'

మాచవరం : రైతులు వ్యవసాయంతోపాటు పశుపెంపకాన్ని కూడా చేపడితే మంచి ఫలితాలు సాధించుకోవచ్చని జిల్లా పశు సంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ నారాయణ సూచించారు. శుక్రవారం మండలంలోని పిన్నెల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులు పశుసంపదను పెంపొందించుకొని వారి కుటుంబాలను అభివృద్ధిలోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పశువుల కోసం పలు పథకాలు ప్రవేశపెట్టాయన్నారు. వాటి గురించి రైతులు తెలుసుకొని, సద్వినియోగించుకోవాలన్నారు. వైద్యశిబిరంలో 50పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో దాచేపల్లి ఏడీ నరసింహులు, మాచవరం, వేమవరం వైద్యాధికారులు, రైతులు పాల్గొన్నారు.

ముత్యాలమ్మ ఆలయ గోపుర ప్రతిష్ఠ

పెదకూరపాడు : మండలంలోని 75 తాళ్ళూరు బుడిగజంగాల శాంతి కాలనీలో శుక్రవారం నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయ గోపుర ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. శాంతి కాలనీకి చెందిన బుడిగజంగాల కాలనీవారు అత్యధిక సంఖ్యలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. పూజా కార్యక్రమాలను గ్రామస్థుల సహకారంతో గంధం ఆంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు.



75 తాళ్ళూరులో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ దేవాలయం

సమస్యలపై ఎమ్మెల్యేకి విన్నపాలు



లింగంగుంట్లలో కొమ్మాలపాటికి సమస్యలు వివరిస్తున్న టీడీపీ నేతలు

పెదకూరపాడు : మండలంలోని లింగంగుంట్లలో తెలుగుదేశం పార్టీ నేతలు శుక్రవారం ఎమ్మెల్యే కొమ్మాలపాటిని కలిసి గ్రామ సమస్యలను విన్నవించారు. గ్రామంలో నిర్మించాల్సిన రోడ్లు కొన్ని మిగిలి ఉన్నాయని, వాటికి నిధులు మంజూరు చేయించాలని కోరారు. ఆయన వెంట మండల నేతలు, అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, మాజీ ఎంపీపీ గల్లా బాబూరావు, తెలుగు మహిళా మండల అధ్యక్షురాలు గంగినేని లీలావతి ఉన్నారు.

కాశిపాడులో..

కాశిపాడులో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని గ్రామానికి చెందిన పలువురు టీడీపీ నేతలు ఎమ్మెల్యే కొమ్మాలపాటిని కోరారు. మండలంలోని కాశిపాడుకి శుక్రవారం వచ్చిన ఎమ్మె ల్యేతో గ్రామంలో కొన్ని బజార్లు ఇబ్బందికరంగా ఉన్నాయని ఆ బజార్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలన్నారు. పలు రోడ్లను కూడా ఎమ్మెల్యే పరిశీలించారు. ఆయన వెంట టీడీపీ మండల అధ్యక్షుడు బెల్లంకొండ రామగోపాలరావు, ఎంపీపీ పాటిబండ్ల శివమ్మ, మాజీ ఎంపీపీ తదితరులు ఉన్నారు.



కాశిపాడులో ఎమ్మెల్యేకి సమస్యలను వివరిస్తున్న గ్రామస్థులు

జగన్ వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మల దహనం

క్రోసూరు : ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండల కేంద్రం క్రోసూరులోనూ, దొడ్లేరులోనూ, తెలుగుదేశంపార్టీ ఆధ్వర్యంలో జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది టీడీపీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు. ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించి జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఫ్యాక్షన్ నాయకుడు జగన్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు.

దొడ్లేరులో జరిగిన కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్ వ్యాఖ్యలు వీధి రౌడీల మనస్తత్వాన్ని తెలియజేస్తున్నాయని విమర్శించారు. క్రోసూరులో జరిగిన కార్యక్రమంలో మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ కాండ్రు కాశయ్య, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి నలజాల సదాశివరావు మాట్లాడుతూ అతి త్వరలో జైలుకు వెళ్లబోయే జగన్మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రిపై విమర్శలు చేసే అర్హత లేదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నలజాల కోటేశ్వరరావు, షేక్‌ముస్తఫా, బండారు మైసూరుబాబు, కొమ్మినేని సతీష్, మన్నెం శ్రీనివాసరావు, షేక్ సలాం, పాల్గొన్నారు.



దొడ్లేరులో జగన్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న టిడిపి కార్యకర్తలు

అచ్చంపేట మండలంలో..

అచ్చంపేట : స్థానిక ఆంజనేయస్వామి విగ్రహం సెంటర్‌లో వైఎస్ జగన్మోహన్‌రెడ్డి దిష్టిబొమ్మను శుక్రవారం సాయంత్రం తెలుగుదేశంపార్టీ నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై వైఎస్ జగన్ అనుచిత వ్యాఖ్యలు తగవన్నారు. ఈ సందర్భంగా అచ్చంపేట పీఏసీఎస్ అధ్యక్షుడు రాయిడి విశ్వేశ్వరరావు, ఇన్‌చార్జి ఎంపీపీ పొన్నెకంటి రామారావు, క్రోసూరు మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నందిగం ఆశీర్వాదం, క్రోసూరు జడ్పీటీసీ చిలకా గ్లోరీపెదబాబు, బత్తుల కోటేశ్వరరావు, తాళ్ళూరి సుబ్బారావు, బిక్కి సీతయ్య, సందెపోగు శ్రీను, జంపాని నాని, బొంతు వెంకటేశ్వర్లు, నెల్లూరి శ్రీను, సందెపోగు శ్యామ్యేల్, అన్నవరపు సాంబయ్య, సూరె పున్నారావు తదితరులు ఉన్నారు.

ఆంధ్రజ్యోతి
4
బాపట్ల
గుంటూరు ● శనివారం 5, ఆగస్టు 2017
బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు రావిపూడి నాగమల్లేశ్వరరావు

మతిభ్రమించి మాట్లాడుతున్న జగన్ : రావిపూడి

బాపట్ల : ప్రతి పక్షనాయకుడు వై.ఎస్. జగన్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని తెలుగురైతు జిల్లా అధ్యక్షుడు రావిపూడి నాగమల్లేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో జగన్ అల్లర్లు సృష్టిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే టీడీపీ కార్యకర్తలు, అభిమానులు జగన్‌కు తగిన బుద్ధి చెబుతారన్నారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మల్లేశ్వరి మాట్లాడుతూ, జగన్ వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు అన్నారు. సమావేశంలో టీడీపీ పట్టణాధ్యక్షుడు తానికొండ దయాబాబు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ పెనుమత్స ఆంజనేయరాజు, పార్టీ జిల్లా కార్యదర్శి తోట నారాయణరావు, కర్లపాలెం గ్రామ అధ్యక్షుడు వెంకటస్వామి, హరిప్రసాద్, చేజర్ల సతీష్, నక్కల నాగవరలక్ష్మీ, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భావకవి జంధ్యాల

* సాహితీ భారతి రచయితలు

బాపట్ల టౌన్ : పుష్పవిలాపం ద్వారా తెలుగుసాహితీలోకానికి అందమైన పద్యాలను అతిసామాన్యునికి అర్థమయ్యే రీతిలో రచించి ప్రజల గుండెల్లో నిలిచిపోయిన భావకవి జంధ్యాల పాపయ్యశాస్త్రి అని సాహితీ భారతి ఉపాధ్యక్షుడు ఎం.మాల్యాద్రిరావు అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక రామానుజకూటమిలో జంధ్యాల జయంతి సందర్భంగా సాహితీభారతి ఆధ్వర్యంలో భావకవి జంధ్యాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అధ్యక్షత వహించారు. కరుణశ్రీ , ఉదయశ్రీగా పేరుగాంచిన కవి జంధ్యాల అని కార్యదర్శి కస్తూరి శ్రీనివాసరావు అన్నారు. కార్యక్రమంలో కోశాధికారి ఆదంషఫి, సహాయ కార్యదర్శి బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, సాధుహెర్బర్ట్, సంపెంగ జయచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బాపట్ల కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

వంకాయలు: 40, బీర: 20, బెండ: 30, టమోట: 50, దొండ: 25, దోస: 20, కాకర: 25, క్యారెట్: 60, క్యాబేజి: 20, పచ్చిమిర్చి: 40, బీట్‌రూట్: 35, చేమ: 25, బంగాళదుంప: 17, ములక్కాయ: 05, సొరకాయ: 20, కీరదోస: 33, గోరుచిక్కుడు: 25.

ప్రజల మనోభావాలకు అనుగుణంగా

గడియారస్తంభం ఏర్పాటు

* ఎమ్మెల్యే కోన * నిర్మాణానికి విరాళాల సేకరణ * కమిషనర్‌కు అందజేత

బాపట్ల : బాపట్లకు చారిత్రక చిహ్నంగా ఉన్న గడియారస్తంభం పునర్నిర్మాణానికి ఎమ్మెల్యే కోన రఘుపతి విరాళాల సేకరణ చేపట్టారు. బాపట్ల పట్టణంలో సేకరించిన విరాళాలను ఆయన మున్సిపల్ కమిషనర్ ఎం.రమేష్‌బాబుతో కలిసి శుక్రవారం లెక్కించారు. సేకరించిన విరాళాలతోపాటు ఎమ్మెల్యే రఘుపతి లక్ష రూపాయలు ఆయన కుమార్తె కోన నీరజ లక్ష రూపాయలు, సినీ రచయిత కోన వెంకట్ లక్ష రూపాయలు, కోన గోవిందరావు కుమారుడు వెంకట్ 50వేల రూపాయలు చొప్పున తమ కుటుంబం మొత్తం 3లక్షల50వేల రూపాయలను కమిషనర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బాపట్లకే తలమానికమైన గడియారస్తంభం నిర్మాణానికి రెండేళ్లుగా ప్రయత్నించి, అనుమతులు తీసుకువచ్చామన్నారు. గడియారస్తంభం నిర్మాణానికి 20లక్షల రూపాయలు ఖర్చు అవుతుందని అంచనా వేయగా ప్రభుత్వం నుంచి నిధులు వచ్చే అవకాశం లేకపోవడంతో విరాళాలు సేకరించే పనిని చేపట్టినట్లు తెలిపారు. ముందుగా తన వంతు లక్ష రూపాయలను మున్సిపాలిటీకి అందించి, విరాళాల ద్వారా 3.27 లక్షల రూపాయలు సమీకరించినట్లు తెలిపారు. వీటితోపాటు ఈ ప్రాంతానికి చెంది, హైదరాబాద్‌లో వైద్యులుగా ఉన్న డాక్టర్ గురవారెడ్డి లక్ష రూపాయలు, సుభాషిణి 50వేల రూపాయలు, అనీల్ 50వేల రూపాయల చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారని తెలిపారు. అలాగే, కౌన్సిలర్లు ఒక నెల గౌరవవేతనం ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈవిధంగా గడియారస్తంభం నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే కోన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు కోకి రాఘవరెడ్డి, పట్టణాధ్యక్షుడు నరాలశెట్టి ప్రకాష్‌రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ షేక్ సయీద్‌పీర్, కౌన్సిలర్లు గేరా యెషయ్య, కాగితసుధీర్‌బాబు, జోగిరాజేశ్వరి పాల్గొన్నారు.

నంధ్యాలలో వైసీపీ గెలుపు తథ్యం : నంధ్యాలలో జరిగే ఉపఎన్నికలో వైసీపీ గెలుపు తథ్యమని ఎమ్మెల్యే కోన జోస్యం చెప్పారు. జగన్ నంధ్యాలలో చేపట్టిన బహిరంగసభకు అశేష ప్రజానీకం రావడమే గెలుపునకు నాంది అన్నారు. ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతే కాకుండా వైసీపీపై ప్రజలు ఆదరణ చూపుతున్నారని అన్నారు.


విరాళాలను లెక్కిస్తున్న మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, ఎమ్మెల్యే కోన తదితరులు

విరాళాలు బ్యాంక్‌లో జమచేయాలి

* కమిషనర్ రమేష్‌బాబు

బాపట్ల : గడియారస్తంభం పునర్నిర్మాణానికి విరాళాలిచ్చే దాతలు కరూర్ వైశ్యబ్యాంక్ ఖాతాలో జమ చేయాలని కమిషనర్ ఎం.రమేష్‌బాబు కోరారు. బ్యాంక్ అకౌంట్ నెంబర్ 1492115000001621, ఐఎఫ్.ఎస్.సి.నెంబర్ కెవిబిఎల్0001492లో జమచేసి, సహకరించాలన్నారు.

ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి ఆహ్వానం

ఎంపీడీవో కాళీవరప్రసాద్



పిట్టలవానిపాలెం : వింగ్ కమాండర్, కమాండింగ్ ఆఫీసర్ 12-ఎయిర్‌మెన్ సెలక్షన్, ఎయిర్‌ఫోర్స్ బోయనపల్లి సికింద్రాబాద్ ఆధ్వర్యంలో విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంనందు ఈ నెల 11వ తేదీన గ్రూప్-వై, ఐఎఎఫ్(ఎఫ్) ట్రేడ్‌నకు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ర్యాలీలో పాల్గొనే జిల్లాకు చెందిన అభ్యర్థులకు యువజన సర్వీస్ శాఖ, గుంటూరు ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపీడీవో కాళీవరప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిక్షణకు ఎంపిక చేసే అభ్యర్థులను దిగువ తెలిపిన అర్హతలు కలిగి ఉండాలన్నారు.

అర్హతలు..

అభ్యర్థులు 13-01-1998 నుంచి 27-6-2001 మధ్య జన్మించినవారై ఉండాలి. అభ్యర్థులు ఇంటర్ తత్సమాన స్టేట్ సెంట్రల్ బోర్డులో అన్ని సబ్జెక్టులు 50శాతం మార్కులతో ఉత్తీర్ణత, ఇంగ్లీష్‌లో 50శాతం మార్కులు తప్పనిసరిగా ఉండవలెను, డిప్లొమా కలిగి అభ్యర్థులు అనర్హులు. ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్ 1.6కిలోమీటర్ల పరుగు, ఆసక్తి, అర్హతగల అభ్యర్థులు 5-08-2017న గుంటూరు బ్రహ్మానందరెడ్డి స్టేడియంలో జరిచే స్కిమింగ్ టెస్ట్‌నకు పుట్టినరోజు, విద్యార్హతలు, ఆధార్‌కార్డు ధ్రువపత్రాలతో ఉదయం 7 నుంచి 9గంటలలోపు నేరుగా హాజరు కావాలన్నారు. ఎంపికైన అభ్యర్థులకు జిల్లా యువజన సర్వీసు శాఖ ఆధ్వర్యంలో 30రోజులపాటు శిక్షణ ఉంటుందన్నారు. ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పించబడతాయన్నారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెంబర్ 0863 -2234176లో సంప్రదించవచ్చునన్నారు.

సినిమా గైడ్

అన్నపూర్ణ - ఫిదా
శ్రీనివాస - గౌతమ్‌నంద్
అలంకార్ - దండుపాళ్యం-2
తిరుమల పిక్చర్ ప్యాలెస్ (కర్లపాలెం) - డిజె దువ్వాడ జగన్నాథమ్
విజయలక్ష్మి(ఖాజీపాలెం) - గౌతమ్‌నంద్
వెంకటరమణ పిక్చర్ ప్యాలెస్ (పిట్టలవానిపాలెం) - ఫిదా

3,800 మంది పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్

కర్లపాలెం : మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులు 3,800 మందికి ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్టు కర్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అబ్రహాంలింకన్ తెలిపారు. కర్లపాలెంలోని హైవెండ్ హైస్కూల్, యాజలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎం.విరాజుపాలెం హైస్కూల్, గణపవరం తదితర పాఠశాలల్లో రెండు రోజుల నుంచి 3,800 మందికి వ్యాక్సిన్ వేశామన్నారు. శనివారం మిగిలిన పాఠశాల విద్యార్థులకు కూడా ప్రాథమిక ఆరోగ్యకేంద్ర సిబ్బంది, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తారని డాక్టర్ వివరించారు. వ్యాక్సిన్ కార్యక్రమంలో ఆరోగ్యసిబ్బంది రమేష్, రమాదేవి, జయ, జాషువా, కోటేశ్వరమ్మ, ఇస్సాకు, అంగన్‌కార్యకర్తలు రమాదేవి, నిర్మల తదితర సిబ్బంది పాల్గొన్నారు.


హైవెండ్ హైస్కూల్‌లో ఎంఆర్ వ్యాక్సిన్ వేస్తున్న ఆరోగ్య సిబ్బంది

50 చర్చిల అభివృద్ధికి వేగేశన ఫౌండేషన్ చేయూత


బైబిల్ ఫెయిత్ లూథరన్ చర్చిహౌస్‌ను ప్రారంభిస్తున్న నరేంద్రవర్మ

బాపట్ల : నియోజకవర్గంలోని 50 చర్చిల అభివృద్ధికి వేగేశన ఫౌండేషన్ ద్వారా చేయూతనందించినట్లు చైర్మన్ నరేంద్రవర్మ తెలిపారు. మండలంలోని కంకటపాలెంలో బైబిల్ ఫెయిత్ లూథరన్ చర్చిహౌస్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. భవిష్యత్తులో చర్చిలు, మసీదులు, దేవాలయాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. అనంతరం నరేంద్రవర్మను సంఘపెద్దలు, కాపరి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎం.జాన్‌వెస్లీ, దానియేలు, జోషి, షాలేంరాజు, నక్కల వీరరాఘవులు తదితరులు పాల్గొన్నారు.

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411240



కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న వృద్ధులు

పింఛన్ కోసం అవస్థలు

అల్లూరు (పిట్టలవానిపాలెం) : నెల నెలా ప్రభుత్వం పంపిణీచేసే పింఛన్ కోసం లబ్ధిదారులు నానా అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రతి నెలా అధికారుల ఆలసత్వానికి గురవుతున్నారు. శుక్రవారం మండలంలోని అల్లూరు గోకరాజు నల్లిబోయినవారిపాలెం పంచాయతీ కార్యాలయం వద్ద పింఛన్‌దారులు కార్యదర్శుల కోసం పడిగాపులు కాసే పరిస్థితి ఏర్పడింది. ఉదయం 11గంటలైన అల్లూరు గ్రామ పంచాయతీ, గోకరాజునల్లిబోయినవారిపాలెం గ్రామపంచాయతీల కార్యాలయాల తలుపులు మూసి ఉండడంతో పింఛన్‌దారులు అధికారుల కోసం పడిగాపులు కాయలేక పక్కనే ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో కూచుని ఎదురు చూచి, సొమ్మసిల్లి కొందరు పడిపోయారు.

నేడు అంబేద్కర్ సేవాసమాజం సమావేశం

బాపట్ల : అంబేద్కర్ సేవాసమాజం సర్వసభ్య సమావేశం శనివారం సాయంత్రం 5గంటలకు జరుగుతుందని కార్యదర్శి చేగూడి బాబూరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున సభ్యులంతా ఈ సమావేశానికి తప్పనిసరిగా హాజరు కావాలన్నారు.

వైభవంగా శ్రావణ శుక్రవారం పూజలు

బాపట్ల టౌన్ : పట్టణంలోని త్యాగరాయ్‌నగర్‌లో ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ మాసం రెండో శుక్రవారం మహాలక్ష్మీదేవికి గుండ్రెడ్డి శివ దంపతులు పూజలు నిర్వహించారు. ఉదయం విశేష స్నపన, తిరుమంజనం, అమ్మవారికి సామూహిక అష్టోత్తర కుంకుమార్చన కార్యక్రమాలు జరిగాయి.

కర్లపాలెం : మండలంలోని పలుగ్రామాల్లో శ్రావణమాసం రెండో శుక్రవారం వరలక్ష్మీవ్రతం చేస్తారు. భక్తులు అమ్మవారికి పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు జరిపారు. అమ్మవారికి పొంగళ్లు, పులిహోర, గారెలు తదితర పిండి వంటలను అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు.

పిట్టలవానిపాలెం : శ్రావణమాసంలో రెండో శుక్రవారంనాడు మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకుంటారు. ఆలయాల్లో ఈ వ్రతాన్ని సామూహికంగా నిర్వహిస్తారు. లలితా సహస్రనామ పారాయణం, సామూహిక కంకుమ పూజలు చేశారు.



పిట్టలవానిపాలెం మండలం ఖాజీపాలెం కాశీవిశ్వనాథ ఆలయంలో సామూహికంగా వరలక్ష్మీ వ్రతం చేస్తున్న మహిళలు



కర్లపాలెంలో వరలక్ష్మీదేవికి, బాపట్లలో శ్రీమహాలక్ష్మికి పూజలు చేస్తున్న రంగనాథాచార్యులు, గుండ్రెడ్డి శివదంపతులు





జగన్‌పై పోలీసులకు ఎంపీపీ ఫిర్యాదు

బాపట్ల : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును నడిరోడ్డుపై కాల్చినా తప్పులేదని బహిరంగ సభలో మాట్లాడిన వైసీపీ అధినేత జగన్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బాపట్ల ఎంపీపీ మానం విజేత శుక్రవారం తాలూకా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రజలను రెచ్చగొట్టేలా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న జగన్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. జగన్ బెదిరింపులకు ఎవరూ భయపడే పరిస్థితుల్లో లేరన్నారు. రూరల్ ఏఎస్ఐ సాంబశివరావుకు ఆమె ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది బీమాలీలాకృష్ణ, ఊట్ల రామారావు, ముక్కామల సాంబశివరావు, మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీసీ జనసభ ప్రధాన కార్యదర్శి యెనుముల భాస్కర్‌గౌడ్

హెచ్‌ఐవీ బాధితులకు చేయూత నందించాలి

బీసీ జనసభ ప్రధాన కార్యదర్శి యెనుముల భాస్కర్‌గౌడ్

బాపట్ల టౌన్ : హెచ్‌ఐవీ బాధితులకు ఆర్థికంగా ప్రభుత్వం చేయూత నందించాలని బీసీ జనసభ ప్రధాన కార్యదర్శి యెనుముల భాస్కర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవీ ప్రభావంతో ఎక్కువమంది క్షయవ్యాధికి గురవుతున్నారని, దీనివలన వారు ఎలాంటి శారీరక శ్రమ చేయలేక ఇంటికే పరిమితమౌతున్నారన్నారు. హెచ్‌ఐవీ సోకినవారికి ప్రభుత్వ వైద్యశాలలో (ఎఆర్‌టీ) మందులు అందక, బయట మందుల షాపులలో అధిక ధరలకు కొనుగోలు చేయలేక ఆర్థికంగా చితికిపోయి కాలం వెళ్లదీస్తున్నారన్నారు. కావున ప్రభుత్వం వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తుపాకుల భాస్కర్‌రావు, బి.మోహనరావు, వడ్డిముక్కల శాస్త్రులు సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తిలక్ నియామకంపై బీజేపీ శ్రేణుల హర్షం

బాపట్ల : భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు, జిల్లా కార్యవర్గసభ్యుడు ఎస్‌బీఎస్‌జీ తిలక్‌ను మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమించడంపట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తంచేశారు. శుక్రవారం వారు ఆయన్ని ఘనంగా సన్మానించారు. సీనియర్ నాయకులకు సముచిత స్థానం కల్పించారని పేర్కొన్నారు. తిలక్ నియామకానికి కృషి చేసిన ఎమ్మెల్సీ అన్నం సతీష్ ప్రభాకర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేతినేని తిరుపతయ్య, సమీరాయాస్మిన్, కృష్ణప్రియ, మామిడి రమేష్‌కుమార్, కె.శ్రీనివాసరావు, గుగ్గిలం శ్రీనివాసరావు, కొండా శ్రీనివాసరావు, మువ్వల శ్రీనివాసరావు, కొత్రా వెంకటరామకృష్ణ, బ్రహ్మాండం బాలనారాయణ, శిఖరం ఫణి రాజశయన్, తురగా గోపి, టి.శంకరప్రసాద్ తదితరులు ఉన్నారు.



మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా నియమితులైన తిలక్‌ను సన్మానిస్తున్న పార్టీ శ్రేణులు

'అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన అవసరం'

బాపట్ల టౌన్ : అగ్రిప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపకాధికారి సిహెచ్.జయపాల్ అన్నారు. శుక్రవారం వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న పూరిగుడిసెల వాసులకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రమాదవశాత్తు వంట చేసేటప్పుడు గ్యాస్ లీక్ అయి మంటలు వ్యాపిస్తే ఏవిధంగా అర్పాలనే దానిపై మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రిమాపక సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.



అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపకాధికారి సిహెచ్. జయపాల్

వంటగ్యాస్ ధర పెంచడం సరికాదు

- మహిళా సంఘం మండల అధ్యక్షురాలు అన్నమ్మ

బాపట్ల : వంటగ్యాస్ ధర పెంచడం సరికాదని ప్రగతిశీల మహిళాసంఘం మండల అధ్యక్షురాలు కొండా అన్నమ్మ అన్నారు. పట్టణంలో శుక్రవారం సంఘ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ, వంటగ్యాస్‌పై సబ్సిడీని పూర్తిగా ఎత్తివేయడం దారుణమన్నారు. వంటగ్యాస్‌పై సబ్సిడీని కొనసాగించాలని డిమాండ్ చేశారు. గ్యాస్‌ధరలను నిరసిస్తూ ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో తెనాలి డివిజన్ అధ్యక్షురాలు జె.కల్పన, కార్యదర్శి ఎస్‌కె.అజితా, పి.లక్ష్మీ, పి.శివపార్వతి, ఎం.పల్లవి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అన్నమ్మ

డాక్టర్ మంతెన పాండురాజు మృతి



అలకాపురం (పిట్టలవానిపాలెం) : మండలంలోని అలకాపురం గ్రామానికి చెందిన డాక్టర్ మంతెన పాండురాజు(84), ఎంఎస్ జనరల్ సర్జన్ శుక్రవారం తన స్వగృహంలో మృతిచెందారు. ఆయన అలకాపురంలో రామకృష్ణ మెమోరియల్ క్లినిక్ పేరుతో ఇంటివద్దే పేదలకు వైద్య సేవలందించారు. జిల్లాలోని నలుమూలల నుంచి ప్రజలు ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి, నివాళి అర్పించారు. ఈయన భౌతికకాయాన్ని మంతెన గంగరాజు, నరసరాజు, మండల కన్వీనర్ శ్రీధర్, ఎంపీపీ వెంకట సులోచన, పలువురు నాయకులు గ్రామస్థులు సందర్శించారు.

మరమ్మతులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే నరేంద్ర



అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నరేంద్ర

చేబ్రోలు: కొమ్మమూరు చానల్ వంతెన మరమ్మతులు వేగవంతం చేయాలని, తక్షణమే తాత్కాలిక చర్యలు చేపట్టాలని పొన్నూరు ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం రాత్రి పాక్షికంగా కూలిపోయిన చేబ్రోలు సమీపంలో కొమ్మమూరు చానల్ వంతెనను ఎమ్మెల్యే ధూళిపాళ్ళ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మాట్లాడుతూ ప్రయాణికులు, రైతులు, వాహనదారులకు ఇబ్బందుల్లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. నూతన బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి కేంద్ర జలవనరుల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. బ్రిడ్జిపై లైటింగ్ ఏర్పాటు చేసి ఓవర్‌లోడ్ వాహనాలను అనుమతించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తాత్కాలికంగా డైవర్షన్ బ్రిడ్జి నిర్మించేందుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ వెంకటరత్నం, ఆర్అండ్‌బీ ఈఈ పకీర్, డీఈఈ మల్లికార్జునరావు, ఏఈ చిన్నయ్య, ఎంపీపీ షేక్ ఖాదర్‌బాషా, టీడీపీ మండల అధ్యక్షుడు నన్నపనేని కోటేశ్వరరావు, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

● తెనాలి ఆర్డీవో నరసింహం ● పెదకొండూరు ఇసుక రీచ్‌లో తనిఖీలు



రీచ్‌లో కూలీలతో మాట్లాడుతున్న తెనాలి ఆర్డీవో

దుగ్గిరాల: ఇసుక తవ్వకాల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని తెనాలి ఆర్డీవో నరసింహం హెచ్చరించారు. మండలంలోని పెదకొండూరు రీచ్‌లో శుక్రవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఇసుక తవ్వకాలను పరిశీలించారు. స్థానిక రెవెన్యూ అధికారులు, పోలీసులు ఉదయం రీచ్‌కు వెళ్లి పరిశీలించి వచ్చారు. సాయంత్రం 6 గంటలకు ఆర్డీవో నేరుగా రీచ్‌కు వచ్చి, ఇసుక తవ్వుతున్న, లోడు చేస్తున్న కూలీలను, ట్రాక్టర్ డ్రైవర్లను ప్రశ్నించారు. కూలీ కింద రూ.300 మాత్రమే వసూలు చేయాలని, అంతకు మించి వసూలు చేసినా, లేక నిబంధనలను అతిక్రమించినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహసీల్దార్ ఎం.స్వర్ణలత, ఆర్ఐ ఫణికుమార్, వీఆర్వో శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అవాకులు, చవాకులు పేలితే గుణపాఠం తప్పదు

● జగన్‌పై టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి అల్లం గోపీకృష్ణ

బాపట్లటౌన్ : వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్ జగన్మోహన్‌రెడ్డి తాత, తండ్రుల నుంచి వారికి హింస అలవాటేనని, నంధ్యాల సభలో ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డు మీద కాల్చి చంపాలనిపిస్తుందని మాట్లాడటం ఆయన ఫ్యాక్షన్ ధోరణికి అద్దం పడుతోందని టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి అల్లం గోపికృష్ణ అన్నారు. తన కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగన్ తమనాయకుడిపై అవాకులు, చవాకులు పేలితే రాష్ట్ర ప్రజలే జగన్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. తాత రౌడీయిజాన్ని, తండ్రి అధికారాన్ని అడ్డుపెట్టుకొని లక్షల కోట్లు దోచుకుని 16 నెలలు జైలు శిక్ష అనుభవించిన జగన్‌కు సీఎం చంద్రబాబును విమర్శించే అర్హత లేదన్నారు. రాష్ట్రానికి ఐటీ కంపెనీలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలను కల్పిస్తూ తండ్రిబాటలో మంత్రి లోకేష్ నడుస్తున్నారని, రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. జిట్టా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ దాసరి యోహాను తదితరులు పాల్గొన్నారు.

'పాలిటెక్నిక్ కళాశాల' పరిరక్షణ కమిటీ నిరసన

పొన్నూరు: పట్టణంలో ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను స్థలం లేదనే సాకుతో వేరొక చోటుకు తరలించే ప్రయత్నాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల పరిరక్షణ కమిటీ సభ్యులు నిరసన ప్రదర్శన నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల పరిరక్షణ కమిటీ సభ్యులు, ఇతర పార్టీల నాయకులు, ఏఐవైఎఫ్ విద్యార్థి నాయకులు ప్లకార్డులు, ఫ్లెక్సీలు చేతబూని స్థానిక ఐలాండ్ సెంటర్ నుంచి కూరగాయల మార్కెట్ మీదుగా గాంధీ బొమ్మ సెంటర్, తహసీల్దార్ కార్యాలయం వరకు ప్రదర్శన నిర్వహించారు. తహసీల్దార్ రమణానాయక్‌కు వినతి పత్రం అందచేశారు. మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ ఎన్.రూత్‌రాణి, జిల్లా పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ టి.రాజారావు, జిల్లా మానవ హక్కుల వేదిక కన్వీనర్ జి.ఎస్.రాయల్, ఏఐటీయూసీ నాయకుడు ఆరేటి రామారావు, సీపీఐ కార్యదర్శి కీర్తి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బావిలో పడిన మూగజీవం



కొల్లిపర : ప్రమాదవశాత్తూ బావిలో పడిన ఆ మూగజీవి మౌనరోదన వర్ణనాతీతం. మండలంలోని బొమ్మువానిపాలెం గ్రామానికి చెందిన బొమ్ము చంద్రారెడ్డి గురువారం రాత్రి దున్నలను తన చావిడిలో కట్టివేశాడు. శుక్రవారం తెల్లవారుజామున దున్నలకు మేత వేసేందుకు వెళ్లగా దున్నలు కనిపించకపోవడం, తాళ్లు ఊడదీసి ఉండటంతో గ్రామంలో వెతకగా ఒకటి కనిపించింది. మధ్యాహ్నం 2 గంటల సమయంలో బావిలో పడి ఉన్న మరో దున్నను చూశాడు. విషయం తెలుసుకున్న తోటి రైతులు దానిని ప్రాణాలతో బయటకు తీసేందుకు విశ్వప్రయత్నం చేశారు. జేసీబీని రప్పించి రైతులు బావిలో దిగి దున్నకు తాళ్లు కట్టి బయటకు తీశారు. బావి నుంచి బయటపడిన దున్న కొద్దసేపటికి మృత్యువాతపడింది.

ప్రకృతి వ్యవసాయంతో నేలకు జీవం

● ఆత్మ పీడీ సత్యనారాయణ ● అల్లూరు క్లస్టర్‌లో రైతులకు శిక్షణ తరగతులు



రైతులతో మాట్లాడుతున్న ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ

అల్లూరు (పిట్టలవానిపాలెం): ప్రకృతి వ్యవసాయంతో నేలకు జీవం పోయొచ్చని, నేల ఆరోగ్యం కూడా దెబ్బతినకుండా ఉంటుందని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ సత్యనారాయణ అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసేందుకు ప్రభుత్వం గుర్తించిన అల్లూరు క్లస్టర్‌లో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు శిక్షణ తరగతులకు ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ఉత్పత్తుల కోసం రసాయన ఎరువులు, పురుగుమందులు విచక్షణ రహితంగా వాడటంతో భూమితోపాటు వాతావరణం కలుషితమైపోతోందన్నారు. తక్కువ నీటితో సాగు చేసేందుకు వెద పద్ధతి మేలన్నారు. భూసార పెరుగుదల, మొక్క ఎదుగదల, దిగుబడులు పెంచేందుకు పశువుల ఎరువు ఉపయోగపడుతుందన్నారు. పూర్వీకులు పశువుల ఎరువులనే వినియోగించేవారన్నారు. సేంద్రియ ఎరువుల వినియోగంతో భూసారం పెంచుకోవచ్చని, తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని ఆయన అన్నారు. జేడీఏ కృపాదాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షా 25 వేల హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేసేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. పొలం గట్లమీద సాగు చేసేందుకు కంది విత్తనాలు ఉచితంగా అందజేస్తామని వెల్లడించారు. రైతులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఏడీఏ ఏవీఎస్.శాస్త్రి, శాస్త్రవేత్త రామారావు, వ్యవసాయాధికారులు జె.వాసంతి, వి.లోకేశ్వరి, కె.ధనారజ్, షేక్.సిరాజుద్దీన్, షేక్.ఝాన్సీబాషా, వ్యవసాయ విస్తరణాధికారులు సుదర్శనరావు, ప్రశాంతి, పూజశ్రీ, నాగేశ్వరి, వరధానం, కేతారోథెరిస్సా, ట్రాక్టర్ రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐసీఏఆర్ అనుమతుల్లేకుండా వ్యవసాయ కళాశాలల ఏర్పాటు తగదు



తరగతులు బహిష్కరించి నిరసన తెలుపుతున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

బాపట్ల టౌన్ : ఐసీఏఆర్ అక్రిడేషన్ అవసరం లేకుండా ప్రైవేటు కళాశాలల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేయడం తగదని బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు ధ్వజమెత్తారు. స్థానిక ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విద్యార్థులు రెండో రోజు కూడా తరగతులు బహిష్కరించి నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇష్టానుసారంగా కళాశాలల ఏర్పాటుతో నెలకు 4 రోజులు కళాశాలకు వెళ్లే విద్యార్థులు సర్టిఫికెట్లు పొంది వ్యవసాయశాఖలో ఎంపీఈవోలు, ఏవోలు, ఏడీఏలుగా ఉద్యోగాలు తెచ్చుకుంటున్నారన్నారు. ఇంటర్ బైసీపీలో 950 మార్కులు, ఎంసెట్‌లో 3 వేలలోపు ర్యాంక్ తెచ్చుకున్న విద్యార్థులను కాదని పాస్ మార్కులతో ఇంటర్ పాస్ అయి ఎంసెట్‌లో క్వాలిఫై కూడా కాని వారిని వ్యవసాయాధికారులుగా నియమించేందుకు మార్గం సుగమం చేసేలా ప్రభుత్వం జీవో ఇవ్వడం బాధాకరమన్నారు. చదువుకున్నవాళ్లు కావాలా, చదువు కొన్న వాళ్లు కావాలా అని ప్రశ్నించారు. తక్షణమే ప్రభుత్వం 64వ నెంబర్ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

బీసీలు చూస్తూ ఊరుకోరు : కేసన




సమావేశంలో మాట్లాడుతున్న కేసన శంకరరావు

రేపల్లె : కాపులు బీసీలు కాదని 1968 నుంచి 2014 వరకు కమిషన్ నిర్ణయాలు, న్యాయస్థానాల తీర్పులు స్పష్టం చేసినా కొత్తగా మంజునాథ కమిషన్ సాధించేది ఏముందని, ఒకవేళ కమిషన్ మసిబూసి మారేడు కాయ చేసేందుకు యత్నించినా బీసీలు చూస్తూ ఊరుకోరని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు స్పష్టం చేశారు. మండలంలోని మైనేనివారిపాలెంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బీసీలకు అన్యాయం జరగకుండా కాపులకు న్యాయం చేస్తామని ప్రకటిస్తోందని, 50 శాతం సీలింగ్ పరిమితిని అధిగమించి కాపులను అదనపు కోటా ఎలా కేటాయిస్తారనేది ప్రశ్నగా మిగిలిపోయిందని ఆయన అన్నారు. కాపు నాయకులు సైతం తమకు బీసీ హోదా కావాలనే నినాదం మాని ఆర్థిక ప్యాకేజీ పెంపొందించుకోవాలని కోరుకోవడం మంచిదని హితవు పలికారు. బీసీ కమిషన్ ద్వారా తక్షణమే బీసీ జనగణన చేయించాలని శంకరరావు డిమాండ్ చేశారు. సమావేశంలో ఉయ్యూరు తిరుపతిరావు, బాపేశ్వరరావు, నాగభూషణం, వెంకటశివరాంబాబు, వెనిగళ్ల సుబ్బారావు, ఆలూరి సుబ్బారావు, గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

నాడు తండ్రి.. నేడు తనయుడు

● బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా పెనుమెత్స ఆంజనేయరాజు



పి.ఆంజనేయరాజు

బాపట్ల : బాపట్ల వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా కర్లపాలెం మండలం బుద్దాం ఎంపీటీసీ సభ్యుడు పెనుమెత్స ఆంజనేయరాజు నియమితులయ్యారు. యార్డు నూతన పాలకమండలిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆంజనేయరాజు తండ్రి పెనుమెత్స అచ్యుతరామరాజు యార్డు చైర్మన్‌గా పనిచేశారు. నాడు తండ్రికి దక్కిన గౌరవం నేడు ఆంజనేయరాజుకు దక్కిందని పార్టీశ్రేణులు పేర్కొంటున్నారు. ఆంజనేయరాజును అభినందిస్తున్నారు. వైస్ చైర్మన్‌గా వైశ్యవర్గానికి చెందిన వ్యాపారవేత్త తాళ్ళూరి రామకృష్ణను నియమించారు. డైరెక్టర్లుగా రావి రామిరెడ్డి (కొత్తనందాయపాలెం), కొక్కిలిగడ్డ శ్రీనివాసరావు(ఆదర్శనగర్), మిద్దెన నాగరాజు(కొత్తపాలెం), దేవరకొండ అమ్మేశ్వరరావు(పూండ్ల), జాష్టి వీరయ్య(గుడిపూడి), కాండ్రు సలోమి (హైదర్‌పేట), నంగు ఏడుకొండలరెడ్డి(దరివాదికొత్తపాలెం), మద్దిబోయిన రమేష్ (తూర్పుపిన్నిబోయినవారిపాలెం), అప్జల్‌హక్ (చందోలు), ఎస్‌బీఎస్‌జీ తిలక్ (బాపట్ల), గాలి రామకృష్ణరావు (పిట్టలవానిపాలెం), పబ్బిశెట్టి వెంకటరంగారావు (కర్లపాలెం), నల్లమల్లి శ్రీనివాసరావు (బాపట్ల), బేతాళం అచ్యుతరామరాజు (అలకాపురం)లను నియమించారు. కమిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ తోట మల్లేశ్వరి, ఏడీఏ ఏవీఎస్.శాస్త్రిలు కూడా డైరెక్టర్లుగా ఉంటారు.

ఆంధ్రజ్యోతి
4
నరసరావుపేట
గుంటూరు। శనివారం 5 ఆగస్టు 2017
। నరసరావుపేట । నకరికల్లు । రొంపిచర్ల । ఫిరంగిపురం

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలి: రిసోర్స్ పర్సన్

నరసరావుపేట టౌన్: విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని రిసోర్స్ పర్సన్ జొన్నలగడ్డ కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం వాసవి డిగ్రీ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై వర్క్‌షాపు జరిగింది. ఈ సందర్భంగా జొన్నలగడ్డ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సమయ పాలన, లక్ష్యం ఏర్పరుచుకోవాలని, తద్వారా, ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ మైనేని శ్రీనివాసరావు మాట్లాడుతూ వందశాతం ఉద్యోగాలు సాధించే దిశగా విద్యార్థులకు మొదటి సంవత్సరం నుంచే వ్యక్తిత్వ వికాసం, భావ వ్యక్తీకరణ అంశాలపై ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

వైభవంగా వరలక్ష్మి పూజలు



ప్రత్యేక అలంకారంలో శృంగేరి శంకరమఠం శారదా అమ్మవారు, పాతూరు చౌడేశ్వరి దేవి, గుండ్లపల్లిలో గంగాపార్వతి, రొంపిచర్లలో వాసవి కన్యక

నరసరావుపేట: పట్టణంలోని ఆలయాల్లో శ్రావణ శోభ నెలకొంది. శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వివిధ ఆలయాల్లో వరలక్ష్మి పూజలు జరిగాయి. శృంగేరి శంకరమఠం, పాతూరులోని భీమలింగేశ్వర స్వామి ఆలయం, చౌడేశ్వరిదేవి ఆలయం, విజయ చాముండేశ్వరి ఆలయాల్లో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజల్లో పాల్గొన్నారు. రామిరెడ్డిపేటలోని సత్యసాయి మందిరంలో సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళలు పాల్గొన్నారు. మహిళలు గృహాల్లో శ్రావణ మాస పూజలు ఘనంగా జరుపుకున్నారు. శృంగేరి శంకరమఠంలో శారదాదేవి అమ్మవారి మునిసిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా దంపతులు విశేష పూజలు జరిపించారు. ఈ సందర్భంగా సాయంత్రం ఆలయంలో మహిళలకు గాజులు, పసుపు, కుంకుమ, ప్రసాదం సుబ్బరాయ గుప్తా దంపతులు పంపిణీ చేశారు.



నరసరావుపేటలోని సత్యసాయి మందిరంలో సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు

రొంపిచర్లలో...

రొంపిచర్ల: మండలంలోని గ్రామాల్లో శ్రావణ మాసం రెండో శుక్రవారం మహిళలు వరలక్ష్మి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గృహాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించుకొని ఆలయాలకు వెళ్లారు. శ్రావణ మాసంలో వచ్చే రెండవ శుక్రవారానికి అత్యంత ప్రాధాన్యత ఉంది. స్థానిక శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో అమ్మవారికి పంచామృతాభిషేక పూజలను ఆలయ అర్చకులు వాకాజి కోదండ రామ దీక్షితులు నిర్వహించారు. అమ్మవారికి జరిగిన లలిత సహస్ర నామ కుంకుమార్చన పూజల్లో మహిళలు పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక అలంకరణ అమ్మవారికి నిర్వహించారు. అమ్మవారిని భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. పూజల్లో ఆలయ ధర్మకర్త మద్ది రామచంద్రరావు, మద్ది రామబ్రహ్మానందరావు, ఆర్యవైశ్యులు పాల్గొన్నారు. మహిళలకు పండు, తాంబూలం అందజేశారు. అదే విధంగా గృహాల్లో పూజలు నిర్వహించుకున్న మహిళలు పండు, తాంబూలాలను మహిళలకు అందజేశారు.

నకరికల్లులో...

గుండ్లపల్లి (నకరికల్లు): శ్రావణ శుక్రవారం, వరలక్ష్మీ వ్రతం శుక్రవారం ఒకే రోజు రావడంతో అమ్మవారి దేవాలయాలు మహిళలతో కిటకిటలాడాయి. మహిళలు అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. గుండ్లపల్లిలో కొలువైయున్న మల్లేశ్వరస్వామి దేవాలయంలో గంగా పార్వతి అమ్మవారికి విశేష అలంకారం చేశారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన మహిళలు కుంకుమపూజ, లక్ష్మీపూజ చేశారు. భక్తిశ్రద్ధలతో కొలిచారు.

కార్యక్రమ నిర్వహణ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణాధికారి రంగిశెట్టి సూర్యనారాయణ పర్యవేక్షించారు. పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు బెల్లంకొండ మురళీకృష్ణ శర్మ, సహాయ అర్చకుడు చింతపల్లి గణేష్ శర్మలు నిర్వర్తించారు.

చుక్కల భూముల సమస్య పరిష్కారానికి కృషి: తహసీల్దార్

నకరికల్లు: చుక్కల భూముల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తహసీల్దార్ ఎంఎల్ సంజీవ కుమారి తెలిపారు. మండలంలోని చాగల్లు గ్రామంలో చుక్కల భూముల దరఖాస్తుల స్వీకరణకు శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. రైతుల నుంచి వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు తీసుకున్నారు. ఈ సమావేశంలో ఆర్ఐ షేక్ జానీబాషా, వీఆర్వో మాదిరాజు చంద్రశేఖరరావులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో ముగ్గురు వైద్యుల నియామకం

నరసరావుపేట: నరసరావుపేట ఏరియా ప్రభుత్వ ఆస్పత్రిలో ముగ్గురు వైద్యులను నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులను జారీ చేసింది. వీరు వెంటనే విధుల్లో చేరనున్నారు. ఈఎన్‌టీ, రేడియాలజీ, గైనిక్ విభాగాలకు సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లను ప్రభుత్వం నియమించింది. డాక్టర్ వీ హిమని రేడియాలజీ విభాగానికి నియమితులయ్యారు. డాక్టర్ బీ సుధీర్ ఈఎన్‌టీ, డాక్టర్ వీ అర్చన గైనిక్ విభాగంలో సేవలు అందించనున్నారు.

ఆస్పత్రిలో స్కానింగ్ పరికరాలు ఉన్నాయి. వైద్యులు లేకపోవటంతో గర్భిణులు స్కానింగ్ కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తూ ఆర్థిక ఇక్కట్లు ఎదుర్కొంటున్నారు. రేడియాలజీ విభాగానికి వైద్యురాలు నియమితులు కావటంతో గర్భిణులకు ఇక్కట్లు తప్పనున్నాయి. రెండు స్కానింగ్ యంత్రాలు ఆస్పత్రిలో అందుబాటులో ఉన్నాయి. ఈఎన్‌టీ విభాగానికి సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ను నియమించటం ఇదే ప్రథమం. ఇకనుంచి ఈఎన్‌టీ వైద్య సేవలు కూడా పేదలకు ఈ ఆస్పత్రిలో అందుబాటులోకి రానున్నాయి. ఇంకా నాలుగు వైద్యుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వీటిని కూడా భర్తీ చేస్తే రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుతాయి. ఈ పోస్టులు కూడా భర్తీ చేయాలని ప్రభుత్వానికి ఆస్పత్రి అభివృద్ధి కమిటీ లేఖలు రాసింది.

రేపు గుండె జబ్బుల నిర్ధారణ వైద్య శిబిరం

నరసరావుపేట టౌన్: స్థానిక పట్టాభి రామస్వామి ఆలయం వెంకటేశ్వర కళ్యాణ మండపంలో 6వ తేదీన ఉచిత మెగా గుండె జబ్బుల నిర్ధారణ వైద్య శిబిరం జరుగుతుందని నిర్వాహకులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. డాక్టర్ అత్తులూరి రవి కుమార్ వైద్య సేవలు అందజేస్తారని చెప్పారు. శిబిరానికి వచ్చేటప్పుడు పాత రిపోర్టులను తెచ్చు కోవాలని చెప్పారు.

వైభవంగా పోలేరమ్మ ఆలయ వార్షికోత్సవం

రొంపిచర్ల: మండలంలోని కొనకంచివారిపాలెంలోని పోలేరమ్మ అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా మహిళలు పూజల్లో పాల్గొన్నారు. ప్రత్యేక అలంకరణలో ఉన్న అమ్మవారిని భక్తులు దర్శించుకున్నారు. ప్రసాదాలను పంపిణీ చేశారు. పూజల్లో సర్పంచ్ పొనుగోటి సాంబశివరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు శ్రీను తదితరులు పాల్గొన్నారు.



పోలేరమ్మ ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్న భక్తులు



లెర్నింగ్ ఇన్ ఇంగ్లీషు పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ ఫరూక్ అహమ్మద్

లెర్నింగ్ ఇన్ ఇంగ్లీషు పుస్తకావిష్కరణ

ఫిరంగిపురం: మండలంలోని బేతపూడి ఉన్నత పాఠశాలలో 'ఏ స్మాల్ బుక్ ఆన్ మినిమమ్ లెవల్ ఆఫ్ లెర్నింగ్ ఇన్ ఇంగ్లీషు' అనే పుస్తకాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఫరూక్ అహమ్మద్ ఆవిష్కరించారు. శుక్రవారం పాఠశాలలో నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలుకుతూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు వీడ్కోలు పలుకుతున్న సభలో పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇదే పాఠశాలలో గత ఎనిమిదేళ్ళుగా ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న బీ చిదంబరేశ్వరరావు పుస్తకాన్ని రచించారు. ఈ సందర్భంగా ఇంగ్లీషు పుస్తకాలను విద్యార్థినీ విద్యార్థులకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు వీ చిదంబరేశ్వరరావు, లక్ష్మీకుమారి, ఎన్ సునీతలను సన్మానించారు.

కార్యక్రమంలో సీహెచ్ వెంకటేశ్వర్లు, సర్పంచ్ బుజ్జి, కొరివి రవీంద్ర తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసన సభ్యుడు	: 9440993399
మునిసిపల్ చైర్మన్	: 9848157403
ఆర్డీవో	: 9849150077
ప్రభుత్వ ఆస్పత్రి సూపరింటెండెంట్	: 9885334747
బ్లడ్ బ్యాంక్	: 08647- 224455
మునిసిపల్ కమిషనర్	: 9849905831
డీఎస్పీ	: 9440796209
నరసరావుపేట తహసీల్దార్	: 9849904024
నరసరావుపేట ఎంపీడీవో	:9849903369
ఆర్టీసీ డీఎం	: 9959225428
వ్యవసాయ అధికారి	: 8886614117
నీటి పారుదల శాఖ ఎస్ఈ	: 9490757900
పబ్లిక్ హెల్త్ ఈఈ	: 9849906229
పౌర సరఫరాల అధికారి	: 9701027286

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవి కాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం: ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య **సెల్ నెంబర్:** 9985411239

సినిమా గైడ్

ఈశ్వరమహల్	దువ్వాడ జగన్నాథం
విజేత	దర్శకుడు
చిత్రాలయ	నక్షత్రం
శారదాంబ	నిన్నుకోరి
రవికళామందిర్	ఫిదా
లక్ష్మీనరసింహ	గౌతమ్‌నంద

నరసరావుపేట

కూరగాయల ధరలు 1 కిలో రూపాయల్లో

టమోటా:45, బెండ:25, గోరుచిక్కుళ్లు:30, వంకాయలు:40, బీర:25, పచ్చిమిర్చి:50, క్యారెట్:80, బంగాళదుంప:25, దోస:20, దొండ: 25, క్యాబేజి:30, కాకర:40, బీట్‌రూట్:40, పెద్ద చిక్కుళ్లు:60, క్యాలీఫ్లవర్:50, కీరదోస:50, సొరకాయ(1):15, ముల్లక్కాయ(1):రూ.10

తల్లిపాలతో రోగ నిరోధక శక్తి

- సర్పంచ్ పొనుగోటి సాంబశివరావు

రొంపిచర్ల: తల్లిపాలలో రోగ నిరోధక శక్తి అధికంగా ఉంటుందని కొనకంచివారిపాలెం సర్పంచ్ పొనుగోటి సాంబశివరావు శుక్రవారం పేర్కొన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు తల్లిపాలే అత్యంత కీలకమన్నారు. ప్రతి గర్భిణి, బాలింత ఈ విషయాలను గమనించాలన్నారు. మాతా శిశు మరణాలను తగ్గించటానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. బిడ్డకు మొదటి వ్యాక్సిన్ తల్లిపాలే అన్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా అంగన్‌వాడీ కేంద్రాలలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నట్టు ఆయన తెలిపారు. శాశ్వత భవనాల నిర్మాణం, అన్న అమృత హస్తం పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ మరియకుమారి, అంగన్‌వాడీ వర్కర్ల కంది మళ్ళ అరుణ, విరిగినేని పద్మ, గర్భిణులు, బాలింతలు, తల్లులు పాల్గొన్నారు.



కొనకంచివారిపాలెంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో మాట్లాడుతున్న సర్పంచ్ పొనుగోటి సాంబశివరావు



కుంకలగుంటలో తల్లిపాల వారోత్సవాల్లో మాట్లాడుతున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నిర్మల కృష్ణమాల

నకరికల్లులో...

నకరికల్లు: తల్లి పాలు బిడ్డకు మొదటి టీకా అని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కే నిర్మల కృష్ణమాల అన్నారు. మండలంలోని కుంకలగుంటలోని ఎస్సీ కాలనీలోగల లలిత అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లి పాలలో అన్ని రకాల పోషకాలుంటాయని ఆమె అన్నారు. తల్లిపాల ప్రాముఖ్యతలను వివరించారు.

ఈ సమావేశంలో హెచ్‌వీ ఈ బాలజ్యోతి, ఏఎన్‌ఎం రాజేశ్వరి అంగన్‌వాడీ కార్యకర్తలు కే లలిత, ఎం కళావతి, ఏ రమాదేవి, డీ భారతీనాయుడు, జే విజయ, ఫి ఫణిరోహిణీ, పీ నవమ్మ, సీహెచ్ తిరుపతి లక్ష్మి, బీ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జగన్ ఓ ఉన్మాది: టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి కనపర్తి

గుంటూరు: నంద్యాల ఫలితాన్ని ముందే ఊహించిన వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహనరెడ్డి సహనం కోల్పోయి ఉన్మాదిలా మాట్లాడుతున్నాడని జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి కనపర్తి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. శుక్రవారం ఆయన గుంటూరులో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబును బహిరంగా కాల్చినా తప్పులేదనటం అతని సైకో ఆలోచనకు అద్దం పట్టినట్లుందని విమర్శించారు. జగన్ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేయాటనికి ప్రణాళికలు రూపొందిస్తున్నారని ప్రజలు ఇవ్వన్నీ గమనిస్తున్నారని నంద్యాల ఎన్నికల్లో ప్రజలు వైసీపీకి గట్టిగా బుద్ధి చెప్తారని కనపర్తి జోస్యం చెప్పారు.

21వ తేదీలోపు ఫసల్ బీమా చెల్లించండి: ఏవో

నకరికల్లు: బ్యాంకులో రుణం పొందని వరి సాగు చేసిన రైతులు ఈ నెల 21వ తేదీలోపు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద రూ.570లు ఎకరాకు చెల్లించవచ్చని వ్యవసాయాధికారి వెంకట్రామయ్య తెలిపారు. రైతులు సంబంధిత మొత్తాలకు ఏఐసీ ఆఫ్ ఇండియా లిమిటెడ్, హైదరాబాద్ పేరిట డీడీలు తీసి ఏవో కార్యాలయంలో అందజేయాలన్నారు. దరఖాస్తుతోపాటు పట్టాదారు పాస్ బుక్, సీవోసీ, ఆధార్, బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్ ప్రతులతోపాటు డీడీ జతచేయాలన్నారు.

చంద్రన్న బీమా క్లైమ్‌కు వారంలో పత్రాలు సమర్పించాలి

నకరికల్లు: చంద్రన్న బీమా క్లైమ్‌కు సంబంధించి వారం రోజుల్లో సంబంధిత పత్రాలన్నీ అందజేస్తే త్వరితగతిన పరిష్కరించబడతాయని వెలుగు ఏపీఎం జీ వాసుబాబు తెలిపారు. చంద్రన్న బీమాలో నమోదైన సభ్యులు మృతి చెందితే ఒక గంటలోపు కాల్‌సెంటర్‌కు సమాచారం అందించాలన్నారు. లబ్ధిదారుని నిర్ధారించుకున్న 24 గంటలలోపు తక్షణ ఆర్థికసాయం రూ.5 వేలు అందిస్తున్నట్లు తెలిపారు. బీమా క్లైమ్ కోరే వారు మృతి చెందిన వారి ఆధార్, దరఖాస్తుదారుని ఆధార్, నామినీ బ్యాంక్ ఖాతా పుస్తకం, మరణ ధృవపత్రం, ప్రమాద ఘటనల్లో ఎఫ్ఐఆర్ కాపీ ప్రతులు త్వరితగతిన అందజేయాలన్నారు.

ఎనిమిదో రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్షలు

నకరికల్లు: నకరికల్లులో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ఎనిమిదో రోజుకు చేరాయి. ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ వెంటనే ప్రభుత్వం ప్రారంభించాలని ఆ శాఖ మండల అధ్యక్షుడు గంటా అగస్టీన్ కోరారు. రాష్ట్రప్రభుత్వం అఖిల పక్షాన్ని కేంద్రం వద్దకు పంపాలన్నారు. ఎస్సీ వర్గీకరణ చేసి ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని కోరారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని న్యాయవాది జీ కన్నారావు డిమాండ్ చేశారు. రిలే నిరాహార దీక్షలో కండ్లగుంటకు చెందిన మురికిపూడి నాగేశ్వరరావు, మందా యర్రకోటి, కనుమూరి శాంశోను, దేవానందంలు పాల్గొన్నారు.

'కోడెలను విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదు'

నరసరావుపేట టౌన్: సభాపతిని విమర్శించే అర్హత వైసీపీ నాయకులకు లేదని, విలువలు లేని నాయకుల వద్ద ఉండలేకే బయటకు వచ్చామని రొంపిచర్ల ఎంపీపీ మొండితోక రామారావు అన్నారు. శుక్రవారం టీడీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పగలు కాంగ్రెస్, రాత్రి వైసీపీలో తిరుగుతూ కోట్లు సంపాదించుకున్న నాయకులు టీడీపీని, సభాపతిని విమర్శించటం సరికాదన్నారు. దళితుల ఓట్లతో గెలిచిన నాయకులు దళితులను గౌరవించే సంస్కృతి ఆ పార్టీలకు లేదన్నారు. ప్రొటోకాల్ పాటించటం లేదంటున్నారని, ప్రతి శిలాఫలకం మీద ఎమ్మెల్యే పేరు ఉందని, సభాపతి అందరినీ గౌరవించే వ్యక్తి అన్నారు. వైసీపీలో లేని గౌరవం టీడీపీలో తమకు దక్కిందన్నారు.

నరసరావుపేట ఎంపీపీ కొమ్మాలపాటి ప్రభాకరరావు మాట్లాడుతూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో సభాపతి నిలిపాడని, రూపురేఖలు మార్చారన్నారు. విమర్శలు చేసే వారు ఏ అభివృద్ధి పనుల్లో పాలు పంచుకోలేదన్నారు. వైసీపీ నాయకులు దళితులను కించపరిచే విధంగా మాట్లాడుతుంటే బయటకు వచ్చామన్నారు.

వైఎస్ జగన్మోహనరెడ్డిది ఉన్మాదం

వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహనరెడ్డి ఉన్మాదంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై మాట్లాడుతున్నాడని టీడీపీ నాయకులు కొల్లి ఆంజనేయులు, ఇమ్మడిశెట్టి కాశయ్య శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు. అధికారం కోసం హైదరాబాద్‌లో 400 మందిని ముస్లింలను పొట్టన బెట్టుకున్నారని, అదేవిధంగా 200 మంది తెలుగుదేశం కార్యకర్తలను హతమార్చారని ఆరోపించారు. టీడీపీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేర్చుకుంటూ వస్తోందని చెప్పారు. మంజునాథ కమిషన్ ద్వారా కాపులను బీసీల్లోకి చేర్చటం జరుగుతుందన్నారు.

జొన్నలగడ్డలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు



గ్రామస్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

నరసరావుపేట లీగల్: నరసరావుపేట ఫైర్ సిబ్బంది ఆధ్వర్యంలో మండలంలోని జొన్నలగడ్డలో శుక్రవారం అగ్ని ప్రమాదాలపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. గ్యాస్ ప్రమాదం, వరిగడ్డి వాములు తదితర ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధమైన చర్యలు తీసుకోవాలి?, ఏ విధమైన ముందు జాగ్రత్తలు పాటించాలి? తదితర వివరాలను సిబ్బంది వివిధ రకాల పరికరాలతో డెమో చేసి చూపించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎన్ యజ్ఞారెడ్డి, ఫైర్ సిబ్బంది సాంబశివరావు, ప్రసాదు, శ్రీరామమూర్తి, మస్తాన్, గ్రామస్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

గ్యాస్ ధర పెంపు సమంజసం కాదు: సీపీఐ నాయకులు

నరసరావుపేట టౌన్: ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను ప్రతి నెల నాలుగు రూపాయలు పెంచటం సమంజసం కాదని సీపీఐ ఏరియా కార్యదర్శి కాసా రాంబాబు శుక్రవారం డిమాండ్ చేశారు. గ్యాస్ సబ్సిడీని ఎత్తివేసే ఆలోచన మానుకోవాలని, డీలర్లు రూ.650 వసూలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం పేదల ఖాతాలో రూ.153 వేస్తుందని, దీనిని కూడా తీసివేస్తే పేద, మధ్య తరగతి ప్రజలు తీవ్రంగా నష్ట పోతారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ వంద రోజుల్లో నల్ల ధనాన్ని వెలికి తీస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారన్నారు.

'ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదింప చేయాలి'

నరసరావుపేట టౌన్: సీఎం చంద్రబాబు నాయుడు అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకువెళ్ళి ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేయాలని ఎమ్మార్పీఎస్ నరసరావుపేట ఇన్‌చార్జ్ బూదాల బాబూరావు డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని ఏంజల్ టాకీస్ సమీపంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ రిలే నిరాహార దీక్ష ఆరవ రోజుకు చేరుకుంది. దీక్షకు చైతన్య మాదిగ మహాశక్తి వ్యవస్థాపక అధ్యక్షుడు కుంపటి రవి, జిల్లా అధ్యక్షుడు కాల్వ చిన్న మద్దతు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వర్ల చిరంజీవి, డీ సురేష్, బీ సిద్ధు, వీ దావీదు, గోనుగుంట్ల భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన రూరల్ సీఐ

రొంపిచర్ల: స్థానిక పోలీసు స్టేషన్‌ను రూరల్ సీఐ ప్రభాకర్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. సాధారణ తనికీలలో భాగంగా వచ్చినట్టు పేర్కొన్నారు. మండలంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు.

నేడు ప్రకాష్ నగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేత

నరసరావుపేట: ప్రకాష్ నగర్‌లో విద్యుత్ లైన్‌ల పనుల నేపథ్యంలో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్టు ఏఈ మహేశ్వరరెడ్డి శుక్రవారం తెలిపారు. ఈ మార్పును వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

రెండో రోజూ కొనసాగిన పోలీసుల మాక్ డ్రిల్

నకరికల్లు: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు పోలీసు యంత్రాంగం శుక్రవారం రెండవ రోజు నకరికల్లులో వై జంక్షన్ వద్ద మాక్ డ్రిల్ నిర్వహించారు. జిల్లా రూరల్ ఎస్పీ వెంకట అప్పలనాయుడు ఆదేశాల మేరకు రెండవ రోజు వాహన చోదకులను చైతన్య వంతులు చేసే కార్యక్రమాన్ని నకరికల్లు ఎస్ఐ జీ అనీల్ కుమార్ తన సిబ్బందితో నిర్వహించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాల్సిన ఆవశ్యకతను తెలిపే విధంగా ప్రదర్శన నిర్వహించారు. వాస్తవంగా ప్రమాదం జరిగిందా? అన్న రీతిలో ఈ మాక్ డ్రిల్ సాగింది. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

హెచ్ఎం రత్నజ్యోతికి సన్మానం

నరసరావుపేట రూరల్: మండలంలోని అల్లూరివారిపాలెం హెచ్‌డబ్ల్యూ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న హెచ్ఎం మల్లవరపు రత్న జ్యోతికి శుక్రవారం ఘన సన్మానం జరిగింది. ఆమె రొంపిచర్ల పాఠశాలకు బదిలీ అయిన సందర్భంగా గ్రామస్థులు ఆమెను సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోలెపోగు కమల, జయరావు, పోలెపోగు సువార్త, విద్యా కమిటీ ఛైర్మన్ కే సువార్త, నాగేశ్వరరావు, మహంకాళయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు దుస్తుల పంపిణీ

నరసరావుపేట టౌన్: స్థానిక రజకవాడలోని అంగన్‌వాడీ కేంద్రంలో 17 మందికి రూ.5 వేలు విలువ చేసే దుస్తులను శుక్రవారం పంపిణీ చేశారు. గుగ్గిలం వరలక్ష్మి తన పుట్టిన రోజు సందర్భంగా ఈ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బత్తుల సాయి కుమారి, హెల్పర్ ఎస్ సునీత, కారంశెట్టి వీర నాగలక్ష్మి, చలవాది శేషారత్నం, రామరాజ్యం, కారంశెట్టి మహేంద్ర, భార్గవ్ లీల, హర్షిత తదితరులు పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్ నరసింహారెడ్డికి ఎమ్మెల్యే నివాళి

పొన్నూరుటౌన్: మామిళ్ళపల్లి మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి గ్రామాభివృద్ధికి చేసిన సేవలు ఎనలేనివని ఎమ్మెల్యే, సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని మామిళ్ళపల్లి గ్రామంలో శుక్రవారం నరసింహారెడ్డి భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే సందర్శించారు. నరసింహారెడ్డి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మాదల వెంకటేశ్వరరావు, టీడీపీ గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతాలు



పెదనందిపాడు : పూజల్లో మహిళలు



పొన్నూరు : వరలక్ష్మీ వ్రతాల్లో మహిళలు, అలంకరణలో మహాలక్ష్మీదేవి(అంతర్‌చిత్రంలో)

పెదనందిపాడు: స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ పూజలు నిర్వహించారు. అర్చకులు కందిభట్ల శ్రీనివాసశర్మ లలితా సహస్రనామం, లక్ష గాజులతో కుంకుమార్చన నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమాలను కమిటీ నిర్వాహకులు పర్యవేక్షించారు.

పొన్నూరు టౌన్: పవిత్ర శ్రావణ మాస వరలక్ష్మీ శుక్రవారాన్ని పురస్కరించుకొని శ్రీ మహాలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు జరిపారు. మండల పరిధిలోని చింతలపూడి గ్రామంలో సంతానవేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న శ్రీమహాలక్ష్మి అమ్మవారికి శ్రావణ శుక్రవారం పూజలు నిర్వహించారు. తెల్లవారుజామున అమ్మవారికి అభిషేకాలు నిర్వహించారు. రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. వేదికపై అమ్మవారి ఉత్సవ మూర్తిని ప్రతిష్ఠించి వరలక్ష్మీ వ్రతాలను భక్తి శ్రద్ధలతో మహిళలు ఆచరించారు. శ్రీకృష్ణ భక్త సమాజం ఆధ్వర్యంలో.. ఈ సామూహిక వరలక్ష్మీ పూజల్లో గ్రామానికి చెందిన మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ భార్య జ్యోతిర్మయి ఈ వ్రతాల్లో పాల్గొని పూజలు చేశారు. శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం, శ్రీతోటమ్మతల్లి, శ్రీకనకదుర్గాభవానీ, శ్రీసహస్రలింగేశ్వరస్వామి, శ్రీసాక్షిభావన్నాయణస్వామి ఆలయాల్లో శ్రావణ శుక్రవారం పూజలు జరిపారు. తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించారు.

రుద్రహోమం

ఏబీ పాలెం(పెదనందిపాడు): శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని అబ్బినేనిగుంటపాలెంలో అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం విశేష పూజలు జరిపారు. అర్చకులు ఆంజనేయశర్మ రుద్రహోమాన్ని, వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. ఈ పూజల్లో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమాలను కమిటీ నిర్వాహకులు పర్యవేక్షించారు.



అర్చకులకు హారాన్ని అందజేస్తున్న సీఏ కొత్తమాసు శ్రీనివాసరావు దంపతులు

కన్యకాపరమేశ్వరి ఆలయానికి రూ.1.10 లక్షల హారం బహూకరణ

పెదనందిపాడు: స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి గుంటూరు చార్టెడ్ అకౌంటెంట్ కొత్తమాసు శ్రీనివాసరావు, సుధారాణి భార్యాభర్తలు రూ. 1.10 లక్షల విలువ చేసే హారాన్ని అందించారు. తొలుత అర్చకులు కె.శ్రీనివాసశర్మ స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ

కాకుమాను: పాల ఉత్పత్తిదారుల సంక్షేమం కోసం సంగం డెయిరీ అనేక కార్యక్రమాల నిర్వహిస్తోందని సంస్థ డైరెక్టర్లు బాపూజీ, వెంకటసుబ్బయ్య అన్నారు. మండల పరిధి బీకే పాలెం, తెలగాయపాలెంలో శుక్రవారం బోనస్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాపూజీ, వెంకటసుబ్బయ్య మాట్లాడారు. పాడి గేదెలకు బీమా కల్పించామని అన్నారు. అలాగే రైతులకూ ఈ సౌకర్యాన్ని కల్పించామని, డెయిరీ ప్రజల మనసులను గెలుచుకుందని అన్నారు. పాల ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. గతంలో లీటరు పాలకు రూ. 2.50 బోనస్ ఇచ్చిందన్నారు. ప్రస్తుతం రూ. 3.50 ఇస్తోందన్నారు. బీకేపాలెంలో 63 మంది పాడి రైతులకు రూ. 1,72,600, తెలగాయపాలెంలో రూ. 2,11,770లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అప్పికట్ల ఎంసీసీ మేనేజర్ వీవీ.నాయుడు, రూట్ సూపర్‌వైజర్ ఆంజనేయులు, స్థానిక అధ్యక్షుడు బాబూరావు, శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న ఎంఆర్‌పీఎస్ నాయకులు

వర్గీకరణ సాధించేంత వరకూ పోరాడుతాం

పెదనందిపాడు: ఎస్సీ వర్గీకరణ సాధించేంత వరకూ పోరాడుతామని ఎంఆర్‌పీఎస్ నాయకులు అన్నారు. స్థానిక పాతబస్టాండ్ సెంటర్‌లో సంఘం నాయకులు చేపడుతున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 9వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వారు పార్లమెంట్‌లో తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి చట్టబద్ధత చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొండేపాటి వీరయ్య, పెదమస్తాను, ట్రైసర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కాపు రిజర్వేషన్లు కోరుతూ నిరసన

పొన్నూరుటౌన్: మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలో శుక్రవారం సర్పంచి శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాపులకు రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. విద్యార్థులు ప్లకార్డులను ప్రదర్శించి నిరసనను వ్యక్తం చేశారు. కాపు ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం నిరవధిక పాదయాత్రకు సంఘీభావంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలసి నిరసన తెలుపుతున్న కసుకర్రు సర్పంచి జక్కా శ్రీను

పట్టణాభివృద్ధికి దాసరి సోమయ్య సేవలు ఎనలేనివి

పొన్నూరుటౌన్: పట్టణాభివృద్ధిలో దాసరి సోమయ్య సేవలు ఎనలేనివని సీపీఐ పట్టణ కార్యదర్శి కీర్తి వెంకటేశ్వర్లు కొనియాడారు. పట్టణాభివృద్ధి కమిటీ మాజీ కార్యదర్శి, కమ్యూనిస్టు నాయకుడు దాసరి సోమయ్య వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడారు. దాసరి సోమయ్య చేసిన సేవలను గుర్తుకు తెచ్చుకున్నారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఆరేటి రామారావు, సీపీఐఎంఎల్ నాయకుడు గోగినేని పరశురామయ్య, వైసీపీ నాయకులు బొద్దులూరి రంగారావు, షేక్ నాజర్, తజ్ముల్‌బేగ్, ప్రజానాట్యమండలి నాయకులు దేవరకొండ శ్రీను, ఎన్.రమేష్, స్వప్నసుధ, సుగుణ పాల్గొన్నారు.

జగన్‌పై కేసు నమోదు చేయాలి

పొన్నూరుటౌన్: ముఖ్యమంత్రి చంద్రబాబుపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వైఎస్.జగన్‌పై తక్షణమే కేసు నమోదు చేయాలని టీడీపీ నియోకవర్గ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలో నిరసన తెలిపారు. ఐలాండ్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహం నుంచి కూరగాయల మార్కెట్, గాంధీబొమ్మ సెంటర్ గుండా పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ జరిగింది. నాయకులు జగన్‌కు వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేశారు. బాధ్యతయుతమైన ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన జగన్ నంద్యాల బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చిచంపినా తప్పులేదని ప్రకటించటం ఆయన ఫ్యాక్షన్ నైజాన్ని బహిర్గతం చేసిందన్నారు. అర్బన్ సీఐ కోదాటి కోటేశ్వరరావుకు నాయకులు బండారు వంశీకృష్ణ ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లక్ష్మీనారాయణచౌదరి, ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ ఆరె వరప్రసాద్‌రావు, పఠాన్ అహ్మద్‌ఖాన్, షేక్ బాజీసాహెబ్, షేక్ కరిముల్లా, ఏడుకొండలు, ఏఎంసీ వైస్‌చైర్మన్ బండ్లమూడి బాబూరావు పాల్గొన్నారు.

సినిమా గైడ్

శ్రీలక్ష్మి	గౌతమ్‌నంద
పీవీఎస్	శమంతకమణి
శ్రీనివాస	దువ్వాడ జగన్నాథం
సుబ్బరాయ	నక్షత్రం

సామూహిక వ్రతాలు



వట్టిచెరుకూరు : మండల కేంద్రం వట్టిచెరుకూరులోని శ్రీ గంగా భ్రమరాంభిక సమేత బ్రహ్మేశ్వర స్వామి ఆలయంలో శ్రవణ శుక్రవారం సందర్భంగా భక్తులు మంగళవారం లలితా సామూహిక వర లక్ష్మీ వ్రతాలు కనుల పండుగా జరుపుకున్నారని పుజారి కృష్ణస్వామి తెలిపారు. అలాగే మండలంలోని ముట్లూరు గ్రామంలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో పూజారి రమణ పర్యవేక్షణలోనూ వ్రతాలు జరిగాయి. అలాగే మండల పరిధిలోని అన్ని ఆలయాల్లోనూ వరలక్ష్మీ వ్రతాలు జరిపారు.

జీర్ణోద్ధరణ పూజల్లో ఎమ్మెల్యే

చేబ్రోలు: మండలంలోని కొత్తరెడ్డిపాలెంలో వేంచేసియున్న శ్రీభద్రావతీ సమేత భావనారుషీ స్వామివారి ఆలయ నిర్మాణ జీర్ణోద్ధరణ శంకుస్థాపనను శుక్రవారం చేశారు. స్వామివారి ఆలయం శిథిలావస్థకు చేరటంతో జీర్ణోద్ధరణకు, నూతన ఆలయ నిర్మాణ పూజా కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ పాల్గొన్నారు. బ్రహ్మర్షి జంధ్యాల వెంకట రామలింగేశ్వరస్వామి ఆధ్వర్యంలో చిలుకూరి మధుసూదనరావు, చిట్టిప్రోలు కేశవులు, రాపోలు వెంకటరాము, చిలుకూరి సూర్యనారాయణ, రావిరాల పుల్లారావుల ఆధ్వర్యంలో ఆలయ పునర్నిర్మాణ పనులకు పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నరసింహారెడ్డి మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం



మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి

పొన్నూరు: మామిళ్ళపల్లి మాజీ సర్పంచ్ చిర్రా లక్ష్మీనరసింహారెడ్డి (82) ఆకస్మిక మృతికి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ వైసీపీ ఇన్‌ఛార్జి రావి వెంకటరమణ శుక్రవారం సంతాపం తెలిపారు. మామిళ్ళపల్లిలోని ఆయన నివాస గృహంలోని మృతదేహం వద్ద పూలమాలలు ఉంచి, నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. నివాళులు అర్పించిన వారిలో మామిళ్ళపల్లి సర్పంచ్ లంకపోతు పద్మపిచ్చిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, వైసీపీ నాయకులు బొనిగల వేణుప్రసాద్, మందపాటి శేషగిరిరావు, డాక్టర్ ఎన్.రూత్‌రాణి, డాక్టర్ రవీంద్రనాథ్‌ఠాగూర్, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లు, డి.వాసుదేవరావు, కసుకర్రు సర్పంచి జక్కా శ్రీనివాస్, కౌన్సిలర్ బోయిన శివనాగరాజు ఉన్నారు.

ప్రత్తిపాడు వార్తలు

ఎంఆర్‌పీఎస్‌ నాయకుల అర్ధనగ్న ప్రదర్శన



అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న ఎంఆర్‌పీఎస్‌ కార్యకర్తలు

ప్రత్తిపాడు: పార్లమెంటు సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశ పెట్టాలని కోరుతూ ఎంఆర్‌పీఎస్‌ నాయకులు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శుక్రవారం నాటికి 11వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా నాయకులు అర్ధనగ్న ప్రదర్శన చేశారు. కార్యక్రమంలో వెల్లటూరి విశ్వేశ్వరరావు, కారసాల చిట్టిబాబు, ఎం అమరయ్య, దారా ముత్తయ్య, కారుమూరి అంకయ్య, కారసాల ప్రకాష్‌, కే ఏసు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్‌పై ప్రకటన చేయడం హర్షదాయకం



మాట్లాడుతున్న వైసీపీ ఆర్యవైశ్య నాయకులు

పొన్నూరు: వైసీపీ అధినేత వైఎస్‌.జగన్మోహన్‌రెడ్డి నంద్యాల ఉపఎన్నికల ప్రచార సభలో ఆర్యవైశ్యులకు కార్పొరేషన్‌ ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీపై ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, పొన్నూరు ఆర్యవైశ్య నేత నాగసూరి ప్రతాప్‌కుమార్‌ హర్షం ప్రకటించారు. శుక్రవారం పట్టణంలో ఆయన సమావేశంలో ప్రతాప్‌ కుమార్‌ మాట్లాడారు. నిరుపేద ఆర్యవైశ్యులకు తగిన ఆర్థిక సహాయాన్ని, స్వయం ఉపాధిని కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ సమన్వయకర్త రావి వెంకటరమణ పొన్నూరులో జరిగిన ప్లీనరీలో ఆర్యవైశ్య నాయకులు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదించి, జగన్మోహన్‌రెడ్డితో చర్చించారని అన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్‌ ఏర్పాటుపై జగన్‌ హామీ ఇవ్వగా పరోక్షంగా తనవంతు కృషిచేసిన ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో నాయకులు చేబ్రోలు ఆంజనేయులు, యామా వెంకటకృష్ణ, గ్రంధి రామచంద్రరావు, మెడతాటి నాగవెంకటసునీల్‌, జవ్వాజి వెంకటసుబ్బారావు, వేమలూరి వెంకటేశ్వరగుప్తా, జవ్వాజి సత్యనారాయణ, పులకణం గుప్తా, తాళ్ళూరి బ్రహ్మారావు, ఊటుకూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అదుపు తప్పిన స్కూల్‌ బస్సు



చేబ్రోలు: స్కూల్‌ బస్సు అదుపు తప్పి మురుగుకాల్వలోకి దూసుకు పోయింది. మండలంలోని సుద్దపల్లి గ్రామంలో శుక్రవారం గుంటూరుకు చెందిన ప్రైవేటు స్కూల్‌ బస్సు విద్యార్థులను పాఠశాలకు తీసుకువెళ్ళేందుకు గ్రామంలోకి వచ్చింది. బస్సు బ్రేకులు ఫెయిల్‌ అవటంతో మురుగుకాల్వలోకి దూసుకువెళ్లింది. దీంతో పెనుప్రమాదం తప్పింది.

అగ్ని ప్రమాదంలో పూరిగుడిసె దగ్ధం



అగ్ని ప్రమాదంలో కాలి బూడిదైన పూరిగుడిసె

పొన్నూరుటౌన్‌: మండల పరిధిలో పచ్చలతాడిపర్రు గ్రామంలో అగ్ని ప్రమాదంలో పూరిగుడిసె దగ్ధమైన సంఘటన శుక్రవారం జరిగింది. అగ్ని మాపక శాఖ అధికారుల కథనం ప్రకారం తాడిపర్రు గ్రామంలోని ఎస్‌.గోపాలరావుకు చెందిన పూరిగుడిసెలో ప్రమాదవశాత్తు గ్యాస్‌ లీకై మంటలు పూరిల్లుకు అంటుకున్నాయి. గృహోపకరణాలన్నీ బూడిదయ్యాయి. ప్రమాద సమాచారం తెలుసుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు హుటాహుటిన గ్రామానికి తరలివెళ్ళి మంటలను అదుపు చేశారు.

బస్టాండ్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం



ప్రయాణికులతో మాట్లాడుతున్న ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్రరావు, ఆర్‌ఎం శ్రీహరి

పెదనందిపాడు: ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండ్‌లో సౌకర్యాలను మెరుగుపరుస్తామని ఆర్టీసీ ఈడీ వెంకటేశ్వర్రరావు అన్నారు. శుక్రవారం రూటును, స్థానిక పాతబస్టాండ్‌ సెంటర్‌ బస్టాండ్‌ను పరిశీలించి ప్రయాణికుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. బస్టాండ్‌లో మరుగుదొడ్ల మరమ్మతులకు, సీసీ అప్రోచ్‌రోడ్డు నిర్మాణానికి రూ. 35 లక్షలు ప్రతిపాదనలు పంపినట్లు వివరించారు. చేబ్రోలు వద్ద వంతెన కూలిపోవటంతో బాపట్ల డిపో బస్సులను పెదనందిపాడు మీదుగా గుంటూరుకు పంపిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఆర్‌ఎం శ్రీహరి, డిప్యూటీ సీటీఎం వాణిశ్రీ, గుంటూరు-1, బాపట్ల డిపో మేనజర్లు మల్లికార్జునరెడ్డి, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ప్రత్తిపాడు: శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఉదయాన్నే మహిళలు పుణ్యస్నానాలు ఆచరించి, వరలక్ష్మీకి పూజలు చేశారు. స్థానిక పరమేశ్వరస్వామి ఆలయంలోనూ, శివాలయంలలోనూ భక్తులు పోటెత్తారు. మండలంలోని పలు దేవాలయాల్లోనూ పూజలు జరిపారు.



పరమేశ్వరస్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు

తల్లి పాలు అమృతం

పుసులూరు(పెదనందిపాడు): తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌ విజయరాణి అన్నారు. మండల పరిధిలోని పుసులూరు ఎస్సీకాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. తల్లులకు తల్లిపాల విశిష్టత గురించి తెలియజేశారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి బొంతగాని లక్ష్మీప్రసన్న, అంగన్‌ వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

చేబ్రోలు: మండలంలోని వేజండ్ల, కొత్తరెడ్డిపాలెం, వడ్లమూడి, శేకూరు, శలపాడు గ్రామాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్‌ సెక్టార్‌ సూపర్‌వైజర్లు గౌరిజవోలు ఉమా, శ్రీదేవి, సాయిలీల ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ నిర్వహించారు. గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. సీమాంతాలు చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు, ఆయాలు పాల్గొన్నారు.



గర్భిణులకు సీమంతాలు చేస్తున్న చిత్రం

ప్రపంచస్థాయిలో వ్యవసాయ ఉత్పత్తులుండాలనేది సీఎం యోచన

దుగ్గిరాల: రాష్ట్రంలో రైతులు పండించే వ్యవసాయ ఉత్పత్తులు ప్రపంచ స్థాయిలో ఉండాలనేది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యోచనని దుగ్గిరాల యార్డు చైర్మన్‌ వంగా సాంబిరెడ్డి అన్నారు. స్థానిక పసుపు మార్కెట్‌ యార్డులో పొలం పిలు స్తోంది కార్యక్రమంలో చైర్మన్‌ పాల్గొన్నారు. ఏవో సయ్యద్‌ అక్తర్‌హుస్సేన్‌ అధ్యక్షతన జరిగిన సమావేశంలో చైర్మన్‌ మాట్లాడుతూ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఎక్కువ మంది రైతులను భాగస్వాములను చేసి అవసరమైన సూచనలు చేస్తూ, రైతులతో చర్చ ద్వారా మంచి నాణ్యమైన దిగుబడులు సాధించేందుకు సమష్టి కృషి చేస్తూ ఉండాలని తెలిపారు. ఏడీఏ శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ, ఉత్పత్తి, ఉత్పాదక పెంచేందుకు రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంచుకోవాలన్నారు. మండలంలో 9,500 హెక్టార్ల విస్తీర్ణంలో 8,500 హెక్టార్లలో వరి వెద పద్ధతిలో సాగు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి ముందుచూపుతో జులైలోనే పశ్చిమ డెల్టాకు పట్టిసీమ ద్వారా నీరందించారని, నవంబరు నెలాఖరులోగా మొక్కజొన్న, మినుము వేసుకునే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలన్నారు. ఏవో అక్తర్‌ హుస్సేన్‌ ఎలుకల నివారణకు చర్యల గురించి రైతులకు వివరించారు. ఏఈవో బి.సౌజన్య, రమేష్‌, ఎంపీఈవోలు, రైతులు, బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

11న కబడ్డీ, వ్యాసరచన పోటీలు

కొల్లూరు : కబడ్డీ, వ్యాసరచన పోటీలు ఈ నెల 11వ తేదీన నిర్వహిస్తున్నట్లు గణేష్‌ మిత్ర మండలి వ్యవస్థాపకుడు దావులూరి శ్రీనివాసరావు శుక్రవారం తెలిపారు. జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలల 10వ తరగతి విద్యార్థులు పోటీల్లో పాల్గొనదలచుకుంటే 9వ తేదీన పేర్లు ఉన్నత పాఠశాల హెచ్‌ఎంలకు అందించాలని పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడేది శాస్త్రీయ దృక్పథమే

కాకుమాను: శాస్త్ర సాంకేతిక రంగం అభివృద్ధితో పాటు ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించటానికి పీఎం భార్గవ నిరంతరం కృషి చేశారని జన విజ్ఞాన వేదిక (జేవీవీ) రాష్ట్ర నాయకులు వెంకటేశ్వరరెడ్డి పేర్కొన్నారు. జేవీవీ ఆధ్వర్యంలో భార్గవ మృతికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజా జీవితంలో శాస్త్ర విజ్ఞానాన్ని ఉపయోగించబడుతున్న నేటి తరంలో మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎం భార్గవ సీసీఎంబీ, వ్యవస్థాపక డైరెక్టర్‌గా ప్రజల్లో శాస్త్రీయ ఆలోచన విస్తృతికి ఎంతగానో కృషి చేశారని, శాస్త్రవేత్తగా సామాన్య ప్రజల జీవితాల్లో శాస్త్ర విజ్ఞాన ఫలితాలు అందించేందుకు జీవితాంతం కృషి చేశారన్నారు. కార్యక్రమంలో ఝాన్సీరాణి, శ్రీనివాస్‌, కిషోర్‌బాబు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేవీవీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి

నదుల పరిరక్షణ అందరి భాద్యత: డాక్టర్ రాజేంద్రసింగ్

అమరావతి: జంతు జాలానికి ప్రాణాదారమైన జీవనదుల వాటి పరివాహక ప్రాంతాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన డాక్టర్ రాజేంద్రసింగ్ అన్నారు. శుక్రవారం తన బృందంతో కలసి మండల పరిధిలోని నదీ తీర గ్రామాలైన వైకుంఠపురం, అమరావతి, ధరణికోట, దిడుగు, మునగోడు గ్రామాలలో పర్యటించి కృష్ణానది తీరును పరిశీలించారు. కృష్ణానది పరిరక్షణ యాత్ర పేరిట నదీ తీర ప్రాంతాలను పరిశీలిచారు.

గతంలో ఉన్న ఉన్న కృష్ణానది ఇప్పుడు ఉన్న కృష్ణానది తీరును ఆయా గ్రామాలలోని పలువురిని అడిగి తెలుసుకున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల అందజేత

మొత్తం రూ.12.30 లక్షలు



భాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను అందిస్తున్న ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్

రేపల్లె: పేద ప్రజల ఆరోగ్యం, ఆర్థిక సమస్యలకు ఒకింత ఓదార్పును ఇచ్చి పేదలకు సహాయపడాలనే సహృదయంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సీఎం సహాయ నిధి కింద రూ.12.30 లక్షల నిధులను మంజూరు చేశారని ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన పార్టీ కార్యాలయంలో వివిధ కారణాలు వల్ల అనారోగ్యం, ప్రమాదాల్లో గాయపడిన వారికి చికిత్స నిమిత్తం సీఎం సహాయనిధి అందించారన్నారు. నిజాంపట్నం మండలంలో బి.సుబ్బారావుకు రూ.85 వేలు, నిజాంపట్నంకు చెందిన పి.తేజకు రూ.35 వేలు, రేపల్లె మండలం బేతపూడికి చెందిన ధర్మ ఆనందరావుకు రూ.లక్షా 86 వేలు, కామరాజుగడ్డకు చెందిన ఉయ్యూరు సీతమ్మకు రూ.40 వేలు, పట్టణానికి చెందిన షేక్ బాబావలికి రూ.35 వేలు, సజ్జా లక్ష్మీసామ్రాజ్యానికి రూ.25 వేలు, పులిగడ్డ బాలదుర్గాదేవికి రూ.20 వేలు, కె.నరసింహారావుకు రూ.65 వేలు, చాట్రగడ్డకు చెందిన రమణమ్మకు రూ.65 వేలు, అరవపల్లికి చెందిన పి.దుర్గారావుకు రూ.లక్ష, ఆరుంబాకకు చెందిన పి.ప్రభాకరరావుకు రూ.లక్ష, చెరుకుపల్లికి చెందిన గూడపాటి ఎస్.హనుమాన్‌బాబుకి రూ.30 వేలు, కె.రాఘవేంద్రరెడ్డికి రూ.50 వేలు అందించటం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఎంసీ ఛైర్మన్ పంతాని మురళీధరరావు, తెదేపా నాయకులు మల్లవోలు చలమయ్య, గూడపాటి శ్రీనివాసరావు, కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందిస్తున్న పట్టణ ఆదర్శ వేదిక కన్వీనరు యడ్లపల్లి కిషోర్‌బాబు

బాలికల గురుకుల పాఠశాల

నూతన భవనాన్ని ప్రారంభించాలి

మున్సిపల్ కమిషనర్‌కు కిషోర్‌బాబు వినతి

రేపల్లె: నూతనంగా నిర్మించిన సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల భవనాన్ని వెంటనే ప్రారంభించాలని ఆదర్శ వేదిక కన్వీనరు యడ్లపల్లి కిషోర్‌బాబు కోరారు. శుక్రవారం మున్సిపల్ కమిషనర్ మారుతీ దివాకర్‌కు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 సంవత్సరంలో 13 కోట్ల రూపాయలతో వెనుకబడిన విద్యార్థుల కోసం పట్టణంలోని రెండో వార్డులో నూతన భవన నిర్మాణం ప్రారంభించి 2016లో పూర్తి చేశారన్నారు. భవనాన్ని నిర్మించి సంవత్సర కాలం అవుతున్నా నేటికీ ప్రారంభించకపోవడం విద్యార్థినులు చాలీచాలనీ అరకొర వసతులతో ఉన్న భవనంలో విద్యను అభ్యసిస్తున్నారన్నారు. అన్ని హంగులతో ఏర్పాటు చేసిన నూతన భవనాన్ని త్వరితగతిన ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈవిషయమై కమిషనర్ మారుతీదివాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ దృష్టికి సమస్యను తీసుకెళ్లి నూతన భవనాన్ని ప్రారంభించేలా చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఆదర్శ వేదిక నాయకులు ఎస్కే మస్తాన్, ఎన్.సాయికృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ఈయూ అధ్యక్షుడు మనోజ్ కుమార్

రేపల్లె: గ్యారేజిలో కార్మికుల పట్ల ఏఎంఎఫ్ పక్షపాత వైఖరిని మానుకోవాలని ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు మనోజ్‌కుమార్ అన్నారు. శుక్రవారం రేపల్లె ఆర్టీసీ డిపో ఆవరణలో రెండో రోజు గేటు ధర్నా నిర్వహించారు. యాజమాన్యం సమస్యలపై స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.

కంప్యూటర్ సిస్టమ్స్, ప్రింటర్‌లు పనిచేయడంలేదని, డిశ్చార్జ్ ఏడీసీని ఏర్పాటు చేయాలని, సమాచారం కేంద్రం వద్ద కాంట్రాక్టు సిబ్బంది నియమించాలని, బస్సుల కండిషన్‌ను మెరుగుపర్చాలని కోరారు.

డ్రైవర్లు, కండక్టర్లు రూట్ చార్టులు వేసే సందర్భంలో రోజుకో సమస్య వస్తోందని పేర్కొన్నారు. పాత పద్ధతి ప్రకారమే చార్టును అమలు చేయాలని తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ కార్యదర్శి పి.కమలాకరరావు, గ్యారేజి సెక్రటరీ వీవీ నారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, నాగలక్ష్మి, ఎన్‌వీ రావు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించాలి

లాంఫాం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త శ్రీనివాసరావు

రేపల్లె: కాంప్లెక్స్ ఎరువుల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి ఎరువుల వినియోగం పద్ధతులను అవలంభించాలని, తద్వారా నాణ్యమైన దిగుబడులను సాధించుకోవచ్చునని గుంటూరు లాంఫాం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల రైతాంగానికి ఆత్మ ఆధ్వర్యంలో ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో నాణ్యమైన దిగుబడులు సాధించేవిధంగా వ్యవసాయ శాఖ కృషి చేస్తుందన్నారు. గతంలో ఎన్నడూలేని విధంగా పట్టిసీమ నీరు డెల్టా ప్రాంతానికి నెల రోజులు ముందుగా రావటంతో రైతులు సంతోషంగా ఉన్నారన్నారు. నారుమడులు ముందుగానే పోసుకొని నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. భూసారాన్ని పెంచేవిధంగా ప్రతి సంవత్సరం ఖరీఫ్ సీజన్‌కు ముందు జింకు, జిప్సంను తప్పనిసరిగా వాడుకోవాలని సూచించారు. ప్రభుత్వం వందశాతం రాయితీపై వీటిని అందిస్తోందన్నారు. ఈ సంవత్సరం ఎరువుల వాడకం తగ్గించుకొంటూ వెళితే వచ్చే సంవత్సరానికి భూసారం పెరిగి ఎక్కువ దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ఖరీఫ్ అనంతరం రెండో పంటగా మినుము, పెసర, మొక్కజొన్న, జొన్న పంటలు బాగా పండి దిగుబడి వచ్చేందుకు వాతావరణం అనుకూలంగా ఉందన్నారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ శాఖ అధికారుల సూచనలమేరకు పంటలను పండించుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో ఫార్మా ట్రైనింగ్ సెంటరు డిప్యూటీ డైరెక్టర్ ఎన్.శివకుమారి, మార్కెట్ యార్డు ఛైర్మన్ వేములపల్లి సుబ్బారావు, వ్యవసాయ శాఖ ఏడీఏ వెంకటేశ్వరరావు, ఏవోలు అంజిరెడ్డి, వాగోలు బుష్, డి.ఆదాం బాబు, వేణుగోపాల్, విజయరాజు, శ్రీనివాసరావు, దుర్గాభవాని, సిబ్బంది పాల్గొన్నారు.



రైతులకు అవగాహన సదస్సులో మాట్లాడుతున్న గుంటూరు లాంఫాం ప్రిన్సిపాల్ శాస్త్రవేత్త శ్రీనివాసరావు



ప్రత్యేక అలంకారంలో బూరగలమ్మ, కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో కుంకుమ పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఘనంగా శ్రావణ వరలక్ష్మి వ్రతాలు

రేపల్లె: శ్రావణమాసం వరలక్ష్మి వ్రతాలను పురస్కరించుకొని స్థానిక కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో, బూరగలమ్మతల్లి దేవాలయంలో, రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. శుక్రవారం వరలక్ష్మి వ్రతం కావడంతో పట్టణంలోని రామకోటిపేట శివాలయం, ఇసుకపల్లి చెన్నమల్లేశ్వర స్వామి దేవస్థానం, పాతపట్టణంలోని వేణుగోపాలస్వామి దేవాలయం, శ్రీఉమామహేశ్వర స్వామి దేవాలయాల్లోని లక్ష్మీదేవికి లలిత సహస్రనామ పారాయణం, కుంకుమ పూజలు చేశారు. తెల్లవారుఝామునే భక్తులు అమ్మవార్లకు అభిషేకాలు, కుంకుమ పూజలు, అర్చనలు నిర్వహించి మొక్కుబడులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

ఘనంగా వరలక్ష్మి పూజలు

చెరుకుపల్లి: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని భక్తులు ఘనంగా వరలక్ష్మి దేవికి పూజలు నిర్వహించారు. భక్తులు తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక బాలత్రిపుర సుందరి సమేత బాలకోటేశ్వరస్వామి ఆలయం, గుళ్లపల్లిలో ఉన్న గంగాంభిక సమేత ఆనందేశ్వరస్వామి ఆలయం, కనగాల పృద్వీశ్వరస్వామి ఆలయం, నడింపల్లి బాలకోటేశ్వరస్వామి ఆలయం, రాంబొట్లవారిపాలెం శివాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా మహిళలు వరలక్ష్మి వ్రతాలు, పూజలు చేసి అమ్మవారికి చీర, సారె సమర్పించారు.

రెంటపాళ్ళ, గోగులపాడులో నేడు స్పీకర్ పర్యటన

సత్తెనపల్లిరూరల్: మండలంలోని రెంటపాళ్ళ, గోగులపాడు గ్రామాల్లో శాసనసభ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాద రావు శనివారం సాయంత్రం 4 గంటలకు పర్యటిస్తారని టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రరావు శుక్ర వారం తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

● శ్రావణ మాసం

రెండో శుక్రవారం సందర్భంగా..



అలంకరణలో పార్వతి, కన్యకాపరమేశ్వరి అమ్మవార్లు



వరలక్ష్మీ వ్రతంలో మహిళలు

గుడిపూడి (సత్తెనపల్లిరూరల్): మండలంలోని గుడిపూడిలో వేంచేసిన ఉన్న గంగా పార్వతి సమేత సోమేశ్వరస్వామి దేవస్థానంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మామిళ్ళపల్లి గణపతిశర్మ ఆధ్వర్యంలో వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. పాడిపంటలతో గ్రామాలు వర్ధిల్లాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని కోరుతూ 54 మంది మహిళలతో మహన్యాసపూర్వక రుద్రాభిషేకాన్ని, వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయంలో పూజలు, అభిషేకాలు జరిగాయి. భక్తులు దేవతామూర్తులను దర్శించుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ముప్పాళ్ళ: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకొని వరలక్ష్మీ వ్రతం సందర్భంగా శుక్రవారం మండలంలోని దేవాలయాల్లో మహిళలు, భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ముప్పాళ్ళలోని పార్వతి సమేత రామలింగేశ్వరస్వామి, అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయంలో, చాగంటివారిపాలెంలోని జగన్నాథస్వామి ఆలయంలో కుంకుమార్చన, క్షీరాభిషేకం చేశారు. భక్తులు మొక్కులను తీర్చుకున్నారు. అన్ని గ్రామాల్లోనూ తెల్లవారుజాము నుంచే ఆలయాలకు చేరుకొని భక్తులు, మహిళలు పూజల్లో పాల్గొన్నారు.

సత్తెనపల్లి : పట్టణంలోని పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.



ఎరువుల విక్రయకేంద్రంలో ఈ-పోస్ యంత్రాన్ని పరిశీలిస్తున్న ఏడీఏ సీహెచ్ రవికుమార్

సబ్ -డివిజన్‌లో మినీ భూసార పరీక్షా కేంద్రాలు : ఏడీఏ

సత్తెనపల్లిరూరల్: సబ్-డివిజన్ పరిధిలోని సత్తెనపల్లి, ముప్పాళ్ళ, మేడికొండూరు, ఫిరంగిపురం, పెదకూరపాడు మండలాల్లో మినీ భూసార పరీక్షా కేంద్రాలు (సాయిల్‌టెస్ట్ మినీ ల్యాబ్‌లు) ఏర్పాటు చేస్తున్నట్లు ఏడీఏ సీహెచ్ రవికుమార్ తెలిపారు. వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలోని జీడీసీఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఎరువుల విక్రయ కేంద్రంలో శనివారం మినీ భూసార పరీక్షా కేంద్రం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. శిక్షణ పొందిన ఏవో, ఏఈవోలు ఈ పరీక్షా కేంద్రంలోకి వచ్చిన మట్టి శాంపిల్స్‌లో నత్రజని, భాస్వరం, పొటాష్, జింక్, బోరాన్, మ్యాంగనీస్‌ను విశ్లేషణ చేస్తారన్నారు. ప్రతీ రోజూ 100 శాంపిల్స్‌ను పరీక్ష చేసే సామర్థం ల్యాబ్‌లో ఉందన్నారు. సబ్ - డివిజన్ పరిధిలోని మండలాల రైతులకు 75శాతం సబ్సిడీపై కందులు, మినుములు, పెసలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు.

● **ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలి**

పంటలను ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని రైతులకు ఏడీఏ సూచించారు. అంతేకాక కౌలురైతులు ఎల్ఈసీ కార్డులు తీసుకోవాలని, ప్రతి రైతూ తప్పనిసరిగా సాగు ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నారు. సత్తెనపల్లి సబ్-డివిజన్ పరిధిలో 3,500 ఎల్ఈసీ కార్డులు, 3,200 సాగు పత్రాలు అందించినట్లు చెప్పారు. ఈనెల 1 నుంచి ఈ-పోస్ ద్వారానే ఎరువుల విక్రయాలు జరుగుతున్నాయన్నారు. తొలుత ఎరువుల విక్రయకేంద్రంలోని ఈ-పోస్ యంత్రాన్ని, రికార్డులను పరిశీలించారు. ఏవో నరేంద్రబాబు, ఆత్మ బీటీఎం ఏసోబు, ఏఈవో అహ్మద్ ఉన్నారు.

తల్లిపాలు శ్రేష్టమైనవి

ముప్పాళ్ళ:తల్లిపాలు ఎంతో శ్రేష్టమైనవని ప్రసవం జరిగిన గంటలోపు బిడ్డలకు ముర్రు పాలను పట్టించాలని రాజుపాలెం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఏసీడీపీవో ఆర్ ఇందిరా అన్నారు. మండలంలోని తొండపి, ఇరుకుపాలెం గ్రామాల్లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు, కిశోర బాలికలకు అవగాహన కార్యక్రమంలో ఇందిరా మాట్లాడారు. 6 నెలల పాటు బిడ్డకు తల్లి, పాలు తాగించాలని, ఆ తర్వాత వాటితోపాటు పౌష్టికాహారాన్ని అందించాలన్నారు. పిల్లలకు వ్యాధులు సోకకుండా ఎప్పటికప్పుడూ వ్యాక్సిన్‌ను వేయించాలని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పీటర్ డానియేన్, హెల్త్ విజిటర్ సరోజినిదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అనంతలక్ష్మీ, అంగన్‌వాడీలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఏసీడీపీవో ఇందిరా

జగన్ వ్యాఖ్యలకు ఖండన



విలేకరులతో మాట్లాడుతున్న టీడీపీ మండల నేతలు

సత్తెనపల్లి రూరల్: అహర్నిశలు కష్టపడుతున్న సీఎం చంద్రబాబుపై నంద్యాల సభలో ప్రతిపక్ష నేత జగన్ చేసిన అభ్యంతరకర వ్యాఖ్యలను టీడీపీ మండల నేతలు ఖండించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడారు. నంద్యాల బహిరంగ సభలో చంద్రబాబును నడిరోడ్డుపై కాల్చినా తప్పు లేదని జగన్ చెప్పడం, ప్రతిపక్ష నాయకుడి హోదాలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని ఆయన విచక్షణకే వదలివేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి, రాజధాని నిర్మాణానికి అహర్నిశలూ కష్టపడుతున్న సీఎంపై జగన్ మాట్లాడిన తీరును ప్రజలు గమనిస్తున్నారన్నారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు మక్కపాటి రామచంద్రావు, పార్టీ జిల్లా కార్యదర్శి కోమటినేని శ్రీనివాసరావు, పార్టీ నేతలు ఆళ్ళ సాంబయ్య, సయ్యద్ పెదకరిముల్లా, బండారుపల్లి నరసింహారావు, బలుసుపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సత్తెనపల్లిరూరల్:నూతన రాష్ట్రానికి మార్గదర్శిగా ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబుపై జగన్ చేసిన వ్యాఖ్యలు దారుణమని మాజీ టీడీపీ మండల అధ్యక్షుడు కోయ లక్ష్మయ్య, పార్టీ నేతలు గంగూరు వెంకటరావు, కోట వీరాంజనేయులు, సయ్యద్ చిన్న కరిముల్లా శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



చైనా వస్తువులను నిషేధించాలని, భారత భూభాగంలో ఉన్న చైనా భద్రతా దళాలు వెనక్కు వెళ్ళాలని శుక్రవారం న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధుల బహిష్కణ గావించారు. పట్టణంలో ప్రదర్శన చేశారు. గడియారస్థంభం సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. చైనా వస్తువులను దగ్ధం చేశారు. కార్యక్రమంలో కొల్లా వెంకటేశ్వర్లు, దివ్వెల శ్రీనివాసరావు, జొన్నలగడ్డ విజయకుమార్, నలబోతు వెంకటేశ్వర్లు, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

-సత్తెనపల్లి

హెచ్‌ఎం సాంబశివరావు సేవలు ప్రశంసనీయం

కట్టావారిపాలెం(సత్తెనపల్లిరూరల్): హెచ్‌ఏంసాంబశివరావు సేవలు ప్రశంసనీయమని గ్రామస్థులు కొనియాడారు. మండలంలోని కట్టావారిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 8 సంవత్సరాలపాటు హెచ్‌ఎంగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న సాంబశివరావుకు శుక్రవారం పౌర సన్మానం నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేందుకూ తోడ్పాటు అందించారన్నారు. హెచ్‌ఎం సాంబశివరావును, ఎస్సీ కాలనీలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ బదిలీపై వెళుతున్న వాత్సల్యనూశాలువలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందించారు. పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గోపాలమిత్రలకు జీతాలు పెంచాలి

సత్తెనపల్లి: చాలీచాలని జీతాలతో ఇబ్బందులు పడుతున్న గోపాలమిత్రలకు ప్రభుత్వం జీతాలు పెంచాలని ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు పి ప్రభాకర్ అన్నారు. సత్తెనపల్లి ప్రాంతీయ సమావేశం శుక్రవారం ఎన్‌జీవో హోంలో జరిగింది. ఈ సమావేశంలో ప్రభాకర్ మాట్లాడారు. పెంచిన పని భారానికి అనుగుణంగా తగిన ప్రతిఫలం గోపాలమిత్రులకు అందటం లేదన్నారు. మూడేళ్ల నుంచి గోపాలమిత్రలకు ఇచ్చే దూడల ప్రోత్సాహకాలనూ నిలిపివేశారని ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సాంబశివరావు, బి కోటేశ్వరరావు, పలు మండలాల గోపాలమిత్రలు పాల్గొన్నారు.

తట్టు, రుబెల్లా వ్యాక్సినేషన్

పట్టణంలోని నారాయణ పాఠశాలలో తట్టు, రుబెల్లా టీకాను శుక్రవారం పీపీయూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో డాక్టర్ రమాదేవి, పాఠశాల డీన్ నరసింహారెడ్డి, ప్రిన్సిపాల్ సుబాని, ఏవో నరసింహారావు పాల్గొన్నారు.

- సత్తెనపల్లి

సినిమా గైడ్

శ్రీలక్ష్మీ టాకీస్	గౌతమ్‌నంద
ఈశ్వరసాయి	నిన్నుకోరి
సాయికృష్ణ	ఫిదా
నాజ్(పేరేచర్ల)	గౌతమ్‌నంద

చిత్ర సమాచారం

జీవో 279ను రద్దు చేయాలి



జీవో 279ను రద్దు చేయాలని కోరుతూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ సత్తెనపల్లి శాఖ ఆధ్వర్యంలో ఆ కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు శుక్రవారం నోటికి నల్లబ్యాడ్జీలు కట్టుకొని నిరసన ప్రదర్శన చేశారు. మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి ప్రారంభమైన ప్రదర్శన పట్టణంలోని తాలూకా సెంటర్, పాత బస్టాండ్ సెంటర్‌మీదుగా తిరిగి పురపాలక సంఘ కార్యాలయానికి చేరుకుంది. కార్యక్రమంలో మేడి సత్యవతి, సిహెచ్ వెంకయ్య, మరియమ్మ, మార్తమ్మ, సువార్త, సైదులు, లక్ష్మయ్య, బాల కోటయ్య, కొండా తదితరులు పాల్గొన్నారు. - సత్తెనపల్లి

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన



పట్టణంలోని హోలీ ఫ్యామిలీ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో విద్యార్థులకు శుక్రవారం అగ్నిమాపక సిబ్బంది ఆ ప్రమాదాలు జరిగితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. ఇవీ జరగకుండా తీసుకోవాల్సిన చర్యలను, ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని కాపాడే విధానాన్ని ఇన్‌ఛార్జి అగ్నిమాపక అధికారి రామకృష్ణారావు వివరించారు. కార్యక్రమంలో సిస్టర్ మేరీ శారదా, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

- సత్తెనపల్లి

పరిశుభ్రత, వ్యాధులపై అప్రమత్తత అవసరం



సత్తెనపల్లి రూరల్ : వారోత్సవ ర్యాలీలో స్వాస్థ్య విద్యావాహినీ బృందం



ఇరుకుపాలెం : విద్యావాహినిలో భాగంగా ఇరుకుపాలెంలో బాలింతను విచారిస్తున్న వైద్య విద్యార్థులు

భీమవరం(సత్తెనపల్లిరూరల్): వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ఎంబీబీఎస్ విద్యార్థులు సూచించారు. మండలంలోని భీమవరంలో శుక్రవారం స్వాస్థ్య విద్యావాహినీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా గుంటూరు మెడికల్ కళాశాల ఎంబీబీఎస్ విదార్థులు గ్రామంలోని గృహాలను సందర్శించి, ప్రజలకు ఆరోగ్య అంశాలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎంబీబీఎస్ విద్యార్థి అలేఖ్యసాయి, హెల్త్ సూపర్‌వైజర్ రాణి, ఏఎన్ఎం రామలక్ష్మీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

● బీసీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల్లో పాల్గొన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని గర్భిణులకు, బాలింతలకు సూచించారు. ర్యాలీలో పాల్గొన్నారు.

ఇరుకుపాలెంలోనూ

ముప్పాళ్ళ: స్వాస్థ్య విద్యావాహినీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఇరుకుపాలెం గ్రామంలో శుక్రవారం వైద్య విద్యార్థులు పర్యటించారు. గ్రామంలోని అన్ని వీధులనూ పరిశీలించి, పారిశుధ్య విధానాన్ని నమోదు చేసుకున్నారు. గర్భిణులను, బాలింతలను కలిసి వారికి సేవలు, పథకాలు అందున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ పీటర్ డానియేన్, విజిటర్ జి సరోజినీ దేవి ఉన్నారు.

లైంగిక వేధింపులు అరికట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న సంఘ రాష్ట్ర కన్వీనర్ కె ధనలక్ష్మీ

సత్తెనపల్లి: మహిళలపై పనిచేసే ప్రదేశాల్లో లైంగిక వేధింపులు అరికట్టాలని శ్రామిక మహిళా రాష్ట్ర కన్వీనర్ ధనలక్ష్మీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శ్రామిక మహిళా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ధనలక్ష్మీ మాట్లాడారు. పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక కమిటీలు ఏర్పాటు చేయాలన్నారు. మహిళలకు ప్రభుత్వాలు రక్షణ చర్యలు కల్పించాలన్నారు. సదస్సులో వంగిపురపు చంద్రకళ, గుంటూరు మల్లేశ్వరి, శ్రీదేవి, సీతామహాలక్ష్మీ, భ్రమరాంబ, శివకుమారి, శోభారాణి, చిన్నమ్మాయి, ఆంజనేయులు నాయక్, పెండ్యాల మహేష్, మస్తాన్‌వలి, ధరణికోట విమల, గుంటుపల్లి రజని పాల్గొన్నారు.

సభా ప్రాంగణం పరిశీలన

సత్తెనపల్లి: రహదారులు, భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు వివిధ అభివృద్ధి పనులకు శనివారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావుతో కలిసి శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో ఆ ప్రదేశాలను టీడీపీ నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడెల శివరాం, మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఆర్అండ్‌బీ గెస్ట్ హౌస్‌ను, నూతన భవన నిర్మాణానికి, తహసీల్దార్ కార్యాలయాన్ని, సబ్-రిజిస్టర్ నూతన భవన నిర్మాణాలకు మంత్రి శంకుస్థాపన చేస్తారని శివరాం తెలిపారు. అనంతరం మార్కెట్ యార్డులో జరిగే బహిరంగ సభ ప్రదేశాన్ని ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు తహసీల్దార్ శంకరబాబు, కంభాల వెంకటేశ్వరరావు, మస్తాన్‌వలి, పెదకరిముల్లా, ఏడుకొండలు, గద్దె రాఘవ, తొరటి వెంకటరావు ఉన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ముప్పాళ్ళ: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి, టీడీపీ ప్రభుత్వం మాదిగలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి అశోక్ అన్నారు. ముప్పాళ్ళలో ఎస్సీ వర్గీకరణ కోసం ఆ సంఘం నాయకులు శుక్రవారం రిలే నిరాహారదీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలుకు అసెంబ్లీలో తీర్మానం చేసి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు అధ్యక్షతన అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్ళాలని డిమాండ్ చేశారు. రిలే నిరాహారదీక్షలో కందుల బాబూరావు, కె రమేష్, కె వీరాస్వామి, ఎం బుజ్జీ, ఎం.ఉదయ్‌కిరణ్, శ్యాంబాబు పాల్గొన్నారు.

జగన్‌కు ప్రజలే బుద్ధి చెబుతారు

సత్తెనపల్లి: ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ తన స్థాయికి తగ్గట్టుగా వ్యవహరించాలని, అవాకులు, చవాకులు మాట్లాడితే సహించేది లేదని, ముఖ్యమంత్రిపై ఉద్దేశపూర్వకంగా వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి, టీడీపీ నేతలు అన్నారు. శుక్రవారం స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నంద్యాల బహిరంగ సభలో జగన్ చేసిన వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునేలా ఉన్నాయన్నారు. జగన్‌ను రాష్ట్రం నుంచి బహిష్కరించాలన్నారు. ముఖ్యమంత్రిపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. నంద్యాలలో పార్టీ గెలుపు ఖాయమన్నారు. సమావేశంలో సయ్యద్ పెదకరిముల్లా, మస్తాన్‌వలి, కంభాల వెంకటేశ్వరరావు, జి శ్రీనివాసరావు, ఎల్ రవి, చిన్న శ్రీను, జిలాని, ఏడుకొండలు, విక్టర్, జాన్‌బాబు, రామనాటి రామచంద్రరావు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ యెల్లినేడి రామస్వామి

మక్కెన అచ్చయ్య, మరికొందరిపై కేసు

సత్తెనపల్లి: ప్రగతి విద్యా సంస్థల ఛైర్మన్ మక్కెన అచ్చయ్య, మరో 7 గురిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ పోలీసులు శుక్రవారం తెలిపారు. ప్రగతి ఎడ్యుకేషనల్ సొసైటీకి సంబంధించిన యెల్లినేడి కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు."సొసైటీలో సభ్యులకు తెలియకుండా, సొసైటీలో సభ్యులుగా ఉన్న సూర్యదేవర శ్రీనివాసరావు, మాధవిలతలను తొలగించినట్లుగా అచ్చయ్య, మరికొందరు తప్పుడు రికార్డు తయారు చేయించారు. సొసైటీలో సభ్యులకు తెలియకుండా ఫోర్జరీ సంతకాలు చేసి కొత్తవారిని సభ్యులుగా చేర్చుకున్నారు. మినిట్స్ బుక్‌లోనూ కొత్త సభ్యులను చేర్చి, ప్రగతి ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అమరావతి పాఠశాలను స్వాధీనం చేసుకొనేందుకు తమను అచ్చయ్య, మరికొందరు బెదిరించారు అని" కోటేశ్వరరావు ఫిర్యాదులో పేర్కొన్నారు. కోటేశ్వరరావు ఫిర్యాదు మేరకు కేసును దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



సత్తెనపల్లి: టీడీపీ పట్టణ కార్యదర్శి షేక్ మస్తాన్‌వలి సోదరుడు చిన్న మస్తాన్‌వలి కుమారుడు షేక్ ఫారూక్ వివాహానికి శుక్రవారం టీడీపీ నియోజకవర్గ యువనేత డాక్టర్ కోడె ల శివరాం, మున్సిపల్ ఛైర్మన్ రామస్వామి, పలువురు నాయకులు, కార్యకర్తలు వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.

అంగన్ వాడీ కేంద్రం పరిశీలన

మండలంలోని మాదల బీసీ కాలనీలో నిర్మాణంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ అజయ్ కుమార్ పరిశీలించారు. అంగన్‌వాడీ భవన నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సూచించారు. ఆయన వెంట వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు ఉన్నారు. - ముప్పాళ్ళ

హ్యాపీ సండేకు ప్రతి ఒక్కరూ హాజరుకావాలి: కమిషనర్ రవీంద్ర

వినుకొండ: స్థానిక జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం హ్యాపీ సండే నిర్వహిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ రవీంద్ర తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా హాజరవుతారని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్, వార్డు కౌన్సెలర్లు, ప్యానల్ చైర్మన్‌లు, మున్సిపల్ సిబ్బంది తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.



గోనుగుంట్లవారిపాలెం ప్రధానరహదారి పక్కన చేతికందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్

ప్రమాదపుటంచున
విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

పట్టించుకోని విద్యుత్ అధికారులు ● భయాందోళనలో ప్రజలు

వినుకొండ రూరల్: మండలంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదభరితంగా ఉన్నాయి. సమస్యను విద్యుత్ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోనుగుంట్లవారిపాలెం ఎస్సీ కాలనీలో ప్రధాన రహదారి పక్కనే చేతి కందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఉంది. నడిగడ్డ ఎస్సీ కాలనీలో ఓ ఇంటిమీదకు ట్రాన్స్‌ఫార్మర్ ఆనుకుని ఉండటంతో, ఎర్త్ వస్తున్నట్టు సదరు ఇంటి యజమాని అధికారులకు మొరపెట్టుకున్నా ప్రయోజనం లేకుండా ఉంది. గుంటూరు-కర్నూలు జాతీయరహదారి పక్కన నాగిరెడ్డిపల్లి దగ్గరలోని కందిపప్పు మిల్లు వద్ద రక్షణ లేకుండా చేతి కందే ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశారు. విద్యుత్ అధికారులు కనీసం రక్షణ ఏర్పాట్లు చేయడం లేదని ఆయా కాలనీల వాసులు చెబుతున్నారు.

నిర్లక్ష్యంగా..



మా ఇంటికి దగ్గరలో కరెంటు అధికారులు నాలుగేళ్ల క్రితం కరెంటు స్తంభాన్ని ఏర్పాటు చేసి ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగించారు. అది గత రెండేళ్ల క్రితం కిందకు జరిగి ఇంటికి ఎర్త్ వస్తుంది. ఇదే విషయాన్ని కరెంటు అధికారుల దృష్టికి తీసుకెళ్తే, మేము వచ్చి మరమ్మతులు చేస్తాం అంటూ నిర్లక్ష్యంగా సమాధానాలు ఇస్తున్నారు.

- వై.ఆదాం, నడిగడ్డ

చాలా ఇబ్బందిగా ఉంది



గ్రామంలో చెరువు నీరు తాగడానికి ఉపయోగపడక బావి నీటిని తెచ్చుకుంటున్నాం. అడుగంటి ఉండటంతో మోటార్లను ఏర్పాటు చేసి బావిలోని నీరు బయటకు తీసుకురావాడానికి దగ్గరలోని ట్రాన్స్‌ఫార్మర్ నుంచి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడం జరిగింది. వైర్లు రోడ్డు పైనుంచి లాగడంతో తాగునీటి కోసం బావి దగ్గరకు వెళ్లినప్పుడు ప్రమాదం జరుగుతుందేమోనని భయపడుతున్నాం.

- కోటేశ్వరమ్మ, గోనుగుంట్లవారిపాలెం ఎస్సీకాలనీ



గుంటూరు -కర్నూలు జాతీయ రహదారి పక్కన రక్షణలేని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

ప్రతిబిడ్డకు ముర్రుపాలు కచ్చితంగా పట్టించాలి

ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ: ప్రతి బిడ్డకు ముర్రుపాలు పట్టించాలని తల్లిపాలే పిల్లలకు శ్రేయస్కరమని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డులో ఐసీడీయస్ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సావాల్లో ఎమ్మెల్యే జీవీ ముఖ్యఅతిధిగా మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపే ముర్రుపాలు ఇవ్వాలని అన్నారు. ఆరునెలల వరకు పిల్లలకు తల్లిపాలు ఇస్తూనే ఉండాలని సూచించారు. దీనిద్వారా పిల్లల్లో రోగనిరోధక శక్తి పెంపొందుతుందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భం దాల్చినప్పటి నుంచే పౌష్టికాహారాన్ని అందిస్తూ తల్లీబిడ్డ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గర్భిణులుగా ఉన్నప్పుడు సరైన పౌష్టికాహారం తీసుకోకపోవడం వలనే పిల్లలు అంగవైకల్యంతో జన్మిస్తున్నారని ఇందుకోసమే పౌష్టికాహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ సమావేశంలో సీడీపీవో అనసూయ, తహసీల్దార్ శివనాగిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ మాదినేని ఆంజనేయులు, వైస్ చైర్మన్ సనిశెట్టి లక్ష్మీనారాయణ, మున్సిపల్ చైర్మన్ సమీరాఖానం, టీడీపీ నాయకులు పెమ్మసాని నాగేశ్వరరావు, తుపాకుల కొండలరెడ్డి, సౌదాగర్ జానీబాషా, రొడ్డా వీరాంజనేయ రెడ్డి, ఆరికట్ల వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఊడిజర్ల గ్రామంలో..

ఊడిజర్ల (ఈపూరు): మండలంలోని ఊడిజర్ల గ్రామంలోని శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ర్యాలీ నిర్వహించారు. ఈపూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమన్నారు. ప్రతి ఒక్కరూ తమ బిడ్డలకు తల్లిపాలు అందించాలన్నారు. అలాగే అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషక విలువలతో కూడిన ఆహారం వివరాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు, గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోదాజాన్‌పాలు

వినుకొండ రూరల్ : ప్రభుత్వ భూములను పేదలకు పంచాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోదాజాన్‌పాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక లాయర్స్‌స్ట్రీట్‌లోని మాల మహానాడు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నూజెండ్ల మండలం దాట్లవారిపాలెంలోని ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించుకొని చేపల చెరువును జామాయిల్ తోటలు వేసి అనుభవం సాగిస్తున్నారని అన్నారు. దీనిపై జిల్లా ఉన్నతాధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవటం లేదని రాష్ట్ర మానవహక్కుల కమిషన్, ఎస్టీ, ఎస్సీ కమిషన్లకు ఫిర్యాదు చేస్తామన్నారు. గ్రామంలోని నిరుపేదలు ఆర్థిక ఎదుగుదల లేక ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం భూములపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేయలేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు బి.శ్రీను, తుళ్లూరి బ్రహ్మం, యస్.లాలిబాబు, ఐదుమండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు గోదాజాన్‌పాలు

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఈపూరు: రోడ్డు ప్రమాదంలో ముగ్గురు గాయపడిన సంఘటన మండలంలోని కొండాయపాలెం, కొచ్చెర్ల వద్ద శుక్రవారం చోటు చేసుకుంది. అంగలూరు గ్రామానికి చెందిన సన్నెబోయిన ఏడుకొండలు ద్విచక్ర వాహనంపై బొగ్గరం వైపు వెళుతుండగా ఎదురుగా మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకుంది. కోకా ఆదిబాబు, ఏడుకొండలు గాయపడ్డారు. అదేవిధంగా కొచ్చెర్ల సమీపంలో మోటార్ బైక్ అదుపు తప్పి రోడ్డు మార్జిన్‌లోకి వెళ్లిన ప్రమాదంలో అంగలూరుకు చెందిన ఆర్మీ ఉద్యోగి తమ్మిశెట్టి నాగరాజుకు గాయాలయ్యాయి. గాయపడిన వారిని చికిత్సనిమిత్తం వినుకొండ ఆసుపత్రికి తరలించారు.

వైభవంగా వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

వినుకొండ రూరల్: స్థానిక శ్రీనివాసనగర్‌లో వేంచేసియున్న అలివేలుమంగ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మూడో రోజు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి రథోత్సవం వైభోవపేతంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు రథం లాగి రథయాత్రను ప్రారంభించారు. వినుకొండలో తిరుమల కొండపై వెలసియున్న వెంకటేశ్వరస్వామికి ప్రతియేటా నిర్వహించే బ్రహ్మోత్సావాల మాదిరిగా ఇక్కడ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శ్రీనివాస నగర్ పురవీధుల్లో స్వామివారి పల్లకి ఊరేగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రెడ్డి బంగారయ్య, కృష్ణప్రసాద్, నరసింహాచారి, కేశవాచారి తదితరులు పాల్గొన్నారు.



రథోత్సవంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తదితరులు

ఆంధ్రజ్యోతి
17
వినుకొండ
గుంటూరు। శనివారం 5, ఆగస్టు 2017

విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలి: యూటీఎఫ్

వినుకొండ రూరల్: విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని యూటీఎఫ్ వినుకొండ మండల అధ్యక్షుడు పి.ఏ జిలాని కోరారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వెనుకబడిన వినుకొండ నియోజకవర్గంలోని ఉపాధ్యాయులు ప్రభుత్వ పాఠశాలలకు వస్తున్న పేద బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు పరిపూర్ణమైన విద్యను అందించి భాధ్యాతయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి జి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ఈపూరు: అప్పుల బాధ తాళలేక యువకుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన శుక్రవారం మండలంలోని బొగ్గరంలో చోటు చేసుకుంది. మృతుడి బంధువుల కథనం ప్రకారం బొగ్గరం గ్రామానికి చెందిన పారెళ్ల పూర్ణ(32) భార్య ఇద్దరు పిల్లలతో కలిసి యడ్లపాడు మండలం లింగారావుపాలెంలో ఉంటున్నాడు. పొలం కౌలుకు తీసుకొని సాగు చేసి అప్పుల పాలయ్యాడు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువవటంతో భార్యాభర్తల మధ్య మనస్పర్థులు చోటుచేసుకున్నాయి. మనస్థాపానికి గురైన పూర్ణ బొగ్గరం వచ్చి పురుగుమందు తాగాడు. గమనించిన స్థానికులు వెంటనే వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



పారెళ్ల పూర్ణ మృతదేహం

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం







వినుకొండ: వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం నందు భక్తుల పూజలు, శ్రావణ లక్ష్మీ పూజలు చేస్తున్న విద్యార్థినులు,
నూజెండ్ల: రవ్వవరం వేంకటేశ్వర జగన్మాత పీఠంలో గోపూజ నిర్వహిస్తున్న మహిళలు

వినుకొండ: పవిత్ర శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం వరలక్ష్మీ వేడుకలు పట్టణంలో వైభవంగా జరిగాయి. మహిళలు తెల్లవారుజామునే వరలక్ష్మీ వ్రతం ఆచరించి, దేవాలయాల్లో పూజలు నిర్వహించారు. స్త్రీలకు ఐదో తనం, అష్టైశ్వర్యాలు కలుగుతాయని మహిళల ప్రగాఢ విశ్వాసం. వరలక్ష్మీ వ్రతాన్ని పురస్కరించుకొని పట్టణంలోని గీతాంజలి పాఠశాలలో విద్యార్థినులు శ్రావణ లక్ష్మీలాగా పట్టు వస్త్రాలు ధరించి పాఠశాలకు చేరుకుని శ్రావణ శోభను సంతరింపజేసారు.

వరలక్ష్మీ వ్రతాలు

నూజండ్ల: మండలంలోని దేవాలయాల్లో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలు చేశారు. రవ్వవరం వేంకటేశ్వర జగన్మాత పీఠంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, గోపూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పూజలను ఆలయ ప్రధాన సేవకుడు బీ దుర్గేశ్వరరావు నిర్వర్తించారు.

10వరకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలి

తహసీల్దార్ శివనాగిరెడ్డి

వినుకొండ రూరల్: చుక్కల భూములకు ఈ నెల 10వ తేదీ వరకు మీ సేవలో దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ శివనాగిరెడ్డి తెలిపారు. మండలంలోని తిమ్మాయిపాలెం గ్రామంలో చుక్కల భూమిలపై శుక్రవారం గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సభల్లో ప్రజల దగ్గర చుక్కల భూమికి సంబంధించి ఫారం-3 దరఖాస్తులను తీసుకుంటున్నామని, 12 సంవత్సరాలపాటు ఆధీనంలోని భూమికి విక్రయ దస్తావేజులు, ఈసీ, పాసుబుక్‌ల నకలుతో ఫారం-3 దరఖాస్తు నింపి అధికారులకు అందజేయలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ మురళీధర్, వీఆర్వో శ్రీను నాయక్ రైతులు పాల్గొన్నారు.

అనుమతి పొందిన ఎరువులనే విక్రయించాలి

వ్యవసాయ తనిఖీ అధికారి రామాంజినేయులు

వినుకొండ రూరల్: ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువులనే విక్రయించాలని వ్యవసాయ తనిఖీ అధికారి, పిడుగురాళ్ల ఏడీఏ పి.రామాంజినేయులు తెలిపారు. పట్టణం, మండలంలోని 14 ఫర్టిలైజర్ల దుకాణాల్లో శుక్రవారం ఆయన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ షాపుల యజమానులు రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా లక్ష్మీశ్రీనివాస, పశుపతి, మారుతి ఫర్టిలైజర్ దుకాణాల్లో నిర్వహించిన తనిఖీల్లో రామాంజినేయులుతో పాటు ఏవో వరలక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీల్లో పాల్గొన్న వ్యవసాయధికారులు

అనుమతులు లేకుండా ఇళ్లు నిర్మించుకోవద్దు

హౌసింగ్ ఈఈ స్వరూపావాణి

నూజెండ్ల: అనుమతుల్లేకుండా ప్రభుత్వం మంజూరు చేయకుండా ఇంటిని నిర్మించుకోవద్దని హౌసింగ్ ఈఈ బీ స్వరూపారాణి సూచించారు. మండలంలోని జంగాల పల్లికి చెందిన ఎన్ యలమంద ఇటీవల గ్రీవెన్స్ సెల్‌లో చేసిన ఫిర్యాదుపై స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఆమె విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గృహ నిర్మాణ పథకం కింద ఇంటిని మంజూరు చేయిస్తామనే దళారుల మాటలు నమ్మి మోసవపోవద్దన్నారు. ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. నియోజకవర్గానికి 2200 ఇళ్లు ఈ రెండు ఆర్థిక సంవత్సరాల్లో మంజూరయ్యాయన్నారు. నిబంధనల మేరకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ ఎస్ వెంకట్రావు, నూజండ్ల పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ గంగినేని బ్రహ్మనాయుడు పాల్గొన్నారు.

టీడీపీ ప్రభుత్వంలో ముస్లింలకు సముచిత స్థానం

రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ లాల్‌వజీర్

వినుకొండ రూరల్: టీడీపీ ప్రభుత్వ హయాంలో ముస్లింలకు సముచితస్థానం ఉందని రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ లాల్‌వజీర్ అన్నారు. స్థానిక లాయర్ స్ట్రీట్‌లోని నూర్ భాషా సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా పేద ముస్లింలకు జీవనోపాధి కల్పిస్తున్నామని, విదేశీ విద్యకు రూ.10లక్షలు, దుల్హన్ పథకం ద్వారా పేద ముస్లిం యువతులకు రూ.50వేలను, ఆటో కార్మికులకు రాయితీపై వాహన సదుపాయాన్ని కల్పించటం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఇమామ్ మౌజన్‌లకు నెలసరి గౌరవ వేతనం అందజేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సిద్ధయ్య, మౌలాలీ, ఖాసీం, మీరావలి, ఆదాం తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ లాల్‌వజీర్

సినిమా గైడ్

అరుణా	దండుపాళ్యం-2
వెంకటేశ్వర	ఫిదా
సురేష్	శమంతకమణి
కీర్తి	గౌతమ్‌నంద

ముఖ్యమైన ఫోన్ నెంబర్లు

శాసనసభ్యుడు	984950111
వ్యవసాయ శాఖాధికారి	8886614124
మున్సిపల్ కమీషనర్	9849905835
సర్కిల్ ఇన్‌స్పెక్టర్	9440796248
వినుకొండ తహసీల్దార్	9849904030
వినుకొండ ఎంపీడీవో	9849903368
వినుకొండ ఎంఈవో	9704440568
ఆర్టీసీ డీఎం	9959225431
మున్సిపల్ ఛైర్మన్	9440449361
పౌరసరఫరాల అధికారి	8897509585
ఆర్ అండ్‌బీ డీఈ	9440818328
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ	9100121416

వినుకొండ కూరగాయల ధరలు (రూ.) 1 కిలో

టమోటా:రూ.40, వంకాయలు:రూ.30, బెండ: రూ.30, దొండ:రూ30, క్యారెట్ :రూ.60, క్యాబేజీ: రూ.30, దోస: రూ.20, పచ్చిమిర్చి:రూ.60,బంగాళదుంప: రూ.30, గోరు చిక్కుళ్లు:రూ.30, బీర :రూ.30, కాకర: రూ.30, బీట్‌రూట్: 60, పొట్లకాయ: రూ.30, పెద్ద చిక్కుళ్లు: రూ.60, మునక్కాయ (1): రూ.5, ఆకుకూర కట్ట: రూ.5

హలో.. ఆంధ్రజ్యోతి

మీ ప్రాంతంలో సామాజికపరమైన (వ్యక్తిగతమైనవికాదు) సమస్యలు ఉన్నాయా? అలా ఉన్న సమస్యల గురించి ఫోన్ చేసి ఆంధ్రజ్యోతికి తెలపండి. ఆ సమస్య పరిష్కా రానికి సంబంధిత అధికారి దృష్టికి తీసుకువెళ్తాం.

సమయం : ప్రతిరోజు సాయంత్రం 6 నుంచి 8 గంటల మధ్య
ఫోన్ నెంబర్ : 9985411238